

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
©
ESTABLISHED 1984
₹20
16.3.2018
సపరివార పత్రిక
శృంగారం-ఆహారం




GRT
JEWELLERS
Since 1964
మీ ఉగాది
సంబరాలకు
బంగారపు
మెరుగులు చేర్చండి.
ఈ కొత్త సంవత్సరాన్ని కాంతివంతంగా
స్వాగతించండి. కేవలం మీకోసమే
తయారుచేయబడ్డ ఆభరణాలు
ఏ కాలానికైనా అనుకూలమైనవిగా
ఉంటాయి.
స్వర్ణ
ఉగాది
అన్ని బంగారు
ఆభరణాల వీఏపై
20% తగ్గింపు*
అన్‌కట్ డైమెండ్
వాల్యూపై
10% తగ్గింపు*
అదనంగా ప్రతీ గ్రాము
పాత బంగారం
ఎక్స్‌చేంజ్‌పై
₹50* పొందండి.
*బంగారు నాణాలు / బార్స్‌కు వర్తించదు. ఆఫర్లు 7% కంటే తక్కువ వీఏ ఉన్న భరణాలకి వర్తించదు. ఆఫర్ కాలం పరిమితం. నిబంధనలు వర్తిస్తాయి.
అద్భుతమైన డిజైన్.
ఆశ్చర్యకరమైన ధరలో.
10% off*
*నియమ నిబంధనలు వర్తిస్తాయి.
పరిమిత గడువు ఆఫర్.
అమూల్యమైన
వజ్రాల
నెక్లెస్ ధర కేవలం
₹ 99,900*
GUNTUR
BRODIPET
Ph: 0863-221 1515
TIRUPATHI
PRAKASAM ROAD
Ph: 0877-228 1515
VISAKHAPATNAM
SAMPATH VINAYAGA TEMPLE ROAD
Ph: 0891-253 1515
GAJUWAKA
Ph: 0891-257 1515
HYDERABAD
CHANDA NAGAR
Ph: 040-4020 1515
KUKATPALLY
Ph: 040-4025 1515
SOMAJIGUDA
Ph: 040-2333 1515
Tamil Nadu | Puducherry | Karnataka
Dubai | Singapore
Shop online at: www.oriana.com | mail@grtjewels.com

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్

వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 34 | 16.3.2018 | సంచిక 37

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Music fills the infinite between two souls

సీరియల్స్

మనిషిలో మనిషి	సూర్యదేవర రామ్మోహనరావు	22
హృదయం ఎక్కడున్నదీ...	డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి	38
జై భారత్	చిత్ర వెంకటేష్	50
సామ్రాట్ సముద్రగుప్త	సి. శివరామమూర్తి	64

కథలు

భయం (బహుమతి కథ)	ముసునూరి సుబ్బయ్యచౌదరి	14
ఏమి హాయిలే హలా	సింహప్రసాద్	32
అమ్మక చెల్లి!	అలపర్తి రామకృష్ణ	44



ముఖచిత్రం ఆమెకోసం

Courtesy : RAVISHING WEDDING

స్పెషల్ ఫీచర్స్

శ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి 8 దక్షిణాదిన కొత్త గొంతుకలు 10 సిరిమల్లె పువ్వా... మరువము నిను! 13 శృంగారం ఆహారం 20 ఫ్లాట్ ఫుట్ 28 ఎందుకు తగ్గడం లేదు 43 పురాణ స్త్రీలు 49 కుర్చీకి అతుక్కుని 56 మీ పిల్లలు పరీక్షలకు రెడీనా 60 ప్రశంసల జల్లులు 62

శీర్షికలు

అంతా రాజకీయమే 12 ఒక చిన్నమాట 18 పర్సనల్ ఎజెండా 27 అనిల్ 29 చందమామ రావే 30 నేనెవరో తెలుసా! 35 సెక్స్&సైకాలజీ 36 బాపుబొమ్మ 47 సత్యాన్వేషణ 48 ఫర్ U 55 వరఫలం 58 హెల్త్ బిట్స్ 59 Whats App 69 కదిలేబొమ్మల కబుర్లు 70 చివరి రోజుల్లో... 73 ఈ శీర్షిక మీదే 74

మనసు మాట

మనస్సు ప్రశాంతంగా వుంటే ఏదీ పెద్ద ఆపదలా తోచదు. అలసటగా పడుకుంటారు. పచ్చగా వున్న కొండను చూస్తే, మనసు ప్రశాంతంగా వుంటుంది. అలా చూస్తున్నంతసేపూ హాయిగా వుంటుంది.

చటుక్కున ఆ చెట్ల వెనుకనుంచి పొడుగైన దంతాలతో ఒక పెద్ద ఏనుగు బయటికొస్తే,అంత ప్రశాంతతా పోయి గాభరా వస్తుంది,

ఏం చేయాలో తెలీక తడబడతారు. ఐతే లోపల మీ మనసు ప్రశాంతంగా వుంటే, ఏనుగును చూడగానే మనసు స్తంభించిపోదు. వెంటనే మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి ప్రయత్నిస్తారు.

మామూలుగా ఎప్పుడు మీ ప్రశాంతతకు భగ్నం ఏర్పడుతుంది? మీరు ఎదురుచూసినట్టు ఎదుటి వాళ్ళు నడుచుకోకపోతే, కోపం, చిరాకు కలుగుతాయి. ఎవరూ మిమ్మల్ని ఎదిరించి ప్రశ్నించకుండా మీ ఆజ్ఞలకు లోబడి, అన్నింటినీ భరిస్తూ అణగిమణగి వుంటారో, అక్కడ ఆనందంగా వుంటారు.

మీరు ప్రశాంతంగా ఉండాలంటే మీ అహంకారానికి తగ్గ ఎర కావాలి. ఈ విషయాన్ని అర్థంచేసుకోండి. మీ అహంకారాన్ని, గర్వాన్ని తట్టుకునేవాళ్ళు నిజానికి మీ స్నేహితులు కాదు. మిమ్మల్ని అజ్ఞానంలోనే ఉంచి ఎదగకుండా అడ్డుపడే నీచమైన శత్రువులు!

మీ మనస్సును నిశ్చింతగా ఉంచుకోకపోతేనే ఈ గొడవంతా! మీ శక్తిని మీ చెప్పుచేతల్లో ఉంచుకుని తగినట్లు వాడుకోవడం నేర్చుకోకపోవడంవల్లే ఈ గొడవంతా, ఇన్ని కష్టాలూను.

మీ మనస్సు ప్రశాంతంగా వుంటే, చురుగ్గా ఉండగలుగుతారు. మీ మనస్సు ప్రశాంతంగా వుండాలంటే ఏం చేయాలి? సరైన యోగా, ధ్యానం మీ శక్తి చెదరకుండా ఒక కట్టుదిట్టంలో ఉండేలా చేయగలవు.

మనస్సును అలా ఒక నిగ్రహంతో ఉంచుకోగలిగితేనే, మీ శక్తియుక్తులు వాటంతట అవే బయటపడి మిమ్మల్ని ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్తాయి.

సద్గురు జగ్గీవాసుదేవ్


E-mail: advtswati@gmail.com swativja@eth.net

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM

Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad

Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

కొత్త అజయ్ టూత్‌పేస్ట్ లవంగ శక్తి సహితం దంతాలకిస్తుంది లాంగ్ లైఫ్



అజయ్ – 1985 నుండి టూత్‌బ్రష్ కేటగిరీలో మీకు నమ్మకమైన మరియు నచ్చిన బ్రాండ్‌గా నెలకొని ఉంది. ఈ నమ్మకం మరియు సురక్షణల బంధాన్ని ముందుకు కొనసాగిస్తూ అజయ్ సమర్పిస్తున్నారు 'కొత్త అజయ్ టూత్‌పేస్ట్. ఇందులో లవంగ తైలపు ప్రకృతిసహజమైన ఔషధీ గుణాలు మిమ్మల్నీ మరియు మీ పూర్తి పరివారాన్నీ దంత సమస్యల నుంచి పూర్తిగా కాపాడి మరియు తాజా శ్వాసను అందచేస్తాయి. లవంగపు ప్రకృతిసహజమైన శక్తితో నిండిన కొత్త అజయ్ టూత్‌పేస్ట్ వాడండి మరియు చిగుళ్లను ఆరోగ్యంగా మరియు దంతాలను పటిష్టంగా చేసుకోండి.

☑ కేవిటీల నుండి సురక్షణ ☑ క్రిములతో పోరాడుతుంది ☑ ఆరోగ్యమైన చిగుళ్ల
☑ పంటి నొప్పిని తగ్గించటంలో సహాయం ☑ నోటి దుర్వాసనను నిరోధిస్తుంది



For any trade enquiry please feel free to call us at 044-28221270, 42333921 or write to ajaychennai@yahoo.in

సాక్షి 2.3.2018



పంచకళ్యాణి ప్రేమికులను కలిపిన చందమామరావే కథ హాయిగొలిపింది. మెత్తటోన్ని మొట్టబుద్ధవృద్ధి అనే మానసిక అంశాన్ని వస్తువుగా తీసుకొని చెప్పిన 'ప్రతీకారం' కథ చదివి నవ్వాపుకోలేకపోయాము.

కనకరాజులాంటి చివరి కోరిక గల భర్తలకు కొదవలేదేమో! అటువంటి భార్యలుకూడా ఉండవచ్చునేమో!! ఏది ఏమైనా ఈ కథ భార్యాబాధితులు,భర్త బాధితులు ఒకసారి చదవాల్సిందే!!

పి.నరసయ్య హైదరాబాద్

తల్లి భాషను రక్షించండి ప్రేమించండి. మమ్మీ డాడీ సంస్కృతిని వదలండని 'ఒక చిన్నమాట'లో నేటియువ తరం వారికి చక్కటి సందేశం.

బలవంతునిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నప్పుడు వాడు తిరిగి బదులు తీర్చుకోవడానికి అవకాశం ఎంత మాత్రం లేదని నిర్ధారించుకున్నతర్వాతే తీర్చుకోవాలని 'ప్రతీకారం' కథలో రచయిత చెప్పిన విధానంమాకు నచ్చింది. 'మనిషిలో మనిషి', 'జై భారత్' సీరియల్స్ ఆసక్తికరంగా ఉంటున్నాయి.

జి.వి.మురళీమోహన్ ముచ్చుమిల్లి

కథలన్నీ మధురమనోహరంగా ఉన్నాయి. 'హృదయం ఎక్కడున్నదీ...' 'జై భారత్', 'హృదయం ఎక్కడున్నదీ...' సీరియల్స్ విభిన్నథీమ్‌తో దూసుకుపోతూ మనోరంజకంగా ఉన్నాయి.

కొత్తగా ప్రవేశపెట్టిన పూర్తి పేజీ బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి.

కె.హితీష్ రమణయ్యపేట

'ఒక చిన్నమాట' మన మాతృభాష ప్రాముఖ్యత, ప్రయోజనం పార్టీల పోకడలు తెలిపింది.

'సక్సెస్ స్టోరీ' బాగుంది. బడిబాలలకి స్ఫూర్తినిచ్చిన ప్రముఖ బాలరచయిత అక్షల్ గుప్తా ఆదర్శనీయుడు.

'అనిల్' శీర్షిక ఇతర దేశాల సచిత్ర వివరాలు ప్రచురించి విజ్ఞానాన్ని అందిస్తోంది.

ఎమ్.కృష్ణ కాకినాడ

మనో చైతన్యశిఖరాలు చేరుకున్నంతమాత్రాన లోకాన్ని మార్చే రహస్యం మనవశంకాదనిసంపాదకీయంలో చక్కగా చాటిచెప్పారు.

'వయోధర్మం' కథ నేటి సమాజంలో నిత్యం జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలకు అద్దంపట్టింది.

సుభద్ర నాదెళ్ళ రాజమహేంద్రవరం

శంకు కార్టూన్ చాలా బాగుంది. సాధారణ భార్యాభర్తల మనోచింతనా విధానాన్ని తెలిపింది.

కథ 'వయోధర్మం' రచనాధర్మాన్ని పాటిస్తూ కథాకథనాన్ని కొత్త పంథాను నడిపింది. అనిల్ పేజీ బాగుంది.

శ్రీమతి కళాభూషణ్ కర్నూలు

వచ్చేవారం స్పెషల్
ఉగాది సంచిక

ఇది మంచి సమయం



8.3.2018 నుండి 14.3.2018 వరకు శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, కృష్ణపక్షం. ఉత్తరాయణం, వసంతఋతువు.

8.3.2018 గురువారం
తిథి: సప్తమి రా.3.45 వరకు.
నక్షత్రం:అనూరాధ రా.12.45 వరకు
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం : ప. 10.18-11.05 వరకు. మ. 3.00-3.47 వరకు
రాహుకాలం: మ.1.43-3.11 వరకు
మంచి సమయం : ఉ. 6.40-8.15 వరకు
సూర్యోదయం: 6.17కి
సూర్యాస్తమయం: 6.09కి

9.3.2018 శుక్రవారం
తిథి: అష్టమి తె.6.01 వరకు
నక్షత్రం: జ్యేష్ఠ రా.3.27 వరకు
వర్జ్యం:ఉ.6.59 నుండి 8.46 వరకు.
దుర్ముహూర్తం:ప.8.43 నుండి 9.30 వరకు. మ. 12.38-1.25 వరకు
రాహుకాలం:ప.10.47-12.15 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.17కి
సూర్యాస్తమయం: 6.09కి

10.3.2018 శనివారం
తిథి: నవమి పూర్తి
నక్షత్రం: మూల పూర్తి
వర్జ్యం: మ.12.27-2.15 వరకు. తె. 4.40లగా...
దుర్ముహూర్తం: ఉ. 6.21-7.55 వరకు
రాహుకాలం: ప. 9.19-10.47 వరకు
మంచి సమయం:ప.8.30-10.00 వరకు
సూర్యోదయం: 6.16కి
సూర్యాస్తమయం: 6.10కి

11.3.2018 ఆదివారం
తిథి: నవమి ప.8.36 వరకు
నక్షత్రం: మూల ఉ.6.28 వరకు
వర్జ్యం: ... ఉ. 6.28 వరకు. సా.వ 5.18 నుండి 7.05 వరకు
దుర్ముహూర్తం: సా.4.34-5.21 వరకు
రాహుకాలం: సా.4.38-6.08 వరకు
మంచి సమయం: ప. 9.00-9.50 వరకు
సూర్యోదయం: 6.16కి
సూర్యాస్తమయం: 6.10కి

12.3.2018 సోమవారం
తిథి: దశమి ప.11.14 వరకు
నక్షత్రం:పూర్వాషాఢ ప.9.34 వరకు
వర్జ్యం: సా.6.33-8.21 వరకు
దుర్ముహూర్తం : మ. 12.38 నుండి 1.25 వరకు.మ. 3.00-3.47 వరకు
రాహుకాలం: ఉ. 7.50-9.18 వరకు
మంచి సమయం: సా.4.15-6.00 వరకు
సూర్యోదయం: 6.15కి
సూర్యాస్తమయం: 6.11కి

13.3.2018 మంగళవారం
తిథి: ఏకాదశి మ.1.41 వరకు
నక్షత్రం: ఉత్తరాషాఢ మ.12.31 వరకు
వర్జ్యం : సా. 4.57-6.43 వరకు
దుర్ముహూర్తం:ప. 8.40-9.28 వరకు రా.11.01-11.48 వరకు
రాహుకాలం: మ. 3.11-4.39 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.15కి
సూర్యాస్తమయం: 6.11కి

14.3.2018 బుధవారం
తిథి : ద్వాదశి ప.3.46 వరకు
నక్షత్రం: శ్రవణం ప.3.06 వరకు
వర్జ్యం:సా.7.27-9.11 వరకు
దుర్ముహూర్తం : ప. 11.50 నుండి 12.37 వరకు
రాహుకాలం: మ. 12.14-1.42 వరకు
మంచి సమయం: ప. 8.00-9.30 వరకు
సూర్యోదయం: 6.14కి
సూర్యాస్తమయం: 6.11కి

వంటిల్లే ఔషధ గని

జలుబు, దగ్గు వంటివి పిల్లలు సాధారణంగా ఎదుర్కొనే సమస్యలు. కొందరికైతే ఈ సమస్యలతో తరచూ వైద్యులవద్దకు వెళ్ళాల్సిన అవసరం ఉంటుంటుంది. అతిగా మందులు వాడేకంటే పిల్లలకు రోగనిరోధకశక్తిని పెంచే ప్రయత్నాలు చేయాల్సిందిగా వైద్యులు సలహా ఇస్తుంటారు కూడా.


Courtesy: VANITHA

పదేళ్ళలోపు వయస్సుగల పిల్లలుఏడాదిలో ఆరు నుంచి ఎనిమిదిసార్లు జలుబు,దగ్గులకు గురవుతుంటారన్నది ఓ సర్వే. జలుబుమందులు, దగ్గు సిరప్‌లు సులువుగానే లభిస్తాయి. కాని, ప్రతిసారీ అవి సమర్థవంతంగా పనిచేస్తాయన్న గ్యారెంటీ లేదు. తరచూ యాంటీబయాటిక్స్ అస్సలే వాడకూడదు. ఇవి బ్యాక్టీరియాపై పనిచేస్తాయి.

సాధారణజలుబు వైరస్‌వల్ల వచ్చేసమస్య. కాబట్టి, పిల్లల్లో రోగనిరోధకశక్తిని పెంచే చర్యలు తీసుకోవడం వల్ల వారి శరీరం వైరస్‌తో పోరాడగలదు.

తనను సౌకర్యంగా ఉంచే ప్రయత్నాలు చేస్తుండాలి. ఇంట్లో తయారుచేసుకునే సిరప్‌లు, చికిత్సలు పిల్లల్లోని ఇబ్బందిని తొలగిస్తాయి.

రోగనిరోధకశక్తిని పెంచుతాయి.

బేసన్ కా షీరా

సూప్‌ల మాదిరే దీనిని త్వరితంగా తయారుచేసుకోవచ్చు. గొంతులో మంట, నొప్పిల నుంచి ఉపశమనం ఇస్తుంది.

కావాల్సిన పదార్థాలు : ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టేబుల్‌స్పూన్ శనగపిండి, ఒక కప్పు పాలు, చిటికెడు పసుపు, చిటికెడు దాల్చినచెక్కపొడి, రెండు టేబుల్ స్పూన్లు పంచదార.

తయారుచేసే విధానం : ప్యాన్‌లో నెయ్యి వేడిచేసి, శనగపిండి కలపాలి. సువాసన వచ్చేదాకా వేయించాలి. పాలు, పసుపు,దాల్చినచెక్కపొడి,పంచదార కలపాలి. చిక్కబడేదాకా ఉడికించాలి. ఐతేతాగడానికి వీలుగా వుండేవిధంగా వుండాలి. పిల్లలతో తాగించాలి.

తులసి కషాయం

వర్షాకాలం, శీతాకాలాల్లో చాలామంది ఇళ్ళలో తులసి కషాయాన్ని వాడుతుంటారు.

కావాల్సిన పదార్థాలు : ఒకకప్పు తులసిఆకులు, అంగుళం అల్లంముక్క, పది మిరియాలు, కప్పునీళ్ళు.

తయారుచేసే విధానం : గిన్నెలో నీరు బాగా మరిగించి అందులో పదార్థాలన్నీ కలపాలి. నీటిరంగు మారేదాకా మరిగించాలి.రుచికోసం అందులో తేనెకలుపుకోవచ్చు. గోరువెచ్చగా తాగించాలి.

అజ్వైన్ పొట్లి

గాఢంగా వుండే వాపర్-రబ్స్ వాడే బదులు ఇంట్లో సహజంగా తయారుచేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు : ఒక టేబుల్ స్పూన్ వాము, రెండు వెల్లుల్లి రెబ్బలు.

తయారుచేసే విధానం : వాము, వెల్లుల్లిరెబ్బలు వేయించి పల్చని వస్త్రంలో వేసి మూటకట్టాలి. దీన్ని ముక్కుదగ్గరపెట్టుకుని బాగా పీల్చుతుండాలి. పడుకునేటప్పుడు సమీపంలోపెట్టినా సరిపోతుంది.

దగ్గు సిరప్

కావాల్సిన పదార్థాలు : ఒక కప్పు తేనె,అరకప్పు నిమ్మరసం, ఒక టీస్పూన్ అల్లంరసం,చిటికెడు పసుపు.

తయారుచేసే విధానం : పదార్థాలన్నీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక స్పూన్ చొప్పున రోజులో మూడుసార్లు ఇస్తుండాలి. ఈ పదార్థాలన్నీ ప్రభావవంతంగా పనిచేసి దగ్గుకు తక్షణఉపశమనంఇస్తాయి. గాజుగ్లాసులో పోసి, మూడు రోజులవరకు ఫ్రిజ్‌లో ఉంచుకోవచ్చు.కొద్దిగా గోరువెచ్చగా చేసి లేదా సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చేవరకు ఉంచి, తాగించాలి.

కిచెన్ మేజిక్స్

వంటగదిలో ఉండే పదార్థాలు ఆరోగ్యపరంగా అద్భుతాలు సృష్టిస్తాయి.

తేనె : గొంతులో నొప్పి, మంటనుంచి, దగ్గునుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏడాది వయసు దాటిన దగ్గరనుంచి పిల్లలకు ప్రతిరోజూ ఓస్పూన్ తేనె తాగిస్తున్నా రాత్రివేళ దగ్గు, ఇతరత్రా ఇబ్బందిలేకుండా హాయిగా నిద్రపోతారు. సంవత్సరం వయస్సుకంటే తక్కువగల పిల్లలకు తేనె ఇవ్వకూడదు.

అల్లం : దీనిలో యాంటీసెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. ముక్కుదిబ్బెడ, జలుబులనుంచి ఉపశమనం కలిగిస్తుంది. అల్లంరసం కొద్ది చుక్కలు తేనెతో కలిపి తాగిస్తే దగ్గు తగ్గుతుంది.

తులసి : యాంటీ-వైరల్ గుణాలుగల అద్భుతఔషధం. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఆకులు యథాతథంగా తినవచ్చు. పాలలో ఆకులు వేసి మరిగించి తాగవచ్చు. ఎలా తీసుకున్నా ఫలితాలుంటాయి.

నిమ్మ : విటమిన్ 'సి' సమృద్ధిగా లభిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ గుణాలుంటాయి. జలుబుతో పోరాడుతుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. నీళ్ళలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి ఇస్తుండాలి. సలాడ్లలో సైతం నిమ్మరసం కలుపుకోవచ్చు.

వాము : వీటిలో థైమొల్ అనే యాంటీ మైక్రోబియల్ గుణాలుంటాయి. ముక్కు కారడానికి, గొంతులో మంటకు ఉపశమనంకలిగించడంలో వామూ తిరుగులేనిది. నీళ్ళలో కొద్దిగా వాము వేసి కాచి, ఆవిరిపడితే ముక్కుకారడం తగ్గుతుంది.

శ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి



జగద్గురు ఆదిశంకరాచార్యులవారు, వైదిక ధర్మ పరిరక్షణకోసం అద్వైత సంప్రదాయ ప్రతిష్ఠాపనకోసం స్థాపించిన 5 పీఠములలో కంచిపీఠం ఒకటి.మిగిలిన నాలుగు పీఠములను శిష్యులకు అప్పగించి, ఈ పీఠానికి సర్వజ్ఞ పీఠాధిపతిగా శంకరులున్నారు. క్రీస్తుపూర్వం 509లో కంచిపీఠం ఆవిర్భవించి, గత 2500 సంవత్సరాలుగా తమ ఆచార్య పరంపరతో సనాతన ధర్మ పరిరక్షణకు ఇతోధికంగా కృషిచేస్తున్నది.

గురుపరంపరలో :

కంచిపీఠ గురుపరంపరలో 69వ పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారు. వీరు 18 జూలై 1935 తంజావూరు జిల్లాలోని ఇరుల్నీక్కి గ్రామంలో జన్మించినారు. సుబ్రమణియం మహాదేవ్అయ్యర్ వీరి జన్మనామం.

8వ ఏట వీరి ఉప నయనం జరిగింది.1948లో ఋగ్వేదసంహితను పూర్తిచేశారు, నడిచే దైవంగా భక్తులచే స్తుతించబడే శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామివారు.వీరికి 1954 మార్చి 22న సన్యాసదీక్షనిచ్చి, కంచి మఠానికి ఉత్తరాధికారిగా నియమించారు. అప్పటి నుండి మహాస్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పదహారు సంవత్సరాల పాటు వివిధ విషయాలలో శిక్షణ పొందారు.

1970లో తొలిసారిగా తానొక్కరే స్వతంత్రంగా విజయయాత్ర చేశారు. 68వ పీఠాధిపతి, మహాస్వామి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు 3 జనవరి 1994వ పరమపదాన్ని చేరుకోగా, నాటినుండి కంచిపీఠానికి 69వ పీఠాధిపతిగా బాధ్యతను స్వీకరించారు.

విజయయాత్ర :

1970లో మొదటిగా కాంచీపురం నుండి మొదలుపెట్టి బద్రీనాథ్, కేదార్‌నాథ్‌లను కాలినడకన సందర్శించారు. ఆపై నేపాల్ లోని పశుపతి నాథుని దర్శనం చేసుకున్నారు.

1998లో మానస సరోవరాన్ని దర్శించారు. ఆదిశంకరుల ప్రతిమను దాని తీరంలో ప్రతిష్ఠించారు. జగద్గురు ఆదిశంకరాచార్యులవారి తరువాత మానస సరోవరాన్ని దర్శించిన పీఠాధిపతి, శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి ఒక్కరే.

1999లో నేపాల్ పర్యటించినప్పుడు హిందూ, బౌద్ధమతాల సమైక్యతా సమావేశాన్ని ప్రారంభిస్తూ, రెండు మతాల మధ్య ఉన్న పోలికలను వివరించారు. 2000 సంవత్సరంలో బంగ్లాదేశ్ పర్యటన చేశారు.

శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి,తమ గురువైన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామివారి మార్గదర్శనం 40 సంవత్సరాలు పొందగలిగారు. పెద్దస్వామి వారు మౌనాన్ని ఇష్టపడితే, వీరు గలగలా మాట్లాడతారు. గురువుది అంతర్‌దృష్టి వీరిది సామాజిక దృక్పథం.

మహాస్వామివారిది నడక, వీరిది మోటర్ బండి వేగం. ఇంకా చెప్పాలంటే పక్షిలా కూడా ఎగిరారు. పరమాచార్యుల వారు కంచిమఠాన్ని ఆధ్యాత్మికంగా అత్యున్నత శిఖరాన్ని అధిరోహింపచేస్తే శ్రీ జయేంద్రులు మఠాన్ని సమాజానికి మరింత చేరువ చేశారు. మానవసేవకు, మాధవసేవకు సమానంగా విలువనిచ్చారు.ఆయన సారథ్యంలో కంచిట్రస్టు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచింది.

సామాజికసేవ :

సనాతన సాంప్రదాయాన్ని గౌరవిస్తూ పలు ఆలయాలను పునరుద్ధరణ చేశారు. యజ్ఞ, యాగాదులు నిత్యం జరిపారు.ఆధునిక అవసరాలకుకూడాసమాన ప్రాధాన్యత నిస్తూ విద్య, వైద్యం, సామాజిక రంగాలలో తను చేయగలిగినంత సేవ చేశారు. జన కళ్యాణ్, జనజాగరణ పేరిట కార్యక్రమాలను రూపొందించి నిమ్న వర్గాలకు సేవ చేశారు, చైతన్యపరిచారు.

దళితవాడలకు, మురికివాడలకు వెళ్ళి వారితో మమేకమై సాయంచేసిన పీఠాధిపతి శ్రీ జయేంద్రులు. సాంప్రదాయంతో 'మార్పులు' చేసిన వీరిని కొందరు 20వ శతాబ్దపు రామానుజాచార్యులుగా పిలుస్తారు. వీరిది శైవసాంప్రదాయం.

ఐనా జయేంద్ర సరస్వతివారు శైవ, వైష్ణవ భేదం ఉండకూడదని ఆకాంక్షించారు.

తమ భక్తులసమస్యలు తీర్చటం కోసం, తానే స్వయంగా వారి వద్దకు వెళ్ళేవారు. తగాదాలకు పరిష్కారం సూచించటమంటే వీరికెంతో ఆసక్తి.

అయోధ్య వివాదాన్ని పరిష్కరించ టానికి ముస్లిమ్ ప్రతినిధులనుకూడా కలుసుకున్నారు స్వామి. అందరినీ కలుపుకుని వెళ్ళటమే స్వామి అభిమతం,సమ్మతం. తీవ్రంగా ఎవరినీ మందలించేవారు కాదు.

సామాజికసేవలో భాగంగా, రాజకీయాలలోని వారితో సాన్నిహిత్యం ఏర్పడింది.

ఆధ్యాత్మిక, సామాజిక చైతన్యాలను ఒకే విధంగా చూసే స్వామిజీ 1987లో హఠాత్తుగా మఠం నుండి మాయమయ్యారు. దండకమండలాను కూడా వదిలివేశారు.

తిరుపతిలో ధ్యానం చేస్తుంటే కలిగిన భగవత్ ప్రేరణవల్ల అలా చేశానని చెప్పారు.

ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా దేశాన్ని మేల్కొల్పడం, సంకల్పదీక్షను స్వీకరించడం అనే రెండు విషయాలు ఆయనచే 'జనకళ్యాణ్',జన జాగరణ ఉద్యమాలను మొదలుపెట్టేట్టు చేశాయి.

అందరికీ విద్య,వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో 1993లో కంచిలో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేశారు.

ఆధునిక వసతులతో తమిళనాడులో 21 ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. కలకత్తా,కోయంబత్తూరు, గౌహతి (అస్సాం)లో కంటి ఆస్పత్రులను, సంస్థలను నెలకొల్పారు. నేపాల్ సరిహద్దుల్లో, బీహార్‌లో మధుబని నేత్ర వైద్యశాలలు, బద్రీనాథ్ వెళ్ళే దారిలో జనరల్ ఆసుపత్రి చక్కని వసతులతో నడుపుతున్నారు.

శ్రీ జయేంద్రులు సాంప్రదాయానికి, ఆధునిక అవసరాలకు మధ్య వారధిలా నిలిచి కంచి మఠాన్ని ప్రజలకు మరింత చేరువచేశారు. విద్య, వైద్యం, సేవా కార్యకలాపాలద్వారా భౌతికంగా సేవచేస్తూ ఆపన్నుల కష్టాలను దూరం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలద్వారా తనను ఆశ్రయించినవారికి భగవత్ మార్గాన్ని చూపించారు.

ఇలా తన జీవితాన్ని లోకహితంకోసంఅంకితం చేసిన స్వామి 28 ఫిబ్రవరి 2018న భౌతికదేహాన్ని విడిచి పరమపదం చేరుకున్నారు.

కథ కథ కథ కథల పోటీ



Courtesy : VANITHA

ఒక్కొక్క కథకు ₹ 9,999 ల బహుమతి

సాధారణ ప్రచురణ కథకు ₹ 2,000

కథ అంటే కలలా కరిగిపోకూడదు. అది మనకు కనబడుతూవుండాలి. అందులో మనమూ వుండాలి. మన చుట్టుపక్కలవారూ, మనవాళ్ళూ వుండాలి. చాలాకాలం గుర్తుకొస్తూవుండాలి. అందరికీ చెప్పేలా వుండాలి. మన సమస్యలకు సమాధానాలు ఆ కథలో దొరికితే అది మరీ ఉత్తమమైన కథ. అటువంటి కథలను ఈ 'కథ కథ కథ కథల పోటీ'కి రాయండి.

ఈ దిగువ ఇస్తున్న సబ్జెక్టులను ఇతివృత్తాలుగా చేసుకుని రచయిత(త్రు)లను కథలు రాయవలసిందిగా కోరుతున్నాం.

ఒక్కరు ఒక్క సబ్జెక్టుపైనే రాయాలన్న నియమం లేదు. ఒకటికి మించి రాయొచ్చు. రాయగలిగితే అన్ని సబ్జెక్టులపైనా రాయొచ్చు. అది మీ ఇష్టం. పాఠకదేవుళ్ళకు అక్షరనైవేద్యంగా మీ కథలను అందించండి.

రచయిత(త్రు)లు కథలుగా మలచవలసిన సబ్జెక్టులు ఇవే:

1. ఉద్యోగి
2. వ్యాపారి
3. డాక్టర్
4. ఇంజనీర్
5. ఆర్కిటెక్ట్
6. రైటర్
7. ఎన్ఆర్ఐ
8. ఇండియన్

9.పై 8 గాక మీకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏదైనా సరే 9వ కథ అవుతుంది

ఇవీ సబ్జెక్టులు. రాయండి, రాసి విజేతలుకండి.

9 కథలకు 9 బహుమతులు. ప్రతి కథకు ₹ 9,999లను బహుమతిగా అందజేస్తాం.

ఈ పోటీలో పాల్గొనే రచయిత(త్రు)లు ఈ క్రింది విషయాలను గమనించవలసిందిగా మనవి.

: నిబంధనలు :

1. అనువాదాలు, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలు పంపవద్దు.
2. కథల ఎంపికలో స్వాతిసంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు. ఈ కథల పోటీ గడువు తేదీని పొడిగించేందుకుగానీ,పోటీనిరద్దు చేసేందుకుగానీ స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులున్నాయి.
3. కథ తమ స్వీయరచన అని,అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్నివిధిగా జతపరచాలి.
4. మీరు రాసే కథపైన తప్పనిసరిగా తీసుకున్న సబ్జెక్టు రాయండి. కథ ప్రింటింగ్‌లో 3 పేజీలకు మించ రాదు. కథలను త్రిప్పిపంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతపరచాలి. కవరుమీద 'కథ కథ కథ కథల పోటీకి' అని రాయాలి.

కథలను పంపవలసిన చిరునామా : ఎడిటర్ స్వాతి సపరివార పత్రిక అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేది : 20.4.2018

దక్షిణాదిన కొత్త గొంతుకలు

తమిళ హీరో కమల్‌హాసన్ రాజకీయ ప్రవేశం చేశాడు. 'మక్కల్ నీది మయమ్' అనే పేరుతో కొత్త పార్టీని ప్రకటించాడు. రామేశ్వరంలో అబ్దుల్‌కలామ్ ఇంటిని సందర్శించి,ఆయన సమాధిదగ్గర నివాళులు అర్పించి తన రాజకీయబాటలో ప్రయాణం ప్రారంభించటం ఒక నాటకీయత అయితే మధురైలో లాంఛనంగా పార్టీని ప్రారంభించటం ఒక పెద్ద తమిళ ఉత్సవం.

కమల్‌హాసన్ రాజకీయ పార్టీ ప్రకటన సభకు భారీగా జనం తరలివచ్చారు. వారిలో స్వచ్ఛందంగా వచ్చినవారే అధికం. తమిళ ఓటర్లు ఒక కొత్త రాజకీయ పార్టీకోసం, ఒక కొత్త నేతకోసం ఎదురు చూస్తున్నారనే విషయం అర్థమవుతున్నది.

అయితే ప్రజలు కోరుకుంటున్న మార్పువైపు తమిళులను నడిపించగలిగిన నేర్పు, ఓర్పు కమల్‌హాసన్ ప్రదర్శించగలడా అనే ప్రశ్న మిగిలివుంది.

కమల్‌హాసన్ ప్రకటించిన పార్టీ గుర్తుకు, వేదిక మీదికి ఆయన ఆహ్వానించిన ముఖ్య అతిథి విషయంలో ఉన్న భిన్నత్వం ఇప్పుడు రాజకీయాలలో జరుగుతున్న చర్చ. కమల్‌హాసన్ ఇతర ద్రవిడ పార్టీలకు భిన్నంగా దక్షిణ భారతదేశ సంస్కృతి, గౌరవం గురించి ప్రసంగించాడు.

నేటివరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్న డి.ఎమ్.కె., అన్నా డి.ఎమ్.కె. పార్టీలు రెండూ తమిళ భాష,సంస్కృతులకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చాయి. వీరికి భిన్నంగా కమల్‌హాసన్ తన పార్టీ ప్రారంభ దినాన దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, భాషా, సంస్కృతుల గురించి ప్రసంగం చేశాడు.

తన పార్టీ గుర్తులో ఆయన ఆరు చేతులు ఒక దానిని ఒకటి పట్టుకుని ఉండటాన్ని, దక్షిణాది రాష్ట్రాల సమైఖ్యగా వివరించాడు.

దక్షిణాది ప్రజలందరినీ ఏకంచేసి, తమకు ఢిల్లీ పాలకులనుండి జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించాలన్నది కమల్‌హాసన్ మాటల్లో వినిపించింది.

అయితే అటువంటి రాజకీయ ధోరణి కలిగిన దక్షిణాది పార్టీ ఆవిర్భావానికి ఆహ్వానించబడిన ముఖ్య అతిథి ఢిల్లీ సి.ఎమ్. అరవింద్ కేజ్రీవాల్ కావటం ఏమిటన్నది ప్రశ్న. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఉత్తరాది రాజకీయ సంస్కృతికి చెందినవాడే.

దక్షిణ భారతదేశ సమైక్యత గురించి మాట్లాడే కమల్‌హాసన్ అరవింద్ కేజ్రీవాల్‌ని ఎంపికచేసుకోవటం వెనకున్న ఆలోచన పసిగట్టలేనంత రహస్యమేమీ కాదు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ సి.ఎమ్.గా కేంద్రంలోని బి.జె.పి.తో తలపడుతున్నాడు. ఆయనకు బి.జె.పి అన్నా, ప్రధాని నరేంద్రమోడీ అన్నా గిట్టదు.

2014 ఎన్నికల్లో నరేంద్రమోడీని వారణాసి నియోజకవర్గంలో ఓడిస్తానంటూ రంగంలోకి దిగినవాడు కేజ్రీవాల్. నాడు 'మోడీ వేవ్'లో కొట్టుకుపోయినా ఆ తర్వాత సంవత్సర కాలంలోనే 'మోడీ వేవ్'ని మించిన 'కేజ్రీ వేవ్' సృష్టించి ఢిల్లీని గెలుచుకున్నవాడు.

ఢిల్లీ అసెంబ్లీలో ఉన్న 70 సీట్లలో 67 సీట్లు కేజ్రీవాల్ పార్టీ గెలవటం ఒక గొప్ప రికార్డు.

ఆమ్ ఆద్మీ పార్టీ నాడు స్పష్టమైన రాజకీయ సంచలనం. ఆ తర్వాతి కాలంలో ఆ పార్టీ వెలుగుజిలుగులు మసకబారుతున్నా కేజ్రీవాల్ ఎదురీత ఈదుతున్నా ఆ పార్టీలోని మోడీ, బి.జె.పి. వ్యతిరేకత అంశం కమల్‌హాసన్‌కి నచ్చింది.

అందుకే తమిళ నడిగడ్డమీద తమిళం రాని వ్యక్తిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి తమిళ ప్రాంతీయ పార్టీని ప్రారంభించే సాహసం చేశాడు. ఆ అంశంమీద తమిళుల స్పందన ఇంకా రావాల్సివుంది.

కమల్‌హాసన్ కూడా పార్టీ ప్రకటించాడేగాని ఆ తర్వాత చేపట్టిన రాజకీయ కార్యక్రమాలేవీ కనిపించటంలేదు.



అయితే కమల్‌హాసన్ రాజకీయ పార్టీప్రారంభోత్సవంలో ఇచ్చిన ఉత్తర, దక్షిణ భారత సంకేతాల వంటివే తెలుగునాట మరో ఇద్దరు సినీ,రాజకీయరంగాలవారు ఇవ్వటం గమనించాల్సిన విషయం.

2017-18 కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపులు సరిగా జరగలేదన్న కోపంలో ఉన్న ఆంధ్ర ప్రజలను మరింతగా రెచ్చగొట్టేందుకు తెలుగుదేశం ఎమ్.పి మురళీ మోహన్, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు కూడా ఉత్తర భారతదేశ పదాలనే ప్రయోగించారు.

కాంగ్రెస్ కర్ణాటకకు రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థిరత్వం ఇచ్చింది. కాబట్టి ఓటర్లు బి.జె.పిని తిరస్కరిస్తారు.
-వీరప్పమొయిలీ, కాంగ్రెస్ నేత

ఢిల్లీ పాలకులు దక్షిణాదిమీద చిన్నచూపు చూస్తున్నారని ఈ సినీతారలలో ఒకరు అంటే, ఢిల్లీ పెత్తనం చేస్తోంది. ఇది ఎంతో కాలంగా జరుగుతోంది, దీనిని ఎందుకు సహించాలి! అనే ప్రశ్న ఈ సినీ, రాజకీయ నేతల నోటినుండి వచ్చింది.

1960ల్లో ద్రవిడ పార్టీలు లేపిన ప్రశ్నలనే తిరిగి నేడు ఈ కొత్త పార్టీలు లేపుతున్నాయి.

దాదాపుగా ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. కూడా కేంద్రం సరిగా సహాయం అందించటం లేదంటూ విమర్శలు గుప్పించాడు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులో బి.జె.పి.మీద అసంతృప్తి తీవ్రస్థాయిలో ఉంది.

తనకు తగిన ప్రోత్సాహం, సహకారం అందించటం లేదన్నది చంద్రబాబు ఫిర్యాదు. రాష్ట్రవిభజన తర్వాత బి.జె.పి.తో జతకట్టి అధికారంలోకి వచ్చినా బి.జె.పి. తన రాష్ట్రానికి, తన వ్యక్తిగత ఇమేజ్‌కి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నదని చంద్రబాబు భావిస్తున్నాడు. ప్రత్యేక హోదా అంశంలో తనని ఒప్పించి, ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఇరకాటంలో పడేసిందన్నది చంద్రబాబు భావన.

పైగా కేంద్రంలో తనకు సానుకూలంగా వ్యవహరించే వెంకయ్యనాయుడిని పనికట్టుకుని ఢిల్లీ రాజకీయరంగంనుండి తప్పించటం కూడా చంద్రబాబుకి నచ్చలేదు. ఈలోగా ప్రతిపక్ష పార్టీలు ఎ.పికి ప్రత్యేక హోదా అంశాన్ని భుజాన వేసుకుని ప్రజలలోకి వెళ్ళటంతో-

రాజకీయ ఇరకాటంలో పడిన చంద్రబాబునాయుడుకూడా ఇప్పుడు 'హోదా' అంశంమీద ఢిల్లీకి వ్యతిరేకంగా గళంవిప్పక తప్పలేదు. కర్ణాటక ఎన్నికలు సమీపిస్తున్నవేళ దక్షిణాదిన వినిపిస్తున్న కొత్త గొంతుకలు బి.జె.పి.ని ఇరకాటంలో పడేస్తున్నాయి.

కర్ణాటక ఎన్నికలు బి.జె.పి.కి ప్రతిష్ఠాత్మకం. ఆ పార్టీ పెట్టుకున్న కాంగ్రెస్ ముక్తభారత్ సాధనలో చివరిగా మిగిలివున్న పెద్ద రాష్ట్రం కర్ణాటక. ఐదుసంవత్సరాలుగా

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలలో సంపూర్ణ సంతృప్తి సాధించలేకపోయినా అంతగా అసంతృప్తిని మూటకట్టుకోలేదు.

ఓటర్లు మరో అవకాశం కాంగ్రెస్‌కి ఇవ్వటంలో తప్పు లేదేమోనన్న అభిప్రాయంలో ఉన్నారు.ఆ ఓటర్లను తమవైపుకు తిప్పుకునేందుకు బి.జె.పి. చాలా కృషి చెయ్యాల్సివుంది. కర్ణాటకలో బి.జె.పి. క్యాడర్ బలంగానే ఉంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఒకలాంటి బలమే పార్టీలో కనిపించటంలేదు.

కర్ణాటకలో విజయం సాధించలేకపోతే బి.జె.పి.కి రాజకీయంగా పలురకాల ఇబ్బందులు మొదలవుతాయి. దక్షిణ భారతదేశంలోకి ప్రవేశ ద్వారంగా కర్ణాటకను భావిస్తున్న బి.జె.పి.ని ఆ సరిహద్దుల్లోనే ఆపాలన్నది ఇతర పార్టీల ఆలోచన. ఈ విషయంలో ప్రాంతీయ పార్టీలది, కాంగ్రెస్ ఆలోచనలు ఒకటే.

ఇప్పటికే కర్ణాటకలో ఒక ప్రాంతీయ పార్టీ ఉంది. జె.డి.(ఎస్.) పేరుతో దేవగౌడ ఆ పార్టీని గత రెండున్నర దశాబ్దాలుగా నడుపుతున్నాడు. మైసూరు ప్రాంతంలో బలంగా ఉన్న పార్టీ జె.డి.(ఎస్). ఆ పార్టీ సహకారం లేకుండా కర్ణాటకలో ఏ జాతీయ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేయలేని ఫలితాలు 2018లో వస్తాయన్నది అంచనా.

అలా మరో పార్టీ ప్రాంతీయ పార్టీ కర్ణాటకలో బలపడటం దక్షిణాది రాష్ట్రాలకు మేలుచేస్తుంది. అందుకే ఇప్పుడు ప్రాంతీయ పార్టీలు దక్షిణాదిన కొత్త గొంతుకలు ఎత్తుతున్నాయి. కర్ణాటకలో తెలుగు, తమిళ, మలయాళీ జనాభా అధికం. కన్నడిగులు కానివారి జనాభా ఆయా ప్రాంతాలలో 30 శాతంవరకు ఉందని అంచనా.

ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగల శక్తి ఆ భాషా సమూహాలకు ఉంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ భాషా సమూహ శక్తిని బి.జె.పి.కి రుచి చూపించటం దక్షిణాది నాయకుల ఎత్తుగడ. ఆంధ్రప్రదేశ్‌కి బి.జె.పి. అన్యాయం చేసిందనే ప్రచారాన్ని కర్ణాటకలోని తెలుగుదేశం వర్గాలు ఇప్పటికే ప్రారంభించాయి.

చంద్రబాబును అభిమానించే కన్నడ ప్రాంతాల వారిని ఆ విషయంమీద నమ్మించే యత్నంలో తెలుగుదేశ విభాగాలు చురుకుగా వ్యవహరిస్తున్నాయి. తెలుగువారున్న ప్రదేశాలలో బి.జె.పి. వ్యతిరేక ప్రచారం ఈపాటికే మొదలుపెట్టారు.

అటువంటి ప్రచారమే కమల్‌హాసన్‌చేత చేయించాలన్నది టి.డి.పి అధినేత ఆలోచన. తమిళ ఓటర్లను బి.జె.పి.కి వ్యతిరేకంగా మలచగల్గిన శక్తిగా రూపొందమన్నదే కమల్‌హాసన్‌కి చంద్రబాబు చేసిన సూచన.

తన పార్టీ ఆవిర్భావ సమయంలో కమల్‌హాసన్, చంద్రబాబుతో సంప్రదింపులు జరిపారు. వారిద్దరి మధ్య పరోక్షంగా సంభాషణలు, టెలిఫోన్ ముచ్చట్లు జరిగాయి. కమల్‌హాసన్ పార్టీ స్థాపనను స్వాగతించిన వారిలో చంద్రబాబు ఒకరు.

కమల్‌హాసన్ తన పార్టీ ఆవిర్భావ సదస్సుకు ఆహ్వానించినవారిలో టి.ఆర్.ఎస్. మంత్రి కె.సి.ఆర్. రాజకీయ వారసుడు కె.టి.ఆర్. ఉన్నారు. వేరే కారణాలతో ఆ సభకు వెళ్ళలేదని కె.టి.ఆర్. ప్రకటించినా అసలు ఆలోచన వేచిచూద్దామన్నదే.

కమల్‌హాసన్ తన పార్టీకి ఏమేరకు రూపం ఇవ్వగలడనేదానిమీద కె.సి.ఆర్.కి సందేహాలు ఉన్నట్టు కనిపిస్తోంది. తన కార్యస్థానమైన తెలంగాణలో ఏటువంటి ప్రభావం చూపలేని కమల్‌హాసన్‌తో చేయి కలపాల్సిన అవసరం కె.సి.ఆర్.కి లేదు.

పైగా కమల్‌హాసన్‌తో కలిసి బి.జె.పి.ని దూరం చేసుకోవాల్సిన అవసరం ప్రస్తుతానికి కె.సి.ఆర్.కి లేదు. అందుకే దక్షిణాది గొంతుల కోరస్‌లో కెసిఆర్ చేరటంలేదు. పైగా చంద్రబాబు చొరవ తీసుకుని చేసే అంశంలో తాను జూనియర్‌గా వ్యవహరించటం కె.సి.ఆర్.కి అస్సలు గిట్టదు.

ఫలితంగా కొంతకాలంపాటు మిగిలిన దక్షిణాది నేతలతో చేతులు కలపకపోవచ్చు.

- ప్రాంతీయ నేతలు పెరుగుతున్నారు
- ఢిల్లీ పెత్తనాన్ని ప్రశ్నించే గళాలు
- బి.జె.పి.కి ప్రాంతీయ సవాలు
- ఉత్తరాది పెత్తనం నచ్చటంలేదు

మిగిలిన ప్రాంతీయ పార్టీలకున్న బి.జె.పి. వ్యతిరేకత కె.సి.ఆర్.లో లేదు. బి.జె.పి.తో తాను మిత్రపక్షంలా వ్యవహరిస్తే ఆ పార్టీ తెలంగాణలో ఎదగలేదని కె.సి.ఆర్.కి తెలుసు. కాబట్టి ప్రస్తుతానికి తగ్గివుండి 2019 ఎన్నికల వేళ సందర్భాన్నిబట్టి గళం పెంచుతాడు కె.సి.ఆర్.

బి.జె.పి.తో నేరుగా పోటీ పడలేని పరిస్థితులు ఉన్నందున దక్షిణాది ప్రాంతీయ పార్టీలకు కమల్‌హాసన్ ఆసరాగా కనిపిస్తున్నాడు. బి.జె.పి. మీద స్పష్టమైన సైద్ధాంతిక వ్యతిరేకత కమల్‌హాసన్‌ది.

తాను నాస్తికుడనని, కమల్ వ్యతిరేకినని,కాషాయ రంగు నచ్చనివాడినని తెగించి చెప్పగలిగిన గుండె ధైర్యం కమల్‌హాసన్‌ది. రాజకీయంగా కమల్‌హాసన్‌కి పోయేది ఏదీ లేదు. తొలిసారిగా తన సొంత రాజకీయ మార్గం నిర్మించుకునే యత్నంలో ఏది కలిసివస్తే దానిని స్వీకరించగలడు కమల్‌హాసన్.

కేరళలో ఉన్న ఓటర్లు, లోక్‌సభ సీట్లు తక్కువ. రాజకీయంగా వారు ప్రభావితం చెయ్యగలిగింది స్వల్పం. కాని బి.జె.పి. వ్యతిరేకత బలంగా ఉన్న రాష్ట్రం కేరళ. కాబట్టి బి.జె.పి.ని వింధ్యపర్వతాలకు ఆవలకే పరిమితం చెయ్యాలంటే కేరళ పార్టీల సహకారం అవసరం. తదుపరి రాజకీయ యుద్ధానికి వేదిక, సరిహద్దు వింధ్యపర్వతాలు.

స్పష్టమైన ఉత్తర భారతదేశ విభజన అంశంమీద. హిందీ భాషా పెత్తనంమీద. ఆర్థికంగా దక్షిణ భారతదేశానికి జరుగుతున్న అన్యాయం ఎజెండాగా సాగుతాయి. ఆ ఎజెండా నిర్మాణంకోసం ప్రారంభమైనదే దక్షిణాది రాజకీయ కొత్త గొంతుకల వేదిక.

ప్రాంతీయ పార్టీలన్నీకలిసి ఒక సమాఖ్యగా ఏర్పడే అవకాశముంది దక్షిణాదిన. రాజకీయంగా బి.జె.పి.ని ఎదిరించలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ తమ ఓటుబ్యాంక్‌ని ప్రాంతీయ పార్టీలకు బదలాయించినా ఆశ్చర్యం లేదు. 2014 ఎన్నికల్లో గెలిచినన్ని సీట్లు ఉత్తరాదిన బి.జె.పి. గెలుచుకోగల్గిన పరిస్థితులు నేడు లేవు.

2019 ఎన్నికల్లో నాడు గెలిచిన ఉత్తరాది సీట్లలో 60 నుండి 70 సీట్లు కోల్పోతామన్నది ఆ పార్టీ అంతర్గతంగా అంగీకరిస్తున్న అంచనా.

తమ పార్టీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయాలంటే ఆ 60-70 సీట్లను ఇతర రాష్ట్రాలలో గెలుచుకోవాలి. ఈశాన్య భారతదేశం, బెంగాల్, ఒరిస్సా, కర్ణాటకల్లో తమ బలం కొంతమేర పెరుగుతుందన్నది బి.జె.పి. అంచనా.

అయినా ఇంకా మెజారిటీకి 30-40 సీట్లు తగ్గుతాయి. వాటిని దక్షిణాది రాష్ట్రాల నుండి సంపాదించుకోవాలన్న బి.జె.పి. ఎత్తుగడకు ప్రాంతీయ పార్టీల సమాఖ్య చెక్ చెప్పనున్నది.

బి.జె.పి.కి మరోసారి సొంత మెజారిటీ వస్తే దక్షిణాది ప్రాంతం మరింత నిర్లక్ష్యానికి గురవుతుందనే భయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళబోతున్నాయి ప్రాంతీయ పార్టీలు.జాతీయపార్టీల ప్రభావాన్ని దక్షిణాది రాష్ట్రాలలో తుడిచిపెట్టాలన్న ఆలోచనలో అన్ని ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.

రాబోయే నెలల్లో దక్షిణాది గొంతుల బలం పెరుగుతుంది. రాజకీయాల్లో పెరుగుతున్న ఉత్తరాది వ్యతిరేక, బి.జె.పి. వ్యతిరేక ఆలోచన పెరిగితే రజనీకాంత్ రాజకీయ ప్రవేశంమీద రెండవ ఆలోచనలోపడే అవకాశముంది.ఒకవేళ ప్రవేశించినా బి.జె.పి. అనుకూల రాజకీయధోరణి ప్రదర్శించటం కష్టమే.

తన రాజకీయ మనుగడకోసమయినా ఇతర ప్రాంతీయ శక్తులతో గొంతు కలపక తప్పదు రజనీకాంత్‌కి. ప్రాంతీయ రాజకీయ గొంతులు పెరిగే సమయం ఇది. 2019 ఎన్నికల్లో కీలకపాత్ర పోషించగలిగిన సమయం రాబోతున్నది.

అయితే ప్రాంతీయ పార్టీ నాయకులమధ్య ఏకాభిప్రాయం రావటంలోనే అవరోధాలున్నాయి. ప్రస్తుతం వారిని బి.జె.పి. వ్యతిరేకత కలుపుతున్నది. ఒకనాడు కాంగ్రెస్ వ్యతిరేకత వారిని కలిపింది.

అయితే నాటికన్నా నేటి ప్రాంతీయ గొంతుకలు కొత్తవి. యువతరాన్ని కదిలించగల్గినవి. ఆ గొంతుకలన్నీ కలిసికట్టుగా తమ వాదనను వినిపిస్తేనే ఆయా ప్రాంతాలకు మేలు జరిగేది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

అంతా రాజకీయమే

ఆమ్ ఆద్మీ అఘాయిత్యం

ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అంటేనే ఆకాశంలో నుండి ఊడిపడినట్టుగా భావించుకునే రోజుల్లో ఏకంగా చీఫ్ సెక్రటరీ హోదాలో ఉన్న ఐ.ఎ.ఎస్.ని ఇంటికి పిలిచి పిడిగుద్దులు గుద్దిపంపితే ఇక ఏమనుకోవాలి.

అదికూడా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తితన ఇంటికి అధికారిక సంప్రదింపులకోసం పిలిపించి, అప్పటికే అక్కడ మోహరించివున్న ఎమ్.ఎల్.ఎ.లను సదరు అధికారిమీదికి ఉసిగొల్పి కొట్టిస్తే ఇక ఈ దేశంలో 'రూల్ ఆఫ్ లా' ఉన్నట్టా లేనట్టా. ఆ పని చేసిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్.

చీఫ్ సెక్రటరీ క్యాడర్ మనిషిని ఇంటికి పిలిపించి కొట్టించిన ఘనత ఆయనది. పైగా 'రూల్ ఆఫ్ లా' దేశంలో ఉండితీరాలని వాదించే రాజకీయనాయకులలో ఆయన ఒకరు. కేజ్రీవాల్ కూడా ఒకప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ అధికారి.

అధికారుల పనితీరు, వారి బాధ్యతల నిర్వహణ వ్యవహారం ఆయనకు తెలియనిదికాదు. అయినా తాను చెప్పినట్టు వినలేదని, రాజ్యాంగంప్రకారం మాత్రమే నడుచుకుంటానని చెప్పినందుకు చీఫ్ సెక్రటరీమీద దాడి చేయించటం దారుణమే. ◆

తమిళ్ కమల్

సినీరంగంలో పాపులారిటీ విషయంలో రజనీకాంత్‌ని అధిగమించలేకపోయినా రాజకీయంగా నేనే ముందున్నా అతనికన్నా అంటున్నాడు కమల్ హాసన్. తన సొంత పార్టీని ప్రకటించాడు.

అట్టహాసంగా జరిగిన ఆ పార్టీ సభలో రాజకీయ పాత నేతలకు స్థానం కల్పించలేదు. సరికొత్త నేత కేజ్రీవాల్‌ని మాత్రమే ముఖ్యంగా ఆహ్వానించాడు. విధివిధానాల విషయంలో అందరినీ ఆకట్టుకున్నవి రెండే. ఒకటి స్పష్టమైన బి.జె.పి. వ్యతిరేకత, రెండవది ఉచిత పథకాలు ఉండవనేది.

తాను అధికారంలోకి వస్తే తమిళులకు ఏదీ ఉచితంగా ఇచ్చేది లేదని, అన్నీ కష్టపడి సంపాదించుకోవాల్సిందేనని అన్నాడు. ఆ విషయంలో మోడీ విధానం ఆయనకు నచ్చింది. అభివృద్ధి అంశంలో చంద్రబాబును తాను గౌరవించి,అనుసరిస్తున్నానన్నాడు.

పేదల పక్షంలో ఉండటంలో కమ్యూనిస్టులుతనకు ఆదర్శం అన్నాడు. అలా అన్ని పార్టీలు, నేతలలోని అంశాలు తీసుకుని పార్టీ ఫిలాసఫీని తయారుచేసుకున్నాడు. ఇప్పుడు పార్టీకి స్క్రిప్ట్ కుదిరింది. మరి ఇక 'షూటింగ్' శరవేగంగా జరుగుతుందా! ◆

బసు శరణం

పశ్చిమబెంగాల్‌లో రెండవసారి కూడా ఎన్నికల్లో ఓడిపోవటం సి.పి.ఎమ్.వారికి భారీ షాక్. పైగా రెండవ స్థానంలో కూడా నిలబడలేకపోయింది.

30 ఏళ్ళు బెంగాల్‌ని పాలించిన ఆ పార్టీకి అంతటి అధోగతి ఎందుకు పట్టిందో ఆ పార్టీవారు చెప్పలేకపోతున్నారు. ఒకప్పుడు గ్రామాలలో పూర్తిగా పెత్తనం చలాయించిన సి.పి.ఎమ్. కార్యకర్తలు ఇప్పుడు కనుచూపుమేరలో కనపడటంలేదు.

గ్రామాలలో, సి.పి.ఎమ్. కార్యాలయాల్లో టీ దుకాణాలు పెట్టుకుంటున్నారు. సాంప్రదాయ ఓటర్లు కూడా సి.పి.ఎమ్.కి దూరంగా ఉంటున్నారు.

ఏం చేస్తే మళ్ళీ గత వైభవం సంపాదించగలం! అని ఆలోచించినా చివరికి రాష్ట్రమంతా తిరగగలిగిన నేత దొరకలేదు. అందుకని చివరికి చేసేదేమీ లేక స్వర్గీయ జ్యోతిబసును శరణు వేడుకుంటున్నారు.

బెంగాల్‌లో ఆయన కటౌట్స్ పెడుతున్నారు. పోస్టర్లమీద ఆయన బొమ్మ ముద్రిస్తున్నారు. అయితే జ్యోతిబసు ఆయనబెంగాల్‌లో పార్టీనడిపించే కాలంలో తన కటౌట్ పెట్టేందుకు అంగీకరించలేదు. ఇప్పుడు ఆయన వద్దన్న పనులనే సి.పి.ఎమ్. చేస్తోంది. ◆

సామాజిక తెలంగాణ

వేర్పాటు ఉద్యమ సమయంలో వినిపించిన సామాజిక తెలంగాణ అనే పదానికి ఆశలు కల్పించారు. ఆ నినాదం లక్ష్యం ఆ ప్రాంతంలో అన్ని సామాజిక వర్గాలకు సమాదరణ అని ప్రజలు అనుకున్నారు.

కాని ఇప్పుడు సామాజిక తెలంగాణకి అర్థం మారిపోయింది. ఇది కుల సమీకరణ తెలంగాణగా మారుతున్నది. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో సామాజికవర్గాలిప్పుడే విడిపోతున్నాయి.

సంఖ్యాపరంగా బహు తక్కువగా ఉన్న ఒక వర్గం ఉద్యమం ఉపయోగించుకుని, అధికారంలోకొచ్చింది. వారి సంఖ్యాబలాన్ని మించి మంత్రిపదవులు, ఇతర పదవులు తీసుకుంది. ఈ విషయం చూపించి ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ మరో సంఖ్యాపరంగా బలమయిన తమ సామాజిక వర్గాన్ని కూడగడుతున్నది. ఇతర పార్టీలలో ఉన్న తమవారందరినీ కాంగ్రెస్‌లోకి తెచ్చుకుంటున్నారు.

సాంప్రదాయంగా రాజకీయ పెత్తనం వహించిన ఈ వర్గం కొత్తగా అధికారం చేపట్టి స్థిరపడిన సామాజిక వర్గాన్ని సవాలు చెయ్యనున్నది. ఇది తెలంగాణలో రూపుదిద్దుకున్న సామాజికత. ◆

అందరిదీ రెండు నాలుకలే

ఆధార్‌పై ఆ పార్టీ ఈ పార్టీ అని లేదు. అన్ని పార్టీలదీ రెండు నాలుకల ధోరణే.

ఆధార్ కార్డు అనే ఆలోచన యు.పి.ఎ. ప్రభుత్వం చేసినపుడు దానిని వ్యతిరేకించింది భారతీయ జనతా పార్టీ. అధికారంలోకి వచ్చినతరువాత ఆధార్ అంటే చాలా ముచ్చటపడుతున్నది ఆ పార్టీ.

పైగా అసలు ఆధార్ ఆలోచన మా వాజ్‌పేయిది అనికూడా చెప్పుకుంటున్నారు.

ఈలోగా ఆధార్‌మీద కోర్టుకు వెళ్ళినవారికి మద్దతుగా నిలిచింది కాంగ్రెస్. ఆధార్‌వలన గోప్యత పోతున్నదని, వ్యక్తిగత వివరాలన్నీ బయటకు వెళుతున్నాయని వాదిస్తున్నది ఆ పార్టీ.

సంక్షేమ కార్యక్రమాలకు, ఆధార్‌కు లింక్ పెట్టటం అన్యాయమని కోర్టులో చెప్పారు. సరిగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటినీ ఆధార్‌తో లింక్ చేసే బిల్లును తెచ్చారు ముఖ్యమంత్రి సిద్దరామయ్య.

ఆధార్‌ని సంక్షేమ పథకాలకు లింక్ చెయ్యటంవల్ల ప్రభుత్వ సహాయం దుర్వినియోగం ఆగిపోతుందని, ప్రజాధనం వృథాకాదని అసెంబ్లీలో చెప్పాడు.

అచ్చు నరేంద్రమోడీ ప్రసంగాన్ని తిరిగి కర్ణాటకలో సిద్దరామయ్య నోటివెంట విన్నట్టుగా ఉన్నది. ◆

'హోదా' నినాదం

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పార్టీలు 'ఎప్పటికి ఏది అవసరమో' అది మాత్రమే చేపడుతున్నారు. అది కూడా ఒకరిని మరొకరు అనుకరించటమేకాని కలిసికట్టుగా పోరాటం చెయ్యటంలేదు.

ఒకరినొకరు గిల్లుకుంటారు. ఆ గిల్లుడులో 'నేను నా ఎమ్.పి.లచేత రాజీనామా చేయిస్తా'అని ఒక నాయకుడు అని, అందుకు తేదీకూడా ఫిక్స్ చేస్తాడు.

ఇదే అదునుగా పవన్‌కళ్యాణ్ ప్రవేశించి 'పద మిగిలిన ఎమ్.పిలను నేను తెస్తా, ఢిల్లీ వస్తా' అంటాడు.

ఆ ఇద్దరూ వారి వారి మాటలకు కట్టుబడివుండరని అందరికీ తెల్సు. ఈలోగా నేను ఎందుకు వెనకపడాలని అధికార టి.డి.పి. కూడా 'హోదా' నినాదం అందుకుంటుంది. అలా ఎవరికి వారు 'హోదా'ని 2019 ఎన్నికలవైపుకు నడిపించే నావగా వాడుకుంటున్నారు.

అంతేకాని, స్పష్టంగా రావాల్సినది రాబట్టుకునేందుకు పార్టీలన్నీ ఒక వేదికమీదికి తెచ్చే యత్నం చెయ్యటంలేదు. భారతీయ జనతా పార్టీ రాయలసీమ స్పెషల్ గిల్లుడు మొదలుపెట్టిందికూడా.

సిరిమల్లె పువ్వా... మరువము నిను!





'బూ చాడమ్మా బూచాడ'న్న ఆరేళ్ళ సందడి... 'సిరిమల్లెపువ్వా' అన్న పదహారేళ్ళ పరవశం... ఆకుచాటు పిందెతడిసె అన్నప్రౌఢతనం... 'మామ్'గా అమ్మతనం.. 'జీరో'తో ముగింపు... ఇవన్నీ శ్రీదేవి స్వంతం. బాలనటిగా బంగారుతల్లి.

యాభైనాలుగేళ్ళ వయస్సులో యాభై సంవత్సరాలను తెరకే అంకితంచేసిన అద్భుత నటి. మూడు వందల సినిమాల్లో హిందీలో 71 సినిమాలు ఉన్నాయి. ఆమె తొలిహిందీసినిమా 1975నాటి 'జూలి'. 'హిమ్మత్‌వాలా' తర్వాత బాలీవుడ్‌లో శ్రీదేవి శకాన్ని స్థాపించ గలిగింది. సినిమాలేని శ్రీదేవి జీవితాన్ని ఊహించలేం. తెరతో అంతగా మమేకమైన తార. 1996లో బోనీ కపూర్‌తో పెళ్ళయి పిల్లలు పుట్టాక, కొన్నేళ్ళు వెండి తెరకుదూరమైనా, చిత్రసీమకు చేరువలోనే ఉంది.

పదహారేళ్ళ విరామం తర్వాత మళ్ళీ వెండితెరపైకి వచ్చి 'ఇంగ్లీష్ వింగ్లీష్'లో అసమాన ప్రతిభ చూపి, విమర్శకులతో సైతం ప్రశంసల పూలజల్లు కురిపించుకున్న గొప్పనటి. శ్రీదేవి అంటే అసమాన నటి, అద్భుత అందాలతార. చాలామంది అనుకునే మాట. అందరికీ తెలిసిన వాస్తవం. కాని, ఆమె తన వ్యక్తిగతాన్ని ఎవరిముందూ, ఏనాడూ విప్పలేదు. పెదవి దాటి పలుకును బయటకు రానీయలేదు.

చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను దాటుతూ వస్తోంది. వైవాహిక జీవితంలో ఆటుపోట్లున్నాయేమో ఎప్పుడూ చెప్పలేదు. భర్తను ఎంతో ప్రేమించింది. అతని ఆర్థిక అవసరాలకు తాను బుల్లితెరపైకి వచ్చి తోడుగా నిలిచిన సందర్భాలున్నాయి.

రెండుచేతులూ చాచి చెరోపక్క కూతుర్లపైవేసి, తన భుజాలకింద వారిని అనుక్షణం పొదువుకునే అమ్మపాత్రను మాత్రం అసంపూర్తిగా వదిలేసింది. తాను రెక్కలు విప్పేసి దివికెగిరిపోయి, తన రెక్కల కింద దాక్కున్న ఇద్దరు ముద్దుల కూతుళ్ళకు అన్యాయం చేసింది. పెద్దకూతుర్ని వెండితెరపై చూడాలని తహతహలాడుతూనే కనుమరుగైంది.

కాన్వాస్‌పై బొమ్మల్ని అందంగా చిత్రించగల శ్రీదేవిలోని సృజనాత్మక కోణం చాలామందికి తెలియదు. బోనీ ప్రోత్సాహంతో పెయింటింగ్స్ వేయడంలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నది.

కూతుళ్ళ పోర్ట్రెయిట్‌లతోపాటు ఎన్నో పెయింటింగ్స్ వేసి ఓ గదంతా నింపేసింది. తను చిత్రించిన బొమ్మలతో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయాలన్న 'రంగుల' కలకూడా ఉంది. ఆ బొమ్మలన్నీ సజీవంగా ఉన్నాయి. ఆమె చేసిన పాత్రలూ సజీవంగానే ఉన్నాయి.

ఐదేళ్ళ తర్వాత 'మామ్' చేసి, యాక్షన్ అన్నమాట వింటూనే తనలోని నటి ఎలా ఉబికివస్తుందో మరోసారి నిరూపించింది. మళ్ళీ చేస్తానని మాట ఇచ్చినట్లే ఇచ్చి మాయమైపోయిందీ 'మామ్', పిచ్చితల్లి!

అందుకే చిన్నప్పుడు ఎత్తుకుని ఆడించి, పెద్దయ్యాక ఆమెతో ఎన్నో పాత్రలు పండించిన దర్శకుడు రాఘవేంద్రరావుగారు 'తన విజయాల్లో సగం శ్రీదేవి' అన్నారు. ఇరవైనాలుగు సినిమాలను ఆమెతో చేసిన దర్శకుడాయన.

సినిమా లేని శ్రీదేవి జీవితం అనూహ్యం. 80వ దశకం అంతా ఆమెదే. పరుగులు పెట్టింది. ఎన్ని కాల్షీట్లున్నా ఎవరినీ ఏనాడూ ఇబ్బందిపెట్టిన దాఖలాలు లేవు. అర్ధరాత్రులు సైతం వచ్చి డబ్బింగ్ చెప్పిన సందర్భాలున్నాయి.

తొంభైయవదశకంలో ఆమెజీవితంలో ఊగిసలాట తప్పలేదు. నాన్న పోయారు, అమ్మ ఆపరేషన్ ఫెయిలైంది. 1992, 93లలో సినీవైఫల్యాలు. 1993లో 'రూప్‌కి రాణీ చోరాంకా రాజా' వైఫల్యంతో హిందీలో నెంబర్‌వన్ స్థానం తప్పింది.

పదమూడేళ్ళ వయస్సులో శ్రీదేవి రజనీకాంత్‌కు సవతితల్లిగా నటించింది. 'పదహారేళ్ళ వయస్సు' సినిమానాటికి తనకు పధ్నాలుగు సంవత్సరాలే. ఆ సినిమాలోని నటన అమోఘం.

పెళ్ళయిన వ్యక్తితో పెళ్ళి అవసరమా? అని సన్నిహితులు అడిగిన ప్రశ్నకు తన స్థానంలో ఉంటేతప్ప వివాహితుడిని ఎందుకు పెళ్ళాడుతున్నానో అర్థం కాదంటూ దాటవేసిందేతప్ప ఎందుకు చేసుకున్నదో అన్న విషయంలో ఊహాగానాలుమినహా ఆమె అంతట ఆమెగా నోరువిప్పి ఏనాడూ ఏదీ చివరిదాకా చెప్పనే లేదు. మరణాన్ని గోప్యంగా ఉంచేటంతటి అంతర్ముఖురాలు ఆమె.

2013లో పద్మశ్రీ అవార్డు పొందింది.పధ్నాలుగు సార్లు ఫిలింఫేర్ నామినేషన్లు, నాలుగుసార్లు ఉత్తమ నటి అవార్డులు, రెండుసార్లు స్పెషల్ జ్యూరీ కేటగిరి అవార్డు, నంది అవార్డు- ఇలా ఆమె ప్రతిభకు ఎన్నో గుర్తింపులు. పిన్నవయస్సుకే పెద్దదయింది. అంతే త్వరగా రాలిపోయింది. ఆమె ఘనతకు మహారాష్ట్ర ప్రభుత్వం తగిన సత్కారాన్ని అందజేసింది.

జాతీయజెండాను దేహంనిండా కప్పుకోగల గౌరవం దక్కించుకుని, మరణించీ మహనీయురాలిగా సాగిపోయింది. పూలరథం ఎక్కి, వేలాది మంది నీరాజనాల నడుమ, ఇప్పటిదాకా కనీవినీ ఎరుగనంతగా తరలిపోయింది.

సినిమాల్లోని ఆమె పాత్రలు సజీవం. ఆమె గీసిన బొమ్మలు మౌనరాగాలు. కాని, తల్లిగా ఆమె పాత్ర నిర్జీవం అయింది. భార్యగా ఆమె భూమిక మూగబోయింది. ఎన్ని వ్యథలున్నా, ఎన్ని కథలున్నా కాటుక రెప్పలమాటున దాచేసి, నవ్వులను పంచుతూ, అందరినీ ఆప్యాయంగా పలుకరించే ఆమె రూపం, మాట సదా స్మరణీయం. అందుకే శ్రీదేవి నిర్జీవరూప స్మృతులు వద్దు. మూడొందల చిత్రాలతోనే ఆమె గురించి ముచ్చటగా స్మరించుకుందాం.

₹10,000 బహుమతి కథ

భయం

అదో సాఫ్ట్‌వేర్ ఆఫీస్.

లంచ్‌టైం. క్యాంటీన్లో ఏ గ్రూప్‌వాళ్ళు ఆ గ్రూప్‌గా అక్కడున్న కుర్చీల్లో సర్దుకుని పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ ఎవరికి కావలసింది వాళ్ళు తెప్పించుకుని తింటున్నారు.

ఆఫీసులో ఎలా ఉంటారోగానీ ప్రస్తుతానికైతే అక్కడ సంత మార్కెట్‌లా ఉంది. అంతా గోల. గట్టిగా అరుచుకునిచెప్పుకుంటున్నారు కబుర్లు. "ఒరేయ్ నిఖిల్! మన గ్రూప్‌లో అందరికీ మ్యారేజెస్ అయిపోయాయి, నీ సంగతి ఏంట్రా.

మా అందరికీ పార్టీ ఇచ్చే ఉద్దేశ్యం లేదా. లేక ఇవ్వాల్సి ఉంటుందని అసలు పెళ్ళే మానేశావా?" అదో పెద్ద జోక్‌లా నవ్వాడు.

"అవున్రా నిఖిల్‌గా.అప్పుడేదోసంబంధమన్నావ్. ఏమయింది. చూసివచ్చావా లేదా? అమ్మాయి నచ్చిందా?" మరొక బట్టతల అడిగింది.

"చూశాను. కానీ మరీ పల్లెటూరిదానిలా ఉంది. నాకు నచ్చలేదు. మనం అల్ట్రామోడ్రన్ కదా. అందుకే వదిలేశాను" నిర్లక్ష్యంగా అని బర్గర్ తినడంలో బిజీ అయిపోయాడు నిఖిల్.

"పల్లెటూరి అమ్మాయైనా, పట్నం అమ్మాయైనా సరే మనం జాగ్రత్తగా ఉండాలిరోయ్.

మనం తాళంచెవులుమాత్రం ఆ అమ్మాయి చేతుల్లో పెట్టకూడదు. మనం కనుక బెండ్ అయిపోయామో ఇక మన పనంతే. కుక్కపిల్లలా తన చుట్టూ తిప్పుకుంటుంది. కాబట్టి ఎక్కడి అమ్మాయైనాసరే మన గుప్పిట్లో ఉండేలా చూసుకోవాలి. లేకుంటే నీ బతుకు కుక్కబతుకేరోయ్" అనుభవంమీద చెప్తూ పెళ్ళాం విసిరేసిన పెర్ఫ్యూమ్ డబ్బా దెబ్బను నిమురుకుంటూ అన్నాడొకడు.

మిగిలినవాళ్ళుఅన్నమాటలను అంతగాపట్టించుకోని నిఖిల్ ఆఖరివాడు చెప్పిన సలహాను మాత్రం పరిగణనలోకి తీసుకున్నాడు. అతనికి ఈ విషయంలో మేనమామే ఆదర్శం. ఆయన చాలా సార్లు చెప్పాడు. ఆడవాళ్ళను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచాలని. వాళ్ళకు పెత్తనం ఇస్తే చివరకు మనమీదే పెత్తనం చేసే స్థితికి వస్తారు.

మొన్నీ మధ్య ఏమైందో తెలుసా? నేను, మా తమ్ముడు కలిసి ఉన్న పొలంలో సగం చెల్లికి ఇచ్చేసి ఘనంగా పెళ్ళి చేద్దామంటే మొత్తమంతా మీ చెల్లెలికే ఇచ్చేస్తే మనమేం తింటాం మట్టి. అంతగా కావలిస్తే మీ తమ్ముడి వాటాను ఇచ్చుకోమనండి. మనదాంట్లో ఇవ్వడానికి మాత్రం వీల్లేదంది.

అదే రోజున మా మామగారు కబురుపంపితే ఇద్దరం వెళ్ళాం. అక్కడా సేమ్ సీన్. నా బావమరుదులిద్దరూ ఉన్న భూమిలో సెంటు కూడా అమ్మడానికి వీల్లేదు. మీరేంచేసుకుంటారో చేసుకోండని అరుచుకుంటున్నారు. అప్పుడు నాభార్య ఇంతనోరువేసుకుని, "ఏమన్న సన్నాసులురా! ఉన్న ఒక్క చెల్లి పెళ్ళి చేయడానికి ఇన్ని లెక్కలు వేసుకుంటున్నారా.

ఆడప్లిల పెళ్ళి అందంగా చేసి దాన్ని అత్తవారింటికి పంపడం కూడా మీకు భారమయిపోయిందా, ఇంకా నయం మీరెదగకముందే నాన్న నా పెళ్ళి చేశాడు కాబట్టి సరిపోయింది. లేకుంటే నన్నెలా ఏడిపిద్దురో!" అంటూ ఈసడించింది.

నా భార్య మాటలు నాకే కమ్చీదెబ్బల్లా తగిలాయి. ఆమె రెండునాలుకల ధోరణి నాకు అర్థమయింది. నా బావమరుదులకు నచ్చచెప్పి పెళ్ళి జరిపించే ఏర్పాట్లు చేసివచ్చేశాక, మా తమ్ముడితో "ఒరేయ్! మనకున్నది మొత్తం అమ్మేసైనా సరే చెల్లి పెళ్ళి చేయాలిరా!" అనేశాను.

చాటునుండి విన్న నా భార్య చెంగుతో రాని కన్నీళ్ళను తుడుచుకుంటూ "అయితే నేను చెప్పిందంతా గాలికి పోయిందన్నమాట. నాకంటే మీకు మీ చెల్లెలే ముఖ్యమన్నమాట" అంటూ మూతి తిప్పింది.


"మరేం చేయను. పెళ్ళాం మాటలు విని సన్నాసిని కాలేను కదా! నీ మాట పుట్టింటికి ఒకలా ఉంటుంది. అత్తింటికి ఒకలా ఉంటుంది. కాబట్టి దాన్నిక పట్టించదలుచుకోలేదు. ఇంక పట్టించుకోను కూడా!" అని ఖరాకండీగా చెప్పేశాను.

అదిగో అప్పటి నుండి అది దాని హద్దుల్లో మనం మన హద్దులో ఉంటున్నాం. పెళ్ళాంతో ఎలా మసలుకోవాలో తెలిసిందా అల్లుడూ!" అంటూ మేనమామ కథగా చెప్పిన సంఘటన గుర్తుకొచ్చిందతనికి. అదే పాటించాలనే నిర్ణయం ఎప్పుడో తీసుకున్నాడతను.



ముసునూరి సుబ్బయ్యచౌదరి

సెల్ : 9949941996



ఆ మర్నాడే ఆ పల్లెటూరి సంబంధం కుదిరిపోయిందని పెద్దలు కబురుపెట్టడంతో లీవ్ పెట్టి పెళ్ళికి బయలుదేరి వెళ్ళిపోయాడు నిఖిల్.

అనుకున్న ముహూర్తానికి అట్టహాసంగా పెళ్ళి జరిగిపోయింది. మూడో రోజున శోభనం ఏర్పాటు జరిగింది. పాలగ్లాసుతో గదిలోకి వచ్చింది సుకన్య. "ఏమిటలా బొమ్మలా నిలబడిపోయావ్. ఏంటీ? నీకు స్వాగతం సుస్వాగతంలాంటి బేనర్లు ఏర్పాట్లు చేయాలా, ఇక్కడ అవేం ఉండవు.

ఇక్కడ ఈ గదిలో నాకెంత అవసరమో నీకూ అంతే అవసరం. కాబట్టి అలాంటి ఫీలింగ్స్ పెట్టుకోకుండా ఇలా వచ్చి ఆ పాలిచ్చెయ్!" మొఖమాటం లేకుండా అనేశాడు నిఖిల్.

నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి, అతనివంక చూడలేనట్టు తలవంచుకుని పాలగ్లాసు అందించింది. అతను సగం పాలు గటగటా తాగేసి గ్లాసును ఆమెకు ఇవ్వకుండా టీపాయ్‌మీద సౌండ్ వచ్చేలా పెట్టాడు. ఆమె ఉలిక్కిపడింది.

ఇంతసేపు మిగిలిన పాలను తన చేతితో తాగిస్తాడని ఎదురుచూస్తున్న సుకన్యకు దిమ్మతిరిగినట్టయింది. అప్పుడే మొదటిసారిగా భర్త క్యారెక్టర్‌మీద అనుమానం వేసింది. తప్పనిసరిగా పాలుతాగి మంచంమీద అతని పక్కన కూర్చుంది.

అలా కూర్చున్నాకే మీద చెయ్యి వేశాడు నిఖిల్. రసికత తెలిసినవాడేకాబట్టి ఆ చేతిని ఎంత నాజూకుగా వేయాలో అంత నాజూకుగా వేశాడు.

మొట్టమొదటిసారి అలాంటి ప్రియమైన, కోరుకున్న స్పర్శ తగిలిన సుకన్యకు ఒక్కసారిగా శరీరం జలదరించింది. ఆమె పెదవులు వణికాయి.

వాటిని అదుపు చేసుకోవడానికి మునిపంటను అదిమిపెట్టవలసివచ్చింది. నిఖిల్ చెయ్యి నెమ్మదిగా కిందకు దిగుతోంది. ఆమె చేతులమీదుగా సన్నగా, నున్నగా, మృదువుగా జారి సరిగ్గా ఆమె కటిభాగం మీదకు రాగానే గమ్మత్తుగా నొక్కాడు.

ఆపుకోలేని తమకంతో ఒక్కసారిగా మత్తుగా మూలిగింది సుకన్య. ఆపైన అక్కడ అమోఘమైన అద్భుతమైన రతిసమరం మొదలైంది. అది ఎప్పటికి ముగిసిందో తెలియదు. తెల్లవారినతరువాత ఆమె ముఖంమీద గాట్లు,చెరిగిన తిలకం,నలిగిన పూలను చూసి అంతా ఆనందంగా నవ్వుకున్నారు.

సుకన్యకు కూడా చాలా సంతోషంగా ఉంది. భర్త కాస్తమూర్ఖంగాఉన్నా మంచిరసికుడు. తనను అమర సుఖాలలో ముంచెత్తాడన్న భావన నిండిపోవడంతో నిఖిల్‌పట్ల ఆమెకెలాంటి వ్యతిరేక భావన కలగలేదు. మూడు రాత్రులయ్యాక నిఖిల్‌తోపాటు పట్నంలో కాపురానికి వచ్చేసింది సుకన్య.

ఆమెతో వచ్చిన పెద్దలు రెండురోజులుండి మంచి చెడ్డలు చెప్పి వెళ్ళిపోయారు. వచ్చిన నెలరోజులకే భర్త వైఖరిని కనిపెట్టేసింది సుకన్య. అతనిది అదో రకం మొండితనం. అన్నీ తను చెప్పినట్టే జరగాలంటాడు. తన మాటే నెగ్గాలనుకుంటాడు.

ఎదుటివారి అభిప్రాయాలంటే అతనికి ఏమాత్రం విలువలేనివి. అసలు పట్టించుకోడు. ఎప్పుడయినా ముచ్చటపడి సాయంకాలం వచ్చేటప్పుడు మల్లె పూలు తెమ్మంటే తెచ్చేవాడు కాదు. తర్వాతెప్పుడో తనకిష్టం ఉన్నప్పుడు బుట్టెడు తెచ్చి తలలో కుక్కే వాడు. సరదాగా సినిమాకు వెళ్దామంటే-

"అబ్బ వెధవ సినిమా! బోర్. ఈ రోజు మనం పార్క్‌కి వెళదాం!" అని పార్క్‌కి తీసుకువెళ్ళేవాడు. లేకుంటే చిరాగ్గా ఉంది మరోసారి చూద్దాంలే అనేసే వాడు. కానీ అలాగని ఊరుకునేవాడుకాదు. తనకిష్టం వచ్చిన రోజు సుకన్యకు మూడ్ లేకపోయినా ఊరు కోకుండా ఆ సినిమాకు పట్టుపట్టి తీసుకువెళ్ళే వాడు. పెళ్ళాం అడిగి నప్పుడు చేస్తే లోకువై పోతామని అతని ఉద్దే శం. రాత్రివేళ మంచం మీద కూడా అలాగే ప్రవ ర్తించేవాడు.



క్రమేపీ సుకన్య కీ ఇస్తే తిరిగే బొమ్మలా తయారైంది. అతనేదిచెప్తే అది చెయ్యడం. లేకుంటే మాట్లాడకుండా ఊరుకోవడం. తనకోసం అంటూ ప్రత్యేకంగా ఏమీ అనుకునేది కాదు. ఆలోచించేదికాదు. రానురాను ఆమె నిర్లిప్తంగా మారిపోయింది.

ఆమెలో జీవంలేదు.ముఖంలో కళా పోయింది. సరిగ్గా అదే సమయంలో అతనికి ఎంతో ఆదర్శ కథానాయకుడైన మేనమామ మేనల్లుడి కాపురం చూడడానికి వచ్చాడు.

సినిమారంగంలోనే కాదు... ఏ రంగంలో అయినా ధన ఆకర్షణను కాదనటం కష్టమే. -టబు, నటి

ఆయన్ని అట్టహాసంగా ఆహ్వానించాడు నిఖిల్. ఆయన ఫలానా అని తెలిశాక సుకన్య కూడా నమస్కరించి కాఫీ తీసుకొస్తాను అని లోనికెళ్ళిపోయింది. ఆమెను చూశాక మేనమామ భృకుటి ముడిపడింది. అతనయోమయంగా మేనల్లుడివంక చూశాడు.

అతను నవ్వి చేతిని మీసాలమీద ఉంచాడు. అదేంటో అర్థంకాలేదు ఆయనకి. ఇంతలో సుకన్య కాఫీ తేవడంతో తీసుకుని తాగుతూ పరిశీలనగా ఆమెను చూశాడు. అతని పరీక్ష తట్టుకోలేనట్టు నేల చూపులుచూస్తూకూర్చుంది సుకన్య.

ఆమెకలాకూర్చోవడం ఇబ్బందిగా ఉంది. అక్కడ ఉండాలో పోవాలో కూడా తెలియని పరిస్థితి. వెళితే నిఖిల్ ఏమంటాడో, వెళ్ళకపోతే ఏమంటాడో తెలియక చాలా ఇరకాటంగా ఉంది.

తాగిన కప్పును టీపాయ్‌మీద పెడుతూ, "నేను వీడికి స్వయానా మేనమామను. పెళ్ళి హడావుడిలో గమనించివుండవు.

మీరు కాపురంపెట్టాక వద్దామనుకుంటూనే వ్యవసాయ పనుల్లోపడి రాలేకపోయాను. ఊ...! ఎలా ఉన్నావమ్మా? మా వాడు నిన్ను బాగా చూసుకుంటున్నాడా! నీకేం ప్రోబ్లమ్ లేదు కదా! ఫరవాలేదు చెప్పమ్మా. నేను నీకు బాబాయి వరసవుతాను కదా!" లాలనగా అన్నాడు.

అతను అంత ఆప్యాయంగామాట్లాడే సరికి ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. పట్నానికి కాపురానికొచ్చిన ఈరెండునెలల్లో ఇంత ఆప్యాయంగా మాట్లాడటానికి ఎవరూ ఆ ఇంటికి రాలేదు. ఆమె కళ్ళు తుడుచుకుంటూ, "అంతా బాగానే ఉంది బాబాయ్" అంటూ ఖాళీ కప్పును తీసుకుని లోనికి వెళ్ళిపోయింది.

"దానికేంటి బాబాయ్. పనా పాటా? కావలసినవన్నీ కొనిస్తున్నాను. కానీ అది కొనమన్నప్పుడు కాదు. సినిమా మారినప్పుడల్లా తీసుకువెళుతున్నాను. కానీ అది అడిగినప్పుడు కాదు, కావాలన్న చీర కొనిపెడుతున్నాను. కానీ నా ఇష్టం వచ్చినప్పుడు. అది అడిగినప్పుడు కాకుండా నాకు నచ్చినప్పుడు బోల్డన్ని పూలుతెచ్చి దాని తలలో పెడతాను. ఐనా దానికేం పని బాబాయ్.

పొద్దున్నే ఇంత అన్నం వండి నాకు టిఫిన్ కట్టి ఇస్తుంది. మళ్ళీ సాయంకాలం నేను వచ్చేవరకు గోళ్ళుగిల్లుకుంటూకూర్చోడమేగా" అట్టహాసంగా అన్నాడు నిఖిల్.

అతని ఉద్దేశం అలా చెపుతుంటే మేనమామ భార్యను కంట్రోల్‌లోపెట్టినందుకు తనను మెచ్చుకుంటాడని. అతని మాటలకు మేనమామే ఆశ్చర్యపోయాడు."అలా ఎందుకురా? ఆ అమ్మాయి అడిగినప్పుడే కొనివ్వవచ్చుగా. నా మగడు నేను అడగగానే ఇది చేశాడు, అది చేశాడు అని ముచ్చటపడేది కదా!" అనుమానంగా అడిగాడు.

"కానీ భార్య చెప్పినదేదీ వినకూడదని, వింటే క్రమేపీ ఆమెకు లొంగిపోయి పెట్టమారి మగడుగా మారిపోతామని చిన్నప్పటినుండి నువ్వు చెప్పేవాడివికదా. అవి నామనసులో ఉండిపోయాయి. అసలు నా హీరో నువ్వే. నీ అంతగా భార్యను అదుపులో పెట్టిన మగాడు నాకు తెలిసి మన చుట్టాల్లో ఎవరూ లేరు" ఆనందంగా, ఉద్వేగంగా అన్నాడు నిఖిల్.

మేనమామ ఆశ్చర్యపోయాడు. తానెప్పుడో సరదాకు చిన్నప్పుడు చెప్పిన చందమామ కథలు విని వీడు నన్ను ఓ హీరోలా ఊహించుకుంటున్నాడన్న మాట. పైగా వీడు చేసే వెధవ పనులకు నేనే ఆదర్శమన్నట్టుగా మాట్లాడుతున్నాడు.

చదువుకున్నవాడు, పట్నంలో ఉద్యోగం చేస్తున్నవాడు, స్వంత తెలివితేటలతో ఉండాలికానీ ఇలా ఒకరు చెప్పిన మాటలు విని, నమ్మి వచ్చిన భార్యను హింసించడం ఎంత న్యాయం. పాపం అందుకే ఆ పిల్ల అలా ఏదీ పట్టనట్టు మరలా మారిపోయింది.

మనిషిలో నిగారింపే లేదు. తనకు చూడగానే అనిపించింది. అందుకు కారణం వీడు. పరోక్షంగా కారదతను. కాబట్టి వీడి కాపురం బాగు చేసే బాధ్యత

కూడా నాదే. లేకపోతే నీడి కొంప కొల్లేరైపోతుందను కున్నాడు. సాయంకాలం చల్లగాలికి అలా వెళ్ళొద్దా మని మేనల్లుడిని బయలుదేరతీశాడాయన. ఇద్దరూ కలిసి ఒక పార్కులో కూర్చున్నారు.

మేనల్లుడివంక చూస్తూ "అది సరేరా! నువ్వు మీ ఆవిడను అన్ని కండిషన్లలో పెడుతున్నప్పుడు ఆ అమ్మాయి ఏమీ అనేది కాదా? నేనడిగినప్పుడు తేనిది ఇప్పుడెందుకని అలిగేదికాదా?" అని అడిగాడు.

"ఎందుకడిగేది కాదు. మొదట్లో గునిసేది. నేను సీరియస్‌గా చెప్పేవాడిని. నా ఇష్టంవచ్చినట్టు నేను చేస్తాను. నీ ఇష్టానికి ఇక్కడ ఏం జరగదని ఖచ్చితంగా చెప్పేశాను. సీరియస్ వార్నింగ్ ఇచ్చేశాను. దాంతో నోర్మూసుకుని పడుంటుంది. నీ దగ్గర సిగ్గేముంది. ఆఖరికి మంచంమీద కూడా నేను అనుకున్నప్పుడు జరుగుతుంది తెల్సా!" హీరోలా అన్నాడు నిఖిల్.

"తను అడిగినప్పుడు దగ్గరకు రావడంలేదని తనకి ఇష్టమున్నవాడిని దగ్గరకు రమ్మం దనుకో ఏం చేసేవాడివి?" సూటిగా అడిగాడు.

"అలా ఎందుకు చేస్తుంది. ఆడది కదా! చేయదు" నీరసంగా అన్నాడు నిఖిల్. అతనికి అప్పటికే అను మానం వచ్చేస్తోంది. "అహ! ఒకవేళ చేస్తే ఏం చేసే వాడివి. అని అడుగుతున్నాను"

"లాగి గూబమీద కొట్టేవాడిని. నా సంగతి నీకు తెలియదు మామయ్యా. నేనూ నీలాగే!!"

"ఒరేయ్! నేను ఎప్పుడూ నా భార్యను కొట్టలేదు. మాటలతో నచ్చచెప్పుకునేవాడిని అంతే. నెమ్మదిగా చెప్పి నా దారిలోకి తెచ్చుకునేవాడిని. కానీ నీలా మూర్ఖంగా ప్రవర్తించలేదు. సరే అదలా ఉంచు. గూబమీద కొట్టావని పోలీస్‌స్టేషన్‌లో నీమీద ఫిర్యాదు చేసిందనుకో, ఏం జరిగేది?"

"అలా చేస్తుందా?" నీరసం వచ్చేస్తోంది నిఖిల్‌కి.

"చేసిందనుకో ఏం చేస్తావు. నీ బ్రతుకేమిటి. జైల్లో పడి ఏడవడమేనా ఇంకేమన్నా ఉందా...? ఒరేయ్! సన్నాసీ, నేను చెప్పేది భార్య చెప్పిన మాటలు వినాలి. అది మన సంసారానికి పనికివచ్చేంతవరకు. అలాగే మనసు నమ్మి వచ్చినందుకు ఆమె కోర్కెలు మనమే తీర్చాలి. ఆమె సరదాలన్నీ తీర్చవలసిన బాధ్యతకూడా మనదే. ఆడది అణకువగా ఉన్నంతవరకేరా మగవాడి ప్రభ! తిరగబడిందనుకో మన పని అంతే.



మనల్ని కుక్కలు కూడా చూడవు. సమాజంలో అంతహీనమయి పోతాం. సంసారంలో సరిగమలు పదనిసలు ఉండాలే కానీ, రుస రుసలు విసవిసలు ఉండ కూడదు. నా మాట విని కోరి ఆ పరిస్థితి తెచ్చుకోకు. ఎంత త్వరగా మారితే అంత బాగుపడతావు. ఆపై నీ ఇష్టం" అని సలహా ఇచ్చి ఆ రాత్రే ఆయన వెళ్ళిపోయాడు.

దెబ్బకు దెయ్యం దిగింది. ఊహించుకుంటుం టేనే వణుకుపుడుతుంది నిఖిల్‌కి. నిజమే తను చేసిన పనులకు భార్య మంచిది కాబట్టి భరించింది.

అదే మామ చెప్పిన రాలుగాయయితే తన పరి స్థితి కుక్కలు చింపిన విస్తరయ్యేది. అమ్మో.. అది వద్దు, ఇకనుండి మగ ఆడ సమానం. ఒకరు హెచ్చు, మరొకరు తగ్గు అనే భావం ఉండకూడదు.

ఇద్దరూ కలిసిమెలసి ఉంటేనే సంసారం సంగీ తంలా ఉంటుంది. నా భార్య నాలాంటిదే. నన్ను నమ్మి నాతో వచ్చి నాకోసం జీవిస్తుంది.

నా కోసమే అన్నీ చేస్తుంది. ఆమెకు ఇన్నాళ్ళూ ఏమిచ్చాడు. తను ఒక మృగంలా ప్రవర్తిం చాడు. ఉహూ! తను మారాలి... మారాలి. అంతే ఆ రోజునుండి అతని ప్రవర్తన మారిపోయింది. ఇంటికి కావలసినంతవరకూ ఆమెను అడిగి ఆమె చెప్పిందే చేయడం మొదలుపెట్టాడు.

మొదట్లో ఆమె ఆశ్చర్యపడినా భర్త మారు తున్నందుకు ఆనందపడింది. ఇప్పుడు ఆమె ముఖంలో ఆనందం తాండవిస్తోంది. కళ్ళలోకి కళ వస్తుంది. చెంపల్లోకి నునుపు, మెరుపు వస్తోంది. ముఖంలో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది.

ఇన్నాళ్ళూ స్పందించని సుకన్య శరీరం ఇప్పుడు కోరికలతో వేడెక్కుతోంది. మరోపక్క అనుమానం. నిఖిల్ ఎలా ప్రవర్తిస్తాడో అని అనుమానం. అయినా మనసు ఆగక శోభనంనాడు కట్టిన తెల్లచీర బయ టకు తీసింది.

ఆ రోజును తలుచు కుని చీరను ఎదలకు హత్తుకుంది. కుచ్చిళ్ళు నేలకు జీరాడేలా దానిని కట్టు కుంది. మేచింగ్ తెల్లని జాకెట్. లోన బ్రా లేదు.

అక్కడ వెలుగు పడినప్పుడు అక్కడి నిమ్నోన్నతాలు అద్భుతంగా ఆవిష్కృతమవుతున్నాయి. తలలో తెల్లనిమల్లెలు తురిమింది. అచ్చం శోభనం పెళ్ళి కూతురిలా భర్తగదిలోకి వెళ్ళింది. మనసులో ఆశ్చర్య పోయినా సుకన్య కోరికను అర్థంచేసుకున్నాడు.

ఇదివరకులా నిరసించకుండా ఆమెను ఆప్యా యంగా దగ్గరకు తీసుకున్నాడు. మధురమయిన మాటలు చెప్తూ, ఆమెను ఊరిస్తూ, లాలిస్తూ అనేక ఊసులు చెప్పాడు. అతని నిమురుళ్ళూ, ముచ్చట్లూ ఆమెలో అదోరకమైన మత్తును కలిగిస్తున్నాయి.

ఆమె తెగించి భర్తను తన కౌగిలిలోకి తీసుకుంది. లోపల ఆమెకు భయంగానే ఉంది. ఏమైనా అంటా డేమోనని. కానీ నిఖిల్ ఇప్పుడు మారిన మనిషి

నిఖిల్ నా వాడు. నన్ను తనలోకి తీసుకుంటాడు. నేను అతనిని నాలోకి ఆహ్వానిస్తాను... ఇంతే ఆమె ఆలోచనలు. కౌగిలిలో ఉండగానే అతని పెదాలకు తన మోవిని దగ్గరగా తెచ్చింది.

ఆమె ఆహ్వానాన్ని మన్నిస్తూ తన అధరాలతో వాటికి ఆహ్వానం పలికాడు నిఖిల్. ఒకరికొకరు అధ రామృతాలను జుర్రుకుంటూ అలాగే ఉండిపోయారు. ఆమెలో పెరుగుతున్న శ్వాసల వేడిని గమనించిన నిఖిల్ నెమ్మదిగా తనకనుగుణంగా మార్చుకుని ఒక్కసారిగా యుద్ధవీరుడైపోయాడు.

ఎటువంటి సందేహాలూ, అరమరికలు లేకుండా అతనికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోంది సుకన్య. అదో మధుర యజ్ఞం. మరో అపురూప సంగమం. మనసులు కలిసిన మనోహర సంగమం!

మంచి స్వాగతం



'సప్తగిరి ఎల్ఎల్‌బి'లో తెలుగుతెరకు పరి చయం అయిన, ఢిల్లీలో పుట్టి ముంబయిలో మోడలింగ్ ఆరంభించిన కషిష్‌వోహ్రా రెండో తెలుగు సినిమాకు సంతకాలు చేసింది. కన్నడలో సూపర్‌హిట్ అయిన 'ఫస్ట్‌ర్యాంక్ రాజు'తెలుగు రీమేక్‌లో ఈమె హీరోయిన్.

"ఇది రొమాంటిక్ కామెడీ. జీవితంలో ఎకడ మిక్ అర్హతల ప్రాముఖ్యం ఇతివృత్తంగా తీస్తున్న సినిమా. కాలేజీ అమ్మాయిగా నటిస్తున్నా. సినిమా షూటింగ్‌లో నా కాలేజీ రోజులు గుర్తువచ్చాయి. తెలుగు భాషను మెరుగుపరుచుకుంటున్నాను.

ముందుగానే డైలాగులు నేర్చుకుని వస్తున్నాను కాబట్టి, బాగా అర్థం అయి, భావాలను పలికించ గలుగుతున్నాను. తెలుగు చిత్రపరిశ్రమ చాలా బావుంది. నన్ను బాగా స్వాగతించారు" అని చెప్పింది కషిష్‌వోహ్రా.

ప్రభుత్వరంగ బ్యాంక్‌లను ప్రైవేటీకరించే ఆలోచన లేదు. -అరుణ్ జైట్లీ, కేంద్రమంత్రి

ఒక చిన్నమాట

ఒకప్పుడు వృద్ధులు అనుకొనే వయస్సు ఆరోగ్య వసతులవల్లా,ఆహారంపట్ల శ్రద్ధవల్లా, నియమ బద్ధమైన జీవితాలవల్లా ఇప్పుడు చురుకుగా పనిచేసే సంవత్సరాలుగానే పరిగణింపబడుతున్నాయి.

అయితే వయస్సును ఎన్నో కోణాలలో పరిశీలించవలసివుంది. క్రోనలాజికల్ ఏజ్ (జీవించిన సంవత్సరాలు)బయొలాజికల్ఏజ్(జీవశాస్త్ర సంబంధమైన వయస్సు) ఒకటే కానవసరంలేదు.

"మీరే వయసు వారిగా కనిపిస్తే ఆ వయసే మీది" అనే మాటకూడా వినవస్తుంది. పరిశోధకులుఇందులో కొంచెం నిజం ఉంది అని చెపుతారు. అసలు వయసుకు జీవించిన సంవత్సరాలుగాక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, గుర్తింపుశక్తి, శరీరదారుఢ్యం వంటివాటిని కూడా పరిగణనలోకి తీసుకోవలసివుంటుంది.

సామాజిక విషయాలలో చురుగ్గా పాల్గొనేవారికి వృద్ధాప్యపు బాధలు త్వరగా కలగవని, తాము వృద్ధులమయ్యాము, బలహీనులుగా ఉన్నాము అనుకొనేవారు అన్ని కార్యక్రమాలనుండి వైదొలగి త్వరగా వయసువల్ల వచ్చే రుగ్మతలకు గురి అవుతారని కూడా పరిశోధనలు తెలుపుతాయి.

ప్రముఖంగా సానుకూల దృక్పథం జీవితాన్ని చక్కగా ప్రభావితం చేస్తుంది. అదేవిధంగా వ్యతిరేక భావాలు హాని కలిగిస్తాయి. "నేనెంత దీర్ఘకాలంజీవిస్తే జీవితం అంత అందంగా ఉంటుంది" అని ఫ్రాంక్ లాయిడ్ రైట్ అంటారు

"ఇంకొక లక్ష్యం పెట్టుకోటానికి, ఇంకొక కొత్త కల కనటానికి మీరెన్నటికీ వయసు మీరినవారు కాదు"అని సి.ఎస్. లూయిస్ అంటారు.

ఎవరెన్ని మాటలు చెప్పినా వయసు పైబడటం, వృద్ధులుకావటం నిజమే. ఎవరూ వయసును ఓడించలేరు. కథల్లో వింటుంటాం, యౌవనాన్ని ఎవరికో త్యాగం చేసి వారి వృద్ధాప్యం తీసుకోవటం గురించి. అపరిపక్వ మనఃస్థితి ఉంటేనే ఎవరయినా తాము తిరిగే యౌవనం పొందాలనుకుంటారు.

అనుభవజ్ఞులు తాము పయనించినదారినే మళ్ళీ పయనించాలనుకోరు.సౌమ్యంగా, హుందాగా వృద్ధాప్యాన్ని పొందటం గురించి ఎందరో ఎన్నెన్నో సలహాలు ఇస్తుంటారు.

పరిస్థితులు చేయిదాటిపోకుండా నియంత్రణలో ఆరోగ్యవంతమయిన జీవితం చివరివరకూ కొనసాగించటానికి కిటుకులు చెపుతుంటారు. సాధారణంగా వినవచ్చేవీ, ప్రయోజనకరమైనవి కొన్ని ఉన్నాయి. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. తరచూ పరీక్షలు చేయించుకోవాలి. డాక్టరు సలహాలు పాటించాలి. మంచి ఆహార పానీయాలు తీసుకోవాలి. అందులో ఆనందాన్ని పొందాలి.



విశ్రాంతి చాలా అవసరం. అలసిపోయిన తరువాత విశ్రాంతి కాదు. నియమిత రూపంలో విశ్రాంతి తీసుకోవాలి. ధ్యానం మంచిదే.

ఒత్తిడిని దూరం చేస్తుంది. కొత్త విషయాలు తెలుసుకోవాలి. పరిహాసాలకు, నవ్వులకు దూరం కాకూడదు.

చుట్టూ ఉన్నవారితో, పరిసరాలతో సంబంధం పెంచుకోవాలి. గడచిన మంచికాలం, యౌవనం గురించి ఆలోచనలు, జ్ఞాపకాలు నూతనోత్సాహాన్నిస్తాయి. కొత్త స్థలాలకు వెళ్ళటం,కొత్తమనుషులను కలుసుకోవటమూ ఆహ్లాదకరంగా ఉంటాయి.

ఇతరులకు ఇంతో అంతో సాయపడగలిగితే (డబ్బుని కాదు) మీ ఉనికివల్ల వారికి మేలు చేకూర్చగలిగితే జీవితానికి ఒక లక్ష్యం కనిపిస్తుంది.

కొత్త కొత్త ఆసక్తులు పెంపొందించుకోవాలి. ఎప్పుడో చేద్దామనుకొని మానేసిన పనులు మళ్ళీ మొదలెట్టాలి. ఇవన్నీ జరిగితేనే జీవితంపట్ల కొత్త ఉత్సాహం ఉంటుంది.

1991 నుండి అక్టోబరు మొదటితారీకును అంతర్జాతీయంగా వృద్ధులదినంగా పరిగణిస్తున్నారు.

అంటే సమాజకర్తవ్యాన్ని, ప్రభుత్వ కర్తవ్యాన్ని గుర్తుచేయటమే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఇరవై నాలుగు ఏండ్లవారికంటే ఎక్కువ సంఖ్యలో అరవై ఏండ్లు మించినవారు ఉంటారు.

2017వ సంవత్సరంలో వృద్ధులు సమాజంలో చురుకుగా పాల్గొనే లక్ష్యంతో వారికి ఆరోగ్య వసతి, క్రమబద్ధమైన ఆదాయం-

చట్టబద్ధంగా భద్రత కల్పించటమేగాక సాంకేతిక విషయాలు, సమాచారం అందుబాటులో లేకపోవటం వంటి అవరోధాలులేకుండా చూడటం కూడా అంతర్జాతీయ వృద్ధుల దినానికి దిశను నిర్దేశిస్తాయి.



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

వృద్ధుల విషయానికి సంబంధించి ఎన్నో పరిహాసాలు, కథలు కూడా ప్రాచుర్యంలో ఉన్నాయి. ముఖ్యంగా మతిమరుపు గురించి, చాదస్తం గురించి హాస్యకథనాలు వింటుంటాం. అసలు ఇవి నవ్వవలసిన విషయాలు కాదు. కాని ఎవరైనా జారిపడితే పడినవారూ నవ్వుతారు. చూసినవాళ్ళూ నవ్వుతారు.

దీనికి కారణం ఎక్కడ వెతుకుతాం?

ఒకసారి వృద్ధదంపతులు, మరో వృద్ధదంపతుల ఇంటికి భోజనానికి వెళ్ళారట. భోజనమయ్యాక స్త్రీలిద్దరూ లోపలిగదిలోకి వెళ్ళారు.

ఆతిథ్యం ఇచ్చినాయన స్నేహితునితో మాట్లాడుతూ "మేము క్రిందటివారం ఓ రెస్టారెంటుకు వెళ్ళాం. భోజనం అక్కడ చాలా బాగుంది" అని చెపుతారు.

"ఏ రెస్టారెంటు?" అని ఇతను అడుగుతాడు. ఆయన కాసేపు ఆలోచించి "ఆ పువ్వు పేరేమిటి?" అని అడుగుతాడు.

"ఏ పువ్వు?" అని ఇతని ప్రశ్న.

"అదే ప్రేమికుడు ఎక్కువగా ప్రేయసికి ఇచ్చే పువ్వు" అని ఆయన వివరిస్తాడు.

"అదా? రోజా కదా!"

"ఆ... రోజానే. ఇదిగో రోజా, నిన్నే. మనం ఆ రోజు ఏ రెస్టారెంటుకు వెళ్ళాం" అని భార్యను పిలుస్తాడు. ఇలాంటి సందర్భాలెన్నో ఉంటాయి.

ఈ జీవితనాటకరంగంలో మౌలికంగా ప్రేమ ఉంటే ఎంత కష్టాన్నయినా అధిగమించవచ్చు.

'ప్రేమ మనకు పుట్టుకతో వస్తుంది. భయాన్ని మనం నేర్చుకుంటాం. ప్రేమ వాస్తవం, ఈ భూమిపై మన లక్ష్యం. దీని గురించి చైతన్యంతో ఎరుక కలిగివుండటం, ప్రేమను మనలోను, ఇతరులలోను చూడగలగటం, అనుభవించగలగటం.

జీవితానికి అర్థాన్నిస్తుంది. అవగాహన వస్తువులలో ఉండదు. అవగాహన మనలో ఉంటుంది' అని మారియన్ విలియమ్సన్ చెపుతారు. అదే గౌతమబుద్ధుడూ చెపుతాడు. మదర్‌థెరిస్సా చెపుతారు.

మరి మనం అర్థంచేసుకోవాలి కదా!



Courtesy : Better Photography

దంపతులను ఎమోషనల్‌గా, శారీరకంగా దగ్గర చేయడంలో, తాము ఎంతో సన్నిహితులమనే భావాన్ని కలగజేయడంలో శృంగారానిది కీలకపాత్ర. కొన్నిసార్లు, ఆధునిక జీవనశైలి ప్రభావంతో సెక్స్ వెనుకంజ వేస్తుంటుంది.

దంపతులు ఎప్పుడూ, ఏ పరిస్థితినీ 'గ్రాంటెడ్'గా భావించకూడదు.

జీవితంలో ఎప్పటికప్పుడు స్పార్క్‌ను పెంచుకునే ప్రయత్నాలు కొనసాగిస్తుండాలి. ఇందుకోసం జీవన శైలిలో చిన్నపాటి మార్పులు చేసుకోవాలి.

చక్కని సెక్స్ డ్రైవ్ కావాలంటే శరీరంలో మంచి విటమిన్లు, ఖనిజాల నిల్వలు అవసరం. ఇవన్నీ భావోద్రేక సమతౌల్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఆహారం శృంగార కోరికను పెంచుతుంది. పడకగది పర్‌ఫార్మెన్స్‌ను మెరుగుపరుస్తుంది.

ఆహార నిపుణులు శృంగార కోరికలను మెరుగుపరిచే ఆహార జాబితాను సిఫార్సు చేస్తున్నారు.



శృంగారం ఆహారం

బాదంపప్పులు, వాల్‌నట్స్ :

ఎక్కడికైనా సులువుగా వెంటతీసుకువెళ్ళగల ప్రొటీన్ ప్యాక్డ్ స్నాక్స్. వీటిని కొద్దిగా తింటున్న శక్తి స్థాయిలను గుర్తించగలిగినంతగా మెరుగుపరుస్తాయి. స్టామినా పెరుగుతుంది.

ఇన్‌ఫెర్టిలిటీతో పోరాడే సెలీనియంకు బాదం పప్పులు మంచి ఆహారం. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఆర్టరీలను ఫ్లెక్సిబుల్‌గా ఉంచే నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చే ఎల్-ఆర్గినైన్‌కు మంచి ఆధారం.

సెక్స్ ఆర్గాన్లకు ఆక్సిజన్ అందేందుకు ముఖ్యమైన రక్తసరఫరాను మెరుగుపరుస్తుంది.



చేపలు :

ఫ్యాటీ ఫిష్ సెక్స్ డ్రైవ్‌ను పెంచడంలో సహకరిస్తాయి. మెకరల్, సార్డైన్, క్రాబ్, సల్మాన్, టూనాలలో ఒమెగా-3 ఫ్యాటీయాసిడ్ అత్యధికస్థాయిలో ఉంటుంది. తక్కువ లిబిడో సమస్యలు గలవారికి ఫిష్ ఆయిల్ సప్లిమెంట్లు సిఫార్సు చేస్తుంటారు.



షెల్ఫిష్‌లో అత్యధిక స్థాయిలో జింకు ఉంటుంది. ఈ పోషకం వీర్యం ఉత్పత్తికి, శృంగార కోరికలు పెరగడానికి సహాయపడుతుంది.

డార్క్ చాక్లెట్ :

కోకోలో అనేక ఎమినోయాసిడ్స్ ఉంటాయి. అత్యంత గాఢతగల ఆర్గినైన్ అనే పదార్థం కూడా ఉంటుంది. ఇది వయాగ్రా మాదిరి దృఢమైన స్టిములెంట్‌గా పనిచేస్తుంది.

డార్క్ చాక్లెట్లు మెదడులో సంతోషాన్నిచ్చే



సెరటోనిన్, డోపమైన్ స్థాయిలను పెంచుతాయి. ఇవి సంతోషాన్నిస్తూ, మంచి 'మూడ్'కు దోహదపడతాయి. అదనంగా కోకోలో కెఫైన్ ఉండి, మూడ్‌ను మెరుగుపరుస్తుంది. 'ప్లెజర్' న్యూరో ట్రాన్స్‌మీటర్ల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. చాక్లెట్లలో స్టిములేటింగ్ ఆల్కలాయిడ్ థియోబ్రొమైన్ ఉంటుంది.



లవంగాలు :

దైనందినపదార్థాల తయారీలో వాడినట్లయితే పదార్థాల రుచిని తక్షణం పెంచగలవు. అంతేకాదు, ఇవి శృంగారాన్ని మెరుగుపరచడంలో కూడా కీలకంగా పనిచేస్తాయి.

వేటిలో కలిపి తీసుకున్నా రక్తసరఫరాను, శారీరక ఉష్ణోగ్రతను మెరుగుపరుస్తాయి. ఒమెగా-3, ఫ్యాటీ యాసిడ్స్, మాంగనీస్, విటమిన్ 'కె', అత్యధికస్థాయిలో ఉంటాయి. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ టెస్టోస్టిరాన్ స్థాయిలు పెంచుతాయి. మగవారిలో అంగస్తంభన సామర్థ్యాన్ని పెంచే గుణం కలిగివుంటాయి.

టీలో కొద్దిగా లవంగాల పొడివేసి తాగి, పడకగదికి చేరినా ఫలితం ఇట్టే కనపడుతుంది.



చిలకడదుంపలు :

వీటిలో బెటాకెరొటిన్ అత్యధికంగా లభిస్తుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండి, యాంటీ- ఏజింగ్ కొలాజెన్‌ను ఉత్పత్తిచేస్తుంది. శక్తినిచ్చే ఐరన్, పొటాషియమ్‌లను మెరుగుపరుస్తుంది.

రక్తపోటును నివారించగల పొటాషియం అత్యధికంగా లభిస్తుంది. అంగస్తంభన సంబంధిత సమస్యలను నివారించడంలో ఉపకరిస్తుంది.

గుడ్లు :

వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శృంగారంలో ఆహ్లాదాన్ని మెరుగుపరుచుకోవచ్చు. గుడ్లను ఏ రూపంలో తీసుకున్నా ప్రయోజనాలు మెండుగా ఉంటాయి.

ప్రోటీన్లు ఎక్కువగా ఉండి, మంచి శక్తిని ఇస్తాయి. అమినోయాసిడ్ ఎల్-ఆర్గినైన్‌కు ఇవి మంచి ఆధారం.




ఇది అంగస్తంభన సమస్య పరిష్కారంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. విటమిన్ బి6, బి5 సమృద్ధిగా లభిస్తాయి. హార్మోనల్ సమతౌల్యంలో సహకరించి, ఒత్తిడిపై పోరాడే శక్తిని ఇస్తుంది. దాంపత్యంలో సామర్థ్యానికి ఈ రెండూ అవసరం.

అరటిపండు :

రోజుకో అరటిపండు తింటుంటే పడకపై సుఖం మరింత మెరుగ్గా వుంటుంది.

పొటాషియమ్‌కు అరటిపండ్లు సహజ ఆధా రాలు. కండరాల కాంట్రాక్షన్‌లో ఇది కీలక పోషకం. మంచి క్వాలిటీ సెక్స్‌కు అవసరం.



అరటిపండ్లలో బ్రొమెలెయిన్ వుంటుంది. ఇది టెస్టోస్టెరాన్ ఉత్పత్తికి బాధ్యత వహిస్తుంది.

అత్యధిక సెక్స్ డ్రైవ్‌గల మహిళల్లో అధికటెస్టోస్టెరాన్ ఉన్నట్లు అధ్యయనాల్లో గుర్తించారు.

పుచ్చకాయ :

కొందరు దీనిని కొత్త వయాగ్రా అభివర్ణిస్తుంటారు. పుచ్చకాయలో తొంభైరెండుశాతం నీరు వున్నా, మిగతా ఎనిమిదిశాతం కీలక పోషకాలతో నిండివుంటుంది. ఈ పోషకాలన్నీ శృంగారపూరిత ఆరోగ్యానికి కీలకమైనవి.

పుచ్చకాయలోని గుణాలు రక్తనాళాలను రిలాక్స్ చేస్తాయి. దీనివల్ల స్త్రీ పురుషులిద్దరి సెక్స్ ఆర్గాన్లకు రక్తసరఫరా మెరుగవుతుంది.

ఫిటో న్యూట్రియంట్లు, సిట్రులైన్ అధికంగా వుండి, అత్యధిక సెక్స్ డ్రైవ్‌కు సహకరిస్తాయి.



బెర్రీలు :

స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు వంటి వాటిని ఆహారంలో భాగంచేసుకోవాలి. వీటిని 'హ్యాపీ బెర్రీ'లుగా కూడాపేర్కొంటుంటారు.ఇది శక్తివంతమైన ప్రేమను మెరుగుపరుస్తాయి. మెటాబాలిక్ సిండ్రోమ్ చికిత్సలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

సాధారణంగా ఎరక్టైల్ లోపానికి ఈ సిండ్రోమ్ కూడా కొన్నిసార్లు కారణమవుతుంటుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ టెస్టోస్టిరాన్‌ను మెరుగుపరచడంలో బెర్రీలు ఉపకరిస్తాయి.

వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా వుంటాయి. శారీరక నిద్ర సైకిల్స్‌ను క్రమబద్ధీకరించి, స్థిరపరచడంలో సహకరించే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిలో సహకరిస్తాయి.

చక్కని శృంగారజీవితానికి ఇవి అవసరం.



వెల్లుల్లి :

పచ్చివెల్లుల్లి సెక్స్ డ్రైవ్‌కు ఉపకరిస్తుందని చాలా మందికి తెలియదు. ఎల్లిసిన్ వీటిలో అధికంగా వుంటుంది. ఇది సెక్స్ ఆర్గాన్లకు రక్తసరఫరాను మెరుగుపరుస్తుంది.

పచ్చి వెల్లుల్లిని రాత్రంతా తేనెలో నానబెట్టి తీసుకుంటుంటే శృంగార జీవితంలో అబ్బురాలు అనుభవం అవుతాయి.

అయితే దానిని తగు మోతాదులో మాత్రమే తీసుకోవాల్సి వుంటుంది.


వి.భాస్కర్



Courtesy : New Woman

టేబుల్మీద వాలి తెలివితప్పి పడున్న కానిస్టేబుల్ నుంచి తాళాలందుకుని బీరువా తెరిచాడు కార్తికేయ. లోపల తన వస్తువులన్నీ భద్రంగా ఉన్నాయి. వాటిని ధరించి బీరువా మూసేశాడు.

మర్మయోగి వెంట కంట్రోల్ రూమ్‌నుంచి వీధిలోకి వచ్చేశాడు. నిర్మానుష్యంగా వుంది వీధి. మలుపు తిరగగానే అటుగా వచ్చిన ఆటో ఎక్కి తన ఇంటి సమీపంలో దిగి పోయాడు. ఆటోను పంపించివేసి మర్మ యోగివంక చూశాడు కార్తికేయ.



మనిషిలో మనిషి

"స్వామీ! మనం త్వరగా ఊరి బైటికి పోవాలంటే వెహికిల్ అవసరం. మీరిక్కడే ఉండండి. ఇంటికెళ్ళి జీప్ తెస్తాను" అంటూ ఆయన్ని అక్కడే చీకట్లలో ఉంచి వేగంగా తన ఇంటిగేటు దూకి లోనకెళ్ళాడు.

డాష్‌బోర్డులో తినడానికి అవసరమయిన పండ్లు, బిస్కెట్లతో నింపేశాడు.

ఒక ఎయిర్‌బ్యాగ్‌లో మూడు జతల దుస్తులు, టవలు సోపు మొదలయినవన్నీ సర్దుకుని జీప్‌లో పడేసి స్టార్ట్ చేశాడు. కన్నుమూసి తెరిచేలోపల జీప్ మర్మయోగి చెంతకు వచ్చి ఆగింది.

ఆయన ఎక్కి కూచోగానే ముందుకు దూకించాడు. శరవేగంతో పర్లాకిమిడి నుంచి వాయువ్యంగా పోతున్న రోడ్డులో పరుగుతీసింది జీప్.

వాస్తవానికి ఊరొదిలేముందు ఓసారి ప్యాలెస్‌కు వెళ్ళి తన సంజనాను కళ్ళారా చూసిరావాలనుంది. కాని అది రిస్క్‌తో కూడిన పని.

ఎందుకంటే నిన్న సాయంకాలమే ప్యాలెస్ మిలిటరీ తన కంట్రోల్లోకి తీసుకునుంటుంది. అటు పోలేడు. అందుకే వెళ్ళిపోవడానికే నిర్ణయించుకున్నాడు.



చూస్తూవుండగానే పర్లాకిమిడి పొలిమేరలు దాటి

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు



జరిగిన కథ

రాజావారి బావమరిది సూర్యప్రకాశవర్మను రాజగురువు కృష్ణశాస్త్రిగారిని ఎవరో ఆగంతకులు ప్యాలెస్‌లో హత్య చేస్తారు.

కార్తికేయే ఆ హత్యలు చేశాడని పోలీసులు అరెస్ట్ చేస్తారు. హత్య జరిగాక కృష్ణశాస్త్రిగారు చనిపోయేముందు చెప్పిన రహస్యాలను కార్తికేయ రాజావారికి చెబుతాడు.

స్వామిసత్యానంద యాగం చేస్తున్నాడన్నది అబద్ధమని, కావాలని మిమ్మల్ని తప్పుదారి పట్టిస్తున్నాడని చెప్పి, రాజావారి తండ్రిగారు రాయించిన వీలునామా విషయంకూడా ప్రస్తావిస్తాడు. తన జన్మరహస్యం తెలిసిన విషయం కూడా కార్తికేయ రాజావారికి చెప్తాడు.

కార్తికేయకు జైలు సెల్లో మర్మయోగి తారసపడతాడు. కార్తికేయగురించి జరిగింది జరిగినట్లు చెప్పేసరికి అతను సంభ్రమాశ్చర్యాలకు లోనవుతాడు. సాదూభాయ్ తన మనుషులతో పర్లాకిమిడి చేరుకుంటాడు.

కార్తికేయను అంతం చేయడానికి కిట్టప్పనాయుడితో సమావేశమవుతాడు. తెల్లవారుఝామున మర్మయోగి కార్తికేయను లేపుతాడు. అప్పటికే మర్మయోగి తన శక్తితో అక్కడ ఉన్న కానిస్టేబుల్స్ అందరి స్పృహ పోయేలా చేస్తాడు. మర్మయోగితో పారిపోయేందుకు సిద్ధమవుతాడు కార్తికేయ. తర్వాత చదవండి.

దూసుకుపోసాగింది జీప్. అప్పటికి సమయం మూడున్నర గంటలు దాటింది. ఆశ్చర్యపరిచే విషయం ఏమంటే జైలునుంచి బయటపడ్డారు సరే.

ఇప్పుడు రూట్ చెప్పాల్సింది మర్మయోగి. ఎందుకంటే కార్తికేయకు తన గురువువద్దకు తీసుకువెళతానంటూ మాటిచ్చారాయన. కాని పోలీసుల బెడద నుండి తప్పించుకుని సాధ్యమయినంత దూరంగా వెళ్ళిపోవాలన్న ఆలోచనలో నిమగ్నమైన కార్తికేయ ఆ విషయం మర్చిపోయాడు.

ఎటు వెళ్ళాలని మర్మయోగిని అతడు రూట్ అడగలేదు. ఆయన చెప్పనూలేదు.

హెడ్‌లైట్ల కాంతిలో జీప్ దూసుకుపోతూనే ఉంది. మర్మయోగి ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. తూరుపు తెలతెలవారే వేళకి పర్లాకిమిడి నూటయాభై కిలోమీటర్ల దూరంలో ప్రయాణం చేస్తోంది జీప్.

సాదూభాయ్ కారు పోలీస్‌కంట్రోల్ రూమ్‌వద్దకి చేరుకునేసరికే అక్కడంతా అల్లకల్లోలంగా ఉంది. నైట్ డ్యూటీ స్టాఫ్ ఎవరూ ఇళ్ళకు పోలేదు.

ఎస్.పి. కమీషనర్ మొదలయిన పోలీసు ఉన్నతాధికారులంతా వచ్చున్నారు. ఖైదీలిద్దరూ ఎలా తప్పించుకున్నారో అర్థంగాక బుర్రలు చించుకొంటున్నారు. పోలీసులు అటూ ఇటూ పరుగులు, బయట జనం చేరిపోయి విచిత్రంగా చూస్తున్నారు.

ఎవడో పిచ్చోడు తప్పించుకుపోయాడంటే ఇంత హైరాన ఉండేదికాదు. అది పెట్టీకేస్‌లాంటిది.పట్టించుకునేవాళ్ళు కాదు. కాని జంట హత్యల కేసులో నిందితుడైన కార్తికేయ తప్పించుకుపోవటం పెద్దఇష్యూ.

ఉన్నతాధికారులనుంచి స్టాఫ్‌కి తిట్లు చివాట్లు షరా మామూలే. ముమ్మరంగా ఎంక్వయిరీ సాగుతోంది లోన. అప్పటికే ఒక సర్కిల్, ఒక ఎస్సైతో కూడిన పోలీసుబృందం ప్యాలెస్‌కు బయలుదేరి వెళ్ళింది. షెల్టర్‌కోసం కార్తికేయ ప్యాలెస్‌కు పారిపోయివుంటాడని వాళ్ళ నమ్మకం.

కార్తికేయ తప్పించుకున్న విషయం తెలిసి ఎవరు సంతోషించినా లేకున్నా సాదూభాయ్ ఆనందానికి మాత్రం హద్దులేకుండా పోయింది. సందేహం తీరిపోయింది. జైలునుంచి తప్పించుకోగానే ఇంటికి వెళ్ళి జీప్ తీసుకుని పారిపోతున్నాడు.

వాడు ఎంత దూరమైనా పారిపోవుగాక. ఇక తన నుంచి తప్పించుకోలేడు. రూట్ ఇండికేటర్ ఉన్నంత వరకు వాడు మిస్సవుతున్నాడన్న భయమే లేదు.

పిచ్చి పోలీసులు వాడు ఇంకా ఇక్కడే ఎక్కడో ఉంటాడని వెదుకులాడుతున్నారు.

"కిట్టప్పనాయుడు! వచ్చేయండ్రా, హోటల్ ఖాళీ చేసి వెంటనే ఇక్కడికి వచ్చేయండి. నేను చెప్పిందే నిజమైంది. మనం పర్లాకిమిడి వదిలి వెళ్ళిపోతున్నాం. త్వరగా వచ్చేయండి..." అంటూ కిట్టప్పనాయుడికి ఫోన్ చేశాడు హుషారుగా.

ఫోన్ చేసిన అర్ధగంటలోపే కిట్టప్పనాయుడి వర్గం తమ వ్యాన్‌లో వచ్చి చేరారు. ముందు సాదూభాయ్ వర్గం, కారువెనకే కిట్టప్పనాయుడి వర్గం వ్యాను రెండు వాహనాలు శరవేగంతో కార్తికేయ ప్రయాణిస్తున్న రూట్‌లో దూసుకుపోనారంభించాయి.

ఈలోపల - ప్యాలెస్‌కు వెళ్ళిన పోలీసు బృందానికి అక్కడా చుక్కెదురయింది. అనూహ్యంగా ప్యాలెస్ మొత్తం మిలిటరీ కంట్రోల్లో కన్పించింది.

మెషీన్‌గన్స్, రివాల్వర్లతో ఎటుచూసినా మిలిటరీ జవాన్లు అప్రమత్తంగా కాపలా తిరుగుతున్నారు. అనుమతి లేకుండా ఈగ కూడా లోనికి పోలేదు, బయటికి రాలేదు.

ఈ పరిస్థితి ఏమిటో పోలీసులకి అర్థంకాలేదు. నిన్నటివరకు ప్యాలెస్ రాజావారి సొంత సెక్యూరిటీ గార్డ్స్ అధీనంలో ఉంది. ఉన్నట్టుండి ఏమైంది? సర్కిల్, ఎ.ఎస్.పి. మిలిటరీ కమాండర్‌ను కలిసి మాట్లాడారు. పరిస్థితి వివరించారు.

లోనకు పోయి సోదా చేయాలి అన్నారు. అందుకు మిలిటరీవాళ్ళు అంగీకరించలేదు.

"నో నో... మాకు తెలిసి ఇంతవరకు ఎవరూకూడా ప్యాలెస్‌లోకి పోలేదు. మా కన్నుగప్పి లోపలికి వెళ్ళటం సాధ్యం కాదు... అయినా మీరు అడుగుతున్నారు కాబట్టి రాజావారితో ఒకసారి మాట్లాడి చూస్తాను.



ఆసక్తుల సారూప్యం

మహానటితో నటిస్తున్న కీర్తిసురేశ్ మహా జోరుమీదున్నది. తనకూ,సావిత్రిగారికి కామన్ ఇంట్రెస్ట్‌లు చాలా ఉన్నాయంటూ చెప్తోంది.

సావిత్రి గురించి తెలుసుకోవడానికి కీర్తి బోల్డెంత హోమ్‌వర్క్ చేసిందట.

సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరిని కలిసి మాట్లాడినప్పుడు ఇలా సావిత్రికీ, తనకు ఆసక్తులలో సారూప్యం ఉందని తెలిసిందట.

"విజయ చాముండేశ్వరిగారు వాళ్ళ అమ్మగారి అలవాట్లు, అభిరుచుల గురించి ఎన్నో విషయాలు చెప్పారు. తర్వాత నాకు నాలుగు పేజీల ఉత్తరం పంపారు. అది చదివి ఆశ్చర్యపోయా.

ఎందుకంటే సావిత్రిగారికి, నాకు చాలా ఆసక్తుల సారూప్యం ఉంది. టీ, స్విమ్మింగ్, క్రికెట్, కార్ డ్రైవింగ్ వంటివి మా ఇద్దరి ఇష్టాలు" అని వివరించింది కీర్తిసురేశ్.

"ఆయన అనుమతిస్తే మా అభ్యంతరం లేదు" అంటూ రాజా విష్ణు చంద్రగజపతి మహదేవ్‌గారికి ఫోన్‌చేసి విషయం చెప్పాడు కమాండర్.

"ఏ లేదు..." అని అన్నారు వెంటనే రాజావారు చాలా ఆగ్రహంగా-

"మా మేనల్లుడు జైలునుంచి తప్పించుకొని ఉండుగాక. అతను ఇక్కడికి రాలేదు. ఆ విషయం మీకు, మాకు కూడా తెలుసు.

ఇప్పుడు సోదా నిమిత్తం పోలీసుల్ని లోనికి అనుమతిస్తే అది మీ సెక్యూరిటీకే అవమానం. వాళ్ళ చావు వాళ్ళు చస్తారు. వెనక్కి పంపించేయండి" అంటూ నిష్కర్షగా శాసించారు రాజావారు.

దాంతో ముఖాలు దించుకొని వెనుతిరిగింది పోలీసు బలగం. వాస్తవానికి కార్తికేయ జైలునుంచి తప్పించుకున్న విషయం ముందుగా రాజా విష్ణు చంద్ర గజపతి మహదేవ్‌గారికే తెలిసింది.

పర్లాకిమిడి వదిలి నూరు కిలోమీటర్లు క్రాస్‌చేయగానే తన సెల్ నుంచి ఫోన్‌చేసి రాజావారికి జరిగినదంతా చెప్పాడు కార్తికేయ.

అప్పటికి తెల్లవారుజాము అయిదు గంటల సమయం. కార్తికేయ తప్పించుకున్నందుకు సంతోషించాలో, కేసు మరింత బలపడుతుందని బాధపడాలో రాజావారికి అర్థంకాలేదు. "కార్తీ! నువ్వు పారిపోయి తప్పుచేస్తున్నావనిపిస్తోందిరా. నీమీద హత్యానేరం మరింత బలపడుతుంది. పోలీసులతో వ్యవహారం ఇది. ఆలోచించావా...?" అని అడిగారు రాజావారు బాధాతప్త హృదయంతో.

"ఇప్పుడు నాకు కేసు ముఖ్యంకాదు మావయ్యా. నా సంజానిని దక్కించుకోవటం ముఖ్యం. ఆ పని మీదే వెళుతున్నాను. మీరు బాధపడకండి.

సంజానిని భద్రంగా చూసుకోండి. వీలయినంత త్వరగా వచ్చేస్తాను. ఇవాళనుంచి మీ ఫోన్‌లమీద పోలీసు నిఘా ఉంచే ప్రమాదం వుంది. కాబట్టి ఇక నా ఫోన్‌కోసం ఎదురుచూడొద్దు..." అంటూ హెచ్చరించి అవతల లైన్ కట్ చేశాడు కార్తికేయ.

రాజావారి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

కొందరి జాతకాల్లో కష్టాలు కన్నీళ్ళు తప్ప సుఖం అనేది మచ్చుకయినా కనబడదు. అదేమిటోగాని కార్తికేయకు చిన్నప్పట్నుంచి కష్టాలే.

తనకు అల్లుడై సుఖసంతోషాలతో జీవించాల్సినవాడు, లోకోపకారం చేసి గొప్ప పేరుప్రఖ్యాతులు పొందాల్సినవాడు తిరిగి కష్టాలపాలయ్యాడు. అదీ తన కూతుర్ని ప్రేమించి తనకన్నా మిన్నగా తన కూతుర్ని ప్రేమిస్తున్నాడు వాడు.

వీళ్ళ ప్రేమకే పరీక్ష ఆరంభమైంది. ఏమైపోతారో ఏం జరగనుందో అర్థంగావటంలేదు. రాజాలా తిరగాల్సినవాడు ఒక దొంగలా పారిపోతున్నాడు.

చాలాసేపు కుమార్తె మేఘనా సౌందర్యానంద సహానాదేవి పక్కనే కూచుని మూగవాడిలా రోదించారు రాజావారు. ఉలుకూ పలుకూ లేకుండా శవంలా పడున్న కన్నకూతుర్ని చూస్తుంటే ఆయన గుండె తరుక్కుపోతోంది.

ఇంతలో పరిచారికలు లేవటం గమనించి లేచి తన మందిరానికి వచ్చేశారు.

ఈ లోపల - తెల్లవారేసరికి అటు మున్నలూరు నుంచి కృష్ణశాస్త్రిగారి మేనల్లుడు వేదాచారి, కొడుకులు బంధువర్గంలోని కొంతమంది పురుషులు అంతా పర్లాకిమిడి చేరుకున్నారు, శవాన్ని తీసుకు వెళ్ళడానికి. ఇటు విజయపురి నుంచి తన బావమరిది సూర్యప్రకాశవర్మ బంధువులూ వచ్చిచేరారు శవాన్ని తీసుకువెళ్ళటానికి. సుమారు పదకొండుగంటల తరువాతగాని పోస్ట్‌మార్టం జరిపించి శవాల్ని బంధువులకు అప్పగించలేదు పోలీసులు.

అంతా శోకసముద్రమయింది.

అంత్యక్రియలకు తర్వాత జరిపించాల్సిన కార్యక్రమాలకు ఏ లోటూ రాకుండా కోట్లలోనే డబ్బు ఇచ్చి ఇరువర్గాల్నీ పంపించారు రాజావారు.

సంస్థానానికి చెందిన రెండు వాహనములు శవాలను తీసుకుని బయలుదేరి వెళ్ళాయి.

నిజానికి తన బావమరిది సూర్యప్రకాశవర్మ అంత్యక్రియలకు హాజరుకావటానికి తనూ విజయపురి వెళ్ళాలి. కాని ప్యాలెస్‌లో కూతురిని ఒంటరిగా వదిలిపోలేక ఆగిపోయారు. ఇది జరిగిన మూడో రోజున మరో ముఖ్య సంఘటన జరిగింది.

కృష్ణశాస్త్రిగారు మరణ సమయంలో ఈ అనర్థాలన్నిటికీ మూలకారణం తన తండ్రి రాజా రామచంద్ర గజపతి మహదేవ్ వ్రాయించిన వీలునామా కావచ్చని కార్తికేయతో చెప్పారట.

ఆ వీలునామా గురించి ఇంతవరకు తనకు తెలీదు. తెలీకుండా తన తండ్రి తగిన జాగ్రత్తలు తీసుకునుంటారు. తనమీద ఆయనకు గల కోపం, ద్వేషం అలాంటివి. తన మాటకు ఎదురుచెప్పిన ఎవరినీ క్షమించేవారు కాదు.

వీలు చూసుకుని వెదికితీసి అందులో ఏం రాసుందో చూద్దామనుకున్నారు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్. ఆ అవసరం లేకుండానే విషయం



తెలియజెప్పిన ముఖ్య సంఘటన అది.

పర్లాకిమిడి సంస్థానానికి చెందిన సివిల్ కేసులు గాని క్రిమినల్ కేసులుగాని లావాదేవీలన్నీ చూసుకునే లాయర్ కుటుంబం ఒకటుంది.

లాయర్ హరినారాయణ గుప్తా. ఈయన పేరు మోసిన లాయరు. ఆయన కొడుకులు ఇద్దరూ కూడా లాయర్లే. చాలామంది జూనియర్‌లు ఆయన వద్ద పనిచేస్తుంటారు.

ఆయన తండ్రి శంకరనారాయణ గుప్తా కూడా పెద్ద పేరున్న లాయరు. రాజా రామచంద్ర గజపతి మహదేవ్‌గారి హయాంలో ఆయన లాయరు. వీలునామా వ్రాసిందికూడా ఆయనే అయివుంటారు.

ఆయన పోయాక హరినారాయణ గుప్తా అంతా చూసుకుంటున్నాడు. ఆయన కటక్‌లో ఉంటాడు. సాధారణంగా లండన్ నుంచి వచ్చినప్పుడంతా హరి నారాయణ గుప్తాను ప్యాలెస్‌కు పిలిచి కేసులు లావాదేవీల గురించి చర్చించటం రాజావారి అలవాటు.

కాని ఈ ప్యాలెస్‌లో పరిస్థితులు బాగోలేనందున లాయరుకు ఫోన్ చేయనే లేదు. అయినప్పటికీ ఆ రోజు హరినారాయణ గుప్తా ఇద్దరు జూనియర్‌లతో కలిసి పర్లాకిమిడి రావటం విశేషం.

కారు దిగుతూనే ప్యాలెస్ మిలిటరీ ప్రొటెక్షన్‌లో ఉండటం చూసి హరినారాయణ గుప్తా నిర్ఘాంత పోయాడు. సంస్థాన లాయర్‌గాబట్టి లోనికి సులువుగానే అనుమతి లభించింది.

ఒక పరిచారిక లాయర్ బృందాన్ని సరాసరి రాజావారి మందిరంలోకి తీసుకువెళ్ళి వదిలింది. అప్పటికే అక్కడ రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ ఎదురుచూస్తున్నారు.

లాయరు హరినారాయణ వయసు కూడా రాజావారి వయసే. ఇద్దరి మధ్య స్నేహం కూడా ఉంది. అందుకే మర్యాదలు పాటించరు.

"అనుకోకుండా వచ్చావ్. చాలా సంతోషంగా ఉంది హరి. అంతా బాగున్నారా? కూచోండి" అని అంటూ ఎదురుగా సీట్లు చూపించారు రాజావారు.

"మేం బాగానే ఉన్నాం రాజా. ఇక్కడి పరిస్థితులే నన్ను కలచివేస్తున్నాయ్.

లండన్ నుంచి రాగానే ఎప్పుడూ ఫోన్ చేసేవాడివి. ఈసారి పలకరింపే లేదు" కూచున్నాక అడిగాడు లాయరు హరినారాయణ.

"మా సంస్థానాన్ని రాహువు పట్టుకుంది హరి. మింగుతుందో వదిలేస్తుందో తెలీదు. అంతా తల్లకిందులైంది. ఆ బాధలో ఏదీ గుర్తులేకుండాపోయింది" అన్నారు విచారంగా రాజావారు.

"అదేగా అర్థంగావటంలేదు. పేపర్లలోనూ, టి.వి.ల్లోనూ సంస్థానంమీద రకరకాల కథనాలు వినిపిస్తున్నాయి. కృష్ణశాస్త్రిగారు, సూర్యప్రకాశవర్మగారు హత్యకు గురికావటం దిగ్భ్రాంతి కలిగించింది.

హంతకుడు కార్తికేయ పోలీస్‌స్టేషన్ జైలునుంచి తప్పించుకున్నట్టుగా దారిలో న్యూస్ తెలిసింది. ముఖ్యంగా రాకుమారి కోమాలో ఉండటం చాలా బాధ కలిగించింది. ఓసారి చూసిపోదామని కటక్ నుంచి నేరుగా ఇక్కడికే వస్తున్నాను. ఏమైందసలు?" అని అడిగాడు హరినారాయణ.

అంతలో పరిచారిక అందరికీ టీలు తెచ్చి అందించింది. టీలు తాగాక ఖాళీ కప్పులతో ఆమె వెళ్ళిపోయే వరకు ఆగి తర్వాత జరిగింది క్లుప్తంగా వివరించారు రాజావారు. అది విని విస్మయంతో వెంటనే ఏమీ మాట్లాడలేకపోయాడు లాయరు హరినారాయణ. ఆయన అసిస్టెంట్లు ఇద్దరూ మౌనంగాచూస్తున్నారు.

"నమ్మలేకపోతున్నాను రాజా. రాకుమారి ఎలా ఉంటుందో ఇంతకాలం ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నావు. కాని స్వామి సత్యానందమూలంగా గుట్టు రట్టయింది. చూస్తూంటే ఇది ఆయన కావాలనే చేసినట్టుంది" అన్నాడు.

"కార్తికేయ, కృష్ణశాస్త్రి ఇద్దరూ కూడా ఇదే అనుమానం వ్యక్తంచేశారు"

"కార్తికేయ అంటే ఆ జంట హత్యల నేరస్తుడే గదా?" అన్నాడు.

"లేదు హరి. హత్యలు అతను చేయలేదు. శత్రువులు అతన్ని తెలివిగా ఇరికించారు"

"అంటే?"

"కార్తికేయ ఎవరో కాదు. స్వయంగా నా మేనల్లుడు. అల్లుడు కావలసినవాడు. అంతా బాగుంటే ఈసరికి పెళ్ళి శుభలేఖలు పంచిపెట్టి పెళ్ళిపనులు ఆరంభించాల్సిన సమయం.

శుభసమయంలో అశుభం జరిగింది. మంగళకరం కావలసిన ఘడియల్లో అమంగళం ఏర్పడింది. ఏం చెప్పను?

నా సోదరి ఉమామహేశ్వరి చంద్రబాల కొడుకే ఈ కార్తికేయ. ఆమె కులం తప్పి ప్రేమించి పెళ్ళి చేసుకుందని పగ, ద్వేషంతో రగిలిపోయిన నా తండ్రి తన మనుషులతో వాళ్ళని గాలించాడు.

కన్నకూతురు, అల్లుడు అనికూడా చూడకుండా దారుణంగా చంపించిన క్రూరాత్ముడు మా తండ్రి. ఆయన ఆంక్షలు ధిక్కరించి శవాలకు దహనసంస్కారాలు జరిపించాను. పసివాడిని కూడా చంపించేస్తాడని భయపడి ఒక అనాథాశ్రమంలో వాడిని వుంచి రహస్యంగా అనాథలా పెంచాను.

ఈ కారణాల దృష్ట్యా మరణ సమయంవరకు తండ్రీ-కొడుకులకు మాటలు లేవు..." అంటూ చెప్పుకువచ్చారు రాజావారు. లాయరు హరినారాయణ గుప్తా బాధగా చూశాడు.

'రెయిడ్' జర్నీ సూపర్

తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న గాయత్రి బాలీవుడ్‌లోనూ ఛాయిస్ దక్కించుకున్నది. అజయ్ దేవగణ్ 'రెయిడ్'లో నాన్-గ్లామరస్ రోల్ పోషిస్తున్నది.

"లక్నో గాళ్ ముక్తా యాదవ్‌గా నటిస్తున్నా. అసలు స్కిన్ షో వుండదు. మేకప్‌కూడా కనీస మాత్రంగా వుంటుంది. పాత్ర అవకాశం రావడానికి ముందు అనేక రౌండ్ల ఆడిషన్ జరిగింది.

అజయ్ దేవగణ్, ఇలియానాలతో తెర పంచుకోవడం ఆనందంగా వుంది.

తెలుగులో హారర్-కామెడీ చిత్రంలో పోసాని మురళిగారి కూతురిగా నటిస్తున్నాను. ఇది ఏప్రిల్‌లో విడుదలవుతుంది" అని తెలిపింది గాయత్రి.

హాటు ఘాటు పోజులు

సినిమాల్లో గ్లామర్ ఒలికించడంతోపాటు హాటు హాటు ఫోటోషూట్‌లతో అమీజాక్సన్ చూపరులను చిత్తుచేస్తూవుంటుంది.

ప్రస్తుతం 'రోబో 2.0' సినిమా విడుదల కోసం ఆరాటపడిపోతున్నది.

ఈ చిత్రం తనకు మళ్ళీ క్రేజ్ తెచ్చి పెట్టగలదని ఆశపడుతున్నది. చేసే పని అంతగా లేకపోవడంవల్లనేమో తన బాయ్‌ఫ్రెండ్ జార్జిపయోనెట్‌తో చెట్టాపట్టాలేసుకుని అదేపనిగా తిరగడమేకాక, ఇద్దరూ కలిసి దిగిన ఫోటోల్ని సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేస్తోంది కూడా.

త్వరలో వీళ్ళిద్దరి పెళ్ళి అన్న కబురూ లేకపోలేదు. 'రోబో 2.0' సినిమా విడుదలతర్వాత ఏం జరుగుతుందో చూద్దాం.



"ఇప్పుడర్థమయింది రాజా. రాజా రామచంద్ర గజపతి మహదేవ్‌గారు ఎందుకు అలా వీలునామా రాయించారో అంతా ఇప్పుడు అర్థమయింది" అన్నాడు లాయరు హరినారాయణ గుప్తా.

ఆశ్చర్యంగా చూశారు రాజావారు. ఆ విల్లు గురించి నీకు తెలుసా?" అని అడిగాడు.

"తెలుసు. రాసింది మా డాడీ శంకరనారాయణ గుప్తాగారు. నాకు తెలీకుండా ఎలా ఉంటుంది?"

"నాతో ఎప్పుడూ ఒక్కమాటైనా చెప్పలేదే?"

"నీకు తెలిసే వుంటుందనుకున్నాను. ఆపైన అవసరపడితేతప్ప నీవుగా చెప్పకూడదంటూ మా డాడీ మాట తీసుకున్నారు. అంటే అసలు ఈ విల్లుగురించే ఇంతవరకూ నీకు తెలీదా?" అనడిగాడు.

"తెలీదు హరి. అస్సలు నాకు తెలీదు. మరణ సమయంలో కృష్ణశాస్త్రిగారు వీలునామా ప్రసక్తి తెచ్చారట. అనర్థాలు అన్నింటికీ అదే కారణం కావచ్చని సందేహపడ్డారట. కార్తికేయ చెప్పాడు. అదే నేను తొలిసారిగా దీనిగురించి వినటం.

ఆ విల్లు నకలు మా డాక్యుమెంట్‌ల గదిలో ఉందేమో వెదికి చూద్దామంటే పరిస్థితులు బాగోక ఇంతవరకు ఆ పని చేయలేకపోయాను"

"ఓ మైగాడ్... రాజా. ఇంత కీలక విషయం ఇంత వరకు నీకు తెలియదంటే నమ్మలేకపోతున్నాను. సుమారు ఇరవై రెండేళ్ళ క్రితంనాటి విల్లు అది.

అప్పట్లోనే ఒరిజినల్ డాక్యుమెంట్లు కోర్టులో రిజిష్టర్ చేయబడ్డాయి. వాటి నకళ్ళలో ఒకటి హైకోర్టులో ఉంది.

ఒకటి లాయర్‌గా మా తండ్రిగారి వద్ద ఉంది. ఒక ప్రతి ఖచ్చితంగా ఇక్కడే ప్యాలెస్‌లో ఉంటుంది.



అర్హత లేని సోనియాగాంధీ ప్రధాని పదవి ఆశించినందునే 1999లో నేను కాంగ్రెస్‌నుండి బయటకు వచ్చా. -శరద్‌పవార్, ఎన్.సి.పి. నేత

మరో నకలు పళనికుమార శక్తి పీఠానికందించబడినది..." అని అంటూ వివరించాడు లాయరు హరినారాయణ గుప్తా.

"కుమార శక్తిపీఠానికా..." అంటూనే మాటలు మధ్యలోనే ఆపేసి విస్మయంతో చూశారు రాజావారు. చూస్తూంటే ఇదేదో కృష్ణశాస్త్రి సందేహాన్ని బలపరుస్తున్నట్టే ఉంది.

"అవును. విల్లులో ముఖ్యాంశం అదేగదా. నమ్మలేని విచిత్రమయిన నిర్ణయం ఇందులో కన్పిస్తుంది. నీమీద తనకున్న ద్వేషాన్నంతా విల్లులో చూపించారు మీ డాడీ. ఎందుకయినా మంచిదని మా దగ్గరున్న విల్లు నకలుకు మరో నకలు తీసి వెంటతెచ్చాను. నువ్వే చూడు... వన్ మినిట్!" అని అంటూ లాయరు హరినారాయణ గుప్తా తన బ్రీఫ్‌కేస్ తెరిచి తనదగ్గర వున్నటువంటి ఆ వీలునామా ప్రతిని తీసి రాజావారి చేతికి ఇచ్చాడు.

చాలా సింపుల్‌గానూ, క్లియర్‌గా ఉన్నవీలునామా కాపీ అది.

మొత్తం కూడా ఐదు పేజీలకు మించదు. వీలునామా దస్తూరివద్ద లాయరు శంకరనారాయణ గుప్తా సంతకం ఉంది. సాక్షి సంతకాల్లో ఒకటి కృష్ణశాస్త్రి తండ్రి సంతకం ఉంది.

అప్పట్లో ఆయనే సంస్థాన రాజగురువు. ఇక రెండో సాక్షి సంతకం మునిమాణిక్యవర్మది.

ఈ మునిమాణిక్యవర్మ ఎవరో చప్పున గుర్తు రాలేదు రాజావారికి.

ఆయన తన బావమరిది సూర్యప్రకాశవర్మకు బాబాయి వరసవుతాడు. మూడునిమిషాలు ఆలోచించాక ఆయన గుర్తుకువచ్చాడు.

అప్పుడప్పుడూ వచ్చి కొద్దిరోజులు వుండివెళ్ళేవాడు. అయితే ఆ వీలునామా వ్రాయించిన తన తండ్రిగాని, వ్రాసిన లాయరుగాని, సాక్షులుగాని ఎవరూ ఇప్పుడు బ్రతికి లేరు. కాని ఈ వీలునామా ఇప్పుడు వివాదాస్పదం కానుంది.

అసలు అందులో ఏం రాసుంది? చదువుతున్నటువంటి రాజావారి ముఖం వివర్ణమయింది.

ఒకటికి రెండుసార్లు చదివి నిర్ఘాంతపోయారు. ఆశ్చర్యం, కోపం, ఉక్రోషం మూకుమ్మడిగా ఆయన ముఖంలో ప్రతిఫలిస్తుండగా విల్లును పక్కన పడేసి కాసేపు మౌనంగా ఉండిపోయారు.

ఆ విల్లు ప్రకారం పర్లాకిమిడి సంస్థానానికి చెందిన స్థిరచరాస్తులన్నిటికీ వారసురాలు రాకుమారి మేఘనా సౌందర్యానంద సహనాదేవిగా పేర్కొనబడింది.

ఆమె తండ్రి అయిన రాజా విష్ణుచంద్రగజపతి మహదేవ్ కేవలం ఆమెకు గార్డియన్‌మాత్రమే. స్థిరాస్తులు వేటినీ అమ్మే హక్కు ఆయనకు లేదు.

ఆ విధంగా సంస్థానాన్ని మనవరాలికి కట్టబెట్టిన రాజా రామచంద్ర గజపతి మహదేవ్ తన కొడుకు విష్ణుచంద్ర గజపతి మహదేవ్‌ను డమ్మీచేసి తన కోపం, ద్వేషం తీర్చుకున్నాడు.

ఇంతవరకు అయితే అంతగా పట్టించుకోవలసిన అవసరం లేదు... కొడుకుమీది ద్వేషంతో ఆయన ఏమయినా రాయించివుండొచ్చు. కాని మనవరాలు జీవితం భవిష్యత్తులో రిస్క్‌లో పడుతుందని ఆయన ఊహించివుండడు.

ఇంకా ఉంది

చిలిపి

ఆడపిల్లలంతా డిగ్రీలు చదువుతున్నారు ఎందుకు?
ఇంటిదగ్గర అయితే అంట్లు తోమాల్సివస్తుందని.

చల్లకొచ్చి ముంత దాస్తారెందుకని?
మరో ముంతతో ఇస్తారని.

రద్దీ రోడ్లపై ప్రమాదాలు అరికట్టాలంటే?
అందమయిన అమ్మాయిలను అనుమతించకుంటే సరి!

పశువుల డాక్టర్ సుబ్రహ్మణ్యం మీరేకదూ?
అవును. మీకేమైనా జబ్బు చేసిందా?

అన్నిటికంటె కష్టమైంది?
కుడిచేత్తో కుడిచెంపమీద కొట్టటం.

పెద్దయ్యాక నువ్వు ఏమవుతావు బాబూ?
ముసలివాడినవుతాను.

దేశంలో చిల్లర ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
బస్సు కండక్టర్ల జేబుల్లో.

ఊరికే జుట్టు ఊడిపోతోంది. ఏం చెయ్యను డాక్టర్?
దువ్వుకోవడం మానేస్తే సరి.

ఆడవాళ్ళకు నడుము వెడల్పుగా ఉంటుందెందుకు?
మంచినీళ్ళ బిందె పెట్టుకోవడానికి.

పర్సనల్ ఎజెండా

ఇషాగుప్తా

ఫొటో షూట్స్ విషయానికి వస్తే ఇషాగుప్తా ముందువరుసలో వుంటుంది. సామాజిక మాధ్యమంలో ఆమెకు దక్కే లైకులకు లెక్కే లేదు. 2007లో మిస్ ఇండియా ఇంటర్నేషనల్‌గా విజయం సాధించాక సినీ ప్రపంచంలోకి వచ్చేసింది.

2010 నాటి కింగ్‌ఫిషర్ క్యాలెండర్‌లో ఆమె ఒలికించిన అందాలకు కొదవలేదు. తన అందాల రహస్యాలను వివరించింది.

▸ **నా బ్యూటీ రెజిమ్ :** ప్రతిరోజూ నీరు చాలా ఎక్కువగా తాగుతుంటా. ఏది తిన్నా ఆరోగ్యంగా, పోషకాలతో ఉండే విధంగా జాగ్రత్త వహిస్తాను. ల్యాక్టోస్ ఇన్‌టాలెరెంట్ కావడంతో పాలు తీసుకోను. దీనివల్ల స్వీట్స్‌కు దూరంగా వుండగలుగుతున్నాను. చర్మం కాంతివంతంగా మెరిసేందుకు క్రమం తప్పకుండా వర్కవుట్లు చేస్తుంటా. ఎంత స్వేదం వస్తే చర్మం అంత బావుంటుందని విశ్వసిస్తా

▸ **నా చర్మ సంరక్షణ :** ఎప్పుడూ మాయిశ్చరైజ్ చేసుకుంటుంటా. దానికితోడు పడుకోవడానికి ముందే మేకప్ పూర్తిగా తొలగించుకుని, ముఖం కడుక్కుంటాను. ఎల్ అక్సిటేన్ ఆయిల్స్ వ్యక్తిగతంగా వాడుతుంటా.వీటివల్ల చర్మం మెరుపులీనుతుంది

▸ **శిరోజాల పరిరక్షణ :** రెగ్యులర్‌గా హెయిర్ స్పా చికిత్సలు తీసుకుంటాను. మెంతులు నానబెట్టిన నీరు, పెరుగు, నూనె కలిపిన మిశ్రమం శిరోజాల సమస్యల్ని పరిరక్షిస్తుంది

▸ **నా మేకప్ బాక్సులో :** మస్కారా, లిప్‌బామ్ వుంటాయి

▸ **నా అందాల రహస్యం :** నేను నా కళ్ళపై కాని, పెదవులపై కాని ఫోకస్ చేస్తుంటా

▸ **ఆహార విధానాలు :** స్ట్రిక్ట్‌గా వేగన్ డైట్ అనుసరిస్తుంటా. క్యాలరీలపై ఓ కన్నేసి వుంచుతా. మలినాలను వెలికి నెట్టేయడంకోసం యాపిల్‌సిడార్ వెనిగర్ కలుపుకుని ఓ గ్లాసు గోరువెచ్చని నీరు తాగుతా

▸ **నా ఫేవరెట్ :** అంకుల్ చిప్స్

▸ **వ్యాయామ కార్యక్రమాలు :** మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్, పిలేట్స్, డ్యాన్స్

▸ **స్టైల్ స్టేట్‌మెంట్ :** సౌకర్యం

▸ **ఫేవరెట్ డిజైనర్ :** నిఖిల్ మెహ్రా

▸ **వాడే షూ బ్రాండ్స్:** జిమ్మి చో,గ్యుసెప్పె జనొట్టి

▸ **ఇష్టపడే పర్‌ఫ్యూమ్ :** సాల్వటొర్ ఫెర్రగమో పర్‌ఫ్యూమ్స్

▸ **నా స్టైల్ ఐకాన్లు :** రేఖాజీ, ఆండ్రే, హెప్‌బర్న్, వారి స్టైల్ వసివాడనిది

COURTESY : SAVVY





ఫ్లాట్ ఫుట్

మనిషిని నిరంతరం మోసేవి, ఎక్కడికైనా తీసుకువెళ్ళేవి పాదాలు. కాని వాటిగురించి మనుషులు అంతగా పట్టించుకోరు.

ఆదిమ మానవుడు తన ఆహారంకోసం వేగంగా నడవాలి. పరిగెత్తాల్సివచ్చేది. చెట్లమీదనుండి దూకాల్సివచ్చేది. ఇప్పటికీ అటువంటి పనులు ఆటలలో అవసరం అవుతుంటాయి.

అటువంటి సమయంలో ఒత్తిడి వెన్నుమీద పడకుండా సహకరించి, స్ప్రింగ్‌లాగా పనిచేస్తాయి ఆ ఎముకలు, కండరాలు, లిగమెంట్స్ దానితోపాటుగా ఒంపు తిరిగిన పాదం మనిషికి ఒక ప్రత్యేక వరం.

హాయిగా ఎగురుతున్నట్టుగా నడిచేందుకు సహకరించేది,నడకకు ఒక హుందాతనం ఇచ్చేది ఆ పాదపు ఒంపు. శరీరబరువును సమంగామోసేందుకు,కీలకమైన ఎత్తులువేసేందుకు సహాయపడుతుంది.



ఇబ్బంది కలిగించని నిర్మాణం

అటువంటి ఒంపు పాద నిర్మాణంలో కొందరికి లోపిస్తుంది. వారి నడకలో అరికాలు మొత్తం నేల మీద తగులుతుంది. పాదం అచ్చు చూసినప్పుడు ఆ తేడా అర్థమవుతుంది. అటువంటి పాదనిర్మాణం లోపం అని ఒకప్పుడు అనుకునేవారు.

ఆ తరహా పాదాలున్నవారు వేగంగా పరిగెట్టలేరని, సరిగ్గా ఎగిరి, గెంతులు వేయలేరని భావించి పోలీసులో, సైనికదళాలలో ఎంపికచేసేవారు కాదు. కాని ఇప్పుడు పాదంలోఒంపులేకపోవడంవల్ల పెద్దగా నష్టం లేదని పరిశోధకులు అంటున్నారు.

నడక భిన్నంగా అనిపిస్తుందేమో కాని శరీరం బరువు మోయటంలో, పరుగులో ఎటువంటి తేడా వుండదు. అందుకు సాక్ష్యం అంతర్జాతీయ పోటీలలో విజేతలుగా నిలిచిన ఆటగాళ్ళు 1996, 2000 సంవత్సరాలలో జరిగిన వరుస ఒలెంపిక్స్‌లో బంగారు పతకాన్ని 10 వేల మీటర్ల పరుగుపందెంలో అందుకున్న హెయిల్ గెబ్రె సలెస్సి పాదం 'ఫ్లాట్'.

2004, 2008 ఒలెంపిక్స్‌లో 200 మీటర్ల పరుగులో ఒక బంగారు, రెండు రజిత పతకాలు గెలుచుకున్న షాన్ క్రాఫోర్డ్‌డి అదే తరహా పాదం.

కాబట్టి పాదం రూపం అనేది ఎటువంటి ఇబ్బందీ కలిగించని నిర్మాణం. అందుకే టపటప అడుగులు వేస్తున్నారని ఎవరైనా వెక్కిరిస్తే కంగారుపడకండి.

అలాంటి పాదం రావటం మీ తప్పు కాదు. అది శారీరక లోపం అంతకన్నా కాదు. ఆ విషయం గుర్తించి నడక విషయంలో కొద్దిపాటి మార్పులు తెచ్చుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి.

షూస్ ఎంపిక

సాధారణంగా చిన్నపిల్లలలో అటువంటి 'బల్ల పరుపు పాదాలు' కనిపిస్తే కంగారుపడకండి.

12 ఏళ్ళ వయసులోగా ఆ లోపం చక్కదిద్దబడి సాధారణ పాదంలా తయారవుతుంది. ఒకవేళ ఆ తర్వాతకూడా పాదంలో సమస్య వుందనిపిస్తే నిపుణులను సంప్రదించండి. నడకను చక్కదిద్దుకునేమార్గం వారు చూపించగలుగుతారు.

- నిపుణులు పాదకండరాలు, ఎముకలను గమనించి ఏ భాగం తగినంత ఒత్తిడిని ఏ విధంగా భరించగలదో వివరించి ఏ పద్ధతిలో నడవాలో ఏ పద్దతిలో నడిస్తే సౌకర్యంగాఉంటుందో చూపిస్తారు.
- సరైన బూట్లు వాడాలి. ఎటువంటి బూట్లు ధరించటంద్వారా పాదంలో ఒంపు వస్తుందో అటువంటి షూస్‌ని ఎంపికచేసుకోవాలి.
- పాదంలో ఆ ఒంపు వచ్చేందుకు వీలైన సిలికాన్ చేసినదానిని షూలోఅమరుస్తారు.దానివలననలాభం వస్తుంది. అటువంటిదానిని పాదానికి అడుగున సాధారణ స్థితిలో కూడా ధరించగలరు.
- పాదరక్షలుగా ధరించేవి చెప్పులు అయినా పాదం మొత్తం కప్పివుంచే షూస్ అయినా వాటికి వెనకవైపు బెల్ట్ వుండి, మడమ భాగంలో గట్టిగా పట్టి వుండేలా చూడాలి. దీనివలన పాదం సరైన స్థితిలో వుంటుంది.సాధారణస్థితికి అటూ ఇటూఅవదు.
- నడక చాలా ముఖ్యమైనది. పాదం ఏ తీరున పడుతున్నదీ పట్టించుకోకుంటే మడమ, మోకాలు, నడుము భాగాలన్నింటిమీదా ఒత్తిడి పెరుగుతుంది. కొందరికి ఒకపాదంబయటకు పడుతుంటుంది. పాదం తిన్నగాకాక ఒకపక్కకు పడటం వల్ల శరీరం బరువు రెండు పాదాల మీదీ ఒకేరీతిలో పంచబడదు. ఫలితంగా ఏ పాదం అధిక బరువును మోస్తున్నదో ఆ పాదం మడమ, మోకాలునొప్పులు వస్తాయి. ఆ నొప్పి వెన్నుకు, మెడభాగానికి కూడా పాకుతుంది.

ఇటువంటి ఇబ్బందికి గురికాకుండా చూడాలంటే మనసులో స్థిరపరచుకుని, సక్రమ పద్ధతిలో పాదాలనువేస్తూ నడవటం సాధనచెయ్యాలి.

- ఇటువంటి బల్లపరుపు పాదం వున్నవారు ఒక వయసు తర్వాత ఎక్కువ సమయం నిలబడి వుండటం పరిగెత్తటం చెయ్యకూడదు. పాదరక్షలు లేకుండా అటువంటి వ్యాయామాలు చెయ్యవద్దు. ఎక్కువ సమయం షూస్ వేయకండి.
- కొన్నిరకాల ఉద్యోగాలు చేసేవారు ఎక్కువసమయం నిలబడివుండాల్సి వుంటుంది. పోలీసులు, ఆఫీసు బాయ్స్‌కి నిలబడటంతప్పదు. అలాంటివారు తప్పనిసరిగా సరైనపాదరక్షలుధరించాలి. లోపభూయిష్ట పాదరక్షలు సమస్యను పెంచుతాయి. పాద రూపానికి తగినపాదరక్ష నిజమైనరక్షణనిస్తుంది.
- పిల్లలలో 'ఫ్లాట్ ఫుట్' కనక వున్నట్టయితే వారికి పాదరక్షలు లేకుండానే భిన్నమైన నేలలమీద నడిపించండి. ఇసుక, బురద, గట్టినేలమీద నడవటం, పరిగెట్టటం వంటివి చేస్తుంటే వారి పాదాల రూపం క్రమంగా మారుతుంది.

అనిల్

Gratitude is the mother of all virtues



Bangladesh

Bangladesh is hot and wet. It rains so much that some parts of Bangladesh are flooded almost all the time!



jute

This man is harvesting jute. You can dry this useful plant and make ropes, cloth, bags and many other things from it.



Sundarbans

The Sundarbans is the world's largest mangrove forest! Uh oh... A Royal Bengal Tiger has just seen us! What do we do now?



nakshi kantha

When a woman's sari is old and worn out, she doesn't throw it away. She turns it into a nakshi kantha quilt! Each Quilt tells a story



Star Mosque

rickshaw

Let's visit the pretty Star Mosque. It has many glittering stars on its roof! This rickshaw driver can take you there. Remember to tell him how much you like his colourful rickshaw!



jamdani

Look at my pretty new Punjabi suit! It is made from a light airy cloth, called jamdani. It feels like it is made of air!

Punjabi suit

Cox's Bazaar

Did you know that the world's longest beach is in Bangladesh? Cox's Bazaar is 120 km long!



వింత విందు

కార్వేటినగరంలో శరభారాయుడనే ధనవంతుడొకడు ఉండేవాడు. అతడు ధనవంతుడన్న మాటేగాని, ఎవడికీ ఒక్కదమ్మిడీ అయినా దానం చేసేవాడు కాడు.

చెయ్యకపోతేపోయేగాని, వచ్చి అడిగినవాడినల్లా ఏదోవిధంగా ఏడి



పించి మరీ పంపుతూ ఉండేవాడు.

అతడి సంగతి తెలిసిన బిచ్చగాళ్ళూ, యాచకులూ ఆ గుమ్మమే ఎక్కేవాళ్ళు కాదు. తెలియకవచ్చినవాళ్ళు మాత్రం భంగపడిపోతూండేవాళ్ళు.

ఇలా ఉంటూండగా, ఆ నగరానికి వెంకటేశు అనే యాత్రికుడొకడు వచ్చాడు. వెంకటేశు రోడ్డుమీద నిలబడి, ఆ పూటకు ఎక్కడ భోజనం అమరుతుందా అని ఆలోచించటం ప్రారంభించాడు.

దారినపోతూన్న ఒకణ్ణి ఆపి, "బాబూ, నేను పరదేశిని. ఈ పూట నాకు దేవతార్చనకు వీలయ్యే ఇల్లు చూపగలరా?" అని అడిగాడు.

ఆ మార్గస్థుడు వెంకటేశుతో "పెట్టే ఇల్లు ఏదో చెప్పలేనుగాని పెట్టని ఇల్లు మాత్రం ఒకటి ఉంది. ఆ గడపమాత్రం ఎక్కకు!" అంటూ దూరాన కనబడుతూన్న శరభారాయుడి ఇల్లు చూపించాడు.

అందుకు వెంకటేశు "ఏం బాబూ, ఆ గృహస్థు పిల్లికి బిచ్చంపెట్టని పిసినారా?" అని అడిగాడు.

"బిచ్చంపెట్టడు సరికదా ఆ పిల్లిని పట్టుకుని తలగొరిగి మరీ పంపుతాడు!" అని అన్నాడు మార్గస్థుడు.

వెంకటేశు ఉత్తిపెంకి డిప్పకాయి. మార్గస్థుడు చెప్పినమాట వినటంతోనే ఆ శరభారాయుడి సంగతేమిటో తెలుసుకోవాలనిపించి, తిన్నగా వెళ్ళి ఆ గుమ్మమే ఎక్కాడు. తలుపు తట్టేసరికి శరభారాయుడే వచ్చి తలుపుతీశాడు.

"ఏం కావాలయ్యా నీకు?" అని అడిగాడు.

అందుకు వెంకటేశు "ఏదోనా? ఒక్కపూట భోజనం. నేను యాత్రికుణ్ణి. ఈ పూట మీ ఇంట భోజనం చేసి, సాయంకాలానికల్లా పైగ్రామం చేరుకుంటా. 'ఈ ఊరిలో అన్నదాత ఎవరూ?'అని వాకబుచేసేసరికి తమ ఇల్లు చూపారు!" అన్నాడు.

శరభారాయుడు విషపునవ్వొకటి నవ్వి, "అలాగా? సరిగ్గా నేను భోజనానికి లేద్దామనుకుంటూంటేనే వచ్చావయ్యా నువ్వు!

'అభ్యాగతే స్వయంవిష్ణుః' అని కదా అన్నారు పెద్దలు.

విష్ణుస్వరూపుడికి విందు చెయ్యాలిగాని మామూలు పదార్థాలతో తృప్తిపడి ఊరుకోరాదు కదా. కనుక, పంచభక్ష్యపరమాన్నాలూ తయారుచేయిస్తాను! ఒక్కనిముషం ఆగు!" అన్నాడు.

శరభారాయుడి మాటల్లో ఉన్న వెటకారం వెంకటేశు కనిపెట్టాడు కాని, ఏమీ ఎరుగనివానికిమల్లే నటిస్తూ "బాబూ, ఒక్క నిముషం కాదు, ఎంతసేపైనా ఆగుతాను. ఇంతకీ ఏ మాత్రం పొద్దెక్కిందిగనక!" అనేసి, అక్కడనే సావిట్లో నడుం వాల్చాడు.

తన ఇంట్లో, వాడంత చనువుగా ఆ కుర్చీలో వాలడంతో శరభారాయుడికి కోపమే వచ్చింది.

కాని, వాడికి తగిన శాస్తి ఎలాగో చేసి పంపాలి గనక ముందే తొందరపడడం ఎందుకని తమాయించాడు.

వెంకటేశు కళ్ళుమూసుకుని 'ఏం జరగబోతుందా?'అని ఆలోచిస్తున్నాడు. మరికొంచెంసేపటికి శరభారాయుడు, "లేవోయ్ విష్ణుస్వరూపా! విందు ఆరగిద్దువుగాని! ఎవర్రా అక్కడ? మాకు రెండుచెంబులతో నీళ్ళు తీసుకురండి" అన్నాడు.

వెంకటేశు కుర్చీలోనుంచి లేచి, నీళ్ళకోసం ఎదురుచూశాడు.

ఎవడూ నీళ్ళు తేకుండానే శరభారాయుడు ఎవరిచేతిలోంచో ఒక చెంబును అందుకున్నట్లూ నీళ్ళతో కాళ్ళూ చేతులూ కడుక్కుంటున్నట్లూ నటించాడు.




వెంకటేశు 'నాటకం ప్రారంభమైంద'ని గ్రహించి తనుకూడా శరభారాయుడికిమల్లేనే నీళ్ళచెంబు అందుకుని కాళ్ళూ చేతులూ కడుక్కున్నట్లు అభినయించిభోజనానికి సిద్ధమయ్యాడు.

తనతోబాటు వాడూ సిద్ధమౌతాడనుకోలేదు శరభారాయుడు.

"ఏవీ నీళ్ళు?" అని నీళ్ళు నములుతూ నిలబడతాడనుకున్నాడు.

"వీడెవడో కొంచెం అసాధ్యుడులాగే ఉన్నాడు. సరేకానీయ్, చూద్దాం" అనుకుంటూ, "రావయ్యా, భోజనాల సావిట్లోకి" అని అక్కడికి వెంకటేశుని తీసుకువెళ్ళాడు శరభారాయుడు.



అక్కడ రెండు పీటలూ, ఆ పీటల ముందు వెండికంచాలూ, ఆ కంచాల చుట్టూ చిన్న చిన్న వెండిపళ్ళాలూ, గిన్నెలూ అమర్చబడిఉన్నాయి.

అయితే కంచాలలోగాని, పళ్ళాలలో గాని, గిన్నెలలోగాని పదార్థాలేమీ లేకుండా అన్నీ ఖాళీగానే ఉన్నాయి.

శరభారాయుడు తనొక పీటమీద చతికిలపడి, అతిథిని రెండవ పీటమీదికి దయచెయ్యమన్నాడు.

ఆ సావిట్లో వంటవాడుగాని, వడ్డన వాళ్ళుగాని ఎవరూ కనపడలేదు.

శరభారాయుడు ఎవరో నెయ్యి వడ్డిస్తోంటే తాను పురిసెడు పట్టినట్టుగా నటించి, "చాలు, చాలు ఆయనకి వెయ్యి!" అన్నాడు.

వెంకటేశు ఆయనకంటే ఎక్కువగా నటించి, నిజంగా చెయ్యి నిండిపోయి నెయ్యి కారిపోతున్నట్లుగానే, "అరెరె వేసెయ్యకయ్యా బాబూ! ఆగు, ఆగు! అంటూ-

కంచంలో లేని అన్నం కలపటం ప్రారంభించాడు.

శరభారాయుడు 'వీడెవడో ఘట్టివాడే!' అని కొంచెం లోపల మెచ్చుకుంటూ, పైకి, 'అన్నం, పప్పూ రోజూ ఉండేవే, అవి కలపకు. భక్షణాలు మొదలెట్టు. ఆ గిన్నెలో రసగుల్లాలు చూడు. నవనవలాడుతూ పాకంలో ఎలాగ తేలుతున్నాయో!

పట్టుకుని రండర్రా ఇంక వడ్డించండి!" అని హుషారు చేశాడు.

"మొహమాటపడకయ్యా, వేయించుకో!"అన్నాడు వెంకటేశును.

అందుకు వెంకటేశు!! "అయ్యా, మీ వంటమనిషి ఎవరోకాని, ఆ నలుణ్ణీ భీముణ్ణీ చంపి పుట్టినట్టుగా ఉన్నాడండి. ఓహో! అమృతహస్తం" అని ఊటలూర్చుకుంటూ కంటికి కనపడనీ, చేతికి తగలనీ ఆ రసగుల్లాలు రుచి చూడసాగాడు.

"అరెరె! అలా వేసేస్తున్నావేమిటి! నాది కడుపనుకున్నావా, ఖండవిల్లి మడుగనుకొన్నావా? అయినా ఎన్నని తినగలను? తీపి మొహం మొత్తిపోయింది!" అన్నాడు, వెంకటేశు ఆ లేని వడ్డనవాడితో.

శరభారాయుడు అందుకుని, "తీపి మొహం మొత్తితే కాస్త పులిహోర నంచుకోవోయ్!

జీడి పలుకులూ అవీ వేసి మాంచి పసందుగా తయారుచేశాడు! గుప్పెడు పలుకులు తీసి వడ్డించరా ఆయనకి! బజ్జీలు కూడా పట్టుకురా! ఆవడలు వడ్డించు! కాస్త పెరుగు వడ్డించమన్నావుటోయ్ విష్ణు స్వరూపా!" అన్నాడు.

వెంకటేశు ఒక ఖాళీగిన్నెచూపి, "బాబూ, ఈ గిన్నెలోని పదార్థమేమిటో తెలిసిందికాదు" అన్నాడు. అందులో నిజంగా ఏదో ఉన్నట్లే!

అందుకు శరభారాయుడు, "అదా? అది 'అవియల్' అంటారు. మలయాళ వంటకం. భలే రుచిగా ఉంటుందిలే. మరికొంచెం వడ్డించుకో!" అన్నాడు.

శరభారాయుడు ఈ నాటకాన్ని ఇలానే చివరని ముగించి, ఉత్తుత్త తాంబూలం కూడా ఒకటి సమర్పించి, ఉత్తికడుపుతో సాగనంపదలుచుకున్నాడని వెంకటేశుకి తెల్లమైపోయింది. అయితే, ఇప్పుడు ఈ దుర్మార్గుడికి బుద్ధిచెప్పటం ఎలాగా అని ఆలోచించాడు.

"అయ్యా, నాకు ద్రాక్షరసం ఇష్టమని మీకెలా తెలిసిందీ?" అంటూ అక్కడున్న ఖాళీగిన్నె ఒకటి తీసుకుని తాగుతున్నవాడికిమల్లే గుటకలు వెయ్యటం ప్రారంభించాడు.

'భలే, భలే, ఏమి మాధుర్యం! అమృతం!... ఏమన్నాను? అమృతమా? ఛస్, అమృతానికీ దీనికీ పోలికా? ఈ రసం ముందు అమృతం, గిమృతం దిగదుడుపే! డుప్! డిప్! డప్!' అంటూ లేచి, త్రాగి కైపెక్కినవాడికి మల్లే వెంకటేశు తూలడం మొదలెట్టాడు.

శరభారాయుడు నిర్ఘాంతపోయి, 'ఏమిటిది?' అంటూ లేవబోయేసరికి, వెంకటేశు ఒళ్ళు తెలియనివాడికిమల్లే తడబడుతూ, 'ఏమిటి కోమటి! టీ! కాఫీ! కోకో! ఓవల్ టిన్!' అంటూ శరభరాయుడి జుట్టుపట్టుకుని వంచి, నడ్డిమీద దబదబా నాలుగు పిడిగుద్దులు వేశాడు.

శరభారాయుడు 'మొర్రో', మొర్రో' అనేసరికి నలుగురూ పోగయ్యారు. శరభారాయుడు ఏడుస్తూ, "ఈ దుర్మార్గుడు నా ఇంటికి భోజనానికివచ్చి నన్ను కొట్టాడు చూడండి!" అన్నాడు.

వచ్చినవాళ్ళు వెంకటేశుకేసి చూసి 'ఇదేం పని? తిన్న ఇంటికి ఘాత తలపెడతావా?' అన్నారు. వెంకటేశు పశ్చాత్తాపం నటిస్తూ "క్షమించండి! ఈయన ఇచ్చిన ద్రాక్షరసం మూలాన కైపెక్కి ఒళ్ళు తెలియకఏదో అపచారం చేశాను గాబోలు!" అన్నాడు.

శరభారాయుడు, "ఉత్తిది, ఉత్తిది! ద్రాక్షరసంలేదు,ఏమీలేదు!" అన్నాడు.

"ద్రాక్షరసం అబద్ధమైతే విందూ అబద్ధమే!" అన్నాడు వెంకటేశు.

వచ్చినవాళ్ళందరకూ అయోమయంగా కనపడి, శరభరాయుడి వంటవాణ్ణి అడిగేసరికి, వాడు రహస్యం వెల్లడిచేసివేశాడు.

"అయితే ఆ అబద్ధపు విందుకు ఈ నడ్డిబాజా సరిగానే ఉంది" అనుకొంటూ ఎవరి దారిని వాళ్ళు చక్కాపోయారు.

పాలంకి వెంకట రామచంద్రమూర్తి



కామెడీ కథ



ఏమి హాయిలే హలా

సింహప్రసాద్

ముందుకు తోసుకొచ్చిన పొట్టని వెనక్కి లాగి బిగబడుతూ బెల్టు పెట్టుకోడానికి విఫలయత్నం చేస్తున్నాడు హెడ్ కానిస్టేబుల్ పానకాలు. అతడి అవస్థ చూసి ఇంటిల్లిపాదీ నవ్వుని ఆపుకోలేకపోయారు. ఆయాసంతో ఒగురుస్తూనే గుర్రుగా చూశాడు.

"రోజూ వాకింగో, రన్నింగో చేసుంటే పొట్ట అలా కందపిలకల్లా అడ్డదిడ్డంగా పెరిగేది కాదు కదా!" వ్యాఖ్యానించింది భార్య అలివేలు.

"మీది భలే చిత్రమైన డిపార్టుమెంటు డాడీ. చేరేప్పుడు కొలతలూ బరువూ ఖచ్చితంగా ఉండాలి. ఆ తర్వాత కొలతలు గాలికెగిరిపోయినా ఫరవాలేదు. అసలు పరుగే పెట్టలేకపోయినా అడిగేవాడుండడు" నవ్వాడు కొడుకు సుధాకర్.

"ఇప్పుడే దొంగ అయినా నిజంగానే నీ కళ్ళ ముందు పారిపోతోంటే పట్టుకోగలవా డాడీ!" హాస్య మాడింది కూతురు నందిని.

"ఇప్పుడు పానకాల్ని కాస్తా పర్వతాల్ని అయిపోయానుగాని, ఒకప్పుడు సన్నగా బలిష్ఠంగా మాంచి ఫామ్‌లో ఉండేవాణ్ణి తెలుసా!" ఉడుకుమోత్తనం వస్తోంటే అన్నాడు పానకాలు.

"నేనెరుగను" అన్నాడు సుధాకర్.

"ఫోటోల్లోనే చూశాను" అంది కూతురు.

ఉక్రోషపడుతూ మళ్ళీ గట్టిగా ప్రయత్నించాడు పానకాలు. బెల్టు పట్టలేదు. ఆయాసం వచ్చింది. సోఫాలో కూలబడి ఒగర్చసాగాడు.

"చూశారా. ఆ మాత్రానికే ఆయాసం వచ్చేస్తోంది. నా మాట విని ఒళ్ళూ, బరువూ తగ్గించుకోండి. లేకపోతే లేనిపోని గుండెజబ్బులు వస్తాయని మొన్ననే టీవీలో చెప్పారు" సన్నగా హెచ్చరించింది అలివేలు.

"ఇంక ఇప్పుడేంచెయ్యాలేం" నిస్పృహగా అన్నాడు.

"ఏదో చెయ్యకపోతే మీ బరువు మీరే మోసుకోలేరు జాగ్రత్త!" అంది అలివేలు.

"సరేలే. సణుగుడు ఆపి పాతబెల్టు ఇయ్యి. కొత్త ఎస్పీ వస్తున్నాడని కొంచెం ఫామ్‌లో ఉన్నట్లు నటిద్దామనుకున్నానుగాని, ఊహు నా వల్ల కాదు"

"కొత్త ఆఫీసర్నిఎలాగోలా కాకాపట్టి పట్నం ట్రాన్స్‌ఫర్‌కి ప్రయత్నించు డాడీ. ఏప్రియల్లో డిగ్రీ పరీక్షలైపోగానే పోటీపరీక్షలకు కోచింగు తీసుకోవాలి. దాని కోసం రోజూ ఇక్కడ్నుంచి పట్నం వెళ్ళిరావాలంటే బోల్డు ఖర్చూ కష్టమూనూ!" అన్నాడు కొడుకు.

"నందినికి పెళ్ళి సంబంధాలు చూడాలి. పట్నంలో అయితే బోలెడన్ని ఉంటాయి. అబ్బాయి అన్నట్టు ఇప్పుడైనా ట్రాన్స్‌ఫర్‌కి ప్రయత్నించండీ" గోముగా అంది భార్య. ఆ మరుక్షణం "లేకపోతే మీ సర్వీసంతా ఇలాంటి ఎదిగీ ఎదగని టౌన్లలోనే గడిచిపోతుంది!" అని బెదిరించింది. "అమ్మకి ఈ మధ్య ఉబ్బసం ఎక్కువవుతోంది డాడీ. పట్నంలో అయితే స్పెషలిస్టు డాక్టర్లు ఉంటారు..." అంది నందిని.

"పట్నంవెళ్తే అన్నిరకాలుగానూ బావుండేమాటనిజమే. కాని అక్కడి పోస్టింగులకి పోటీ ఎక్కువగా ఉంటుంది. రికమండేషన్ ఉంటేగాని అక్కడికెళ్ళలేం"

"ప్రయత్నించకుండానే చేతులెత్తేస్తారేంటి"

"పరిస్థితి నాకు తెలీకపోతే కదా!"

"మీరేం చేస్తారో తెలీదు. ట్రాన్స్‌ఫర్ కన్నా ప్రయత్నించండి లేదా మాచేత పట్నంలో మకాం అయినా పెట్టించండి" అల్టిమేటమ్ ఇచ్చింది అలివేలు.

ఏమీతోచక, ఏదీ తేల్చుకోలేక ఆ సంగతే ఆలోచిస్తూ స్టేషన్‌కెళ్ళాడు పానకాలు.

"హెడ్డుగారి హెడ్డు ఎక్కడో ఉన్నట్టుందేంటికత?" రైటర్ అడిగాడు.

"మా పిల్లలు ట్రాన్స్‌ఫర్‌కి ప్రయత్నించమంటున్నారయ్యా. వాళ్ళు ఎదిగొచ్చారు గనుక పట్నం వెళ్ళగలిగితే వాళ్ళకెన్నో అవకాశాలు లభించేమాట నిజమేకాని గాడ్‌ఫాదర్ లేకుండా మనకెవరు ట్రాన్స్‌ఫర్ ఇస్తారు, చెప్పు?" నిరుత్సాహంగా అన్నాడు.

"పట్నానికి చాలా డిమాండ్ ఉంది. లక్షలు సమర్పిస్తేగాని కనీసం పరిశీలించరు"

మాటల్లోవచ్చాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్. "కొత్త ఎస్పీ చార్జి తీసుకున్నారు. రేపోమాపో మనస్టేషన్‌కిరావొచ్చు. జాగ్రత్తగా ఉండండి. ఈయన చాలాగట్టోడు. మనం ఒళ్ళు దగ్గరపెట్టుకుని పనిజెయ్యాలి. పనిచేసినవాళ్ళకి చక్కని గుర్తింపు ఇస్తాడని చెబుతున్నారు"

"మన హెడ్డుగారికి పట్నం ట్రాన్స్‌ఫర్ ఇస్తానంటే చాలు ఏమైనా చేసేస్తారు" నవ్వాడు రైటర్.

"ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ మీ చేతుల్లోనే ఉందోయ్. కానిస్టేబుళ్ళకీ, హెడ్ కానిస్టేబుళ్ళకీ కొత్త ఇన్సెంటివ్ పథకం ప్రకటించారు. నాలుగు నెలల్లో 5 కేజీల బరువు తగ్గితే జిల్లాలో కోరిన చోటుకి ట్రాన్స్‌ఫర్ చేస్తానని కొత్త ఎస్పీ ఇంతక్రితమే ప్రకటించాడు"

సిఐ మాటలకు, "నిజంగానేనా సార్!" ఆశగా అడిగాడు పానకాలు.

"నీమీద ఒట్టు. రేపు సర్క్యులర్ వస్తుంది"

"ఇంకేం చూడొద్దు హెడ్డుగారూ. మీ బొజ్జ తగ్గితే చాలు, అయిదేం ఖర్మ ఏకంగా పది కేజీలు తగ్గిపోతారు" అన్నాడు రైటర్.

"ఆ కొండని తవ్వటం అంత తేలికకాదు. ఏమంటావ్ పానకాలూ" కించిత్తు హేళనగా అన్నాడు సిఐ.

అంతా ఘొల్లుమన్నారు. పానకాలు ముఖం జేవురించింది. అర్జంటుగా బరువు తగ్గి తనేమిటో చాటుకోవాలన్నంత ఆవేశం వచ్చేసింది. కాని అది సాధ్యం కాదని గుర్తొచ్చి చప్పబడిపోయాడు. 10-15 ఏళ్ళనుంచి పెంచి పోషిస్తూ వచ్చిన పొట్ట అయిదారునెలల్లో అమాంతం ఎలా తగ్గుతుందీ! తల్లక్రిందులుగా తపస్సు చేసినా సాధ్యం కానేకాదు!

ఆ మాటే చెప్పాడు కుటుంబసభ్యులతో.

"మీరేం చేస్తారో తెలీదు. మొత్తానికి మీరు ట్రాన్స్‌ఫర్ తెచ్చుకోవాల్సిందే. మనం పట్నం షిఫ్ట్ అవ్వాల్సిందే" తెగేసి చెప్పారంతా ముక్తకంఠంతో.

గమ్మునుండిపోయాడు. అంతా కలిసి బలవంతంగా తోస్తూ కొండపైకి ఎక్కిస్తున్నట్టుగా ఉంది!

"నా వల్లకాదు నన్నొదిలేయండి"


"బంగారు అవకాశం వెదుక్కుంటూ వచ్చిందని సంతోషించక ఇలా అడ్డదిడ్డంగా మాట్లాడతారేంటీ. సుధాకర్ ఉద్యోగ ప్రయత్నాలకీ, నందిని పెళ్ళి ప్రయత్నాలకీ బాగా కలిసొస్తుందంటే వినరేం. మీ ఆరోగ్యం గురించైనా ఆలోచించాలిగా. ఊరికే ఒళ్ళు పెరిగిపోతే గుండెజబ్బులొస్తాయండీ" గొంతుపెంచి చెప్పింది.

"ఒంట్లో అనవసర కొవ్వు చాలాచేరిందే. అది అంత తేలిగ్గాకరగదు.ఆర్నెల్లు కష్టపడితే సిక్స్‌ప్యాక్ బాడీ వస్తుంది. కానీ ఏడాదిఒంటిని ఎడాపెడా అరగదీసినా సన్నబడలేం.

టీవీలో మాజీ హీరోయిన్లని చూస్తున్నావుగా. ఒక్కరంటే ఒక్కరు సన్నగా ఉన్నారా చెప్పు!"

"ఒక ఛాలెంజ్‌గా తీసుకోండి డాడీ"

"నా వల్లకాదు.నన్ను ఇబ్బందిపెట్టకండి..." గదిలో కెళ్ళి నిలువుటద్దంలో తన రూపాన్ని చూసుకున్నాడు.



జడుసుకునేట్టుగా చిన్న సైజు కొండలా ఉన్నాడు. ఒక్కసారిగా నీరసం, ఆపైన వైరాగ్యం వచ్చేశాయి. డీలాపడ్డాడు.

ఆ మర్నాడు ఎస్పీ సర్క్యులర్ వచ్చింది.

"హెడ్డుగారూ, మీరు ఎస్పీగారిఆఫీసుకి ఎప్పు డెళ్తున్నారు?" వేళాకోళమాడాడు రైటర్. ప్రస్తుత బరువు రికార్డు చేసే ఏర్పాట్లు ఎస్పీ ఆఫీసులో చేశారు. ఎవరైనా కొత్త పథకంలో తమపేరు రిజిష్టర్ చేసుకోవాలంటే అక్కడికెళ్ళక తప్పదు.

"మంచిరోజు చూసుకుని వెళ్తాడుకదా పానకాలూ" యస్సై హాస్యమాడాడు. కొందరు కానిస్టేబుళ్ళు నవ్వారు. పానకాలుకి రోషం పొడుచుకొచ్చింది.

"రేపు వెళ్తున్నాను సార్. నాకు ట్రాన్స్‌ఫర్ చాలా అవసరం. దానికోసం ఏమైనా చేస్తాను.

ఎలాంటి త్యాగమైనా చేసేస్తాను" సీరియస్‌గా వచ్చిన జవాబుకి అవాక్కయ్యారంతా.

"బరువు తగ్గటం అనేది వుంది చూశావూ అదేమీ ఆషామాషీవ్యవహారం కాదు..." అనేదో చెప్పబోయారు గాని అతడు విన్పించుకోలేదు. ఇంట్లోవాళ్ళ ఒత్తిడి అతడి గొంతు నొక్కేస్తుంది మరి.

జిల్లాకేంద్రంలోని ఎస్పీ ఆఫీసుకెళ్ళాడు పానకాలు. అంతదాకా తీసుకొచ్చిన ధైర్యం అమాంతం జారుకుంది. ఇన్సెంటివ్ స్కీమ్‌కి తన పేరివ్వబోయేంతలో కాళ్ళుచల్లబడ్డాయి.వెనుదిరగబోతోంటే ఎస్పీ అతడ్నిచూసి పిలిచాడు. పానకాలుని ఎగాదిగా చూసి అన్నాడు. "నా స్కీమ్ నిన్ను కూడా మోటివేట్ చేసినందుకు చాలా హ్యాపీగా ఉందోయ్.

అసలు నీలాంటివాళ్ళు డిపార్టుమెంటుల్లో ఎక్కువైపోయారనే ఈ స్కీమ్ పెట్టాను. నువ్వు గట్టిగా ప్రయత్నిస్తే అయిదు కాదు ఈజీగా పది కేజీలు తగ్గిపోగలవ్" "పది కేజీలు తగ్గితే ట్రాన్స్‌ఫర్‌తో బాటు ప్రమోషన్ కూడా ఇచ్చేస్తారా సార్" ప్రక్కనే ఉన్న క్యాంప్ క్లర్క్ అడిగాడు.

"ఇచ్చినా ఇస్తాను, బాగా గుర్తుపెట్టుకో" పానకాలు భుజం తట్టి మరీ చెప్పాడు ఎస్పీ.

వెర్రిగా నవ్వి లోపలికెళ్ళి పేరు రిజిష్టర్ చేసుకున్నాడు. అతడి బరువుతూచి రికార్డుచేశారు. 78 కిలోలున్నాడు! 'ఎన్నివందల కేలరీలు కరిగించుకోవాలో!' అనుకునేసరికి కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి.

ఉసూరుమంటూ తిరిగొచ్చిన పానకాలుని చూసి ఏవయ్యిందేవయ్యిందాని అడిగారంతా. ఎస్పీ సంభాషణగురించిచెప్పాడు. "వావ్. తన్నితే బూరెలబుట్టలో పడటమంటే ఇదే డాడీ" అన్నాడు కొడుకు.

"ఒక్క దెబ్బకు రెండుపిట్టలు" అంది కూతురు.

"మీరెలా తగ్గుతారో నాకు తెలీదు. నేను ఎస్సై భార్యని కావాల్సిందే" తెగేసి చెప్పింది ఇల్లాలు.

"మీరంతా కలిసి నన్నిలా గినీపిగ్‌ని చేయాలనుకోవడం ఏం బాగోలేదు. చూస్తోంటే పూర్వజన్మలోని పాపాలే మీలాపుట్టి నన్ను వేధిస్తున్నట్టున్నాయి!" విసురుగా విసుక్కున్నాడు.

అదో జోక్ అయినట్టు నవ్వేశారంతా. "మీరు ట్రాన్స్‌ఫర్ తెచ్చుకుని అర్జెంటుగా మా పాలిట అదృష్ట దేవుడైపోండి" అన్నారు ఏకగ్రీవంగా.

వాళ్ళు వదలరని అర్థమైంది పానకాలుకి. తను చిత్రహింసపడుతోంటే చూసి సంతోషపడాలని కాచుక్కూర్చున్నట్టుగా తోచింది.

"సతీసుతులు మాయ! ఒర్థి మాయ!' అని గొణుక్కుంటూ ముసుగుతన్ని పడుకున్నాడు.

మర్నాడు చీకటితోనే లేపేశారు. "జాగింగ్‌కి పద" అంటూ మంచంమీంచి లాగేశారు. చెమట్లుకక్కుతూ తిరిగొచ్చేసరికి కప్పుడు కాషాయం ఇచ్చింది అలివేలు. టీవీలో యోగా కార్యక్రమం పెట్టి, "దాన్నిచూస్తూ

ఇష్టమే అన్నీ నేర్పింది

ఎంతో మక్కువతో, మదినిండా ఇష్టంతో కెమెరా ముందుకు వచ్చానని చెప్తోంది అనుపమా పరమేశ్వరన్. ఈ మలయాళకుట్టి తెలుగు అనర్గళంగా మాట్లాడేస్తున్నది.

"చిత్రరంగంలోకి రాకముందు కొత్త ప్రదేశాలంటే భయంగా వుండేది. త్వరగా ఎవరితోనూ కలిసేదాన్ని కాదు. కాని, సినిమాలపట్ల నాలోని ఇష్టం ఇక్కడ అన్నీ నేర్పించింది. తెలుగు పరిశ్రమలో మమేకంకావడానికి ఎంతో సమయంపట్టలేదు. తప్పొప్పుల గురించి ఆలోచించకుండా తెలుగు మాట్లాడడం మొదలెట్టేశా.

బాగా వచ్చింది. ఒక్క భాష అని కాదు సినిమాకు సంబంధించిన ఇతర విషయాలను కూడా నేను ప్రత్యేకంగా నేర్చుకోలేదు. అలా ఒరవడిలో వచ్చేశాయి" అని చెప్పింది అనుపమా పరమేశ్వరన్.



నా అభిమానులకు రాజకీయపాఠాలు నేర్పాల్సిన పనిలేదు. సమయం వస్తే వారే ఎదుటివారికి పాఠాలు చెపుతారు. -రజనీకాంత్, నటుడు

మది దోచిన చిత్రం

తన మనస్సు దోచిన సినిమా 'హైవే' అంటున్నది అలియాభట్. "ఈ సినిమా నా జీవితాన్ని మార్చేసింది. ప్రేక్షకులు చూపించిన ప్రేమను ఎన్నటికీ మరువలేను.

వారికి రుణపడి వుంటాను. ఇంతియాజ్ అలీకి ప్రత్యేక కృతజ్ఞతలు" అంటున్న అలియా 'హైవే' వీరా పాత్రలో ఎంతగానో మెప్పించింది.

ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. అందుకే ఈ చిన్నది నచ్చిన సినిమా గురించి చెప్పమంటే తొలి సినిమా, తొలి విజయం రెండూ ఒకేసారి దక్కించిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' గురించి చెప్పడంలేదు, హైవే గురించే మాట్లాడుతున్నది.



చేయండి" అంది కూతురు. ఏడుపొచ్చేసింది పానకాలుకి. "మీరంతా నామీద ఎందుకింతకక్షకట్టారు?"

"మాకోసం ఈ మాత్రం త్యాగం చెయ్యలేరా డాడీ" సెంటిమెంటు పండించాడు సుధాకర్.

"ఇదంతా మీ కోసమేనండీ. ఒళ్ళు అడ్డదిడ్డంగా పెరిగితే లేనిపోని గుండెజబ్బులొస్తాయండీ" డాక్టర్లా చెప్పి భయపెట్టింది ఇల్లాలు.

తల కొట్టుకున్నాడు. "బుద్ధి గడ్డి తిని ఒళ్ళు పెంచాను. ఆదిలోనే జాగ్రత్తగా పడివుంటే ఇప్పుడీ నరక శిక్షలు అనుభవించాల్సివచ్చేదికాదు" వాపోయాడు.

అంతటితో వదల్లేదు. బలవంతాన జిమ్‌కి తీసుకెళ్ళి గంటసేపు ఒళ్ళు అరగదీసే కార్యక్రమంలో పెట్టాడు సుపుత్రుడు. ఇంటికొచ్చేసరికి ఒక్క అడుగువేసే ఓపిక కూడా లేకుండా పోయింది. ఆకలి కరకరమని పళ్ళునూరుతోంది.

"త్వరగా అన్నం వడ్డించు. చికెన్ కర్రీయా, మటన్ కర్రీయా?" ఆబగా చూస్తూ ఆశగా అడిగాడు.

జవాబివ్వకుండా రెండు రాగి అన్నం ముద్దలూ, మిరపపచ్చడీ, సలాడ్లూ తెచ్చి అతడి ముందుపెట్టింది అలివేలు. "ఇది మనుషులు తినడానికే?"

"మీరు తినడానికి" "నా వల్లకాదు" కంచం తోసేశాడు పానకాలు.



"మంచివారు మా నాన్నగారూ, మామాటే వింటారు, కోపంమాని తాపం మాని సన్నగ అవుతారోయ్" అని పాడుతూ కూతురూ, కొడుకూ చెయ్యీ గెడ్డం పట్టుకునేసరికి, కన్నీళ్ళు జలజల కారుస్తూనే తినేశాడు. సాయంత్రం డ్యూటీనుంచి అలసిసొలసి వచ్చాడో లేదో, "స్విమ్మింగ్ చేస్తే త్వరగా ఫామ్‌లోకి వస్తారంట. పేపర్లో రాశారు" అంటూ కాలువ దగ్గరకి తీసుకుపోయారు భార్యాబిడ్డలు.

"వీటికన్నా నేరస్తుల మీద మేం ప్రయోగించే థర్డ్ డిగ్రీ మెథడ్స్ ఎంతో నయం. అవి వీటి ముందు బలాదూర్" కన్నీళ్ళు మింగుతూ అన్నాడుగాని అతడి మాటలెవరూ విన్పించుకోలేదు.

ఎక్కడేది చూసినా, చదివినా, దారినపోయే దానయ్యతో సహా ఎవరేసలహా ఇచ్చినా అతడిమీద ప్రయోగించేస్తున్నారు. 'మీరు నా శత్రువులు' నేను గినీపిగ్‌ని కాదు మొర్రో" అని మొరపెట్టినా, గింజుకున్నా వదలటంలేదు. ఎస్పీనీ, అతడిపథకాన్నీ తిట్టినతిట్టు తిట్టకుండా తిడుతున్నాడు. కడుపూ గుండె మెదడు అన్నీ ఏకకాలంలో రాక్షసిబొగ్గులా రగిలిపోతున్నాయి.

అది చూసి "ఉందిలే మంచికాలం ముందూ ముందూనా" అని పాడుతున్నారు.

కొత్త బ్లేడుతో ఒంటిని చీరి కారం పూసినట్టుగా ఉంటోంది పానకాలుకి. ఏమైతేనేం ఒక్కనెలలో రెండు కిలోలు తగ్గిపోయాడు.

ఇంటిల్లపాదీ రెండురకాల స్వీట్లు చేసుకుని తిన్నారు. అతడికిమాత్రం వాసన చూపించారు.

తిండినీ, 'పరిశ్రమ'నీ మరింత టైట్ చేశారు. రెండ్రోజులకోసారి దగ్గర్లోని ప్రభుత్వాసుపత్రికి లాక్కెళ్ళి బరువు చెక్ చేస్తున్నారు. దాన్నిబట్టి మెనూలో ఇష్టానుసారం మార్పులూ చేర్పులూ చేసేస్తున్నారు.

మరి రెండు నెలల్లో పానకాలు శరీరాకృతిలో చాలామార్పు వచ్చేసింది. పొట్ట లోపలికెళ్ళిపోయింది. అనవసర కొవ్వుకరిగి నీరయ్యింది. దగ్గరదగ్గర నాలుగున్నరకిలోలు తగ్గిపోయాడు.

పానకాలుకికూడా ఎంతోహాయిగా రిలీఫ్‌గాగాలిలో తేలిపోతున్నట్టుగా ఉంది. ఇంట్లోవాళ్ళు వినకుండా 'జలకాలాటలలో గలగల పాటలలో అహ ఏమిహాయిలే హలా' అని నోట్లో పాడుకుంటున్నాడు.

"ఇంకొక్క నెల ఉంది డాడీ. ఇంకొంచెం ఎగ్స్ట్రా కష్టపడ్డావంటే ప్రీమియర్ పోస్టింగూ ప్రమోషనూ ఖాయం" అని ఎక్కేశారు.

స్టేషన్లో నవ్విన నోళ్ళన్నీ మూతపడ్డాయి.

ఇదెలా సాధ్యమైందో వారికి అంతుబట్టకుండా ఉంది. 'పానకాలు ఫేవరైట్ పోస్టింగ్ కొట్టెయ్యడం ఖాయం" అని కుళ్ళిపోసాగాడు.

వారి ఏడ్పు పానకాలుకి మంచి కిక్ ఇచ్చింది. 'ఇంకొక్క అరకిలో తగ్గి విజేతనైపోతాను. ఆనంద నాట్యం చేస్తాను' అనుకుని ఫోజుకొడుతూ మరింతగా శ్రమించాడు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వెయిటింగ్ మెషీన్ ముల్లు 72 మీద నిలిచేసరికి ఎగిరి గంతేశారు పానకాలు, అతడి కుటుంబసభ్యులూ.

'హుర్రే' అని బిగ్గరగా అరిచాడు.

కొత్త జంతువు అరుపేమోనని రోగులుభయంతో వణికారు. అయినా పట్టించుకోలేదు.

చక్కని ఫామ్‌లోకి వచ్చినందుకు 'ఏమి హాయిలే హలా'అన్నముక్కే మళ్ళీమళ్ళీ రిపీట్‌చేస్తూ అక్షరాలా డ్యాన్స్ చేశాడు. అతడి భార్యాబిడ్డలూ కాలూ చెయ్యీ నోరు కలిపారు. సదరు గ్రూపు డ్యాన్స్ని నోరెళ్ళబెట్టి చూశారు రోగులు.

ఆనందబృందగానం హుషారుగా సాగుతోంటే సైంధవుడిలా ఊడిపడ్డాడు రైటర్. "ఎస్పీగారికి ట్రాన్స్‌ఫర్ అయ్యిందోచ్" అని బాంబుపేల్చాడు. అంతా అదిరిపడ్డారు. కన్నీళ్ళు తుడుచుకోవడమూ మరచిపోయి తలలు పట్టుకుని నేలమీద కూలబడ్డారు. ఎకసెక్కంగా నవ్వుతోన్న రైటర్ని చూసేసరికి పానకాలు ఒళ్ళు మండిపోయింది. అతడ్ని పట్టుకుని చావబాదాలన్పించింది.

స్ప్రింగులాలేచాడు. అతగాడు పారిపోతోంటే వెంటబడ్డాడు. అతడో బెడ్‌క్రిందదాక్కున్నాడు. కాని ఇంతలో ఆసుపత్రిలోంచి పసిబిడ్డనిదొంగిలిస్తూ పారిపోతున్న దొంగపానకాలు వెంటబడటం చూసి ఖంగుతిన్నాడు. కంగారుపడ్డాడు. పరుగువేగం పెంచాడు. క్షణాల్లో పరిస్థితి అర్థంకాగా అతడ్ని తరిమితరిమి పట్టుకున్నాడు పానకాలు. పసిబిడ్డనీ రక్షించాడు.

ఆ దొంగ కక్కిన సమాచారం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులనుంచి పసిపిల్లల్ని ఎత్తుకుపోయి, అమ్మేస్తున్న ముఠాని పట్టుకోగలిగారు. హఠాత్తుగా వార్తల్లోని వ్యక్తి అయిపోయాడు పానకాలు.

అతడికి ప్రమోషనిచ్చి పట్నానికి బదిలీ చేస్తున్నట్టు డీఐజీ ప్రకటించారు. పానకాలుని ఈజీగా పైకి ఎత్తేసి డ్యాన్స్ చేశారు ఇంటిల్లిపాదీ. ఇది కలో, గ్రాఫిక్సో తేల్చుకోలేకుండా ఉన్నాడు పానకాలు!

ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నా ఇంట్లో దయ్యాలను వదిలారు... అవి నన్ను వేధిస్తున్నాయి... అందుకే ఇల్లు ఖాళీ చేశాను. -తేజ్ ప్రతాప్ యాదవ్, ఆర్.జె.డి. నేత

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 17 మార్చి 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

నేనెవరో తెలుసా!

The one thing in the world of value, is the active soul

జీవితం, కళను వేరుచేసి చూడలేని కళాకారులు బహుతక్కువమంది వుంటారు. కళ తమ ఊపిరి అని, కళాకారుడిగానే చివరివరకు జీవిస్తామని చెప్పేవారు చాలామంది వుండవచ్చుగాని దానిని ఆచరించి చూపగలిగినవారు చాలా అరుదు. కళలో పుట్టి కళలోనే ఎదిగి, కళనే ధ్యానంగా సాగించిన అరుదైన నృత్యకళాకారిణి దక్షిణాదిన ఒకామె వున్నారు. కళలో దైవత్వాన్ని చూసింది ఆమె. అందుకే గుర్తింపు, పేరుప్రతిష్ఠల గురించి కూడా ఆమె ఎప్పుడూ బాధపడింది లేదు.

కళలో మెలుకువలు నేర్చుకోగానే తనకు తగిన గుర్తింపు రాలేదని వాపోయే కళాకారులను చూసినప్పుడు ఆమె నవ్వుతుండేది.

కళాకారుడికి వుండాల్సిన అసలైన లక్షణం మీరు అలవరచుకోలేదు అనేది. భగవద్గీతలో చెప్పినట్టు నీ బాధ్యత నువ్వు నిర్వర్తించు. ఫలితం కోసం ఆశగా ఎదురు చూడకు. అది ప్రతి కళాకారుడు తెలుసుకోవాల్సిన విషయం.

'కళమీద ప్రేమతో పనిచేయి, కళని గౌరవించి బతుకు, ఆ తర్వాత నీకు గుర్తింపు ఎందుకు రాదో చూద్దాం' అని చెప్పి పంపిస్తుండేది. నిజమే ఆ మహాకళాకారిణికి నిజమైన గుర్తింపు ఆమె 40 ఏళ్ళు దాటిన తర్వాతగాని రాలేదు.

ఐనా ఏమాత్రం నిరాశచెందక ఆమె తన కళను, సాధనను కొనసాగించింది. చివరికి జాతీయ అంతర్జాతీయ గుర్తింపును అందుకున్నది. ఇది ఆమె శత జయంతి సంవత్సరం. మరణించి 34 ఏళ్ళు అయింది. అయినా ఆమెను ఎవరూ మరచిపోలేదు.

నేటికీ శిష్య, ప్రశిష్యులు ఆమె నాట్యవైభవంగురించి తెగ తలుచుకుని సంబరపడుతుంటారు.

ఆమె నృత్యప్రదర్శనను ఒక్కసారైనా తిలకించకపోతే జన్మ వృధా అనుకునేవారు ఆ తరం వారు. వేదికమీదికి ఆమె వస్తుంటే అలనాటి నృత్య శిల్పాల లోను ఒకటి అలా దేవాలయం గోపురంనుండి అలా దిగివస్తున్నట్టుగా వుండేదట.

మన దేశంలో సామాజికంగా చాలా చాలా అధ్వాన్న పరిస్థితులు, హర్షించలేని సాంప్రదాయాలు ఉండేవి. ఆ సాంప్రదాయాల కింద ఎంతోమంది నలిగి నాశనమయ్యారు.

అటువంటి సాంప్రదాయాల్లో దేవదాసీ వ్యవస్థ ఒకటి. ఒకనాడు దేవుని సేవకు వారిని అంకితం చెయ్యటంకోసమే ఆ సాంప్రదాయం పుట్టింది.

కళలమీద ఆసక్తి, దేవునిమీద భక్తి వున్నవారు స్వచ్ఛందంగా దేవునికి అంకితమయ్యే కాలం బాగానే వుండేది. కాని ఆ తర్వాత ఆ వ్యవస్థను దిగజార్చటంలోనే ఇబ్బంది వచ్చింది.

దేవదాసీవ్యవస్థలో స్వాతంత్ర్యం పోయింది. బలవంతపు బానిసలయ్యారు. ఊరిలోని పెద్దల మనుషులుగా ఆ ఆడవాళ్ళను మార్చారు. అది ఒక బాధాకరమైన పరిస్థితి. తండ్రి ఎవరో తెలియని సంతానమయ్యేవారు. ఐనా వారు కళయందు తమకున్న ప్రేమను వదులుకోలేదు. అటువంటి వంశంలో పుట్టింది ఆమె.

దేవదాసీలుగా వారి వంశంలో ఆమె ఏడవతరం. సంగీతం, నాట్యం నేర్చుకుని దేవాలయంలో సేవలు అందించటం వారి బాధ్యత.

వారి వంశంలో ప్రతి తరంలో నాట్యంలోనో, సంగీతంలోనో ఒకరు పేరెన్నికగన్నవారే. తంజావూరు దేవాలయంలో వారు దేవదాసీలు, నాటి మరాఠీలు, నాయకరాజు వారి పోషకులు. ఆమె అమ్మమ్మ వీణలో దిట్ట. తల్లి గాత్రంలో గొప్ప.

ఇరవైవ శతాబ్దపు ప్రారంభంలో ఆమె తల్లికి మంచి కళాకారిణి అనే పేరుంది. ఆమె కడుపున పుట్టిన ఆమె ఆ వంశంలోని పైవారం దరిలోని మంచి గుణాలను తీసుకుని ఎదిగింది.

2.3.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. గారీ కాస్పరోవ్, 2. క్రొయేసియా.
విజేత : బంగ్లా జ్యోతిరాణి, డోర్ నెం. 15-53, వీధి నెం. 19, పాంచాలినగర్, రేణిగుంట 517 520, చిత్తూరు జిల్లా.

బాల్యంలో ఎన్ని రకాల సామాజిక ఇబ్బందులు ఎదుర్కొన్నా, తిరస్కరణలకు గురైనా ఆమె నాట్యాన్ని విడవలేదు. భరతనాట్యం అంటే ఆమే... ఆమె చేసేదే అసలైన భరతనాట్యం అన్న పేరు సంపాదించింది ప్రదర్శనలతో. ఒక రకంగా భరతనాట్యానికే గౌరవం తెచ్చింది. ఒకప్పుడు దేవదాసీలు దేవాలయాలలో చేసేదే భరతనాట్యంగా భావించేవారు.

మిగిలిన సామాజిక వర్గాలు భరతనాట్యం నేర్చుకునేందుకు సాహసించేవారు కాదు. అటువంటి సామాజిక వాతావరణాన్ని తన ప్రదర్శనా నైపుణ్యంతో ఛేదించి, దేవాలయాలకు ఆవల తొలిసారిగా భరత నాట్య ప్రదర్శనలిచ్చి మెప్పించింది ఆమె.

తాను ఇచ్చిన ప్రతి ప్రదర్శనలో తనకు నాట్యం నేర్పిన గురువును స్మరించుకునేది. నాలుగవ ఏట తనకు నాట్యం నేర్పించిన సాహసి ఆ గురువు. ఆమె, ఆమె ఇద్దరు తమ్ముళ్ళుకూడా సంగీత, నృత్యరంగాలలో పేరుప్రతిష్ఠలు సంపాదించారు.

భారతదేశంలోనే కాక విదేశాలలో కూడా సంగీత, నృత్య శిక్షణా సంస్థలు స్థాపించి ఎందరికో తర్ఫీదు ఇచ్చారు. అసలు భరతనాట్యంగురించి విదేశీయులకు తెలియచెప్పిన, నేర్పిన తొలిగురువు ఆమే.

1925లో ఆమె అరంగేట్రం చేసింది. 1934లో తొలిసారిగా సాంప్రదాయాలను కాదని బయటకు వెళ్ళి కలకత్తాలో ప్రదర్శన ఇచ్చింది.

ఆ సమయంలో ఆమె నాట్యంలోని లాలిత్యం గమనించిన మరో గొప్ప నృత్య కళాకారుడు ఉదయ శంకర్ ఆమెకు అభిమానిగా, ఆమె కార్యక్రమాలను ఏర్పాటుచేసే వాడిగా మారాడు.

ఇక నాటినుండి ఆమె నృత్యప్రదర్శనలు దేశ, విదేశాలకు వెళ్ళాయి. 1950ల్లో విదేశీయులు ఏమిటి ఈ నృత్యం, ఇంత గొప్పగా వుందని అమెరికాలో కూడా తమకు శిక్షణ ఇవ్వమన్నారు. ఇక అక్కడినుండి అమెరికాలో శిక్షణా సంస్థలు ఆమె పేరున మొదలయ్యాయి. విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో భరతనాట్యం కోర్సులు ప్రారంభించింది ఆమె.

భారతదేశాన్ని వివిధరంగాలలో ప్రభావితంచేసి, గతిని మార్చిన వందమందిని గుర్తించేందుకు జరిపిన సర్వేలో ప్రజలు ఎంచుకున్నవారిలో ఆమె వుంది.

ప్రపంచంలోని అత్యుత్తమ నాట్య కళాకారులలో ఒకరుగా అమెరికన్ నృత్య కళా విమర్శకులు ఆమెను మెచ్చుకున్నారు. భారతదేశం పౌరసత్కారాలు ఇవ్వటం 1950లో మొదలుపెట్టింది.

1957లో ఆమెను పద్మభూషణ్ బిరుదుతో సత్కరిస్తే, 1977లో రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ బిరుదు ఆమెను వరించింది.

జాతీయస్థాయిలో ఆమె అందుకున్న బిరుదులకు లెక్కే లేదు. సంగీత, నాటక కళలు రెండింటిలో గుర్తింపు పొందిన ఆమె భరతనాట్యానికి ప్రాధాన్యతనిచ్చి మద్రాసు నగరం కేంద్రంగా ఎందరికో శిక్షణనిచ్చింది. గజ్జెకట్టటం అనేదానికి వున్న చెడు అభిప్రాయాన్ని పోగొట్టి ఎందరో సాంప్రదాయ కుటుంబాల పిల్లలు గర్వంగా గజ్జెలు కట్టుకుని నాట్యం నేర్చుకునేలా చేయగలిగింది.

పిల్లలు, పెద్దలు అందరూ ఆమెకు అభిమానులే. సంగీత గురువులకు సంగీత సమారాధన చేసినట్టే ఈమెకు శిష్యులంతా కలిసి నాట్య సమారాధన ప్రారంభించారు. మన దేశం గర్వించే ఒక సినీ దర్శకుడు ఆమెలోని కళను చూసి, ఆమె జీవితంమీద అద్భుతమైన డాక్యుమెంటరీ నిర్మించి జాతికి సమర్పించాడు. ఇంతకీ...

1. అన్ని తరాలను ప్రభావితంచేసిన ఆ కళాకారిణి ఎవరు?

2. ఆమెమీద డాక్యుమెంటరీ తీసిన దర్శకుడు ఎవరు?



సెక్స్ AND PSYCHOLOGY



డా॥జి. సమరం

బి.ఎన్.కె. కడప

నాకు పెళ్ళికాకముందు సెక్స్ కోరికని తట్టుకోలేక కొంద రితో సెక్స్‌లో పాల్గొన్నాను. అప్పుడు నాకు కడుపు రాలేదుకాని గనేరియా వ్యాధి తగిలింది. మూత్రం మాటి మాటికీ రావడం, మంట అనిపించ డం, మూత్రనాళం నుండి చీము కారడం ఉండేవి.

డాక్టర్‌ని సంప్రదించి మందులు వాడాను. బాధలు పూర్తిగా పోయాయి. ఆ తర్వాత 2 సంవత్సరాలకి మా అమ్మానాన్న చెప్పిన సంబంధం చేసుకున్నాను. భర్తతో రోజుకి 3-4సార్లు సెక్స్‌లో పాల్గొంటున్నాను. నాలో ఉన్న సెక్స్‌కి తగ్గట్లు గానే అతను కూడా బాగా సెక్స్‌లో పాల్గొంటాడు.

నాకు పిల్లలు కావాలని ఎంతో కోరికగా ఉంది. పెళ్ళి అయ్యి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు కడుపు పండలేదు. ఎందుకని?

పెళ్ళికాకముందు మీకు వచ్చిన గనేరియా వ్యాధి ఇందుకు కారణం కావచ్చు. గనేరియా వచ్చినవాళ్ళలో అండం ప్రయాణించే ట్యూబులు మూసుకుపోతాయి. డాక్టర్‌కి చూపించుకుని టెస్టులు చేయించుకోండి. మీలో అన్నీ బాగుంటే మీవారి వీర్యం పరీక్ష చేయించండి. వారి వీర్యంలో లోపం ఉండవచ్చు.

కె.ఎల్. కాకినాడ

నాకు మర్మావయవాల శుభ్రతగురించి తెగ ఆలోచనలు ఉంటున్నాయి. మా ఆయనతో సెక్స్‌లో పాల్గొనడం అయిపోగానే లేచి బాత్‌రూమ్‌కి వెళ్ళి యోనిలోపల నీళ్ళు పెట్టి శుభ్రంగా కడిగేసుకుంటాను. సబ్బు పెట్టి రుద్దేసుకుంటాను.

సెక్స్‌లో పాల్గొన్నప్పుడే కాదు రోజులో కనీసం 5-6 సార్లు ఇలాగే యోనిదగ్గర సబ్బు పెట్టి రుద్దేసుకోవడం, లోపల కడిగేసుకోవడం చేస్తాను. నాకు పెళ్ళి అయ్యి మూడుసంవత్సరాలైంది. ఇంతవరకు కడుపు రాలేదు. నేను ఎంతో శుభ్రతను పాటిస్తున్నాను. కడుపు రాకపోవడానికి కారణం ఏమిటి?

మీ అతిశుభ్రతే కడుపు రాకపోవడానికి కారణం. సెక్స్‌లో పాల్గొనగానే లేచి యోని కడిగేసుకుంటే వీర్యం అంతా వాష్ అవుట్ అయ్యి గర్భం రాకుండా అవుతుంది. గర్భం రావాలనుకున్నప్పుడు సెక్స్ అవగానే యోనిని వాష్ చేసుకోకూడదు.

అంతేకాకుండా యోని శుభ్రత పేరిట సబ్బు నీళ్ళతో లోపల,బయట కడగడం మంచిది కాదు.

యోని లోపల రక్షణ కలిగించే యంత్రాంగం ఉంటుంది. అదంతా డ్యామేజి అవుతుంది.

మామూలుగా స్నానం చేసేటప్పుడు యోని బయట సబ్బుతో రుద్దుకోవచ్చు గాని, యోని లోపల మాత్రం ఎప్పుడూ చేయకూడదు. వెజైనల్ వాష్ అనేది యోని బైటే గాని,యోనిమార్గంలోపలకాదు. ముఖ్యంగా శుభ్రత గురించి మీలో అబ్సెస్సివ్ బిహేవియర్ ఉందిదాన్ని సరిదిద్దుకోండి.

జె.ఎమ్. తెనాలి

రతికి వయో పరిమితి ఉందా?

రతికి వయోఃపరిమితి లేదు. వృద్ధాప్యం వచ్చినప్పటికీ ఓపిక ఉంటే,ఇంట్రెస్టు ఉంటే సెక్స్‌లో ఎన్నిసార్లు ఐనా పాల్గొనవచ్చు. సెక్స్‌లో పాల్గొనడంవల్ల హార్ట్ ఎటాక్ రావడంగాని, పక్షవాతం రావడంగాని, ఆరోగ్యం చెడటంగాని ఉండదు. పైగా సెక్స్‌లో పాల్గొనడంవల్ల ఉల్లాసంగా మారి ఆరోగ్యం ఇంకా బాగుపడుతుంది.

ఎ.కె. నందిగామ

పురుషాంగం చిన్నదిగా ఉంటే రతిలో పాల్గొన్నప్పుడు తృప్తి ఉండదా?

రతిలో తృప్తికి అంగపరిమాణానికిసంబంధంలేదు. పురుషాంగం చిన్నదిగా ఉన్నప్పటికీ చక్కగా స్తంభిస్తే స్త్రీకి,పురుషునికి ఇద్దరికీ చక్కని తృప్తే లభిస్తుంది. పెద్ద పురుషాంగం ఉండి స్తంభన సరిగా లేకపోతే ఇద్దరికీ అసంతృప్తే. ◆



ఇష్టానికి భాష వుంది

ఒకరి భావాన్ని మరొకరికి తెలియచెప్పేందుకు ఉపయోగపడేది భాష. అయితే భావం చెప్పాలనుకునేవారు, భావాన్ని పంచుకునేందుకు సిద్ధంగా వున్నవారికి ఆ భాష తెలిసివున్నప్పుడే భావం ఒకరి నుండి మరొకరికి చేరుతుంది.

వేరువేరు భాషలకు చెందినవారి మధ్య ఇష్టం పెరిగినా దానిని తెలియచెప్పటానికి కష్టమవుతుంది. అలాగని ఇష్టం తెలియచెప్పేందుకు నోరు విప్పాల్సిన పనిలేదని చాలామంది నిరూపించారు. అంటే మాటలకు ఆవల ఇష్టం తెలియచేసే పద్ధతి వుంది.

అది ప్రయత్నం చెయ్యాల్సిన అవసరంలేకుండానే పలుకుతుంది శరీరంలో. ఆ ఇష్టత సంకేతాలను ఆడమగ తెలుసుకోగలరు.

అయితే భాషకు ప్రాధాన్యత పెరిగినతర్వాత ఆ మౌన సంకేతాలకు విలువ తగ్గింది. కాని వాస్తవంలో మాటలు మోసం చెయ్యవచ్చు. కాని శరీరంలో కలిగే స్పందనలు తెచ్చిపెట్టుకున్నవి కావు.

అవి అలా స్వతహాగా గుండె లోపలినుండి వచ్చేటువంటివి. వాటిని వయసులో వున్నవారే కాదు అన్ని వయసులవారూ అర్థంచేసుకుని అనుసరించి తగిన జోడీని పొందగలుగుతారు.

తెలిసినవారు కనపడగానే చిరునవ్వు చిందించటం చాలా సహజం. ఆ నవ్వువల్ల ఒకరినొకరు గుర్తుంచుకున్నట్టు. అయితే మొక్కుబడిగా పరిచయస్తులతో నవ్వే నవ్వుకు, ఇష్టపడినవారు కనిపించే నవ్వుకు తేడా వుంటుంది. ఇష్టత ప్రదర్శించే నవ్వు పెదవులతో ఆగిపోదు. కళ్ళలో వెలుగును ప్రదర్శిస్తుంది.

కళ్ళు పెద్దవిచేసి నవ్వే ఆ నవ్వుద్వారా ప్రేమ భావం పలుకుతుంది. ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుతున్నప్పుడు ఎదుటివారివైపుకు కొంచెం వంగి మాట్లాడటం ఇష్టత ప్రదర్శనే.

శ్రద్ధగా వింటున్నట్టుగా వుండే ఆ శారీరకభాషతో తమ ఇష్టం పంచుకుంటారు. ఇద్దరూ ముందుకు వంగి, గొంతు తగ్గించి మాట్లాడుకుంటుంటే అది ప్రేమ సంకేతమవుతుంది.

ఇష్టపడినవారు ఆడ అయినా, మగ అయినా ముందుగా కళ్ళలోకి చూస్తారు.

కళ్ళలో ఇష్టత ప్రదర్శనతో ఆగదు. శరీరభాషలో ఇష్టత కళ్ళనుండి ఛాతి మీదికి వెళుతుంది. ఆడ, మగలిద్దరూ తమ చూపులను కళ్ళనుండి మెడకి, అక్కడినుండి ఛాతివైపుకు తీసుకువెళతారు. అది కూడా తమ ఇష్టతను తెలియచెప్పటమే.

ఇష్టత లేకుంటే చూపులను పరిసరాల మీదకు మారుస్తారు. అటూ ఇటూ చూస్తూ మాట్లాడతారు. ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుకుంటున్నప్పుడు అవతలివారిమీద ఇష్టత వుంటే ఆడ, మగ శరీరాలు రెండూ స్పందిస్తాయి.

Courtesy : THE MAN

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

సీరియల్

హృదయం ఎక్కడున్నదీ...?

డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి

5

జరిగిన కథ

యశస్వి గురించి నీతూదగ్గర ఆరాలు తీస్తాడు విష్ణు. యశస్వి తొందరగా లవ్‌లోపడే రకంకాదని చెబుతుంది నీతూ. ఆమెను పెళ్ళి చేసుకుంటానని, అందుకు హెల్ప్ చెయ్యమని నీతూని అడుగుతాడు విష్ణు.

అలాగే అంటుంది నీతూ. ఆది, నీతూ ఇస్తున్న బ్రేకప్ పార్టీకి అటెండ్ అవుతారు యశస్వి, విష్ణు. లోగడ తాము ఒకరికొకరు ప్రేమగా ఇచ్చుకున్న ప్రజెంట్స్‌ను తిరిగి వాపస్ చేసుకుంటారు. ఆ తర్వాత అందరి ఎదుట హగ్ చేసుకుని విడిపోతారు.

నీతూ, యశస్విలతో 'బాహుబలి' సినిమా చూస్తాడు విష్ణు. యశస్వి పక్కన కూర్చునిసినిమా చూడటం అతనికి థ్రిల్లింగ్‌ని ఇస్తుంది.

యశస్వికి క్రికెట్ అన్నా, విరాట్‌కొహ్లి ఆటన్నా ఇష్టమని తెలుసుకుంటాడు విష్ణు. ఐపిఎల్ ట్వంటీ ట్వంటీ మ్యాచ్ చూసేందుకు రెండు టిక్కెట్లు సంపాదిస్తాడు. విష్ణుతోపాటు యశస్వి మ్యాచ్‌కు బయల్దేరుతుంది. ఇక చదవండి.

'హెయిర్ కట్ చేయించుకోవటానికి పార్లర్‌కి వెళ్ళాలి! ఈ ట్రాఫిక్‌లోనే మా జుత్తు పెరిగిపోతుంది' అని అనేవాళ్ళు!

అంత పేరు పొందిన ట్రాఫిక్ ఇవాళ తనకెందుకు వేగంగా వెళ్తున్నట్టు అన్పిస్తోంది? ఈరోజు ఉదయం కూడా తను తిట్టుకున్న ట్రాఫిక్ ఈ పూట ఎందుకు త్వరత్వరగా వెళ్తున్నట్టు అన్పిస్తోంది? యశస్వివల్ల! ప్రక్కన తను ఉండటం వల్ల! దీన్నే 'సాపేక్షతా సిద్ధాంతం' అంటారు.

ఐన్‌స్టీన్ యశస్వితో కలిసి ఈ బెంగళూరు రోడ్ల మీద వెళ్ళాడా? లేకపోతే ఆ సిద్ధాంతాన్ని ఎలా ప్రతిపాదించగల్గి ఉంటాడు? ఆ ఆలోచనతో నవ్వొచ్చింది. అతని ఆలోచనలేవీ తెలీని ఆమె ఆత్రుతగా ట్రాఫిక్ ఎప్పుడెప్పుడు కదులుతుందా అని చూస్తోంది. "ఇంకా ఎంత టైమ్ పడుతుంది?" మొబైల్‌లో టైమ్ చూసుకుంటూ అడిగింది.

"ఫైవ్ మినిట్స్! అవునూ నువ్వెప్పుడూ స్టేడియంలో లైవ్ క్రికెట్‌మ్యాచ్ చూడలేదా?" అడిగాడతను.

"లేదు. దిసీజ్ ఫస్ట్ టైమ్!" చెప్పింది.

"యు విల్ ఎంజాయ్ ఇట్!" చెప్పాడు.

ఆమె తలూపి "ఐయామ్ ఎగ్జయిటెడ్! చిన్నప్పట్నుంచి చాలాసార్లు టీవీలో క్రికెట్ మ్యాచ్ చూశాను కానీ ఇలా నేరుగా లైవ్‌లో చూడటం ఇదే ఫస్ట్ టైమ్!" చెప్పిందామె. 'ఐయామ్ ఆల్సో ఎగ్జయిటెడ్!' మనస్సులో అనుకున్నాడు.

వీళ్ళు ట్రాఫిక్‌ని ఛేదించుకుని వెళ్ళేసరికి స్టేడియమంతా కోలాహలంగా ఉంది. అప్పటికే జనం క్రిక్కిరిసిపోయారు. విష్ణు పార్కింగ్ లాట్‌లో కారు పార్క్ చేశాడు. గుంపులు గుంపులుగా ఆడా, మగా అంతా స్టేడియంలోకి వెళుతున్నారు. వారి మధ్యలో దారి చేసు కుని వీళ్ళు కూడా నడవసాగారు.

ఆ గుంపులో ఆమె ఎక్కడ తప్పిపోతుందో అన్నట్టుగా అతను ఆమె కుడిచేతిని మణికట్టు దగ్గర పట్టుకున్నాడు. కొంతమంది కుర్రాళ్ళు టీషర్ట్స్, చిన్న చిన్న చేతి జెండాలు అమ్ముతున్నారు. వాటిమీద ఆ రోజు మ్యాచ్ ఆడబోతున్న టీమ్‌ల తాలూకు లోగోలు, క్రికెటర్ల పేర్లు ముద్రించిఉన్నాయ్.

ఆ తను టికెట్లపై ఉన్న గేటునెంబర్ చూసి చెప్పాడు "మన గేట్ నెంబర్ అయిదు!"

ఆ గేట్‌ను వెతుక్కుంటూ వెళ్ళారు. గేట్ దగ్గర సెక్యూరిటీ చెక్ ఉంది. ఎవరిదగ్గరన్నా వాటర్ బాటిల్స్, బాల్‌పాయింట్ పెన్నులుంటే గేటు దగ్గరే తీసేసుకుంటున్నారు. ఇద్దరికీ విడివిడిగా సెక్యూరిటీ చెక్ పూర్తయింది. మెటల్ డిటెక్టర్లలోనుంచి లోపలికివెళ్ళాక ఆమె ఆశ్చర్యపోతూ అడిగింది- "సెక్యూరిటీ ఎందుకు ఇంత స్ట్రిక్ట్‌గా ఉంది? చివరికి బాల్‌పాయింట్‌పెన్నులు కూడా లోపలికి తీసుకెళ్ళనివ్వట్లేదు?" అని.

"మనవాళ్ళకు క్రికెటర్లమీదుండే అభిమానం అంత భయంకరమైనది. మనవాళ్ళ అభిమానాన్నీ, ఆవేశాన్నీ పట్టుకోలేం కదా? వాళ్ళ అభిమాన ప్లేయర్ అవుటయితే వీళ్ళు తట్టుకోలేరు.

చేతిలో ఏదుంటే అది చివరికి బాల్ పాయింట్ పెన్నులున్నా గురి చూసి సూటిగా విసిరే ప్రమాదం ఉంది. అందుకే పాయింటెడ్ ఆబ్జెక్టివ్స్‌ని తీసుకెళ్ళనివ్వట్లేదు. క్రికెటర్లు గేమ్ ఆడుతున్నప్పుడు అవతలి టీమ్ ప్లేయర్లకంటే ఎక్కువగా అభిమానులకే భయ



పడతారని చెప్పుకుంటారు" నవ్వుతూచెప్పాడతను.

అతను చెప్పిన విధానానికి ఆమె కూడా నవ్వింది. వాళ్ళిద్దరూ తమ నంబర్లున్న సీట్లు చూసుకుని వెళ్ళి కూర్చున్నారు. అప్పటికే సీట్లలో కార్డులున్నాయ్ వాటిపైన నాలుగు, ఆరు అంకెలు వేసివున్నాయి. అవి చూసి అడిగిందామె "ఇవి దేనికి?" అని.

"ప్లేయర్సు ఫోర్లు లేదా సిక్సర్లు కొట్టినప్పుడు ఇదిగో వీటిని ఇలా పైకెత్తి పట్టుకుని చూపెట్టాలి" చెప్పాడు. "ఓ! అవునవును!" అందామె.


చాలాసార్లు ప్రేక్షకులు అలా ఆ కార్డుల్ని ఎత్తి పట్టుకుని చూపించటం ఆమె టీవీలో చూసి ఉంది. ఆ పెద్ద స్టేడియమంతా ఫ్లడ్ లైట్ల వెలుతురుతో పట్టపగలులా ఉంది. చుట్టూ గ్యాలరీలలో ప్రేక్షకులు క్రిక్కిరిసిపోయి కూర్చునివున్నారు. అరుపులు, ఈలలు, కేకలు గొడవ గొడవగా ఉంది. పైన ఎత్తులో వ్రేలాడుతున్న టీవీస్క్రీన్‌లలో ప్రకటనలు చూపిస్తున్నారు. మైదానం చుట్టూరా ఏర్పాటుచేయబడ్డ రెయిలింగ్ మీద అంగుళం కూడా వదలకుండా స్పాన్సరర్ల తాలూకు ప్రకటనలున్న ఫ్లెక్సీలు కట్టబడివున్నాయి. అక్కడక్కడా సన్నటి పొడుగాటి గొట్టాలకి కట్టిన రంగురంగుల జెండాలు రెపరెపలాడుతూ కొట్టుకుంటున్నాయి. క్రింద మైదానంలో 'పిచ్' ఏర్పాటుచేయబడివుంది. ఒక ప్రక్క నుంచి కామెంటేటర్స్ కామెంట్రీ చెపుతున్నారు. మరో ప్రక్కనుంచి యాంకర్స్ అటు ప్లేయర్స్‌ని, ఇటుప్రేక్షకుల్ని ఉత్తేజపరిచేలా కబుర్లు చెబుతున్నారు.

'డ్రోన్ వీడియో కెమెరా' మ్యాచ్‌ని చిత్రీకరించటానికి సన్నద్ధమవుతోంది.ఆమె ఆల్చిప్పల్లాంటి కళ్ళు విప్పార్చుకుని చూస్తోంది. టాస్ వేశారు. టాస్ గెలిచిన టీమ్ వారి అభిమానులు మ్యాచ్ గెలిచినంత సంబరంగా ఊగిపోతున్నారు. "యే! దటీజ్ మై ఫేవరెట్ టీమ్! తెల్సా?" ఉత్సాహంగా అడిగింది.

విరాట్ ఆడ్తోన్న టీమ్ ఆమె ఫేవరెట్ టీమ్ అయ్యుంటుందని ముందే అనుకున్నాడు. అందుకే తెల్సన్నట్టు తలూపాడు. ఒక్కొక్క క్రికెటరు మైదానంలోకి వస్తుంటే అభిమానులు ఆనందోద్వేగాల్ని తట్టుకోలేక ఈలలు, కేకలు వేస్తున్నారు.

యశస్విని కూడా ఆ ఆటగాళ్ళందర్నీ అప్పటిదాకా కేవలం టీవీలోనే చూసి ఉంది. ఉద్వేగంతో ఆమె కూడా వాళ్ళల్లో చేరిపోయింది. ఆ ఆటగాళ్ళు కూడా అభిమానులకు అభివాదం చేస్తున్నట్టుగా రెండు చేతులను పైకెత్తి చూపుడువ్రేళ్ళని చూపిస్తూ పిచ్‌దగ్గరికి వస్తున్నారు. మ్యాచ్ మొదలైంది. ఆటగాళ్ళంతా తమ తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తున్నారు.

ఇక చీర్‌గాళ్స్ సందడి, మిన్నంటుతున్న మ్యూజిక్ హంగామా ఐతే చెప్పక్కర్లేదు. స్టేడియమ్ అంతటా అటూ ఇటూ తిరుగుతున్న వీడియో కెమెరాని చూసి,



'తానెప్పుడూ టీవీలో చూసే ఈ ఆటని ఇలా చిత్రీకరిస్తారా?' ఉద్వేగంగా అనుకుందామె. ఆమెకిప్పుడు ఈ ఆటలో తనుకూడా ఒక భాగమైనట్టుగా గొప్పగాఅనిపించింది. ఇంటికి ఫోన్ చేసి తన ఆనందాన్ని పంచుకుందామనుకుని కాల్ చేయబోతే కాల్ కనెక్ట్ కాలేదు. భద్రతారీత్యా జామర్లు ఏర్పాటుచేసినట్టున్నారు.

మొబైల్ సిగ్నల్స్ రావట్లేదని ఆమెకు అర్థమైంది.

ఒక్కొక్క ఆటగాడి నైపుణ్యాన్ని చూడటానికి రెండు కళ్ళూ సరిపోవటంలేదు. బౌలర్ తానే బంతిగా మారిపోతున్నాడు. బ్యాట్స్‌మెన్ అయితే అతనే మొత్తంగా ఒక బ్యాట్ అయిపోతున్నాడు.

ఆమె కుర్చీ చివర్లో కూర్చొని తనే మ్యాచ్ ఆడుతున్నంతగా ఉద్వేగంగా చూస్తూ, చిన్నపిల్లలా అరుపులు, కేకలు, ఈలలతో తన ఆనందాన్ని వ్యక్తపరుస్తోంది. విష్ణు ఆనందంగా ఆమెనే చూస్తూ కూర్చున్నాడు. అవతలి టీమ్‌కి పరుగుల టార్గెట్ నిర్ణయించబడింది. బ్రేక్ ఇచ్చారు.

అతను బ్రేక్ టైమ్‌లో వెళ్ళి పాప్‌కార్న్, చిప్స్, కూల్‌డ్రింక్స్ తీసుకునివచ్చాడు.

ఆమె చాలా సింపుల్‌గా వాటిని తీసుకుని, "థ్యాంక్యూ!" అని ఆ చిప్స్ తింటూ, బాటిల్ పైకెత్తి కూల్‌డ్రింక్ తాగుతూ గేమ్‌ని ఇంకా బాగా ఆస్వాదించసాగింది. ఆమెని అలా చూస్తుంటే అతనికి ఒక చిత్రమైన కోరిక కలిగింది. 'ఈ అమ్మాయిని జీవితమంతా ఇంత సంతోషంగా ఉంచగలిగే కిటుకులన్నీ తనకు తెలిస్తే ఎంత బావుణ్ను?'

అభిమాన క్రికెటర్‌ఫోర్ కొట్టినా, సిక్స్ కొట్టినా వారి వారి అభిమానులు కేరింతలు కొడుతున్నారు.

కార్డులు చూపిస్తున్నారు. వారి లోగోతో ఉన్న జెండాలు ఊపు తున్నారు. ఆట ఊపునీ, ఉద్వేగాన్నీ అందుకుని, చివరగా పూర్తయ్యింది.

ఎలాగైతేనేం? యశస్విని అభిమాన టీమ్ కొద్దిపాటి తేడాతో మ్యాచ్ గెలిచింది.

స్టేడియం అంతటా సందడి. అత్యధిక పరుగులు చేసినవాళ్ళను కామెంటేటర్లు అభినందిస్తున్నారు. అందరూ ఊహించినట్టుగానే విరాట్‌కి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డుని ఎనౌన్స్ చేశారు. కట్టలు తెంచుకున్న అభిమానంతో అభిమానులు గేలరీదాటి లోపలికి రాకుండా అడ్డుకోవటానికి పోలీసులు చాలా కష్టపడాల్సివచ్చింది.

బహుమతి ప్రధానం జరిగేవరకు వాళ్ళిద్దరూ కూర్చున్నారు. తమకిష్టమైన ఆటని సరదాగా, హాబీగా ఆడుకోవటం వేరు! కానీ దాన్ని ఒక ప్రొఫెషన్‌గా తీసుకుని, శక్తియుక్తులన్నింటినీ కేంద్రీకరించి గెలుపుఓటములే జీవితధ్యేయం అన్నట్టుగా ఆడటం వేరు!

ఆ ఆటలో డబ్బు ఉంటే ఉండవచ్చు! లక్షలాది మంది ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా, వారంతా కళ్ళారా చూస్తుండగా, కెమెరాలన్నీ తమ ఆటని చిత్రీకరిస్తుండగా ఏమాత్రం ఏకాగ్రత లోపించకుండా ఆడగలగటం సాహసమే!

ఆ ఆటలో గెలవాలంటే గొప్ప అదృష్టం కూడా తోడవ్వాలి అని ఆమెకు అర్థమైంది.

బయటకు వస్తున్నా మళ్ళీ అదే తోపులాట! ఈసారి ఆమె ఆ తోపులాటలో తనే అతని చేతిని గట్టిగా పట్టుకుంది.



'మ్యాచ్ ఆఫ్ ద మ్యాచ్ ఎవార్డ్ విరాట్‌కి కాకుండా తనకే వచ్చినట్టుగా విష్ణు ఫీలయ్యాడు.

పార్కింగ్ ప్లేస్‌లో నుంచి కారు తీయటానికి కూడా చాలా టైమ్ పట్టింది. కార్లో కూర్చున్నాక వెలిగిపోతున్న ఆమె ముఖాన్నే చూస్తూ సంతోషంగా అడిగాడతను. "యశూ! గేమ్ ఎంజాయ్ చేశావా?" అని.

"ఆ! బ్రహ్మాండంగా!" చెప్పిందామె.

"థాంక్యూ సోమచ్! నీ పుణ్యమా అని నేనుకూడా ఈరోజు మ్యాచ్ చూడగలిగాను" చెప్పాడతను.

"కాదు కాదు! నేనే నీకు థ్యాంక్స్ చెప్పాలి. నీవల్లనే ఈరోజు మొదటిసారిగా విరాట్ ఆడిన ఈ గేమ్‌ని ఇలా లైవ్‌లో చూడగలిగాను" మనస్ఫూర్తిగా చెప్పిందామె. మనస్సుకి నచ్చిన అమ్మాయ్ మెచ్చే పనులు చేయటంలో ఎంత ఆనందం ఉంటుందో అతనికి మొదటిసారిగా అర్థమైంది. ఆ మ్యాచ్‌కి వెళ్ళి వచ్చిన తరువాత ఎందుకోగానీ ఆమె తనకు మరింత దగ్గరైన ఫీలింగ్ అతనికి కలిగింది.

తల దువ్వుకోవటం పూర్తయ్యాక అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ విష్ణు తనని తాను తిట్టుకోసాగాడు. 'అరే! నీకేమయ్యిందిరా విష్ణూ? ఆఫీస్‌లో అన్నివిషయాల్లో నువ్వెంత డైనమిక్‌గా ఉంటావ్? ఎంత పెద్ద డెసిషన్ తీసుకోవాలన్నా క్షణాల్లో తీసుకుంటావ్! ఒక ప్లాన్ అమలు చేయాలంటే మెరుపువేగంతో చేస్తావ్!

మేము నదుల అనుసంధానానికి వ్యతిరేకం కాదు... కాని ముందుగా గోదావరినదిలో నీటి లభ్యత తేల్చాలి. -హరీష్‌రావు, తెలంగాణ మంత్రి



అక్షరాలా అరకోటి

'ఐటమ్ ఉంటే సినిమా అదుర్స్' అన్న అభిప్రాయానికి వాడి, వేడి తగ్గిపోయాయి. ప్రత్యేక గీతాలంటూ పేరున్న తారలతో ఓ పాట జొప్పించడం పరిపాటి అయిపోయింది. 'రంగస్థలం'లో పూజాహెగ్డే ప్రత్యేకపాట చేసింది. ఈ పాటకోసం పూజాహెగ్డే అక్షరాలా అరకోటి రూపాయల పారితోషికాన్ని తీసుకున్నదట.

ఈమధ్య తెలుగుసీమలో పూజకు బాగా డిమాండ్ పెరిగింది. ఆఫర్లూ బాగానే వస్తున్నాయి. రాబోయే 'సాక్ష్యం' సినిమాలో మధ్యతరగతి బ్రాహ్మణ యువతిగా భలేగా చేసిందన్నది యూనిట్ టాక్. మహేష్‌బాబుతో ఓ సినిమా, జూనియర్ ఎన్టీఆర్‌తో మరోసినిమాకు పూజాహెగ్డే రంగాన్ని రెడీచేసుకున్నది. లక్కీ గాళ్!

బయట నుంచి ఒక ప్రాజెక్ట్ తీసుకుని రావాలంటే జెట్ స్పీడ్‌లో వెళ్ళిపోతావ్! ఏ విషయంలో అయినా ఎదుటివారిని కన్విన్స్ చేసేసి, నువ్వు చెప్పిందే నిజమని ఒప్పిస్తావ్! ఎక్కడ పట్టుపట్టాలో ఎక్కడ విడవాలో నీకు తెలిసినంత బాగా ఇంకెవ్వరికీ తెలీదని నీకో నమ్మకం కదా?

అన్ని విషయాల్లో అంత ముందుంటావ్? అసలు నువ్వేనా... ఒకమ్మాయ్‌కి ప్రపోజ్ చేయటానికి ఇంత తటపటాయిస్తూ వెనకాడుతున్నావ్?"

దువ్వెన తీసి అద్దమ్ముందు పెట్టేశాడు. అక్కడికీ మొన్న నీతూ కోప్పడింది కూడా! 'అడగందే అమ్మయినా పెట్టదు!అమ్మాయ్ మాత్రం అడగందే ఎలా ఒప్పుకుంటుందీ?జస్ట్ ప్రపోజ్!' అంది.

కానీ తన తాత్సారానికి కారణమేంటో తనకు బాగా తెల్సు! ఆ అమ్మాయికి ప్రపోజ్ చేయనంతవరకు ఆ అమ్మాయ్ గురించి తను ఎంతైనా ఊహించుకోవచ్చు! ఎన్ని గొప్ప కలలైనా కనొచ్చు!

కానీ ఒకసారి తను ప్రపోజ్ చేసిన తర్వాత తీరా ఆ అమ్మాయ్ కాదంటే? జీవితం ఎంత నరకమైపోతుంది. తనసలు ఆ తిరస్కారాన్ని తట్టుకోగలడా? విష్ణులో అంతర్మథనం మొదలయ్యింది.

'యశస్వి అంటే తనకు ఎందుకింత ఇష్టం ఏర్పడింది? ఓ సింహాసనం వేసి, అందులో ఆ అమ్మాయిని కూర్చోబెట్టి ఆరాధన చేయటానికి తన మనసు ఆయత్తమవుతోంది.

అందుకు కావాల్సిన పూజా ద్రవ్యాల్ని అమర్చుకుంటోంది. ఏపని చేస్తున్నా ఆమే గుర్తొస్తుంది.ఆమె బైక్ మీద వస్తుంటే ఏనుగు అంబారీ ఎక్కి యువరాణి వస్తున్నట్టుగా ఉంటుంది.

తను కుర్చీలో కూర్చుంటే ఆమె ఎదురుగా వచ్చి ఇంకో కుర్చీ జరుపుకుని కూర్చుంటుంది.లేచి నిలబడితే వెనకనుంచి ఆమె తట్టిపిలిచినట్టనిపిస్తుంది.ఏదో కాల్ వస్తే మొబైల్‌లో మాట్లాడుతూ ఉంటాడు.

బుడుంగుమని మెసేజ్ వచ్చిన ధ్వని వస్తోంది. 'గ్లాడ్! తను కానీ మెసేజ్ పంపించిందా? అన్న ఆలోచన వస్తుంది! ఇంక అంతే! ఆ కాల్ మాట్లాడలేడు. మంచం మీద పడుకుంటే ఆమె గుమ్మంలో నిలబడి అప్పుడే పడుకున్నావా? అని నవ్వుతూ అడుగుతున్నట్టనిపిస్తుంది.

తనకెంతో ఇష్టమైన కాఫీ తాగుతుంటే సిప్పుకీ సిప్పుకీ మధ్య ఆమె అధరాలు గుర్తొస్తాయ్.



భోజనం చేస్తుంటే ఆమె తన ఎదురుగా కూర్చుని కొసరి కొసరి వడ్డిస్తున్నట్టనిపిస్తుంది. ఆఫీస్‌కి వెళదామని కారు డ్రైవ్ చేస్తుంటాడా? ఆమె రోడ్డుమీద నిలబడి, ఎడమచేతి పిడికిలి బిగించి, బొటన వ్రేలుని పైకెత్తి, 'లిఫ్ట్ ప్లీజ్' నవ్వుతూ అడిగినట్టు అన్పిస్తుంది.

తీరా కారాపి, 'ప్లీజ్ కమిన్!' అంటూ ప్రక్క డోర్ తీయటానికి చేయి చాస్తాడు. ఆమె ప్రక్క సీట్లోనే కూర్చునివుంటుంది నవ్వుతూ!

అసలు ఆమె గుర్తురానిదెక్కడని? గుర్తు రావటం కాదు ఆమెని మర్చిపోలేకపోతున్నాడు.

యశస్వి అంటేనే ఊపిరాడనివ్వని తన్మయత్వం. తన కోసం ఆమె పుట్టిందన్నంత నమ్మకం.

ఇది టీనేజీ భ్రమకాదు. ఇది జన్మలో ఒక్కసారి మాత్రమే పుట్టే ప్రేమ! తను ఆమెని మనసా, వాచా, కర్మణా ప్రేమిస్తున్నాడు.

ఎవరికైనా సరే ప్రేమనీ, సంతోషాన్నీ దాచుకోవటం చాలా కష్టం! కానీ ఆమెకి ఇదంతా ఎలా చెప్పాలి?

తను ఎన్నో వ్యక్తిత్వ వికాస శిక్షణాతరగతులకి వెళ్ళివచ్చాడు. తనే ఇక అలాంటి కొన్ని తరగతుల్లో ఉపన్యసించగలడు!

అంతగా ఆరితేరిపోయాడు. కానీ తన ప్రేమ విషయానికి వస్తే నోట మాట రావట్లేదు. ప్చ్! ప్రేమని వ్యక్తపరచటానికి ఒక ఫార్మాట్ లేదెందుకు?

ఇది లాంగ్ వీకెండ్!ఆమెని చూడకుండా, ఆమెతో మాట్లాడకుండా అప్పుడే రెండురోజులు కాదు రెండు యుగాలు గడిచిపోయాయ్!

ఇంక తనవల్ల కాదు కాల్ చేసి మాట్లాడతాను. అంతే! అనుకుని మొబైల్ చేతిలోకి తీసుకుని ఆమె పేరుకోసం కాంటాక్ట్ లిస్ట్ ఆన్‌చేశాడు.

బొటనవేలితో గబగబా స్క్రీన్ స్క్రోల్ చేస్తూ 'వై' అన్న అక్షరం దగ్గరికి వెళ్ళాడు. ఆ అక్షరంలో ఆమె పేరొక్కటే ఉంది. సెలక్ట్ చేసుకున్నాడు.

అది డ్యూయల్ సిమ్ ఉన్న మొబైల్ కావటంతో 'సెలక్ట్ సిమ్' అని ఇంకో ఆప్షన్ వచ్చింది. ఒక్కక్షణం ఆగిపోయాడు.

తీరా ఆమె ఆన్సర్ చేసి, 'ఏం కావాలి? ఎందుకు ఫోన్‌చేశావ్?' అని అడిగితే ఏంచెప్తాడు?

రెండు రోజులుగా ఆఫీస్ లేదు కదా? నిన్ను మిస్సయ్యాను.నీతో మాట్లాడాలన్పించి' అని చెప్తే? 'పని చూసుకో బాబూ!' అంటుందా?

పోనీ ఏదైనా ఆఫీస్ పని గురించి మాట్లాడితే? 'ఇది సెలవు రోజు! నేను ఇంట్లో ప్రశాంతంగాఉన్నాను. ఆఫీస్ విషయాలు మాట్లాడకు! నన్ను డిస్టర్బ్ చేయకు ప్లీజ్!' అంటుందేమో!

ఇంకేదయినా ఐడియా ఉందా? ఒక్క ఐడియా జీవితాన్ని మార్చేస్తుంది అంటారు కదా?

అలాంటి గొప్ప ఐడియా తనకెందుకు రావటం లేదు? బెంగగా, దిగులుగా అన్పించింది.

ఈ దాగుడుమూతలు, ఈ తికమక అంతా లేకుండా డైరెక్ట్‌గా యశుకి ప్రపోజ్ చేసేస్తే?

తీరా తను ప్రపోజ్ చేశాక ఆమె 'అయామ్ సో సారీ! నిన్నెప్పుడూ ఆ దృష్టితో చూడలేదు' అంటే... అంటే? అప్పుడెలా? ఏం చెప్తాడు?

ఆ తిరస్కారం తను తట్టుకోలేడు? అతను అలా ఆలోచిస్తుండగానే మొబైల్ మ్రోగింది. అతను ఉలిక్కిపడి చూశాడు. స్క్రీన్ మీద 'యశస్వి కాలింగ్' అన్న అక్షరాలు డిస్ప్లే అవుతున్నాయ్! ఒక్కక్షణం నమ్మలేకపోయాడు విష్ణు. ఏమిటీ?

యశస్వి కాల్‌చేసిందా? తను భ్రమపడుతున్నాడా?

బుల్లితెర మహరాణి

కన్నడంలో కెరీర్ లాగిస్తూనే 'బుజ్జిగాడు'తో తెలుగువారి ముందుకు వచ్చిన సంజనకు అవకాశాలు ఆగి ఆగి వచ్చాయే తప్ప గట్టిగా సాధించిన బ్రేక్ లేనేలేదు. ప్రాజెక్టులకోసం ఆశగా ఎదురు చూస్తూ, సకల యత్నాలూ చేస్తోంది కాని,

కొత్తవారి హవానడుమ సంజన కెరీర్ నడక సజావుగా లేకపోయింది. వెండితెర వర్కవుట్ కాకపోయినా, బుల్లితెరతో అయినా సర్దుకుపోదామని, సంజన ఫిక్సయిపోయింది.

'స్వర్ణఖడ్గం' సీరియల్‌లో మహారాణి పాత్రలో నటించడానికి సిగ్నల్ ఇచ్చేసిందని వినికిడి.

ఏదో ఒకటిలే బుల్లితెరపై అయినా మహారాణి మాదిరి ఏలుతుందేమో చూద్దాం!



మనం అమ్మతామన్నా 70 వేల కోట్లుపెట్టి ఎయిర్ ఇండియాని కొనే 'బకరా' దొరుకుతాడనుకోలేను.

-అశోక్ గజపతిరాజు, కేంద్రమంత్రి

తనని తాను గిల్లి చూసుకున్నాడు. పిచ్చి సంతోషం! ఆ అమ్మాయికి కూడా తనలాగే తనని మిస్సయిన ఫీలింగ్ కలిగిందా?

గాడ్! తను టెలిపతి గురించి వినివున్నాడు కానీ ఇంత అద్భుతంగా పనిచేస్తుందా?లేకపోతే తను అంత బలంగా ప్రకృతిలోకి తన మనసులోని కోరికని పంపించ గలిగాడా? ఏమో!

ఎవరికి తెలుసు? గుర్రం ఎగురా వచ్చు! కోరుకున్న అమ్మాయ్ ఫోనూ చేయావచ్చు! కుర్చీలో నుంచిలేచి ఒక గంతు వేశాడు. తర్వాత మొబైల్ ఆన్ చేసి, "హాయ్ యశస్వీ!" అన్నాడు.

"హాయ్! బిజీగా ఉన్నావా? డిస్టర్బ్ చేశానా?' మర్యాద పూర్వకంగా అడిగింది యశస్వి.



సువాసన వెదజల్లలేని కాగితపు పువ్వులవంటివారు కమల్‌హాసన్, రజనీకాంత్‌లు.-ఎమ్.కె.స్టాలిన్,డి.ఎమ్.కె.నేత

'నీ ఫోన్‌కోసం చూస్తున్నాను' అని చెప్పాలని అనుకున్నాడు.కానీ ధైర్యం సరిపోలేదు.

"లేదు. జస్ట్ మొబైల్ గేమ్ ఆడు తున్నాను?"వెంటనే చెప్పాడు.

"ఈజిట్?" అపనమ్మకంగా అడిగింది.

"ఐ లవ్ దోజ్‌గేమ్స్! చెప్పుయశూ! నేను నీకోసం ఏం చేయగలను?" నాటకీయంగా అడిగాడతను.

అతను అడిగిన విధానానికి ఆమె నవ్వేసింది. "నువ్వు ఏమేం చేయ గలవో చెబితే అప్పుడు ఏం కావాలో అడుగుతాను" అంది.

"నీ సంతోషం కోసం ఏమైనా చేయగలను!" "ఓ! ఐ సీ! అప్పుడే అనుకున్నాను"

"ఎప్పుడు?" అర్థంకాక అడిగాడు.

"లాస్ట్ టైమ్ క్రికెట్ మ్యాచ్ టికెట్లు తెప్పించినప్పుడే అనుకున్నాను" అతని మనసెరిగినట్టే చెప్పేసింది.

మనస్సు దోచుకున్న చెలి తన మనసెరగటం కన్నా కావల్సిందేం ఉంటుంది?"థ్యాంక్యూ ఫర్ అండర్ స్టాండింగ్!" అతని మనస్సు ఆనంద సంభ్రమయ్యింది.

"లాంగ్ వీకెండ్! రూమ్‌లో ఉండీ ఉండీ బోర్‌కొడుతోంది. ఏదన్నా ప్లాన్ చేద్దామంటే సమయానికి నీతూ కూడా లేదు ఊరెళ్ళింది. ఈ బెంగళూరులో ఏంచేయాలో అర్థంకావట్లేదు. జస్ట్ ఏదన్నా ఐడియా?" అంది యశస్వి.

అతను ఉక్కిరిబిక్కిరైపోయాడు. "అంటే..." అతనింకా ఏదో అంటూండ గానే, "వన్ మినిట్! ఆఫీస్ పని తప్ప!" కండిషన్ విధించింది.

"నో వే! నేను అస్సలు ఆఫీస్ పని గురించి ఆలోచించటం లేదు. నీకు ఒక మంచి మెమరబుల్ వీకెండ్‌నెలా ప్లాన్ చేద్దామా అని ఆలోచిస్తున్నాను"

"దేర్ యు ఆర్! పకడ్బందీగా ప్లాన్ చేయాలి!" చిన్న పిల్లలా సంతోషంగా చెప్పింది.

"ఇక్కడ ఏమేం చూశావ్?"అడిగాడు అప్పటికే అతని మనస్సులో ఒక ప్లేస్ మెదిలింది.

"మన ఆఫీసున్న బన్నర్ గట్టి రోడ్డు, మా ఫ్లాట్ ఉన్న జయానగర్ థర్డ్ క్రాస్... ఆ రోజు మనం సినిమా చూసిన ఫోరమ్ మాల్, రెండు మూడు బుజ్జి బుజ్జి రెస్టారెంట్స్, రైల్వేస్టేషన్!"

"అవి కాకుండా?"

"అస్సలీ బెంగళూరులో అంతగా చూడాల్సిన ప్లేసులు ఏము న్నాయ్? పార్కులు! గుళ్ళు! అంతేగా? పార్కుల గురించి పెద్దగా ఆలోచించ లేదు. కానీ గుళ్ళన్నీ చూడటానికి ఓ మాస్టర్ ప్లాన్ ఉంది.

మా నానమ్మకి గుళ్ళంటే పిచ్చి! ఒకసారి ఆవిడ్ని ఇక్కడకు తీసుకొచ్చి ఓ వారంరోజుల పాటు అన్ని గుళ్ళూ చూపించాలీ అనుకున్నా! అంతే!" సింపుల్‌గా చెప్పింది.

"ఓ దట్స్ ఫైన్! అలా అయితే నిన్ను రేపు మంచి ప్లేస్‌కి తీసుకెళ్తాను. నీకు బాగా నచ్చుతుందనుకుంటున్నా"

"ఎక్కడికి?" క్యూరియస్‌గా అడి గిందామె. "చెప్పేస్తే సగం థ్రిల్ తగ్గు తుంది"

ఇంకా ఉంది

ఎందుకు తగ్గడంలేదు



ఎంతగా డైట్ పాటిస్తున్నప్పటికీ ఆహారపానీయాలపై నియంత్రణతో కొనసాగుతున్నా శరీరంలో ఏమాత్రం వ్యత్యాసం రావడం లేదని, బరువులో ఇసుమంతయినా మార్పు లేదని బాధపడేవారు ఎంతోమంది తారసపడుతుంటారు.

ఇందుకు కారణం మనం తీసుకునే ఆహారం శరీర తత్వానికి సూటవక పోవడం కాకుండా ఇంకొన్ని ఇతర కారణాలూ ఉంటాయి.

స్థూలకాయం : బాగా బరువు గల వారికి తగ్గడమనేది ఓ పోరాటంలాంటిది. కడుపునిండాక వారి ఉదర మెకానిజం మెదడుకు సిగ్నల్స్ అందించడంలో ఫెయిల్ అవుతుంది.

దీంతో చాలా ఫ్యాటీ పదార్థాలు తినేశాకకూడా తినడం ఇక చాలని, ఆపేయాలని వారికి గ్రహణకు రాదు. దీంతో అవసరానికి మించి అతిగా తినేస్తారు. జీవక్రియ రేటు సన్నగిల్లుతుంది. క్యాలరీలు ఖర్చుచేయడం క్లిష్టమవుతుంది.

వ్యాయామాల లేమి : కేవలం డైటింగ్ చేస్తూ, బరువు తగ్గాలనుకుంటే కుదరదు. శరీరానికి క్రమంతప్పని వ్యాయామాలు కూడా అవసరం. వర్కింగవుట్లు క్యాలరీలు కరిగిపోవడానికి మాత్రమే కాకుండా తాజాగా, పునరుత్తేజంతో ఫీలవడానికి ఉపకరిస్తాయి.

ఉదయం వేళ వ్యాయామాలు చేయడంవల్ల ఎనర్జీ పెరుగుతుంది. మిగతా రోజంతా చురుగ్గా ఉంటారు. వ్యాయామాలు లేకపోతే మెటాబాలిజం రేటు తగ్గిపోతుంది. రోజంతా డల్‌గా, అలసటగా ఫీలవుతుంటారు.

మంచినీరు : శరీరం అరవయి శాతం నీటితో ఉంటుంది. శరీరంలోని నీటి నిల్వలను మెయిన్‌టెయిన్ చేయాల్సిన అవసరం ఉంది.

మంచినీరు తాగుతుంటే కడుపు నిండినట్లుగా ఉండి, అవసరం అయినంతవరకే ఆహారం తీసుకుంటారు.

నీరు ఎక్కువగా తాగడంవల్ల సాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలన్న కోరిక కూడా తగ్గుతుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

అతినిద్ర : అవసరానికి మించి అతిగా నిద్రపోతుంటే ప్రయోజనాలు ఏవీ లేకపోగా శరీరం అలసటగా, నిస్తేజంగా అవుతుంది. శరీరంలో కొవ్వు పేరుకుని బరువు పెరుగుతారు.

పెద్దవారికి ఆరు, ఏడుగంటలకు మించి నిద్ర అవసరంలేదు. గరిష్ఠంగా ఎనిమిదిగంటలకు మించిన నిద్రమానవులకు అవసరం లేదు.

మధ్యాహ్నం వేళ నిద్రపోవడం మానేయాలి. ఒకవేళ నిద్రించినా కొద్ది నిమిషాలకే పరిమితం చేయాలితప్ప ఎక్కువసేపు నిద్రపోకూడదు.

స్మార్ట్ షాపింగ్ : గ్రాసరీ స్టోర్‌కు వెళ్తే అవసరం ఉన్నవీ లేనివీ ఆహారపదార్థాలు కొనకుండా నియంత్రించుకోవడం కష్టమే అయినా తప్పదు.

అనారోగ్యకరమైన పదార్థాలు, చిరుతిండ్లు కొనకుండా వ్యక్తిగత నియంత్రణ అవసరం. అనవసర కొనుగోళ్ళు వద్దు. షాపింగ్‌కు వెళ్ళడానికి ముందు సరుకుల జాబితా తయారుచేసుకుని దానికే కట్టుబడివుండాలి.

ఆరోగ్యకర పదార్థాలనే కొనాలి. అనవసరంగా టెంప్ట్ కాకూడదు. లేనట్లయితే ఈ పదార్థాలతో బరువు తగ్గాలన్న ప్రయత్నాలు బెడిసికొట్టడం అటుంచి ఇంకొంత అదనపు బరువు తప్పదు.



ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ, ఆహారపానీయాల నియంత్రణలు శ్రద్ధగా పాటిస్తుంటే, సత్ఫలితాలు మనకు ఇట్టే కనపడతాయి.

అమ్మనాచెల్లా!

అలపర్తి రామకృష్ణ



బస్సు ఎక్కినప్పుడే కండక్టర్ శ్రీవత్సను గుర్తుపట్టాడు. జిల్లా కలెక్టర్ ఆర్.టి.సి బస్సు ఎక్కడం ఏమిటి? మారుమూల గ్రామానికి టిక్కెట్టు తీసుకోవడం ఏమిటి? అంతా ఆశ్చర్యంగానే ఉంది తనికి. కలెక్టర్‌కి టిక్కెట్టు ఇచ్చేటప్పుడు కూడాచేతులు వణికాయి. కండక్టర్‌కి ఇవ్వాల్సిన చిల్లరడబ్బులు కూడా కలెక్టర్ ఇచ్చేశాడు.

బస్సు లక్ష్మీపురం అడ్డరోడ్డు దగ్గర ఆగింది. కొండ వాలులో ఉందా గ్రామం. ఐదు కిలోమీటర్లు నడవాలి, గ్రామాన్ని చేరుకోవడానికి.

"మీకు తోడుగా గ్రామందాకా రమ్మంటారా సార్?" అడిగాడు బస్సు కండక్టర్.

"భలేవాడివే! బస్సు ఇక్కడ ఆపేసి నాకు తోడుగా వస్తావా? ఈ ప్రాంతమంతా నాకు బాగా తెలుసు... నువ్వేం కంగారుపడకు! నీ డ్యూటీ నువ్వు చెయ్యి!" అన్నాడు శ్రీవత్స బస్సు దిగుతూ.

ఆ స్టేజీ దగ్గర ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళు తక్కువే ఉంటారు. రోడ్డుపక్కన ఉన్న ఊడలు దిగిన మర్రి చెట్టు దగ్గరకు వెళ్ళాడు. చెట్టుకిందకు వెళ్ళగానే ఎ.సి రూములో ఉన్నట్లు అన్పించింది.

చేతితో చెట్టును ఆప్యాయంగా నిమిరాడు. చిన్నప్పుడు జరిగిన సంఘటన గుర్తుకువచ్చింది.

.... మేనమామ శరభయ్య తను ఏ తప్పూ చెయ్యకపోయినా చితకబాదాడు. అన్నం తినకుండా అలిగి ఎవరికీ చెప్పకుండా రాత్రిపూట ఊళ్ళో నుంచి నడుచుకుంటూ అడ్డరోడ్డుదగ్గరకు వచ్చాడు. జేబులో అయిదు రూపాయలున్నాయి. బస్సు ఎక్కి వెళ్ళిపోవాలి! ఎక్కడికి వెళ్ళాలో ఎవరింటికి వెళ్ళాలో తెలియదు. ఆఖరి బస్సు రాత్రి పదింటికి వచ్చింది.

... హడావుడిగా బస్సు ఎక్కబోయాడు. అప్పుడే బస్సు దిగుతున్న నూనెయ్య మాష్టారు తనను చూసి కిందకు నెట్టేసి తనూ బస్సు దిగాడు.

"పెనంమీద నుంచి పొయ్యిలో పడతావ్రా బడుద్దాయ్! పద ఇంటికి" అన్నాడు నూనెయ్య తన చెయ్యి పట్టుకుని ఊరివైపు నడిపిస్తూ. రాత్రిపూట తనెందుకు అడ్డరోడ్డు దగ్గరకు ఒంటరిగా వచ్చాడో ఆయనఊహించేశాడు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోవడంతో అమ్మమ్మ దగ్గరకు వచ్చాడు.

"నిన్ను మేపడమే దండుగ అనుకుంటూ ఉంటే కూతురి కొడుకుని కూడా ఇంట్లో చేర్చావెందుకు?" అంటూ మామయ్య అమ్మమ్మ మీద మండిపడేవాడు" వాడికి నువ్వే దానం చెయ్యడంలేదు...

వాళ్ళమ్మకు మనం ఇచ్చిన రెండెకరాలపొలం ఉంది...ఆ పొలంమీద వచ్చిన అయివేజుతో వాడు బతుకుతాడు!" అనేది అమ్మమ్మ.

ఆమె చనిపోవడంతో తన కష్టాలు పెరిగాయి... ఇంట్లో పనులన్నీ చేయించేవాళ్ళు అత్తమామలు. రాతకోతలేమీ లేకపోవడంతో అమ్మకు పసుపుకుంకుమలకింద ఇస్తామన్న రెండు ఎకరాల పొలంకూడా తనకు దక్కనివ్వలేదు మేనమామ.

"కష్టాలు కలకాలం మనతో కాపురంచెయ్యవ్... నీకు మంచిరోజులు వస్తాయి... చీకట్లో ఎక్కడికి వెళతావ్? ఎలా బతుకుతావ్? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బెదిరిపోయి పారిపోకూడదు... కష్టపడి చదువుకో!" అన్నాడు నూనెయ్య తన తలనిమురుతూ.

చేతిలోని సంచిలోనుంచి నాలుగు అరటిపండ్లు తీసి తనకు ఇచ్చాడు. అవి తింటూ ఇంటికి తిరిగివచ్చాడు. ఇంట్లోనుంచి పారిపోయానని మేనమామ తనను కొట్టకుండా నూనెయ్య మాష్టారు సర్ది చెప్పాడు ఇంటిదాకా వచ్చి.

... ఆ రోజు ఆయన బస్సు దగ్గర అడ్డుపడకపోతే తను ఎక్కడికి వెళ్ళేవాడో? ఏమైపోయేవాడో?...

... చిన్నప్పుడు తన కష్టాలన్నీ ఆ మర్రిచెట్టుకు చెప్పుకునేవాడు. చనిపోయిన అమ్మ ఆ చెట్టురూపంలో కన్పించేది... చేతిలోని బ్రీఫ్‌కేస్ ఊపుకుంటూ మెల్లగా నడుస్తూ ఊళ్ళోకి వచ్చేశాడు శ్రీవత్స.

ఊరి పొలిమేరల్లో పదిపదిహేను మంది జనం ఎదురొచ్చారు. ఊరి సర్పంచ్ చేతిలో పూలదండకూడా చూశాడు. "కలెక్టర్ గారికి నమస్కారం..మీరు ఎంతో శ్రమ తీసుకుని మా ఊరు వచ్చారు... మా ఊరు పావనమయ్యింది మీ రాకతో" చేతిలోని దండ శ్రీవత్స మెడలో వెయ్యబోతూ అన్నాడు సర్పంచ్.



అంత లేదు

పరిశ్రమలో ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుకుంటున్న కన్నడ కోమలాంగి కృతీకర్బంద హీరోయిన్ ప్రధాన సినిమాలకు తానిప్పుడే సరిపోనని ఫ్రాంక్‌గా చెప్తోంది. "కథను నా భుజాలపై మోయలేను. అందుకు నా అనుభవం సరిపోదు.

ఇంకొంత అనుభవం గడించాక, బాలీవుడ్‌లోకాదు కాని, కన్నడలో ప్రయత్నిస్తా.ఎందుకంటే అక్కడ నాకు మంచి గుర్తింపే ఉంది.నేనేదో ఇష్టపడి చేసినా, ఫలితం సరిగ్గా లేక నిర్మాత నావల్ల నష్టపోయి, ఇబ్బందిపడతాడు" అంటోంది. ఈమెకేదో అప్పుడే హీరోయిన్ ఓరియంటెడ్ పాత్రల అవకాశం వచ్చేసినట్లు ఈ బిల్డప్ ఏమిటట?

తను వస్తున్నట్లు వీళ్ళకెలా తెలిసింది?

పోలీసులు, రెవిన్యూసిబ్బంది మామూలోళ్ళుకాదు. ఆవులిస్తే పేగులు లెక్క పెడతారు... తను వస్తున్నట్లు ఎవరో ఉప్పు అందించారు సర్పంచ్‌కు.

... తనను ఎన్నో అవమానాలకు గురిచేసిన మేన మామ ఇప్పుడు తన మెడలో దండవేయబోతున్నాడు తెచ్చిపెట్టుకున్న గాంభీర్యంతో. మొహంలో కన్పించిన నవ్వుకూడా అసహజంగానేఉంది. పూలదండ మెడలో వేయకముందే తనచేతుల్లోకి తీసుకున్నాడు.

"నువ్వు కలెక్టర్‌వయ్యావని తెలిసి ఊళ్ళోవాళ్ళంతా ఎంతో సంబరపడుతున్నారు. నా మేనల్లుడు కలెక్టర్ కావడం నాకు ఎంతో గర్వంగా ఉంది. మీ అమ్మ బతికి ఉంటే ఎంత సంతోషపడేదో!" అన్నాడు శరభయ్య.

... ఆమాటలన్నీ కృతకంగానే తోచేయి అతనికి. ప్రాథమిక పాఠశాల కన్పించింది రోడ్డు పక్కన. తను చదువుకున్న రోజుల్లో ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది ఆ పెంకుటిల్లు.

పడిపోయే స్థితికి చేరుకుంది. పైన పేర్చిన పెంకు లన్నీ ఇరిగిపోయి చెల్లాచెదురుగా ఉన్నాయి. పిల్లల్ని ఆ ఇంట్లో కూర్చోబెట్టి చదివించడం క్షేమం కాదను కున్నారేమో ఉపాధ్యాయులు పిల్లల్ని స్కూలు ఆవర ణలో ఉన్న చెట్లకింద కూర్చోబెట్టి చదివిస్తూ ఉన్నారు. ఆ పాఠశాలలోనే తను చదువుకుంది...

... మిలట్రీలో ఇరవయ్యేళ్ళు పనిచేసి తిరుపతిలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నాడు పెదనాన్న. తల్లి దండ్రులు చనిపోయేక తను పడుతున్న ఇబ్బందులు గమనించి తనను తిరుపతి తీసుకువెళ్ళిపోయాడు. ఆయన పెళ్ళి చేసుకోలేదు.

తమ్ముడి కొడుకని తననే కాదు మరో నలుగురు పిల్లల్ని చేరదీసి వాళ్ళ ఉన్నతికి పాటుపడ్డాడు...

తనను తీసుకువెళ్ళడానికి పెదనాన్న వచ్చినప్పుడు "ఉడతలు పట్టేవాడిని తీసుకువెళ్ళి ఏం చేస్తావ్?నువ్వు మిలట్రీలో కష్టపడి మిగుల్చుకున్న డబ్బును తగలే స్తాడు. ఇక్కడే ఉండనీ!" అంటూ ఎగతాళిగా మాట్లా డాడు మేనమామ.

ఆయన మాటలు పట్టించుకోకుండా పెదనాన్న తనను తీసుకెళ్ళి బాగా చదివించి, కలెక్టర్ కావడానికి తనలో ఉత్సాహాన్ని, పట్టుదలను పెంచాడు.

ఇప్పుడు ఆయన తన దగ్గరే ఉంటున్నాడు జీవిత చివరి అంకాన్ని ఆస్వాదిస్తూ... "నూనెయ్య మాష్టారి ఇల్లు ఎక్కడ?" అడిగాడు శ్రీవత్స, శరభయ్యను.

"ఎందుకు?"

"మాష్టారుని చూడాలన్పించి ఇక్కడకు వచ్చాను"

"ఊరికి పడమటదిక్కున శ్మశానం దగ్గర ఇల్లు కట్టుకున్నాడు... ఆ ఇల్లు చూస్తావా పద వెళ్దాం!" అన్నాడు శరభయ్య పడమర వీధికి దారితీస్తూ.

పంటకాలువ పక్కనేఉంది నూనెయ్య ఇల్లు. పూరిల్లు అది. ఇంటిచుట్టూ దట్టంగా పెరిగిన పచ్చటిచెట్లు కన్పించాయి.

కాలువ అవతలి వైపు శ్మశానం ఉందివాళ్ళు వెళ్ళే సరికి ఆవు దూడ మెడలో రంగు రంగుల పూసల దండ కడుతూ ఉన్నాడు నూనెయ్య.

సర్పంచ్‌తో పాటు వచ్చిన జనాన్ని చూశాడు "ఏమిటి? అందరూ కట్టగట్టుకుని వచ్చారు. ఎన్ని కలా?" అడిగాడు నూనెయ్య శరభయ్యను.

శ్రీవత్సను చూపించి "ఈ కుర్రాడిని గుర్తు పట్టావా?" అడిగాడు శరభయ్య, నూనెయ్యను.

నూనెయ్యకు పాదాభివందనం చేశాడు శ్రీవత్స. శ్రీవత్సను చూసిన మరుక్షణంలోనే గుర్తుపట్టాడు.

"వీడిని గుర్తుపట్టకపోవడం ఏమిటి? చిన్నప్పుడు ఇంట్లో అలిగి అడ్డరోడ్డు దాకా నడుచుకుంటూ వెళ్ళి మర్రిచెట్టు దగ్గర కూర్చునేవాడు. ఆ బడుద్దాయ్ ఇప్పుడు జిల్లా కలెక్టర్ అయ్యాడు.


రోజూ న్యూస్‌పేపర్లో వీడి ఫోటో చూస్తూనే ఉన్నాను గదా. ఏం పనిమీద వచ్చావురా?" కలెక్టర్ భుజం పట్టుకుని అడిగాడు.

శరభయ్యకు నూనెయ్యమీద కోపం వచ్చింది.

"కలెక్టర్‌గారిని పట్టుకుని 'వాడు, వీడు' అంటూ ఏకవచన ప్రయోగం చేస్తున్నావేమిటి? గౌరవంగా మాట్లాడాలి!" అన్నాడు శరభయ్య.

"జిల్లా కలెక్టర్‌తో అవసరాలు ఉంటాయనో, పనులు చేయించుకోవాలనో మీరు వంగి వంగి నమస్కారాలు పెడతారు. నమస్కారం పెట్టకపోతే ఎక్కడ ఇబ్బం దులు సృష్టిస్తాడనో మీరు భయపడుతూ నమస్కారం చేస్తారు. నాకేం అవసరం?

నా దృష్టిలో వాడింకా చిన్న కుర్రాడే! చిన్నప్పుడు వాడికి చదువుమీద ఆసక్తి కల్గించింది నేనే! మేన మామ ఇంట్లో గాడిద చాకిరీ చేస్తూ అవమానాలకు గురవుతున్నాడని, శ్రీవత్స పెదనాన్నకు ఉత్తరం



భలే ఇష్టం

శరీరంలో కొవ్వునంతా కరిగించేసి నాజూగ్గా మారిన రాశీఖన్నా తనలోని కళాత్మకధోరణి గురించి చెప్పుకొచ్చింది. "నాలో కవితాత్మక భావాలు ఎక్కువ. స్వతహాగా రచయిత్రినికూడా. నాకు సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని చూడడం చాలా ఇష్టం.

అప్పుడు మనస్సంతా ప్రశాంతంగా ఉంటుంది. అలాగే నాలో కొన్ని ఇబ్బందికర అలవాట్లూ ఉన్నాయి. నా చుట్టూగల పరిసరాలన్నీ పరిశుభ్రంగా వుండాలని భావిస్తుంటా.

చిన్న లోపాన్ని సైతం సహించలేను.అందుకు బాధ్యులపై అరిచేస్తా. అలవాటు మంచిదే ఐనా, ఒక్కోసారి ఎదుటివారు ఇబ్బందిపడుతుంటారు కదా" అంటూ నవ్వేసింది రాశీఖన్నా.



రాసి ఇక్కడకు పిలిపించింది నేనే గదా!" అన్నాడు నూనెయ్య నవ్వుతూ.

తలకొట్టేసినంత పనైంది శరభయ్యకు.


"మీరు మాట్లాడుతూ ఉండండి...ఇంటికెళ్ళి మీరు వచ్చినట్లు కబురు చెప్పి భోజనం ఏర్పాట్లు చేస్తాను... మీ బస మాఇంట్లోనే!"అన్నాడు శరభయ్య శ్రీవత్సతో. మేనల్లుడితో ఆప్యాయంగా మాట్లాడినట్లుగాలేవా మాటలు. అధికారికి విన్నవించుకున్నట్లుగా చెప్పాడు.

"వద్దు... ఆ ప్రయత్నాలు చేయకండి! నూనెయ్య గారింట్లోనే ఉంటాను" అన్నాడు శ్రీవత్స.

"కలెక్టర్ అయినా వాడు తెలివితక్కువ పనులే చేస్తున్నాడు... ఊరికి సర్పంచ్‌ను పైగా మేనమామను... మనింటికి రాకుండా బడిపంతులు ఇంట్లో ఉంటాడా?

మనింట్లో భోజనంచేయకుండా ఆ ముసలాడి ఇంట్లో భోజనం చేస్తే ఊళ్ళో అందరూ ఏమనుకుంటారు? ఎంత అవమానం నాకు?"

ఇంట్లో భార్యదగ్గర ఎగిరిపడుతున్నాడు శరభయ్య. కొడుకులు, కోడళ్ళు శరభయ్యకు వంతపాడేరు.



శరభయ్య కూతురు కుసుమ మాత్రం"అమ్మకచెల్ల!... బావ కలెక్టర్ అయ్యాడా!" అంటూ సంబరపడిపోయింది. ఆశ్చర్యపడిపోయింది...

"నోరు మూసుకుని ఇంట్లో పనిచూడు!"గద్దించింది శరభయ్య కోడలు ఇంటి ఆడబడుచును.

ఓటును అమ్ముకుని ఏళ్ళ తరబడి కష్టాలపాలవుతున్న ప్రజలను గట్టెక్కించేందుకే నేను పార్టీ పెట్టాను.
-కమల్‌హాసన్, ఎమ్.ఎన్.ఎమ్. నేత

చిన్నప్పుడు నాయనమ్మ "బావను పెళ్ళిచేసుకుంటావటే!" అని అడిగేది.

"కోతి బావను ఎవరు చేసుకుంటారు.. పెద్ద ఆఫీసర్ని చేసుకుంటాను" అని సమాధానం ఇచ్చేది.

డిగ్రీ పూర్తి అయ్యేక బావ ఎవరి ద్వారానో అడిగించాడు కుసుమను పెళ్ళిచేసుకుంటానని "బావనుచేసుకోను.." అని స్పష్టంగా చెప్పేసింది తండ్రితో.

తండ్రి తనను పెద్ద ఆఫీసరుకు ఇచ్చి పెళ్ళి చేస్తాడని కలలు కన్నది.

సినిమాహాలు ప్రొప్రైటర్‌ను పెళ్ళిచేసుకోమన్నారు. ఒప్పుకుంది తను రోజూ సినిమాలు చూడొచ్చని... పెళ్ళి అయ్యాక తెలిసిందేమిటంటే ఆ సినిమా హాలు ప్రొప్రైటర్ తన భర్తకాదని... సినిమా హాలు మేనేజర్ అని తెలిసింది. అత్తగారింట్లో ఆరళ్ళు మొదలయ్యాయి. కట్నం కింద ఇచ్చిన డబ్బు భర్త ఖర్చు చేసేశాడు.

రెండేళ్ళకే పుట్టింటికి తిరిగివచ్చేసింది భర్త, అత్తలు పెట్టే చిత్రహింసలు భరించలేక. విడాకుల కేసు కోర్టులో నలుగుతూ ఉంది.

తనమీద అనురాగంతో పెళ్ళిచేసుకుంటానని ముందుకువచ్చిన శ్రీవత్సను అవమానించింది. ఫలితం అనుభవిస్తూఉంది...పుట్టింటికి చేరింది.. వదినెల చీదరింపులను చవిచూస్తూ ఉంది.

సాయంత్రం పూట నూనెయ్యతో కలిసి ఊరంతా తిరిగాడు శ్రీవత్స. శరభయ్య ఎదురొచ్చాడు

"మీ అమ్మకు పసుపు కుంకుమల కింద ఇచ్చిన రెండెకరాల పొలం అలాగే ఉండిపోయింది బాబూ! నీపేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకో!" అన్నాడు శరభయ్య మేనల్లుడితో.

"ఆ రెండెకరాలు నాకేం వద్దుగాని మీ అమ్మాయి కుసుమ పేరుమీద రిజిస్టర్ చేయించండి...

ఆ అమ్మాయిని ప్రోత్సహించి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేయమనండి... తరువాత ఉద్యోగ ప్రయత్నాలు మొదలు పెట్టవచ్చు!" అన్నాడు శ్రీవత్స.

మేనల్లుడి మాటలు శరభయ్యను కదిలించాయి. చెమ్మగిల్లిన కళ్ళను ఉత్తరీయంతో తుడుచుకుని వెళ్ళిపోయాడు. చీకటిపడే సమయంలో కాలువ దగ్గరకు చేరుకున్నారు.

"కాలువ గట్టుమీద రెండు కిలోమీటర్లు నడుద్దాం మాష్టారూ! వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది" అన్నాడు శ్రీవత్స.

"వద్దులే! ఇంటికి తిరిగివెళ్దాం!"

"మీరు రెండు కిలోమీటర్లు నడవలేకపోతే కొద్ది దూరం నడిచి వెనక్కివద్దాం!" అన్నాడు అతను.

అతని మాట కాదనలేక అతని వెనకే నడిచాడు నూనెయ్య.మసకచీకట్లోకాలువ గట్టుమీద కూర్చుని మాటలు చెప్పుకుంటున్న ఆడవాళ్ళు లేచి నిలబడ్డారు. మొహాలు మరో పక్కకు తిప్పుకున్నారు.

"మరో అడుగు మనం ముందుకు నడిచామంటే వాళ్ళనుఅవమానించినట్లే! చెయ్యని తప్పుకూమరింత తలదించుకోవాల్సి వస్తుంది... పాపం ఆడవాళ్ళు వెనక్కు వెళ్ళిపోదాం!" అన్నాడు నూనెయ్య వెనక్కు తిరిగి. ఇంటికి తిరిగి వచ్చేశారిద్దరూ.

నూనెయ్య భార్య చేసిన బీరకాయ పాలకూర,దోసకాయ రోటిపచ్చడి, ములక్కాయలు వేసిన పప్పుచారు, గడ్డపెరుగుతో భోజనం ముగించాడు శ్రీవత్స. "చాలా రోజుల తరువాత కమ్మటి భోజనంచేశాను మీ ఇంట్లో" అన్నాడు అతను నూనెయ్యతో.


ఆ రాత్రి ఆరుబయట పండువెన్నెల్లో మంచాలు వేసుకుని పడుకున్నారు వాళ్ళిద్దరూ. ఊరి సంగతులు చెప్పుకుపోయాడు మాష్టారు.

ఏదొక స్కీముకింద పూరిల్లు స్థానంలో పక్కాభవనం కట్టించమనో, కొడుక్కి ఉద్యోగం చూసిపెట్టమనో, అంగన్‌వాడిలో పనిచేసే కూతురికి జీతం సక్రమంగా వచ్చేటట్లు చేయమనో నూనెయ్య అడగకపోవడం శ్రీవత్సకు ఆశ్చర్యమేసింది.

ఊరి కోసం ముందుగా చేసిపెట్టమని మాష్టారు అడిగింది ఒక్కటే!

రెండు నెలల తరువాత లక్ష్మీపురం పేరు వార్తల్లో వచ్చింది. జిల్లాలో నూరుశాతం మరుగుదొడ్లు ఉన్న గ్రామంగా లక్ష్మీపురం అవతరించింది.

"అమ్మకచెల్ల! బావ మంచి కలెక్టరే!" ఆశ్చర్యపడిపోతూ అనుకుంది కుసుమ.



సత్యాన్వేషణ



శ్రీ శారదాదేవి స్తుతి

కురంగే తురంగే మృగేంద్రే ఖగేంద్రే
మరాలే మదేభే మహోక్షేధి రూఢామ్।
మహత్యాం నవమ్యాం సదా సామరూపాం
భజే శారదాంబా మజస్రం మదంబాం॥

కురంగము, గుర్రము, సింహము, హంస, మదగజము, వృషభములను అధిరోహించునది, ఎల్లవేళలా సౌమ్యరూపమును కలిగియున్నటు వంటిది మా తల్లి అయిన శ్రీ శారదాదేవిని సేవిస్తాను. ❒

జీవరాసుల లక్షణాలు

పుట్టుకతో వచ్చే కొన్నికొన్ని తీరుల ప్రతిభ అనేది మనుషులకి మాత్రమే ఉంటుందనేది ఏ మాత్రమూ నిజం కాదు. తన వాసన శక్తితో నేరగాళ్ళని గుర్తించగలదు కుక్క.

తన చెవులనాడిస్తూ పాము బుసని ఆలకించగలదు ఏనుగు.

కంటిని ఓరగా పెట్టి చూస్తూ ఎక్కడ ఆహారం లభిస్తుందో ఎంత దూరంలో ఉందో గమనించగలదు కాకి.

భార్య గర్భిణి అని తెలుసుకున్న మగపిచ్చుక తనకీ, తన బిడ్డకీ అంటూ 2 అరల గూడునీ, గాలి ఆడేందుకు వీలుగా చక్కని ముఖభాగాన్నీ ఏర్పాటు చేస్తుంది. ఎండకీ, వానకీ కూడా చెదిరి పోకుండా కొమ్మకి బాగా గట్టిగా ముడి వేస్తుంది, సన్నని తీగలతో తన ముక్కునే పనిముట్టుగా ఉపయోగించి. ఇలా 84 లక్షల జీవరాసులకీ 84 లక్షణాల ప్రతిభలూ ఉన్నాయని గ్రహించాలి. ❒

క్షమయా ధరిత్రీ

కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
భోజ్యేషు మాతా శయనేషు రంభా।
రూపే చ లక్ష్మీః క్షమయా ధరిత్రీ
షట్కర్మయుక్తా కులధర్మపత్నీ॥

తన ఇంటిపనుల్ని చేసుకునేప్పుడు నిస్వార్థంగా అది తన పనే అనే దృష్టితో చేసుకోవాలి. దానికి కారణం ఆమే తన ఇంటికి అధిపత్నికాబట్టి.

కుటుంబానికి సంబంధించిన సమస్యల్లో మంత్రిణిలా సూచనలనియ్యాలి. భోజనాలని పెట్టేప్పుడు ఎవరికి ఏది ఇష్టమో, ఎవరు దేన్ని తినకూడదో గమనించి తల్లిలాగా పెట్టాలి.

సంతానాన్ని ఇష్టంగా కనాలి. ఎప్పుడూ భర్తకీ, సంతానానికీ చక్కని రూపం, వస్త్రధారణతో కనిపించాలి.

దుఃఖం, కష్టంవంటివి వచ్చినప్పుడు భూమితో సమానమైన ఓర్పుని కలిగి వుండాలి. ఇలా ఉన్న అందరూ విజయ కేతనాన్ని ఎగురవేసినవారే. ఈ ఆరింటినీ చేయగల్గింది స్త్రీమాత్రమే. ❒

ప్రచారం అవసరం

మన దేవాలయాల గురించిన ప్రచారం సరైన తీరులో లేకపోయిన కారణంగానూ దేవాలయాల్లో ఉన్న గొప్పదనం నేటివారికే తెలియడంలేదు. ఇక ముందు తరంవారికి తెలిసేదెలా?

సూర్య కిరణాలు అరసవల్లి సూర్య దేవాలయంలో మాత్రమేకాదు, సోంపేట (శ్రీకాకుళం జిల్లా), అలాగే సామర్లకోట కుమారారామంలో బాలాత్రిపురసుందరీ దేవి పాదాలమీద అదేతీరుగా-

కోణార్క సూర్య దేవాలయంలో భాగం (ప్రస్తుతం మూయబడివుంటుంది) మీద... ఇలా మరి 4 చోటులు (ప్రచారంలేని కారణంగా తెలియదు) లోనూ, మొత్తం ఏడుచోటుల పడేలా దేవాలయాలని నిర్మించారు.

శాసనాల్లో తెలిపే ఈ తీరుల అనేక విశేషాలు ప్రచారాభావం కారణంగా కాలగర్భాన కలిసిపోయాయి.

మన దేవాలయాల గొప్పదనాన్ని మనమనుకుంట్లూ ఉండాలి. ప్రచారం చేసుకుంటూవుండాలి. ❒

{ సత్ప్రవర్తన ఎక్కడుంటే సత్యం, ధర్మం, న్యాయం అక్కడ ఉంటాయి. }

అంతా ఆయనే

మనం అనుకుంటూంటాం- నేను ఇంత చేయగలిగాను, ఇదంతా నాది, ఈ తెలివితేటలన్నీ నావే అని. అది ఏమాత్రమూ సరికాదు. భగవంతుడు ఏది అనుకుంటే దాన్నే అమలయ్యేలా చేస్తుంటాడు.

దశరథుడు పట్టాభిషేకానికి ఏర్పాట్లు- సర్వ సామంత రాజులూ, సాక్షాత్తూ రాముని ఇష్టంతోసహా అందరి అభీష్టం మేరకి చేశాడు. తెల్లారేసరికి దండకకి ప్రయాణం జరగాల్సివచ్చింది.

రాముడొక్కడే వెళ్ళాలని కైక వరం. కౌసల్య కూడా వస్తానంది. వెళ్ళలేక పోయింది. వరంలో లేని సీతా లక్ష్మణులు వెళ్ళాల్సివచ్చింది. భగవంతుని మాటే, ఆయన ఆలోచనే అమలయ్యేలా ఆయన చేసుకుంటాడు. ఏది జరిగినా ఏది జరగకున్నా అదంతా ఆయనే (మమ వర్త్మానువర్తంతే మనుష్యాః). ❒

సంప్రదాయం

ఇంటికి దీపం ఇల్లాలే అంటారు. దాని అర్థం ఇంటికి ప్రాణం పోసేది ఇల్లాలు అని అర్థం. భర్తా, సంతానం తననీ రక్షించగల శక్తి ఆమెకుంటుందని దీని భావం. అలాగే సంతానాన్ని కూడా దీపంతో పోల్చిచెప్తారు.

'రఘుకులాన్వయ రత్నదీపమ్' - రఘువంశానికి రత్నదీపంలాంటివాడు రాముడు అని దీని భావం.

దీపం అనేది అటూ ఇటూ రెండు వైపులా వెలుగునిస్తుంటుంది కాబట్టి ఇంట్లో కనిపించే మన సంతానం దీపాల్లాంటివారని భావం.

పుట్టినరోజున దీపాల్లాంటి మన సంతానానికి ఉత్సవాన్ని చేస్తూ దీపాలను ఆర్పడమంటే వాళ్ళ ఆయుష్యాన్ని హరింపజేస్తున్నట్లేనని సంప్రదాయం చెపుతుంది. ఆ పని సరికాదు. ❒

శనిగ్రహ ప్రవేశం

పాదాలని పూర్తిగా తడిసేలా కడుక్కుంటున్నారా? కడుక్కున్నారా? అని పరిశీలించేవాడు శనిగ్రహం.

ఎవరు పూర్తిగా తడికాకుండా పాదాలని కడుక్కుంటారో అక్కడ పొడిగా ఉన్న పాదంలోని భాగం నుండి శని ప్రవేశించి వ్యక్తిని తీవ్రమైన ఇబ్బందుల పాలు చేస్తాడు. ఇది ఎన్నో పురాణాల్లో చెప్పబడిన అంశం.



పురాణస్త్రీలు

'ఎక్కడ స్త్రీలు గౌరవింపబడుతూ ఉంటారో, అప్పుడు దేవతలు కూడా ఆనందిస్తా'రని పురాణం చెప్పింది. (యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః) ఆ కారణంగా మహిళలంతా తమ ఉన్నతస్థాయిని గుర్తుచేసుకునేందుకూ-

ఆ స్థాయిలో తామున్నామని దృఢపరచుకునేందుకూ, అలాగే అంతకంటె గొప్ప స్థాయిలో ఉండాలంటేఏ పద్ధతుల్ని పాటించాలో వివరించుకునేందుకూ ఈ **'మహిళా దినోత్సవ'**మనే పేరిట ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు ఓ గొప్పదనానికి గుర్తుగా.

స్త్రీ ఔన్నత్యం

ఓ రాక్షసుడు- ఓ స్త్రీ భర్తనీ అతని తమ్ముణ్ణీ దూరంగాపోయేలా మాయోపాయాన్ని పన్ని ఆ స్త్రీని ఎత్తుకుపోతే, స్త్రీ గొప్పదనే దృఢాభిప్రాయం కలిగిన ఆ భర్త (రాముడు) ఆ దొంగిలించిన రాక్షసుణ్ణీ, అతడికి సహకరించిన ఆ లంకానగరజనాన్నీ రూపు లేకుండా ఊచముట్టుగా వధించాడు.

ఓ స్త్రీకి జరిగిన ఆ అన్యాయాన్ని వివరిస్తూ 24 వేల శ్లోకాలతో శ్రీమద్రామాయణమనే కావ్యాన్ని రచింపచేసి - స్త్రీ గొప్పదనాన్ని చాటించాడు లోకానికి - ఆ భర్త 'రాముడు'.

అలాగే ఓ స్త్రీకి చెందిన ఐదుగురు భర్తలనీ మాయోపాయాన్ని పన్ని అధర్మబద్ధంగా ఓడించి అరణ్యాల పాలు చేయాలని భావించడమే కాక, ఆ స్త్రీకి నిండు సభలో వస్త్రాపహరణమనే అవమానాన్ని చేయాలని భావించిన పరమనీచుడు దుర్యోధనుణ్ణీ,

అతని తమ్ములు నూరుగురినీ, ఇతనికి బాసటగా నిలిచిన కర్ణుణ్ణీ ఊచముట్టుగా వధించారు పాండవులైన ఆ స్త్రీ భర్తలు ఐదుగురూ. అంతేకాక ఆ దుర్యోధనుని తల్లిదండ్రులకి దాదాపు భిక్షాటనతో సమానమైన జీవితాన్ని ఏర్పాటుచేశారు.

(ధర్మరాజు ఆశ్రయంలోనే జీవించడం- భీముడు రోజూ ఆ ఇద్దరినీ దెప్పిపొడుస్తూ ఉంటే ఆ అన్నాన్ని తినడం)ఇలా స్త్రీ 'ద్రౌపది' గొప్పదనం చాటింపబడింది. ఆ గ్రంథం భారతం. ఆ స్త్రీ ద్రౌపది.

ఓ భర్త (నలుడు) విధివశాత్తూ జూదంలో ఓడింపబడితే, అరణ్యాల్లో తన భార్య(దమయంతి)ని ఎటు దారి తప్పివెళ్ళిందో గుర్తించలేకపోతే, తనని పాము కాటువేసిన కారణంగా అందంకోల్పోయి మరుగుజ్జుగా మారితే, ఎలాగో ఒకలా ఆమె కోసమే అతడు పరితపిస్తే, ఆమెకూడా అతనికోసమే ప్రయత్నించి అతణ్ణేవరించింది భారతంలో ఆ స్త్రీ దమయంతి.

క్షమాగుణం

తన పేరూ ఊరూ కూడా తెలియకుండా ఉండాల్సిన అజ్ఞాతవాసకాలంలో,తనని తన భర్తలున్న ఆ పట్టణంలోనే, ఆ రాజభవనంలోనే ఉంటూ ఆశించిన రాజు బావమరది కీచకుణ్ణి తన భర్తతో ఉపాయంతో చంపించి, స్త్రీ ఔన్నత్యాన్ని చాటింది మరో స్త్రీ.

ఆమె ద్రౌపది. స్త్రీ గాని తలుచుకుంటే సాధించవీలులేనిదీ, లేదనో మరోమారు ఉదాహరణ పూర్వకంగా నిరూపించింది ద్రౌపది.

అంతేకాదు. వీరవిధానంలో ఇంతదిగా ఉన్నా, మళ్ళీ క్షమాగుణంలో తనంత గొప్పవాళ్ళు మరెవరూ లేరని చెప్పింది కూడా ద్రౌపదే.

తన ఐదుగురు భర్తలకీ క్రమంగా ఒక్కొక్కరుగా జన్మించిన ఐదుగురు పిల్లలనీ(ఉపపాండవులు)అశ్వత్థామ నిర్దాక్షిణ్యంగా వధిస్తే, అతణ్ణి యజ్ఞంలో పశువులా తాళ్ళతోకట్టి భీమసేనుడు ఆమెముంగిట పడవేస్తే అతణ్ణి విడిచేయవలసిందిగా ఆజ్ఞచేసింది.

'నేనేగనుక ఇతణ్ణి చంపవలసిందని ఆజ్ఞచేస్తే క్షణంలో ఇతనిప్రాణాలు గాలిలోకలిసిపోతాయి.ఐతే తోటిస్త్రీ ఇతనితల్లీ అయిన కృపి(ద్రోణునిభార్యనాలాగే పుత్రశోకాన్ని అనుభవిస్తుంది.ఆ బాధ ఎంతదో తెలిసిన నేను ఆ పనిని చేయ(లే)నని ఆమె వివరించింది.

ఇలాటి ద్రౌపదికున్న క్షమాగుణం మేరుశిఖరంతో సమానం. ఎక్కడా చూడలేం ఈ సహన విధానం.

ఓటమి లేదు

పెరిగిన తీరునిబట్టి పరిశీలిస్తే అమాయకురాలిగా కన్పిస్తుంది శకుంతల.

జన్మప్రకారం క్షత్రియజాతికి చెందినదే (విశ్వామిత్రుని కూతురు) అయినా పెరిగింది సత్త్వగుణంతో నిండిన కణ్వుని ఆశ్రమంలో కాబట్టి మెత్తగానే ఉండి, దుష్యంతుణ్ణి పెండ్లాడింది రహస్యంగా.

గర్భవతి అయి, సంతానంగా పుత్రుణ్ణి కన్నాక మోసపోయానని తెలుసుకుని, ఇది తన కర్మ అనుకుంటూ తన విధిని తాను నిందించుకుంటూ కూర్చోకుండా ధైర్యంగా దుష్యంతుని రాజాస్థానానికి వెళ్ళి రాజసభలో తనకి జరిగిన కష్టాన్ని గట్టిగా వివరించి రాజుని నిలదీసి న్యాయాన్ని పొంది దుష్యంతుని అంతఃపురానికి వెళ్ళగలిగింది. ఆ స్త్రీ శకుంతల.

తాను యుక్తవయసులో ఉండగా, స్వయంవర మంటపం నుండి రాజు దౌర్జన్యంతో తీసుకుపోయి, తన ప్రియుడికి దూరాన్ని చేసి, తనకి పెళ్ళికాకుండా అడ్డుపడిన భీష్ముణ్ణి యుద్ధరంగంలో అస్త్రసంన్యాసం చేసేలా చేసిన యువతి 'అంబ'.

శిఖండిరూపంలో భీష్ముణ్ణి జీవితయుద్ధంలోగెలిచి చరిత్రలో చిరస్థాయి అయిందామె. ఆ గ్రంథం భారతం. ఆ స్త్రీ 'అంబ' కాశీరాజపుత్రిక.

ఇలా చరిత్రపుటలని తిరగేసిచూస్తే ఎందరోస్త్రీలు తామనుకున్న లక్ష్యాన్ని సాధించుకున్నవారే కన్పడతారుగాని పిరికితనంతో ఓడిపోయి జీవితమంతా కన్నీటితో గడిపినవారు కన్పడరు.

తన సంతానమందరినీ భిక్షుకులుగా అయిపోవలసిందని విశ్వామిత్రుడు శపించిన సందర్భంలో వశిష్ఠుడంతటివాణ్ణి ఆత్మహత్యకి పాల్పడకుండా చేయిపట్టివెనక్కిలాగి సంతానాన్ని తన తపశ్శక్తితో ఉద్ధరించిన మహిళ అరుంధతి.

అందుకే పెళ్ళిలో 'అరుంధతి'ని మాత్రమే చూపిస్తారు. అందుకే ఆమెకి నక్షత్రమండలంలో స్థానాన్ని కల్పించారు.పురాణాలని ఎన్నో వినిపించినా, చదివినా చదివించినా ఆత్మస్థైర్యం కలుగుతుంది.

ఆయిదు నిమిషాల్లో సామానులు సర్దుకుని రూమ్ ఖాళీచేసి కిందికి చేరుకున్నారు ముగ్గురూ. కౌంటర్‌లో బిల్ పేచేసి వెళ్ళి జీపులో కూర్చున్నారు. తాళంచెవి జీపులోనే ఉంది. ప్రద్యుమన్ డ్రైవింగ్ సీటులో కూర్చుని స్టార్ట్ చేశాడు. మరుక్షణం జీపు వేగంగా ముందుకు దూసుకుపోయింది.

జీపు అటు వెళ్ళగానే ఒక కారు వేగంగా వచ్చి హోటల్ ముందు ఆగింది. అది మావ్ కారు. అందులోంచి మావ్, ఇద్దరు అధికారులు దిగారు.

జై భారత్

చిత్ర వెంకటేష్



ప్రద్యుమన్ డ్రైవ్ చేస్తున్న జీపు మెయిన్ రోడ్డును విడిచిపెట్టి కచ్చా రోడ్డువైపు పరుగులు తీసింది. ఆ ప్రదేశమంతా గతుకులమయం.

ఎటువెళ్ళినా గోతులు కావటంతో జీపు ఎగిరెగిరి పడుతోంది. లోపల కూర్చున్న ముగ్గురూ ఆన్ బ్యాలెన్స్ అవుతూ అటూ ఇటూ ఒరిగిపోతున్నారు. ముఖ్యంగా ప్రద్యుమన్‌కు ఈ గతుకుల రోడ్డు మీద డ్రైవ్ చెయ్యటం చాలా కష్టంగా ఉంది. కాని తప్పదు. మెయిన్ రోడ్డుమీద వెళితే తప్పకుండా చైనీస్ అధికారుల కళ్ళలో పడతారు.

"మనం ఎక్కడికి వెళుతున్నాం" సందేహంగా అడిగాడు గౌతమ్.

"తినబోతూ రుచులు అడగటం ఎందుకు. కొన్ని క్షణాలలో అక్కడికి చేరుకుంటాం. అది చూసి నువ్వే తెలుసుకుంటావు" అన్నాడు ప్రద్యుమన్.

గౌతమ్ ఇంకేం మాట్లాడలేదు. సుజీమాత్రం విపరీతంగా భయపడుతోంది. హోటల్ గదిలో జరిగిన సంఘటన ఆమె ఇంకా మరచిపోలేదు.

సమయానికి ప్రద్యుమన్ సమయస్ఫూర్తితో ప్రవర్తించటంవల్ల తను ప్రాణాలతో బయటపడింది. లేకపోతే ఈపాటికి శవమై ఉండేది. పైగా ప్రతిక్షణం లీ క్రూరమయిన మొహం కళ్ళముందు కదులుతూ ఆమెను విపరీతంగా భయపెడుతోంది.

జీపు గతుకుల రోడ్డుమీద పావుగంట ప్రయాణం చేసి ఒక కొండ ప్రాంతం చేరుకుంది. ప్రద్యుమన్ జీపు దిగి తన బ్యాగ్ తీసుకుని ముందుకు నడిచాడు. గౌతమ్, సుజీ కూడా తమ సామానులు తీసుకుని అతనివెనుక నడిచారు.

దూరం నుంచి నీటి హోరు స్పష్టంగా వినిపిస్తోంది. ముగ్గురూ వెళ్ళి కొండ అంచుకు చేరుకున్నారు. కింద నేలమీద సెలయేరు ప్రవహిస్తోంది. నీళ్ళు సుడులు తిరుగుతూ సారుతోంది.

ప్రద్యుమన్ ఉన్నవైపు ఒక పెద్ద స్తంభం ఉంది. అలాగే అవతలవైపు కొండమీద కూడా ఒక పెద్ద స్తంభం ఉంది. రెండిటినీ కలుపుతూ లావుపాటి తీగ ఉంది. "కొన్ని సంవత్సరాలకు ముందు చైనా రోప్ వే ప్రాజెక్ట్ చేపట్టింది. అవతలవైపుకు శ్రమ లేకుండా చేరుకోవటానికి రోప్ వే నిర్మించటానికి

16

జరిగిన కథ

బ్లాక్‌కోబ్రా బ్లూప్రింట్ కోసం ఎయిర్‌ఫోర్స్ బేస్ దగ్గరికి వస్తారు ముగ్గురూ. అక్కడవున్న ఇద్దరు సైనికులను ఆ ముగ్గురూ కలసి స్పృహ పోగొట్టేస్తారు. అక్కడి ఎయిర్‌ఫోర్స్ ఆఫీసును ధ్వంసం చేస్తాడు ప్రద్యుమన్.


అక్కడ ఉన్న త్రీ సీటర్స్ విమానంలో పారిపోతుండగా అక్కడికి మావ్, లీ చేరతారు.

ప్రద్యుమన్ విమానం క్రాష్ ల్యాండ్ అయి అడవిలో కూలిపోతుంది. ప్రద్యుమన్ తలకు దెబ్బతగలడంతో స్పృహ కోల్పోతాడు.

ఆ తర్వాత ఓ మెటడర్ వ్యాన్ డ్రైవర్ సాయంతో ప్రద్యుమన్, గౌతమ్, సుజి అరుణాచల్‌ప్రదేశ్ బోర్డర్‌లో ఉన్న మెంచుకా టౌన్‌లో ఉన్న చిలుగురి హోటల్లో దిగుతారు.

తాము ముగ్గురూ తప్పించుకునివచ్చామని సిన్హాకు ఫోన్ చేస్తాడు ప్రద్యుమన్. వారు ఉండే హోటల్ రూమ్‌కి చేరుకున్న లీ, సుజిని కాల్చి చంపబోయి ప్రద్యుమన్ చేతిలో మరణిస్తాడు.

తర్వాత జరిగేది చదవండి.



ప్రయత్నించింది. కాని ఏమయిందో ఏమో ఈ ప్రాజెక్ట్‌ను మధ్యలో ఆపేశారు. అన్ని సామానులు తీసుకువెళ్ళారు కాని ఈ తీగను అలాగే విడిచిపెట్టేశారు. ఇప్పుడు మనకు అటువైపు వెళ్ళటానికి ఈ తీగ ఉపయోగపడుతుంది" అన్నాడు ప్రద్యుమన్.

ఆ మాటలు విని చలి జ్వరం వచ్చిన దానిలా వణికిపోయింది సుజి. పాలిపోయిన మొహంతో గౌతమ్‌వైపు చూసింది. ఆమెను చూస్తే చాలా జాలి కలిగింది గౌతమ్‌కు. కాని అతను మాత్రం ఏం చెయ్యగలడు.

"అంటే ఈ దారి ఉందని మీకు ముందే తెలుసా" అడిగాడు గౌతమ్.

"నిజానికి నా పని పూర్తయిన విమానాన్ని హిమాలయంవైపు తీసుకువెళ్ళాలని అనుకున్నాను. అక్కడ దాన్ని మంచులో దాచిపెట్టాలని నా ప్లాన్. కాని నేను అనుకున్నది ఒకటి, జరిగింది ఇంకొకటి. అందుకే ఈ రూట్ ఎంచుకున్నాను. మామూలు రూట్‌లో వెళితే మనకు మధ్యదారిలో తప్పకుండా మావ్ స్వాగతం చెప్పటానికి సిద్ధంగా ఉంటాడు. అందుకే సిన్హాగారు ఈ రూట్‌లో రమ్మనిచెప్పారు"

"అంతా బాగానే ఉంది కాని ఇటువైపునుంచి అటువైపుకు ఎలా వెళతాం..." అన్నాడు గౌతమ్. ప్రద్యుమన్ జవాబు చెప్పకుండా బ్యాగ్‌లోంచి మూడు సన్నటి తీగలు తీశాడు. అవి సన్నగా ఉన్నా చాలా గట్టిగా దృఢంగా ఉన్నాయి. ఇద్దరికీ చెరో తీగ ఇచ్చి తను ఒకటి తీసుకున్నాడు.

"ముందు నేను బయలుదేరుతాను. నేను తీగతో అవతలవైపుకు ఎలా వెళతానో జాగ్రత్తగా గమనించండి. మీరుకూడా నాలాగే చెయ్యండి. ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో కిందికి చూడకండి. కళ్ళు తిరుగుతాయి. ఆ సమయంలో మీరు తీగను వదిలిపెట్టవచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలంటే కళ్ళు మూసుకుని ఈ తీగను గట్టిగా పట్టుకోండి.

సీరియల్

షరతుల మెనూకార్డ్

కెరీర్‌లో సూపర్‌స్టార్ ఇమేజ్ దక్కించుకున్న నయనతార ఇకపై కెరీర్‌లో మరింత జాగ్రత్తలకు మెనూకార్డ్ ఇస్తున్నది.

ఇంతకుముందుమాదిరి హీరోలతో సన్నిహితంగా నటించేది లేదంటున్నది. పాతతరంతో పాటు కొత్త తరంతో జోడీ కడుతూ, కథానాయిక ప్రాధాన్యంగల పాత్రలకే గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నది.

ఇకమీదట తాను ఏ చిత్రంలో నటించాలన్నా 'కండిషన్స్ అప్లై' అంటూ ఖచ్చితంగా, నిర్మొహమాటంగా చెప్తేస్తున్నది. దర్శక, నిర్మాతలు తన పట్ల పాటించాల్సిన పద్ధతుల్ని చెప్పకనే చెప్పేస్తున్నది. చేతినిండా సినిమాలున్నప్పుడు షరతులకు అడ్డంకి ఏముంటుంది.



ఆదే మిమ్మల్ని అవతలవైపుకు తీసుకువెళుతుంది అర్థమయిందా" అన్నాడు ప్రద్యుమన్.

ఇద్దరూ అర్థమైందని తలూపారు.

"అయితే ముందు నేను వెళుతున్నాను. తరువాత మీరు రండి" అని ప్రద్యుమన్ బ్యాగ్‌ను తన మెడకు తగిలించుకున్నాడు. చేతిలో ఉన్న తీగను ఒకసారి గట్టిగా లాగి చూశాడు. అది బలంగా ఉందని నమ్మకం కలిగినతరువాత ఆ తీగను ఎలక్ట్రికల్ పోల్‌మీద ఉన్న వైర్‌మీద వేశాడు.

తరువాత రెండు చేతులతో దాన్ని పట్టుకుని నేను వెళుతున్నాను. అవతలవైపు మీకోసం ఎదురు చూస్తూవుంటాను అని చెప్పి తీగను పట్టుకుని ముందుకు పరిగెత్తాడు.

తీగ వేగంగా ఆ వైర్‌మీద ముందుకు దూసుకుపోతోంది. ఇటువైపు నిలబడి ఉన్న గౌతమ్, సుజి ఉత్కంఠతో చూస్తున్నారు. రెండునిమిషాలు తరువాత ప్రద్యుమన్ అవతలవైపుకు చేరుకున్నాడు.

తీగను వైర్‌మీదనుంచి తీసి తన బ్యాగ్‌లో పెట్టుకున్నాడు.రెండుచేతులు పైకెత్తిరమ్మని సైగచేశాడు.

"సుజీ ఇప్పుడు నీవంతు. బయలుదేరు..." అన్నాడు గౌతమ్.

సుజి మొహంలో పూర్తిగా కళ ఇంకిపోయింది. భయంతో గౌతమ్‌వైపు చూసింది.

"నాకు చాలా భయంగా ఉంది గౌతమ్. నేను అవతలవైపుకు క్షేమంగా చేరుకోగలనా అని అనుమానంగా ఉంది" అంది సుజి.

ఆమె విపరీతమైన భయానికి లోనైందని గౌతమ్ గ్రహించాడు. అందుకే దగ్గరికి వెళ్ళి అనునయంగా ఆమె భుజంమీద చెయ్యి వేశాడు.

"నీకేం భయం లేదు. నేను వున్నాను. నువ్వు ధైర్యంగా బయలుదేరు. మన భవిష్యత్తుఅందంగా, ఆనందంగా సాగిపోవాలంటే నువ్వు ఈ సాహసం చెయ్యకతప్పదు. ఏమాత్రం కిందికి చూడకుండా గట్టిగా కళ్ళుమూసుకుని ముందుకు సాగిపో. ఒకసారైనా కిందికిమాత్రం చూడకు. కళ్ళుతిరిగి కిందికి జారిపోయే ప్రమాదం ఉంది. నువ్వు తప్పకుండా వెళ్ళగలవు. ఆ నమ్మకం నాకు వుంది. ధైర్యంగా బయలుదేరు..." అంటూ ప్రోత్సహించాడు గౌతమ్. తమ భవిష్యత్తు అని గౌతమ్ అనేసరికి సుజికి ఎక్కడలేని ధైర్యం వచ్చింది.

ఒక్కసారి గుండెలనిండా గాలి పీల్చుకుని తన చేతిలో ఉన్న వైర్‌ను తీగమీద వేసింది. నేను బయలుదేరుతున్నానని గౌతమ్‌వైపు చూసింది. "విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అని నవ్వాడు గౌతమ్.

సుజి కళ్ళుమూసుకుని తన ఇష్టదైవాన్ని మనస్సులో ప్రార్థించుకుంది. రెండు చేతులతో తీగను పట్టుకుని ముందుకు సాగిపోయింది. తీగను పట్టుకున్న ఆమె శరీరం ఏ ప్రయత్నం లేకుండానే అవతలవైపు వేగంగా దూసుకుపోతోంది.

ఏ పరిస్థితుల్లోనూ కిందికి మాత్రం చూడొద్దని గౌతమ్ మరీ మరీ హెచ్చరించాడు. అయినా ఏదో తెలియని ఆసక్తి ఆమె కళ్ళను తెరుచుకునేలా చేశాయి. అప్రయత్నంగా ఆమె చూపులు కిందికి వెళ్ళాయి. దాదాపు అయిదునందల అడుగులకింద నీరు జలజలమని పారుతోంది.

నీటిమధ్య పెద్దపెద్ద కొండరాళ్ళు తేలుతున్నాయి. ఎవరైనా పొరపాటున నీళ్ళలో పడితే ఫర్వాలేదు. కాని సూటిగా కొండరాయిమీద పడితే అంతే సంగతులు.

నీవు ఈ లోకంలో కొద్దిరోజులు గడపడానికి వచ్చిన కొత్తవాడిగా, అనగా అతిథిగా పనిచెయ్.

శరీరం ఛిన్నాభిన్నం అయిపోతుంది.

ఆనవాలు కూడా దొరకదు. ఒక్కక్షణం మాత్రమే కళ్ళుతెరిచింది సుజి.కాని ఆ ఒక్కక్షణం ఆమె చావు బతుకుల మధ్య ఊగిసలాడింది. వెంటనే గౌతమ్ హెచ్చరిక గుర్తుకువచ్చింది. యథాప్రకారం మళ్ళీ కళ్ళు మూసుకుంది. ఇటువైపు దడదడలాడుతున్న గుండెలతో గౌతమ్ ఉద్వేగంతో చూస్తున్నాడు.

ఏదో జరగరానిది జరగబోతుందని అతనికిభయం వేసింది. కాని అలాంటిదేం జరగలేదు. సుజి క్షేమంగా అవతలవైపు చేరుకుంది. అటువైపు నిలబడి విజయగర్వంతో థంప్స్ అప్ సైన్ చూపించింది. తరువాత గౌతమ్ క్షేమంగా అవతలవైపుకు చేరుకున్నాడు.

"ఇంకా ఎంత దూరం వెళ్ళాలి" అడిగింది సుజి. విపరీతంగా అలసిపోయిందామె. రోప్ వేమీద ఆమె చేసిన ప్రయాణం ఆమె శక్తిని పూర్తిగా హరించివేసింది. హాయిగా కొన్ని గంటలపాటు నిద్రపోవాలని ఆమె మనస్సు, శరీరం కోరుకుంటోంది.

"ఇంకో రెండుమైళ్ళు నడిచినతరువాత మన దేశ సరిహద్దు వస్తుంది. సరిహద్దు చుట్టూ వైర్ ఫెన్సింగ్ ఉంటుంది. ఫెన్సింగ్ అటువైపు సిన్హా తన అనుచరులతో మనకోసం కాచుకునివుంటాడు.

ఫెన్సింగ్ దగ్గర చేరుకున్నతరువాత మావ్ కాదు కదా ఆ దేవుడు కూడా ఏం చెయ్యలేడు. ఉత్సాహంగా బయలుదేరండి. కొద్దిసేపటిలో మన దేశం చేరుకుంటాం. సరే, ఆ విషయం పక్కన పెట్టండి. ఇంటికి చేరుకున్నతరువాత నీ ప్రోగ్రామ్ ఏమిటి గౌతమ్" అని అడిగాడు ప్రద్యుమన్.

"రెండు రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటాను. తర్వాత సుజి-నేను సిటీ అంతా సరదాగా తిరుగుతాం. ఈ నేపథ్యంలోనే సిన్హాగారి అపాయింట్‌మెంట్ తీసుకుంటాను. ఆయన సరేనంటే సుజిని ఆయనదగ్గరికి తీసుకువెళ్ళి పరిచయం చేస్తా. ఆమె పౌరసత్వం రక్షణగురించి చర్చిస్తాం. తర్వాత అంతా సిన్హా నిర్ణయానికి విడిచిపెడతాను" అన్నాడు గౌతమ్.

"నీ కోరిక నెరవేరాలని మనసారా కోరుకుంటున్నాను. ఇకబయలుదేరండి.విజయంమనదే" అంటూ ప్రద్యుమన్ ముందుకు నడిచాడు.

లేని ఉత్సాహాన్ని కొని తెచ్చుకుని అతన్ని అనుసరించారు ఇద్దరూ. చుట్టూ చెట్లమధ్య ఉన్న కచ్చా రోడ్డుమీద నడుస్తున్నారు ముగ్గురూ. పదినిమిషాల తర్వాత విశాలమైన ఇసుక ప్రదేశం ఎదురైంది. ఎంత వేగంగా నడవాలని ప్రయత్నించినా ఇసుకవల్ల వేగంగా కదలలేకపోతున్నారు.అతికష్టంమీద కాళ్ళను ఈడ్చుకుంటూ ముందుకు సాగుతున్నారు. పావుగంటతరువాత విశ్రాంతికోసం ఒకచోట ఆగారు.

"ఇంకెంత దూరం" బలహీనంగా అడిగింది సుజి.

"పదినిమిషాలు ప్రయాణం అంతే. తర్వాత మన సరిహద్దు వస్తుంది" అన్నాడు ప్రద్యుమన్.

ముగ్గురి శరీరాలు చెమటతో పూర్తిగా తడిసిపోయాయి. నడినెత్తిన సూర్యుడు ఎర్రగా మండిపోతున్నాడు. క్షణాలు, నిమిషాలు భారంగా గడుస్తున్నాయి.

"అదిగో మన గమ్యస్థానం వచ్చేసింది..." అన్నాడు ప్రద్యుమన్ ఉత్సాహంతో.

గౌతమ్ సుజి ఉద్వేగంతో ముందుకు చూశారు. దాదాపు వందడుగుల దూరంలో వైర్ ఫెన్సింగ్ కనిపించింది. ఫెన్సింగ్ అవతల ఒక ఇండియన్ మిలిట్రీ జీపు, దాని పక్కన కొంతమంది ఇండియన్ మిలిట్రీ జవాన్లు కనిపించారు. వాళ్ళముందు సిన్హా నిలబడి ఉన్నాడు. అతని కళ్ళముందు బైనాక్యులర్స్ ఉంది. అందులో అతనికి ప్రద్యుమన్‌తోపాటు మిగతా ఇద్దరూ స్పష్టంగా కనిపిస్తున్నారు.

"పరుగెత్తండి" అంటూ గట్టిగా అరిచి ముందుకు పరిగెత్తాడు ప్రద్యుమన్. మిగతా ఇద్దరూకూడా బలం కూడదీసుకుని అతనివెనుక పరిగెత్తారు.

ఇంకో నాలుగడుగులు వేస్తే వాళ్ళు క్షేమంగా భారత భూభాగములోకి వెళ్ళిపోతారు. అప్పుడే ఆకాశంలో రోటర్స్ శబ్దం కర్ణకఠోరంగా వినిపించాయి. ప్రద్యుమన్ ఉలిక్కిపడి పైకి చూశాడు.

ఆకాశంలో చైనా దేశానికి చెందిన మిలిట్రీ చోపర్ గాలిలోకి ఎగురుతోంది. దాని రోటర్స్ వేగానికి నేల మీద ఇసుక పైకి లేస్తోంది. చోపర్ మెల్లగా కిందికి ల్యాండైంది. అందులోంచి ముందు ఇద్దరు మిలిట్రీ జవాన్లు దిగారు. తర్వాత తాపీగా మావ్ దిగాడు.

అతని చేతిలో సబ్‌మెషీన్‌గన్ ఉంది. అది సూటిగా ప్రద్యుమన్‌వైపు గురిపెట్టబడింది. కర్రాయిలా బిగుసుకుపోయాడు ప్రద్యుమన్. గౌతమ్, సుజి నిస్సహాయంగా ప్రద్యుమన్‌వైపు చూశారు. అందరికంటే బాగా స్పందించింది సుజి.

ఇంకో అయిదు నిమిషాల్లో తను క్షేమంగా భారత్ చేరుకుంటానని ఆమె ఎంతో నమ్మకంతో ఉంది. కాని ఆమె అనుకున్నది ఒకటి, జరిగింది ఇంకోటి. ప్రళయకాలరుద్రుడిలా మావ్ వచ్చాడు. ఒక్కనిమిషం పాటు ముగ్గురూ షాక్‌కు లోనయ్యారు. నిశ్శబ్దాన్ని ఛిద్రంచేస్తూ మావ్ గొంతు పలికింది.

"మీ దేశానికి చేరుకోవాలని చాలా ఉబలాటపడుతున్నారు కదూ. అది నా కంఠంలో ప్రాణం ఉండగా జరగదు. వారంరోజులపాటు నన్ను చాలా ఇబ్బంది పెట్టారు. జీవితంలో ఎప్పుడూ ఓడిపోని నేను మీ మూలంగా ఓడిపోవలసివచ్చింది.

నేనేదైనా భరిస్తానుకాని ఓటమిని భరించలేను. మీలో ఎవరినీ ప్రాణాలతో వదలను" అని తన సహచరులవైపు చూశాడు.

ఇద్దరు మిలిట్రీ జవాన్లు గౌతమ్‌కు, సుజికి తుపాకులు గురిపెట్టారు.

"వాళ్ళ విషయం తర్వాత తేలుస్తా. ముందు నీ సంగతి తేలుస్తా. నువ్వు చాలా తెలివైనవాడివని, బలవంతుడివని నీ పర్సనల్ ఫైల్లో చదివాను. అది ఎంతవరకు నిజమో తెల్సుకోవాలనివుంది.

మనం ఇద్దరం ద్వంద్వ యుద్ధం చేద్దాం. మనలో ఎవరు గెలిస్తే వాళ్ళ కోరిక నెరవేరుతుంది. ఒకవేళ నేను గెలిస్తే నిన్ను, గౌతమ్‌ను చంపేస్తాను. కాని సుజినిమాత్రం నాతో చైనా తీసుకువెళతాను. మా దేశానికి ద్రోహం చేసినందుకు తగిన శిక్ష అనుభవించాలిగా... అందుకు" అంటూ తన తుపాకిని పక్కన పడేశాడు.

ప్రద్యుమన్ తన చేతిలో ఉన్న బ్యాగ్‌ను పక్కన పడేశాడు. పైన వేసుకున్న కోటు షర్ట్‌ను విప్పేశాడు. గౌతమ్, సుజివైపు చూసి ఏం భయపడవద్దని సైగ చేసి స్టడీగా నిలబడ్డాడు. జరుగుతున్న డ్రామాను దూరంనుంచి సిన్హా గమనిస్తున్నాడు.

ప్రద్యుమన్, మావ్ ఇద్దరూ చేరో పది అడుగులు ముందుకు వచ్చారు. ఒకరిని ఒకరు తీక్షణంగాచూసుకున్నారు. తర్వాత ఢీ కొట్టారు. రెండు కొదమసింహాలు కొట్టుకున్నట్టుగా ఉన్నాయి. ఇద్దరూ ఒకరిని ఒకరు ఒడిసిపట్టుకుని రెండోవాడిని కిందికి పడదోయాలని ప్రయత్నిస్తున్నారు. ఇద్దరూ సమవుజ్జీలే.

బలంలో, తెలివిలో ఇద్దరూ సమానులే. ఒకరివైపు ధర్మం, న్యాయం ఉన్నాయి. ఇంకొకరివైపు అధర్మం, రాజ్యకాంక్ష ఉన్నాయి. ఇద్దరూ ఒకరిని ఒకరు ఇష్టం వచ్చినట్టు కొట్టుకుంటున్నారు... పోరాడుతున్నారు.

ఎవరు ఎవరిని కొడుతున్నారో అర్థంకావటంలేదు. అప్పుడే అనుకోకుండా మావ్‌కు ప్రద్యుమన్ గొంతు చిక్కింది. తన బలమైన చేతులతో గొంతును గట్టిగా నొక్కసాగాడు.

ప్రద్యుమన్‌కు ఊపిరాడటంలేదు. ఆ పట్టులోంచి తప్పించుకోవాలని ఎంతో ప్రయత్నం చేశాడు ప్రద్యుమన్. కాని అతని శక్తి చాలటంలేదు. వారంరోజులపాటు సరైన తిండి, విశ్రాంతి అతనికి లేవు.

సహజంగానే అతనిలో ఉండవలసిన మామూలు బలం హరించుకుపోయింది. అదే మామూలు పరిస్థితిలో అయితే వేరేవిధంగా ఉండేది. అంతకంతకూ బలంగా నొక్కుతున్నాడు మావ్.

ఉడ్డునపడిన చేపలా కొట్టుకోసాగాడు ప్రద్యుమన్. "చావు... నువ్వు నా దేశాన్ని అవమానం చేసినందుకు నీకు ఇదే శిక్ష. నీ ప్రాణాలను ఎవరు కాపాడతారో చూస్తాను" అని రెట్టించిన కోపంతో ఇంకా గట్టిగా నొక్కసాగాడు.

అతని కళ్ళు కోపం, ద్వేషంతో ఎర్రగా ఉన్నాయి. శరీరం కోపంతో కంపించిపోతోంది. ఒక మాటలో చెప్పాలంటే ప్రళయకాలరుద్రుడిలా ఉన్నాడు. గాలి అందకపోటంతో ప్రద్యుమన్ గుండెలు బ్లాస్ట్‌ఫర్నెస్‌లా మండిపోతోంది.ఇంకో క్షణం అతనలాగే ఉంటే చావటం ఖాయం. ఏదోచేసి వీడి చేతిలోంచి బైటపడాలి.

ఈ ఆలోచన రాగానే తేరుకున్నాడు ప్రద్యుమన్. పోతున్న శక్తిని కూడదీసుకున్నాడు. తన కుడికాలులోకి పూర్తిగా బలం తెచ్చుకున్నాడు. దాన్ని ఉక్కుకడ్డీలా బిగించి మావ్ పొత్తికడుపుకింద బలంగా కొట్టాడు.

తగలవలసినచోట కరక్టుగా దెబ్బపడింది. అంతే మావ్ కీచుగా అరిచి తన పట్టు విడిచిపెట్టాడు.

ఎవరో గాలిలోకి లేపినట్టు రెండడుగులు పైకిలేచి నేలమీద పడ్డాడు. అతని నోట్లోంచి తెల్లని నురగ బయుటకు వచ్చింది. మూడుసార్లు గిలగిల కొట్టుకుని తలవాల్చేశాడు. అతని శరీరం అచేతనమైంది. మావ్ చచ్చాడో, బతికివున్నాడో ప్రద్యుమన్ పట్టించుకోలేదు. నీరసంగా లేచి తన బ్యాగ్ అందుకున్నాడు.

తమ బాస్ నేలకు ఒరిగిపోవటం చూసి ఇద్దరు

ఆదరణ, ఆమోదం

'గురు 'ఫేమ్ రితికాసింగ్ తదుపరి తెలుగు సినిమాకు రెడీ అవడమే కాకుండా తమిళ పరిశ్రమలోకీ కాలుపెట్టింది. తనకు అవకాశాలు ఎలా వచ్చాయో వివరిస్తూ, దక్షిణాది చిత్రాల్లో పనిచేయడం తనకు గొప్ప అనుభవాలనిస్తున్నాయని మెరిసే కళ్ళతో చెప్తోంది.

"ఇక్కడి ప్రేక్షకులు ఆదరణగా వుంటున్నారు. నన్ను ఆమోదించారు. ఇక్కడ చిత్ర నిర్మాణ స్టయిల్, కల్చర్‌లను తెలుసుకుంటున్నాను. ఆఫర్లు బాగా వస్తున్నాయి. తమిళం, తెలుగు భాషలు రెండింటినీ సెట్స్ లోనివారిని గమనిస్తూ నేర్చుకుంటున్నాను. ఇప్పటిదాకా ప్రయాణం గొప్పగా ఉంది" అంటున్నది.





ఎవరూ చిరకాలం బతకలేరు... రైతులే కాదు ఎమ్.ఎల్.ఎలు మరణిస్తున్నారు.

-గోపాల్ భార్గవ్, మధ్యప్రదేశ్ మంత్రి



సౌకర్యం, సేఫ్టీ

షూటింగ్‌లకోసం నెలలతరబడి ఉండాల్సి వచ్చినప్పుడు ఏ హోటల్ గదిలోనో కాకుండా సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో ఉంటే సేఫ్టీగా ఉంటుం దన్నది లావణ్య త్రిపాఠి అభిప్రాయం.

"ఇక్కడ అన్నీ ఉంటాయి. వాళ్ళు వండి పెడితే హాయిగా తినేయవచ్చు. లేదా నచ్చినపదా ర్థాలు వండుకోవచ్చు. ఒక్కోసారి అర్ధరాత్రి కాని ఇంటికి చేరలేను. ఆ సమయంలో ఆహారం అందుబాటులో ఉంటుంది. నచ్చింది ఆర్డర్‌చేస్తా. ఇక్కడ సౌకర్యం ఎక్కువ. కథల్ని చర్చించడానికి ఇక్కడ అనువుగా ఉంటుంది" అని చెప్పింది.

మిలిట్రీ జవాన్లు బిత్తరపోయారు. ఏంచేయాలో తెలి యని అయోమయంలో ఉండిపోయారు. ఈ అవకా శాన్ని ప్రద్యుమన్ చక్కగా ఉపయోగించుకున్నాడు.

మాస్ పడేసిన తుపాకి అందుకుని వాళ్ళిద్దరినీ కాల్చే శాడు. తర్వాత తుపాకీని హెలికాప్టర్‌వైపు గురిపెట్టి కాల్చాడు.ఒక్కసారిగా పెద్ద చప్పుడుతో చోపర్ పేలి పోయింది. దాంతో అందులో ఉన్న పైలెట్‌కూడా నామ రూపాల్లేకుండా నాశనమయ్యాడు. తర్వాత ముగ్గురూ ఫెన్సింగ్ దాటి అవతలవైపుకు చేరుకున్నారు.

"ఎక్సలెంట్ వర్క్ ప్రద్యుమన్.... నీలాంటి యోధుడు ఈ దేశానికి ఎంతో అవసరం. నిన్నుచూసి నేను చాలా గర్వపడుతున్నాను" అన్నాడు సిన్హా మెచ్చుకోలుగా.

"ఇందులో నా గొప్పతనం ఏంలేదు. సమయానికి సింగ్ సహాయం చెయ్యటంవల్ల ముగ్గురం ప్రాణాలతో బైటపడగలిగాం. కాని జరిగింది తలచుకుంటే నాకు సంతోషంగా లేదు సార్. బ్లాక్ కోబ్రా విషయంలో నేను పూర్తిగా విఫలమయ్యాను. గుడ్డిలో మెల్లలాగా దాని బ్లూ ప్రింట్‌మాత్రం సంపాదించగలిగాం. ఆప రేషన్ సక్సెస్ పేషెంట్ డైడ్ అన్నట్టుగా ఉంది మా పరిస్థితి" అన్నాడు నిరుత్సాహంగా ప్రద్యుమన్.

"ఏం ఫర్వాలేదు. ఆ అనుభవంవలన నాకు ఒక విషయం అర్థమయింది ప్రద్యుమన్. సాధించిన అభి వృద్ధితో మనం తృప్తిపడకూడదు. అదే విజయం అనుకుని మురిసిపోకూడదు. ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని మన ఇంజినీర్లు, సైంటి స్టులు గ్రహించాలి.


కాలంతోపాటు మనం ముందుకు పోవాలి. ఇప్పుడు ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానం ప్రతి దేశానికీ అవసరము. ముఖ్యంగా శాంతిని కోరుకునే మనకు ఎంతో అవసరం. ఎందుకంటే మనం ప్రపంచశాంతిని కోరుకున్నా మనచుట్టూ ఉన్న దేశాలకు ఆ ఉద్దేశం ఉండకపోవచ్చు. మన మంచితనాన్ని చేత కానితనంగా తీసుకుని మనమీద దాడి చెయ్య టానికి ప్రయత్నించవచ్చు.

అందుకు ఉదాహరణగా చైనా తయారుచేసిన బ్లాక్ కోబ్రాను తీసుకోవచ్చు. ధర్మం, న్యాయం మన పక్షం ఉందికనుక ముంచుకురాబోతున్న ప్రమాదం త్రుటిలో తప్పిపోయింది. ప్రతిసారీ ఇలా జరుగు తుందని మనం అనుకోలేం.

అందుకే మనం ఇజ్రాయెల్ దేశంలాగా యుద్ధానికి ఎప్పుడూ సంసిద్ధంగా ఉండాలి. ఈ విషయం నేను ప్రధానమంత్రితో మాట్లాడతాను. మీరు ప్రాణాలకు తెగించి తెచ్చిన బ్లూప్రింట్‌తో మనంకూడా ఈప్రాజె క్టుకు నాంది పలుకుతాం. ప్రస్తుతానికి ఇంతే. పదండి. ఇప్పటికే ఆలస్యమైంది"ని జీపువైపు నడిచాడు సిన్హా.

అందరూ కూర్చున్నతర్వాత జీపు హెడ్‌క్వార్టర్స్ వైపు బయల్దేరింది. జీపుముందు ఉన్న త్రివర్ణపతాకం గెలుపును సూచిస్తూ గాలిలో రెపరెపలాడుతోంది.

నాలుగు గంటల తరువాత అందరూ ఢిల్లీ చేరు కున్నారు. గౌతమ్, సుజిని తీసుకుని తన అపార్ట్ మెంట్‌కి వెళ్ళాడు. ప్రద్యుమన్ తిన్నగా తన ఇంటికి బయల్దేరాడు. గంట తర్వాత కరోల్‌బాగ్‌లో ఉన్న తన ఇంటిని చేరుకున్నాడు ప్రద్యు మన్.కారుని బయట పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. తలుపులు మూసివున్నాయి.



కానీ లోపలనుంచి ఎం.ఎస్.సుబ్బలక్ష్మి పాడిన భజగోవిందం పాట మృదుమధురంగా విని పిస్తోంది. ఒక్కక్షణం పాటు ఆ పాట వింటూ మైమరిచి పోయాడు ప్రద్యుమన్. తర్వాత తేరుకుని తలుపు తట్టాడు. క్షణంతర్వాత విశాలాక్షి తలుపు తీసింది.

ఎదురుగా ఉన్న ప్రద్యుమన్‌ను చూసి ముందు ఆశ్చర్యపోయింది. తరువాత సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయింది. "మీరా రండి... మీరు వస్తారని మాకు తెలియదు. సిన్హాగారు కూడా చెప్పలేదు..." అంది విశాలాక్షి అపాలజిటిక్‌గా.

"నన్ను ఈ క్షణంనుంచి మీరు అనకండి..." అన్నాడు ప్రద్యుమన్ నవ్వి.

"ఈ రోజుతో మా నాటకం ముగిసిపోయింది. మీరు చైనానుంచి వచ్చేంతవరకు మేము నటించా లని సిన్హాగారు చెప్పారు. మీరు వచ్చేశారు. మన నాటకం పూర్తయింది. దానికి తెరపడింది.

ఇక నేను, నా కూతురు ఈ ఇంటిని విడిచిపెట్టి వెళ్ళిపోవాలి. రేపటినుంచి నేను వేషాలకోసం తిరగాలి. నా కూతురికి పెళ్ళి చేసేంతవరకు నాకు ఈ అవస్థ తప్పదు. నాటకం ముగిసింది కనుక ఇప్పుడు మీరు నా కొడుకు కాదు, నేను మీ తల్లిని కాదు. పెద్దమిలిట్రీ ఆఫీసర్ మీరు... మిమ్మల్ని బాబు అని పిలిచే అధి కారం నాకు ఇప్పుడు లేదు" అంది విశాలాక్షి.

"అది మీరనుకుంటే సరిపోదు. నేనుకూడా అను కోవాలి. నాకు మీరు కావాలి. స్వాతి కూడా కావాలి. నాకంటూ ఒక కుటుంబం లేదు. ఈ ప్రపంచంలో ఒంటరివాడిని. ఇన్ని సంవత్సరాలు ఒంటరిగా ఉండి విసుగొచ్చింది. నాకంటూ ఒక కుటుంబం కావాలని పిస్తోంది. అందుకే ఈ క్షణం నుంచి మిమ్మల్ని నా తల్లిగా భావిస్తాను. స్వాతి నాకు చెల్లెలు.

మీరు ఈ రోజునుంచి నాటకాల్లో వేషాలుకోసం తిరగవలసిన అవసరం లేదు. హాయిగా ఇంటిదగ్గర ఉండి విశ్రాంతి తీసుకోండి. స్వాతిని చదివించే బాధ్యత నాది. ఆమె ఎంతవరకు చదవాలనుకుంటే అంతవరకు చదివిస్తాను. తరువాత మంచి కుర్రాడిని చూసి పెళ్ళిచేస్తాను. దయచేసి నా మాట కాదనకు అమ్మ" అన్నాడు ప్రద్యుమన్.

సంతోషంతో ఊగిపోయింది విశాలాక్షి. ఆమెకు వెంటనే ఏం మాట్లాడాలో తోచలేదు. అతనివైపు నీళ్ళు నిండిన కళ్ళతో చూస్తుండిపోయింది. అమ్మ అన్న పదం ఆమెకు ఎంతో మధురంగా తోచింది. అంత వరకు గదిలో ఉన్న స్వాతి ఇవతలకొచ్చింది.

ఆమె ప్రద్యుమన్ మాటలు విన్నది. తనకిలాంటి అన్నయ్య ఉంటే బాగుంటుందని మనసులో ఎన్నో సార్లు అనుకుంది. అది ఈ రోజు నెరవేరింది.

సంతోషం, ఉద్వేగం ఆమెను కలిసికట్టుగా కుది పేశాయి. ఆ రోజు ఆ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. చాలా రోజులతరువాత ఇంటి భోజనం తృప్తిగా తిన్నాడు ప్రద్యుమన్. తర్వాత విశాలాక్షి, స్వాతి, ప్రద్యుమన్ బాల్కనీలో కూర్చుని పిచ్చాపాటిలో పడ్డారు. ఇప్పుడు స్వాతికి తన భవిష్యత్తు ఎంతో సుందరంగా, ఆకర్షణీయంగా కనిపించింది.

-: అయిపోయింది :-

> **ఆధునిక సమాజం ఎదుర్కొనే సవాళ్ళకు వైవిధ్యం ఒక్కటే సరికొత్త పరిష్కారం.**
>
> -జస్టిన్ ట్రుడు, కెనడా ప్రధాని

ఫేర్ U

నేతి కండిషనర్

నెయ్యి వాడితే అమ్మో కొవ్వు అని భయపడుతుంటారు. కాని నెయ్యి ఆరోగ్యానికి చాలా మేలుచేస్తుంది.

ముఖ్యంగా చర్మం నిగారింపుకు, శిరోజాల సమస్యల పరిష్కారంలో మరింత ప్రయోజనకరంగా వుంటుంది. జుట్టు రాలిపోవడం, ఊడిపోవడం ప్రధాన సమస్యలుగా వుంటున్నాయి.

నెయ్యి శిరోజాల ఆరోగ్య పరిరక్షణకు బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు పరిశోధనల్లో పేర్కొంటున్నారు.

రెండు టీస్పూన్ల దేశీయ నేతిని ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్‌తో కలిపి తలకు రాసి, ఓ ఇరవై నిమిషాలు ఆగి కడిగేసి, తర్వాత తేలికపాటి షాంపూతో తలస్నానంచేస్తే మంచి కండిషనర్‌లా బాగా పనిచేస్తుంది. ◆

కసరత్తులు

వ్యాయామాలను క్రమంతప్పకుండా కొనసాగించడంవల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయన్నది తెలియని విషయం కాదు.

ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, శరీరాన్ని నాజూకుగా వుంచడంలో వ్యాయామాల పాత్ర తిరుగులేనిది. అంతేకాదు- ఒత్తిడిని తగ్గించడంలో ఎక్సర్‌సైజులు తిరుగులేనివి.

వాకింగ్ బాగా చేయడం, సైక్లింగ్, జాగింగ్ చేయడం, జిమ్‌లో ఏవో ఒక కసరత్తులు- ఇలా ఏవి చేసినా గొప్ప ఒత్తిడి నివారిణిగా పనిచేస్తాయి.

ముఖ్యంగా స్విమ్మింగ్ ఒత్తిడిని తగ్గిస్తుంది. శరీరంలోని అన్ని కండరాలను స్విమ్మింగ్ ఉద్దీప్తం చేస్తుంది.

ఏ ఆటలు ఆడినా అవీ మంచి వ్యాయామాలే కాగలవు. ◆



COURTESY : HELLO!

Be obedient and eternally faithful to the cause of truth, humanity and your country and you will move the world

ఆనందం, ఆరోగ్యం

భార్యాభర్తల నడుమ శృంగారం తరచూ అవసరమేనంటున్నారు నిపుణులు. దీనివల్ల వారు సంతోషంగా, ఆరోగ్యంగా వుంటారు.

బాంధవ్యం మరింత దృఢంగా వుండి, ఒకరిపట్ల ఒకరికి బాధ్యత పెరుగుతుంది. డిప్రెషన్, ఆందోళన లేకుండా ప్రశాంతంగా వుంటారు.

రోగనిరోధకశక్తి పెరుగుతుంది. మంచి నిద్రపడుతుంది. సంతోషాన్నిచ్చే హార్మోన్లు విడుదలవుతాయి. ఇంకా అనేకరకాల సమస్యలు తగ్గుతాయన్నది నిపుణుల అభిప్రాయం. ◆

రంగుల ప్రభావం

కొన్నిరకాల రంగుల దుస్తులు ధరించినప్పుడు మనస్సంతా ఆహ్లాదంగా, హాయిగా వుంటుంది. అందుకు ఆ రంగుల ప్రభావమే కారణం.

తెల్లని రంగు మనస్సుకు ఎంతో హాయిని, ప్రశాంతతను ఇస్తుంది.

నీలం రంగు మనస్సుకు ఆహ్లాదాన్ని ఇవ్వడంలో తిరుగులేనిది. ఈ రంగు మెదడుపై చూపించే ప్రభావంవల్ల భావోద్వేగం అదుపులో వుంటాయి.

ఆకుపచ్చరంగు ఒత్తిడినితగ్గించడంలో ముందుంటుంది. ఆందోళన స్థాయిలు తగ్గించి, పునరుత్తేజాన్ని ఇవ్వడంలో సహకరిస్తుంది.

పసుపురంగు మెదడును చురుగ్గా చేయడంలో ఉపకరిస్తుంది. స్నేహపూర్వకధోరణిని పెంచుతుంది. ◆

అజీర్తికి అనాస ఔషధం

పుల్లపుల్లగా, తియ్యగా వుండే అనాసపండులో ఆరోగ్యప్రయోజనాలు అనేకం వుంటాయి. ఒత్తిడి, ఆందోళన ఎక్కువగా వుండేవారు పైనాపిల్ తీసుకోవడంవల్ల ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది. అనాసలోని సోడియం, పొటాషియంలు ఆత్రుత, ఆందోళనలను తగ్గిస్తాయి.

అనాసలో పుష్కలంగా లభించే విటమిన్‌సి యాంటీబయాటిక్‌గా పని చేస్తుంది. చిగుళ్ళు, పళ్ళ నుంచి రక్తం కారే సమస్యగలవారు పైనాపిల్ జ్యూస్ తాగుతుంటే సమస్య తగ్గుతుంది.

అజీర్తిగలవారికి అనాసపండ్లరసం చక్కని ఔషధంగా పనిచేస్తుంది. ◆

కుంగుబాటు చికిత్స

కారణం ఏదైనా ఇటీవలికాలంలో డిప్రెషన్, కుంగుబాటు అన్న మాటలు తరచుగా వినిపిస్తున్నాయి. ఈ కుంగుబాటు నుంచి బయటపడడంలో ద్రాక్షపండ్లు ప్రయోజనకరమైనవని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.


ద్రాక్షపండ్లనుంచి తయారుచేసిన కొన్ని సహజ వెలికితీతలు డిప్రెషన్ చికిత్సలో ఎంతగానో ఉపయోగపడతాయని పరిశోధనల్లో గుర్తించారు.

మందులవల్ల కొందరికి తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలుగుతున్నదని ద్రాక్షపండ్ల కలగలుపులతో సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు.

కుర్చీకి అతుక్కుని

హాయిగా ఫ్యాన్‌కింద, దర్జాగా కుర్చీలోకూర్చుని పనిచేసే ఉద్యోగం చూసుకోరా! అనేది పెద్దలు ఒకప్పుడు ఇచ్చిన సలహా.

కష్టపడి, చెమటలు కక్కుతూ పనిచేసే కార్మికుడి, ఇతరవృత్తుల్లోని వారి జీవితాలకన్నా ఇలా కుర్చీలో పనిచేయుటంలో చాలా సుఖముందనే ఆలోచనతో ఆ రోజుల్లో ఆ మాటలు చెప్పేవారు.



Courtesy : Sananda

ఇప్పుడు మరీ కష్టపడాల్సిన వృత్తులు తగ్గుతున్నాయి. సాంకేతికంగా వచ్చిన మార్పు శారీరక శ్రమను తగ్గించాయి. భారీ సామానులను మోయనక్కరలేదు. దీనికి మించి సేవారంగంలో ఉద్యోగాలు పెరిగి, అందరికీ దర్జాగా కుర్చీలో కూర్చుని పనిచేసే ఉద్యోగాలు. పాతతరంవారు కోరుకునే ఫ్యానును మించిన సౌకర్యం ఎ.సి. ద్వారా వచ్చింది.

హాయిగా ఎ.సి. రూమ్‌లో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయుటమే ఇప్పుడు. అసలు కాగితం అవసరంలేదు. పెన్నుతీసి వాడాల్సిన పని లేదు. ఫైల్స్ వెతకటానికి అర్థం మారిపోయింది.

ఇదంతా సుఖపడేందుకు వచ్చిన మార్పేనా! గత తరం పెద్దల కోర్కె నిజంగానే వారి పిల్లలు తీర్చుకున్నారు. ఉద్యోగంలో సుఖపడుతున్నారా! ఈ ప్రశ్నలకు అవునని సమాధానం చెప్పలేకపోతున్నారు ఉద్యోగస్తులు.

బల్లముందు కదలకుండా పనిచేసే ఉద్యోగాలు అంతహాయిగా ఏమీలేవన్నది వారి మాట. కదలకుండా ఒకచోట కూర్చుని చేస్తున్న ఉద్యోగం ఆరోగ్యంకన్నా అనారోగ్యం ఎక్కువ తెస్తోంది.

గంటలతరబడి కుర్చీకి అతుక్కుపోవటంతో శరీరంమీద భిన్నమైన భారంపడుతోంది. ఆఫీసు ఎ.సి. వాతావరణం, బల్ల, కుర్చీ, కంప్యూటర్ ఇచ్చాం కదాని ఆఫీసులో పరిమిత వేళలను మించి పని చేయిస్తున్నారు. వీటన్నిటివల్ల ఆఫీసు బల్లముందు కూర్చునే ఉద్యోగాలకు అర్థం మారింది. అనారోగ్య హేతువవుతోంది.

ఒకేచోట

ఆఫీసులలో చేసే ఉద్యోగాలు రెండు రకాలు. ఒకటి టైపింగ్, క్లరికల్ ఉద్యోగాలు. వీటికి కొంతమేర నైపుణ్యం అవసరం.

ఇప్పుడు కంప్యూటర్ జ్ఞానంకూడా అవసరమైంది. కాగితాలు ఫైల్ చెయ్యటం, అవసరమైనప్పుడు ఫైల్స్ మీద రాయటం చేస్తుంటారు. ఇటువంటి ఉద్యోగాలన్నింటిలో బల్ల, దానికో కుర్చీ, కూర్చుని పనిచేసేందుకు ఒకప్యాడ్.

గుమాస్తాలు, సూపరింటెండెంట్‌లు, ఆఫీసర్లు అందరూ వాడేది ఒకలాంటి పరికరాలే. బ్యాంకుల్లో ఉద్యోగాలు ఇటువంటివే.

మరోరకం ఉద్యోగాలు ఎగ్జిక్యూటివ్ బాధ్యతలు నిర్వహించేవారివి. కిందిస్థాయినుండి తయారై వచ్చే ఫైల్స్ అన్నింటినీచూసి, వాటిమీద ఒక సరైన నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యతవీరిది.

కాలేజీలో ప్రిన్సిపాల్, ఆఫీసు మేనేజర్‌వంటి వారంతా ఉదయం నుండి సాయంత్రంవరకు దాదాపుగా కుర్చీలోనుండిలేచేందుకు వీలుండదువీరికి.

అన్నిరకాల ఉద్యోగాలలో వున్నట్టే ఆఫీసులో కదలకుండా చేసే ఉద్యోగాలకు లాభనష్టాలున్నాయి. ఆఫీసుకు పరిమితమైన ఉద్యోగంలో నిర్దిష్టమైన పని గంటలు వుంటాయి. శారీరక శ్రమ వుండదు.

ఎండ, వాన వంటి కఠినమైన వాతావరణం పరిస్థితులలో పనిచేయనక్కరలేదు. అటూ ఇటూ పని కోసం వెళ్ళాల్సిన అవసరముండదు.

ఇతరరంగాలలోవస్తున్న సాంకేతిక ప్రగతినిఅర్థం చేసుకుని తమకు అనుకూలంగా మలచుకోగలుగుతారు. కొత్త అవకాశాలు వెతుక్కుని మరో ఉన్నతమైన ఉద్యోగానికివెళ్ళగలిగిన అవకాశంవుంటుంది.



అదే సమయంలో కొన్నినష్టాలు వున్నాయి. వీటిలో ముఖ్యమైనది శరీరంలో కదలికలు తగ్గిపోవటం. అటూ ఇటూ కదలనందున క్రమంగా శరీరంలో మార్పులు మొదలవుతాయి.

ఎండ పడదు. పలురకాల అంటురోగాలు సులభంగా అంటుతుంటాయి.

ఒకేరకమైన పనిని, ఒకే రకమైన ఆఫీసు వాతావరణంలో పనిచేయుటంద్వారా బద్ధకం పెరిగి, పని మీద శ్రద్ధ తగ్గుతుంది.

కాలక్షేపపు కబుర్లు, ఇంటర్నెట్‌లో అనవసరపు అంశాలు చూడటం వంటివి చేస్తుంటారు.


శారీరక సమస్యలు

అయితే వీటన్నింటినీ మించినది శారీరక ఇబ్బందులకు ఆవల ముంచుకొస్తున్నవి వేరే వున్నాయి. ఉద్యోగులలో చాలామందిలో కనిపించే శారీరక నొప్పులకు కారణం వారు కుర్చీలో కూర్చునే తీరులో కూర్చోకపోవటం. కుర్చీలో కూర్చున్నప్పుడు శరీరం మీద అధికంగా ఒత్తిడిపడుతున్నది.

కుర్చీలో వెనక్కివాలి శరీరం రిలాక్స్‌అయ్యే రీతిలో వుండాలి. అలాకాక కుర్చీలో నిటారుగా లంబకోణంలో కూర్చున్నా, లేదా ముందుకు వంగినట్టుగా లంబకోణం ఉన్నా తక్కువ డిగ్రీలో కూర్చున్నా ఇబ్బందులు తప్పవు. దీనివలన వెన్నుమీద ఒత్తిడిపడుతుంది. నడుమునొప్పితో మొదలవుతుంది.

వెన్నుపూసలు జారినట్టు అయి నడుమునుండి కిందిభాగానికి వెళ్ళి నరాలమీద ఒత్తిడి పెరిగి లాగేస్తుంది. ముందుకువంగి పనిచేసేవారిలో గూని వచ్చినట్టుగా అవుతుంది.

వెన్నెముక ఒక స్ప్రింగ్‌లాగా వుండాలి. ఆ గుణాన్ని పోగొట్టుకుని, సాగటం కష్టమవుతుంది. కండరాలు



Courtesy : Maage Saheli

బిగుసుకుపోయినట్టవుతాయి.

మరికొందరిలో మెడభాగం సమస్యలు వస్తాయి. మెడను ముందుకు చాచినట్టుగా లేదా పక్కకి వంచినట్టుగా కూర్చుని పనిచేసినా మెడ వెన్నుపూసలు జారతాయి. నరాలమీద ఒత్తిడిపడి చెయ్యిభాగం లాగేస్తుంది. మెడకింద 'కాలర్' పెట్టుకుని పనిచేయాల్సిన పరిస్థితి వస్తుంది.

నిరంతరం కూర్చుని పనిచేయటంవల్ల వీపునొప్పి, కండరాలు బలహీనపడటం జరుగుతుంది.

శరీరంలోని కిందిభాగాలకు రక్తసరఫరాలో మార్పులు వస్తాయి. తగ్గిన రక్తప్రవాహం ప్రభావాన కాలు భాగంలో నొప్పులు వస్తాయి.

మరికొందరిలో రక్త నాళాలలో సాగేగుణం పోయి, రక్తనాళ గోడలు గట్టిపడతాయి. ఆ స్థితిని 'వెరికోస్ వీన్స్' అంటారు.

రక్తనాళాలు చర్మంమీద ఉబ్బినట్టుగా అయినా కనిపిస్తాయి.కంటిచూపులోతేడాలురావటం జరుగుతుంది. శరీరంలోని జీవనక్రియలు మందగిస్తాయి. కొందరికి ఎముకల బలహీనత ఏర్పడుతుంది.

రక్తనాళాలు మూసుకుపోవటం, గుండెజబ్బుల ప్రమాదాలు ఏర్పడతాయి. నిద్ర సమస్యలు వస్తాయి. దీనితో మూడ్ మారిపోతుంది.



Courtesy : Chitralekha

చికాకు పెరిగి సృజనాత్మకత తగ్గుతుంది.

ఆఫీసుల్లో హాయిగా ఫ్యాన్‌కింద పనిచేసే వారికి అనారోగ్యమా అని ఆశ్చర్యపోతారు మిగిలిన వారు. ఉద్యోగులు 'సిక్ లీవ్'లో వుండటాన్ని ఒక నాటకంగా భావిస్తారు.

తమకు ఆఫీసులో కూర్చునే రీతిలో అనారోగ్యం వస్తుందనే విషయం ఉద్యోగులకు తెలియక అనవసరంగా మాటలుపడుతుంటారు.

పనిలోనే వ్యాయామం

ఇతరులకోసం కాకపోయినా తమ సొంత ఆరోగ్యం దృష్ట్యా ఉద్యోగులందరూ సరైన భంగిమలో కూర్చుని పనిచేయటం, అటువంటి ఉద్యోగంచేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవటం అవసరం.

ఆఫీసులో వరుసగా గంటలతరబడి కూర్చో వద్దు. ప్రతి రెండు గంటలకు లేదా గంటన్నరకు ఒకసారి సీటులో నుండి లేచి అటూ ఇటూ నడవటం అవసరం.

మధ్యాహ్న భోజన సమయంలో లేదా సాయంత్రపు టీవేళలో కొద్దిపాటి వ్యాయామం చెయ్యటం మంచిది. సీటులో కూర్చుని అయినా చేతులను, పాదాలను కదిలించే వ్యాయామం చేయగలగాలి.

కుర్చీలో కూర్చుని చేతులు రెండింటినీ మెడ వెనక భాగానికి చేర్చి, చేతులను మద్దతుగా ఉపయోగిస్తూ వెనక్కితలనువంచి, పైకిలేపటం ఒక వ్యాయామం. చేతివేళ్ళన్నిటినీ కలిపి వెనక్కివంచటం, తిరిగి ముందుకు వంచటంద్వారా మణికట్టు భాగానికి బలం చేకూర్చినవారవుతారు.

నిలబడి తలకాయను కుడివైపుకు నెమ్మదిగా వంచి తిరిగి నిటారుగానిలబెట్టి, మరలతలను ఎడమ వైపుకు వంచి, తిరిగియథాస్థితికి తీసుకువచ్చే వ్యాయామం మెడకండరాలకు మేలుచేస్తుంది.

నిలబడి భుజాలను వెనకవైపుకు నొక్కినట్టుగా చేస్తే వీపుభాగపు కండరాలు మెరుగవుతాయి.

నిలుచుని చేతులను పక్కకు చాచి, మోచేయి వంచకుండా పైకి చెవులమీదుగా ఎత్తాలి.తిరిగి కిందికి దించి, పైకి ఎత్తటం నాలుగైదుసార్లు చెయ్యాలి.

గోడకు ఎదురుగా నిలబడి, రెండు అరచేతుల గోడకు పైఎత్తు ఆనించి, నడుముభాగాన్ని గోడ వైపుకు, తిరిగి వెనక్కి ఆడించాలి. ఈ సమయంలో పాదాలను నేలకు అదిమిపెట్టివుంచాలి. ఇవి ఛాతి కండరాలకు మేలుచేసే వ్యాయామం.

కె.శశిధర్

జాగ్రత్తలు

ఇటువంటి వ్యాయామాలు ఒంటరిగా చెయ్యటంలో కొంచెం ఇబ్బంది వుంటుంది.

అందువల్ల కొలీగ్స్‌ని కొందరిని కలుపుకుని, ఇలా చెయ్యటంవల్ల వచ్చే లాభాలను వివరించి అందరినీ ఇటువంటి వ్యాయామం చేసేలాగా ప్రోత్సహిస్తే ఆఫీసు వాతావరణం మారుతుంది. అందరికీ ఆరోగ్యం లభిస్తుంది.

- ఆహారంవిషయంలోకూడా ఉద్యోగులుజాగ్రత్త వహించాలి. ప్రొటీన్లు అధికంగా కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలి. తాజా కూరగాయలు, పండ్లు ఆహారంలో పెరగాలి.
- రోజులో కనీసం రెండు లీటర్ల స్వచ్ఛమైన నీటిని తాగాలి.
- చక్కెర కలిపిన పానీయాలు తీసుకోవాలి.
- సాఫ్ట్‌డ్రింక్స్ తీసుకోవద్దు.
- రక్తపోటును, గుండె జబ్బులను, నిద్ర సమస్యలను తెచ్చే పానీయాలు మానెయ్యాలి.
- బరువును పెంచే అవకాశం వున్న పదార్థాలైన పొటాటో చిప్స్ వంటివి మానేయాలి.
- పిండి పదార్థాలు అధికంగా వున్న భోజనాలను తగ్గించాలి.

అటువంటి ఆహారపు అలవాట్లు జాగ్రత్తలు తీసుకుంటే బల్లకు అతుక్కుపోయి ఉద్యోగాలు చేసేవారికి సమస్యలు తగ్గుతాయి.

వారఫలం

మార్చి 8 నుండి 14, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 9492156064



మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారంలో మిశ్రమస్థితులతో సాగవలసి వుంటుంది. చేపట్టుకొన్న పనులు పూర్తి అయ్యేందుకు తగినంత శ్రమ అవసరం. సంచితనం, సంయమనం చూపవలసివుంటుంది. ఖర్చులకు సరిపడేటట్లు ఆదాయాలుంటాయి. మీరు తీసుకొనే నిర్ణయాలలో కుటుంబవ్యక్తుల ప్రమేయములుండేటట్లు జాగ్రత్తలు తీసుకోండి. విద్యార్థులకు అనుకూల కాలం. వారమంతా మిశ్రమ ధోరణిలు ఉంటాయి.



వృషభం

కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. సంకల్పశక్తి గట్టిగా ఉండేటట్లు చూసుకోండి. బాగా ఆలోచించిన తరువాతనే నిర్ణయాలు తీసుకోండి. ఆర్థికంగా మంచి సమయమే. అన్నిటా విఘ్నాలు ఎదురవుతూవుంటాయి. వాహనాల ఉపయోగాలలో రూల్స్‌కు ప్రాధాన్యతనీయండి. అధైర్యములు అవసరం లేదు. మౌనమే సమస్యలకు పరిష్కారానివ్వగలదు. పెద్దవైన పనులను తలపెట్టక నిత్యకృత్యములవంటివాటికే ప్రాధాన్యతనీయండి. శివారాధనలు చేసుకోండి. ఆది, సోమ, మంగళవారాలలో అన్ని విషయాలలో జాగ్రత్తలు అవసరం.



మిథునం

మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పా. ఆశించినది సాధించుకోగలరు. ముందుచూపు నిర్ణయములుంటాయి. అధికారులచే కొన్ని ఒత్తిడులున్నా మీయత్నములను కొనసాగించగలరు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో కలిసిరాగలదు. ఉద్యోగాలలో స్థిరత్వములు ఏర్పడతాయి. అవసరములకు, అదనుకు ఆర్థిక సర్దుబాట్లుంటాయి. గతంలో ఇబ్బందికరంగా తోచినవి తేలికఅవ్వగలవు. గురు, శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.



కర్కాటకం

పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. కొత్త విజయములుంటాయి. సహకరించేవారు పెరుగుతారు. వృత్తి, ఉద్యోగాలలో బాధ్యతలు పెరుగుదల, నూతన వ్యాపారాలను ప్రారంభించుట ఉంటాయి. గృహంలో శుభయోగాలుంటాయి. స్వయంప్రతిపత్తికై చేసే యత్నములు ఉపకరిస్తాయి. ఆనందంగా మీ పనులను పూర్తిచేసుకుంటారు. మీ దగ్గరివారి నుండి సూచనలు స్వీకరించగలరు. శని, ఆది, సోమ, బుధ వారములు అనువైనవి.



సింహం

మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. సంతానంనుండి కొన్ని ఒత్తిడులు, వారిపై విపరీత ఆలోచనలు వంటివి చోటుచేసుకొనే సూచనలున్నాయి. కొన్ని కుత్సితమైన ఆలోచనలు చేయగలరు. సొంత నిర్ణయాలకంటే సమిష్టి ఆలోచనలు ఉపకరించగలవు. ఆశించిన ప్రయోజనములకు పట్టుదలలు అవసరం. బ్యాంకింగ్ పనులను పూర్తిచేసుకోగలుగుతారు. ఆదాయములు పరవాలేని విధంగా ఉంటాయి. చంద్రుని శ్లోకం నిత్యం తొమ్మిది సార్లు పారాయణ చేయుట మేలు.



కన్య

ఉత్తరఫల్గుని 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా. పట్టుదలలు చూపి మీ యత్నములను సాగించవలసివుంటుంది. ఇతరుల మెప్పుకై యోచించక కర్తవ్యములకు ప్రాధాన్యతనీయండి. ఆర్థికంగా వృత్తి, వ్యాపారాలలో సర్దుబాట్లు అవసరమవుతాయి. శత్రుదోషం పెరగకుండా చూసుకోవాలి. కొన్నివిషయాలలో మిశ్రమ ఫలితాలతో సరిపెట్టుకోవలసివస్తుంది. ఆరోగ్య పరిరక్షణా చర్యలు అవసరం. శుభకార్యములందు పాల్గొనగలరు. గురు, శుక్ర వారములు అనువైనవి.



తుల

చిత్త 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా. శ్రమలకు తగిన ప్రయోజనాలు ఉంటాయి. మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించుకోగలుగుతారు. మీ యత్నములను ఒంటరిగా సాగించవలసివుంటుంది. కుటుంబవ్యక్తుల నుండి విమర్శలు పెరుగుతాయి. మిత్రుల అండదండలుంటాయి. మీదైన తరహాలో వృత్తి, ఉద్యోగములందు సాగగలరు. సర్దుబాట్లతో ఆర్థిక అవసరములు తీరగలవు. ఆరోగ్యం మేలుకరంగా అవ్వగలదు. శని, ఆది, సోమ వారములు మేలైనవి.



వృశ్చికం

విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. వాగ్భూషణలందు మెలకువలు అవసరం. అభిమానించేవారిని కాపాడుకోవాలి. సంతానముచే ప్రయోజనాలుంటాయి. నూతన పనులను చేపట్టుకొన్నప్పుడు సాధ్యాసాధ్యాలను గుర్తెరగండి. ఆదాయం ఖర్చు సమపాళ్ళలో ఉండగలవు. విద్యార్థులు అన్యవిషయాసక్తతలుండకుండా వ్యవహరించుకోవాలి. గురు, శుక్ర, బుధ వారాలు అనువైనవి.



ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. జన్మ శని, కుజులచే ఆరోగ్య మందు, యంత్రవాహనాదులతోను మెలకువలతో వ్యవహరించుకోవాలి. ఇతరులపట్ల అనవసర వ్యాఖ్యానాలుండకుండా జాగ్రత్తలు అవసరం. అవగాహన లేని పనులకు దూరంగా ఉంటూ మీ కర్తవ్యాలకే ప్రాధాన్యతనిచ్చుకోండి. విదేశీయానయత్నములకు, ఉద్యోగయత్నములకు ఇతరులను నమ్మి డబ్బు, వంటివి ఇచ్చుటచే ఇబ్బందులను ఎదుర్కోవలసిరావచ్చును. శని, కుజులకు పరిహారములు ఉపకరిస్తాయి. శని, ఆది, సోమ వారములు అనువైనవి.



మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా. ఏకాగ్రతలతో వ్యవహరించుకోవాలి. బాధ్యతలు పెరుగుతాయి. ఆర్థిక సాధారణతలు కొనసాగగలవు. వ్యాపార వ్యవహారములలో మిశ్రమఫలితాలతో సరిపెట్టుకోవలసిరావచ్చును. ప్రతి అంశాన్నీ సునిశితంగా పరిశీలించే మీ అలవాటుచే ప్రయోజనములు పొందుతారు. నూతన వస్తు, సదుపాయములు ఏర్పరచుకోగలరు. శుభ కార్యయత్నములు ఉపకరిస్తాయి. గురు, శుక్ర, బుధ వారములు మేలైనవి.



కుంభం

ధనిష్ఠ 3, 4 పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3 పా. శుభఫలితములు గోచరించగలవు. అనుకొన్న పనులను పూర్తిచేసుకోగలుగుతారు. ఆదాయాలు మీ అవసరాలకు సరిపడునట్లు ఉండుటకు సర్దుబాట్లు జరగగలవు. నూతన అవకాశములు ఏర్పడతాయి. విద్యార్థులకు, నిరుద్యోగులకు ప్లేస్‌మెంట్లు ఏర్పడతాయి. దూర ప్రయాణములకు చేపట్టుకొన్న ప్రణాళికలు ఉపకరించగలవు. ప్రభుత్వ తరహా పనులందు ఆచి తూచి వ్యవహరించండి. గురు, శుక్ర, శని, ఆది వారాలు అనువైనవి.



మీనం

పూర్వాభాద్ర 4వపా, ఉత్తరాభాద్ర, రేవతి. ఈ వారంలో మీ వ్యాపకములలో ఉత్సాహంగా వ్యవహరించుకోగలరు. సకాలంలో చేతికి ధనం అందగలదు. అధికారులను మెప్పించే విషయంలో సర్దుబాటు ధోరణితో సాగవలసివుంటుంది. వ్యాపారవ్యవహారములందు నష్టాలను అధిగమించగలుగుతారు. బంధుమిత్రుల అండదండలు పెరుగుతాయి. స్వల్పఅనారోగ్య భావనలు ఉన్నా ఆటంకములను ఏర్పరచవు. శని, ఆది, సోమ, బుధ వారములు అనువైనవి.

ఆకలైనా సింహం గడ్డి కరవదు.
కష్టాలలో కూడా
నిజాయితీపరుడు దారితప్పడు.

హెల్త్ బిట్స్



తులసి ఔషధం

పరిశోధించినకొద్దీ తులసి ఔషధ గుణాలు బయటపడుతున్నాయి. తులసిలోని పధ్నాలుగురకాల మూల కాలను ఉత్పత్తిచేసే జన్యువులను వేరుచేసి గుర్తించారు.వీటిలో క్యాన్సర్ నివారణ గుణాలు ఎనిమిది వుండగా, ఫంగస్‌ని చంపే గుణం కలిగినవి మిగిలిన ఆరు గుర్తించారు.

అవేకాక సెప్టిక్ నిరాధకం, గుండె రక్షకమూలకాలు తులసిలోవున్నాయి. తులసిమొక్కలోని భాగాలలో ఆకు లలో అత్యధికఔషధగుణాలుండగా, కాండం, వేరుభాగాలలో తక్కువగా వున్నాయి.లేత ఆకులలో ఈ ఔషధ గుణాల మూలకాల తయారీ జర గగా, ముదురు ఆకులలో వాటిని నిలవ వుంచటం జరుగుతుంది.

లేత ఆకుల్లో మాత్రమే ఎందుకు ఔషధమూలకాలు అధికమనే దానికి వివరణ ఇచ్చారు పరిశోధకులు.

లేత ఆకులనే తినేందుకు ఇతర జీవులు వస్తాయి. రోగకారక సూక్ష్మ జీవులు వాలతాయి. కాబట్టి వాటి నుండి రక్షించుకునేందుకు ఆ విధంగా లేతఆకులలో ఔషధ గుణాలు అధికంగావుంటాయి. ◆



క్యాన్సర్‌కి విరుగుడు

చేపలకు పలురకాల రోగాలు వస్తుంటాయి. అందులో కొన్ని రకాల వ్యాధులైన బుబోనిక్ ప్లేగ్, పేగు జబ్బులు తెచ్చే రోగకారక బ్యాక్టీ రియా ఎర్సినియా రుకెరీ.

ఇది ఎర్సినియా కుటుంబానికిచెంది నది. ఈ జీవి శరీరంనుండి విడుద లయ్యే విష రసాయనం సాల్మన్, ట్రేట్ చేపలలో 'ఎర్రనోరు' జబ్బును తెస్తుంది. ఆ రసాయనాన్ని ఇప్పుడు గుర్తించారు. ఈ విషదార్థం రొయా అనే ప్రోటీన్ మీద చర్య చూపి, దాని పనితీరును హరిస్తుంది.

రొయా అనే ఆ ప్రోటీన్ ప్రభావానే కణాలు విభజన చెందుతాయి. ఆ ప్రోటీన్‌వల్లనే కణాలు అతివేగంగా పెరిగి క్యాన్సర్‌ని తెస్తున్నాయి.

కాబట్టి ఈ చేపలోని బ్యాక్టీరియా ద్వారా వస్తున్న విషంవంటిదానిని తీసి క్యాన్సర్ కణాలను నియంత్రించేచికి త్సలో వాడవచ్చున్నది ఆలోచన. ◆




బీట్‌రూట్ రసం

మనిషి ఆరోగ్యంకోసం బీట్‌రూట్ రసం తాగాలి. తగినంత వ్యాయామం దానికి జత చేయాలి.

అలా బీట్‌రూట్ రసం తాగి నడక లేదా జాగింగ్ వంటివి చెయ్యగలిగితే బీట్‌రూట్‌లో వున్న నైట్రేట్‌లు రక్త పోటు సమస్యలు, పక్షవాతపు ప్రమా దాన్ని అరికడతాయి. ఎర్రనిరంగులో కనిపించే బీట్‌రూట్ రసంలో బీటా సయనిన్ వుంటుంది.

ఇది మేలైన యాంటీ అక్సిడెంట్. శరీరంలోని విషపూరిత పదార్థాలను తొలగించగలిగినది.

బీట్‌రూట్‌రసంవల్ల మెదడుకురక్త సరఫరా మెరుగవుతుంది. రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించేశక్తి ఈ రసానికుంది. మెదడు ఆరోగ్యానికి బీట్‌రూట్ రసం సహకరిస్తుంది. ◆



గుండె ఆరోగ్యం

మనిషి పిడికిలిపరిమాణంలో గుండె వుండటమే కాదు ఆ పిడికిలి శక్తితో గుండె ఆరోగ్యం అంచనా వెయ్యటం సులభమైన మార్గం అంటు న్నారు పరిశోధకులు.

పిడికిలిశక్తి తగ్గుతున్నది అంటే గుండె అనారోగ్యం వస్తోందని సంకేతం. గుండెపోటు, పక్షవాతానికి సంకేతంగా తగ్గే పిడికిలి శక్తిని పరిగ ణిస్తున్నారు. పలు దేశాలలో లక్ష మందికి పైగా భిన్నవయసులవారి పిడికిలిశక్తిని డైనమో మీటర్ ఉపయో గించి అంచనా వేశారు.

పలు సంవత్సరాలపాటు వారి పిడి కిలి శక్తిని గమనించి ఆ పిడికిలిశక్తిలో అయిదు కిలోలమేర తగ్గితే గుండె జబ్బులు వచ్చే అవకాశం పదహారు శాతం అధికంగా వుంటుందని,

పక్షవాతంవచ్చే అవకాశం తొమ్మిది శాతం అధికంగా వుందని,గుండెపోటు వచ్చే అవకాశం ఏడు శాతం అధిక మని గుర్తించారు.

ఆ సర్వేలో పాల్గొన్నవారి అలవాట్లు, ఇతర అనారోగ్యాలవంటి విషయాలన్నీ పరిగణనలోకి తీసుకున్నాక పిడికిలి బిగింపుశక్తికి గుండెబలానికి సంబం ధం వుందన్నదాన్ని ధృవీకరించారు.

గుండె ఆరోగ్యం జీవితంలో ఎలా మారుతుందో తెలుసుకునేం దుకు సులభమైన, తక్కువఖర్చుతోకూడిన విధానమన్నది వారి మాట.

పిడికిలి బిగింపు కండరాలశక్తిని పరీక్షించుకుంటూ గుండె విషయంలో జాగ్రత్తలుతీసుకోమన్నది సూచన.

మీ పిల్లలు పరీక్షలకు రెడీనా



Courtesy : Vanitha

చదువులో పరీక్షలు భాగం. అయినా పరీక్షలంటే తెలియని భయం. వయసు ఏదైనా పరీక్షా భయం ఒకలాంటిదే. ఏ పరీక్షలకు తగినట్టుగా ఒత్తిడి తప్పదు. ఎన్ని చెప్పినా పరీక్షల సీజన్ ప్రారంభమయ్యేసరికి ప్రతి ఇంట్లో ఒక రకమైన భయం నిండిన వాతావరణం ఉంటుంది.

ఒకప్పుడు పరీక్షల భారం, భయం పిల్లలకుమాత్రమేవుండేది. కాని కాలంతో వచ్చిన మార్పుల్లో ఇప్పుడు పరీక్షలు రాసే పిల్లలతో సమంగా లేదా ఇంకా కొంచెం ఎక్కువగా తల్లిదండ్రులు భయపడుతున్నారు, ఒత్తిడికి గురవుతున్నారు.

ఆ ఒత్తిడిని ఎలా తట్టుకోవాలో తెలియని తల్లిదండ్రులు పిల్లలమీద మరింత ఒత్తిడి తెస్తున్నారు.

పిల్లల తెలివితేటలు, వారు చదివే తరగతివంటి విషయాలు మరచిపోయి,మార్కులు,ర్యాంకుల ఒత్తిడిపెంచితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుంది. కాబట్టి పిల్లలను పరీక్షలకు తయారుచేయటంలో, పిల్లల్లో ఏర్పడే పరీక్ష ఒత్తిడిని దూరం చేయుటంలో పెద్దలు తమవంతు సహకారం అందించాలి.

పిల్లల చదువును పరీక్షల సమయంలో మాత్రమే పట్టించుకోకూడదు. చదవమని వెంటపడనక్కరలేదు కాని ఎలా చదువుతున్నారనే విషయాన్ని విద్యాసంవత్సరం ప్రారంభంనుండే గమనించాలి. చదువు మీద ఒత్తిడి పెంచుకుని చదువుమీద ఇష్టతపెరిగేలా ప్రోత్సహించటం తల్లిదండ్రుల బాధ్యత.

పాఠశాలగదిలో ఏ పాఠాలు చెపుతున్నది, ఆ పాఠాన్ని అర్థం చేసుకుంటున్న తీరును అర్థం చేసుకోవాలి. అవసరమనిపిస్తే మరోసారి చెప్పవచ్చు. అది కూడా క్లాస్‌రూమ్‌లో చెప్పిన అంశాలకు అదనపు ఉదాహరణలు, మరింత ఆసక్తికరమైన అంశాలు జతకలిపి చెప్పాలి.దీనివలన పరీక్షలసమయానికి వారిలో మంచి పరిజ్ఞానం సబ్జెక్ట్‌మీద పట్టు వస్తుంది.

ఇటువంటి సహకారంవల్ల చివరి క్షణంలో పరీక్షల ఒత్తిడిలేనివిధంగా విద్యార్థులు తయారవుతారు.

సాధారణంగా పిల్లలలో అధికశాతం పరీక్షల ముందు మాత్రమే సీరియస్‌గా చదవటం మొదలుపెడతారు.

చదవాల్సిన సిలబస్ అధికంగా వుండి, అర్థం చేసుకోవటంలో వుండే కష్టంవల్ల ఒత్తిడి పెరుగుతుంది.

అటువంటి ఒత్తిడికి గురికాకూడదంటే పెద్దల సహకారం అవసరం.

ప్రిపరేషన్ ఇలా

ఎలాచదవాలో, దానికితగినపథకం ఏమిటో పిల్లలకు ముందుగా వివరించాలి. ఆ తర్వాత ఆ పథకం సక్రమంగా అనుసరిస్తున్నదీ లేనిదీ గమనించాలి. సాధారణంగా పిల్లలకు ఇతర అంశాల మీదికి సులభంగా దృష్టి పోతుంది.

టెలివిజన్, స్మార్ట్ ఫోన్, కంప్యూటర్ ఆటలు, ఇంటర్నెట్, సోషల్ మీడియా వంటివన్నీ అడ్డంకులే. అటువంటివాటి జోలికి వెళ్ళకుండా చూడటం అవసరం. పరీక్షలముందునుండే పిల్లలతో తరచుగా మాట్లాడుతుండటం అవసరం. చదువు ఎలా సాగుతున్నదో తెలుసుకోవాలి. ముందుగా అనుకున్న పద్ధతిలో ప్రతిసబ్జెక్ట్‌ని కేటాయించిన సమయం ప్రకారం వెళుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకోవాలి. ఎటువంటి పరిస్థితులలోనూ ఒత్తిడికి గురికానివ్వద్దు. ఆంక్షలు అతిగా పెట్టి వారిలో భయం పెంచవద్దు.

కొంత సమయం రిలాక్స్ అవటానికి అవసరమే. ఆ రిలాక్సింగ్ టైమ్ ఎలా వుండాలి... ఎలా సాగాలి అనేది కూడా పిల్లలకు వివరంగా చెప్పి వారు ఆ పద్ధతిని అనుసరించేలా చేయండి.

వరుసగా గంటలుగంటలు చదవటం పిల్లలకు కష్టమే. చదివిన దానిని మరల ఒకసారి నెమరువేసుకోవటం అవసరం. అది ఒక సవాలు. కాబట్టి ప్రతిగంటకు కనీసం 5 -10 నిమిషాల విరామం తీసుకునేలా చూడండి. ఆ సమయంలో ఫోన్‌తో కబుర్లు, సోషల్ మీడియా కామెంట్స్ వంటివి చదువుకు ఆటంకం కాబట్టి వాటి జోలికి వెళ్ళకుండా ఇతర పద్ధతిలో రిలాక్స్ అవమని చెప్పండి.

ఆహారం, విశ్రాంతి

పరీక్షల సమయంలోకూడా ఆహారం,వ్యాయామం, నిద్రవంటి వాటిని నిర్లక్ష్యం చెయ్యకూడదు. సరైన ఆహారం తీసుకోవటం అన్ని సమయాలలోనూ అవసరమే. పరీక్షల సమయంలో మరింత అవసరం. మెదడుతో చేసే పని శక్తిని బాగా వినియోగిస్తుంది. తీసుకుంటున్న ఆహారాన్నిబట్టి చురకుదనం వుంటుంది. కొవ్వులు అధికంగా వుండే పదార్థాలు తగ్గించాలి.

కూరగాయలు, పండ్లు ఎక్కువగా ఆహారంలో భాగమవ్వాలి. సంపూర్ణ పోషకపదార్థాలు శరీరానికి అందించాలి. ఆరోగ్యాన్ని పాడుచేసే అవకాశమున్న పదార్థాల జోలికి ఈ సమయంలో వెళ్ళకుండా వుండటం మంచిది. ఉదయపు అల్పాహారం తప్పనిసరి. ఆ తర్వాత మధ్యమధ్యలో ఆకలికి ఏదైనా నమిలేందుకు

అందుబాటులో ఉంచండి. తగినంత విశ్రాంతి లేని ఏ శరీరమైనా సక్రమంగా స్పందించదు.

పరీక్షల సమయంలో ఈ స్పందన బాగావుండాలి. రాత్రి మొత్తం నిద్రపోకుండా చదువుకోవటం అనేది అంత మంచిది కాదు.

తగినంత విశ్రాంతి ఇవ్వని మెదడు పరీక్ష రాసే సమయంలో సహకరించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. పరీక్షల సమయంలో అయినా విశ్రాంతి విషయంలో రాజీ కూడదు. నిద్రలేకుండా చదివినా అది చాలా సందర్భాలలో బుర్రకు ఎక్కదు.

చదివింది జ్ఞాపకం రావాలి. పరీక్ష సమయంలో దానిని ఎటువంటి ఇబ్బందీ లేకుండా రాయగలగాలి. దీనిమీదే ఆధారపడుతుంది విద్యార్థి జీవితం.

చివరిలో ఒత్తిడి

తాను చదువుతున్న అంశాలలో బాగా కష్టంగా అనిపించినదానిని ఏరుకునేందుకు ముందు చదువుకోమనండి పిల్లలను.

నిద్రలో ఒక భాగాన్ని 'రెమ్' నిద్ర అంటారు. రెమ్ అంటే రాపిడ్ ఐ మూవ్‌మెంట్ దశ. ఆ పడుకునే ముందు చదివినవి నిద్రించే సమయంలో మెదడు తిరిగి ఒకసారిచెప్పుకుని స్థిరపరుచుకుంటుంది.

ఎంత పకడ్బందీగా పథకం వేసుకుని దానిప్రకారమే చదువుకుంటూవచ్చిన పిల్లలకైనా చివరిక్షణంలో కొన్ని అంశాలు సరిగ్గా గుర్తుకు రాకపోవటమో, చివరి దశలో ప్రిపరేషన్ అవ్వాల్సినవి, గుర్తుపెట్టుకోవాల్సిన అంశాలు వుండితీరతాయి. చాలా కీలకమనుకున్న అంశాలను మరింతప్రత్యేకంగా చదవాల్సివస్తుంది.

అందులో కొన్ని తప్పనిసరిగా ప్రశ్నాపత్రంలో వస్తాయనే నమ్మకం కలిగించేవి. దీనికి మూలం పాత ప్రశ్నాపత్రాలు. గత సంవత్సరాలలో పరీక్షలకు ఇచ్చిన ప్రశ్నాపత్రాలను గమనించటం అవసరం. దానినిబట్టి పరీక్షలలో ప్రాధాన్యతా అధ్యాయాలు, ముఖ్యమైన ప్రశ్నలు తెలుస్తాయి.

గత నాలుగైదు సంవత్సరాలలోని ప్రశ్నాపత్రాలన్నింటినీ సులభంగా అర్థంచేసుకుని, ఆన్సర్ చేయగలిగినపరిస్థితిలో పిల్లలు వున్నదీ లేనిదీ చూడండి.

ఒకవేళ లేకుంటే వాటిలో ఎక్కడ వెనకపడున్నది గుర్తించి వాటిమీద దృష్టిపెట్టటం అవసరమవుతుంది. చివరిక్షణంలో కొత్తవి నేర్చుకోవటం అందరికీ సాధ్యం కాని విషయం. చదివినవాటిని మరొక్కసారి గుర్తుకుతెచ్చుకోవాలి.

దీనికోసం చదివినవాటిని, పరీక్షల్లో వచ్చే అవకాశమున్నవాటిని గుర్తుతెచ్చుకుని పాయింట్స్‌గా కాగితంమీదరాయుటంవల్ల త్వరగా మెదడులో స్థిరపడతాయి. కొరుకుడుపడని పదాలు, నిర్వచనాలు వంటివికాగితం మీద పెద్ద అక్షరాలతో రాసి చదువుకునే గదిలో, చూసే అద్దందగ్గర అంటించండి.

ఒకటికి పదిమార్లు వాటిని చూస్తారు... చూసిన ప్రతిసారీ వాటిని చదువుతారు. పాతతరహా సాధనలో అవి మనసుకు బాగా అర్థమవుతాయి.


Courtesy : Jagaransakhi

భయం సహజం

క్లాస్‌మేట్స్‌తో కలిసి సబ్జెక్ట్స్ మాట్లాడుకోవటం, చర్చించటం మంచిదే అయినా అది పరీక్షల సమయంలో రెండు రకాల ఫలితాలనిస్తుంది. కొందరిలో సబ్జెక్ట్ మీద స్పష్టత వస్తుంది. విషయాలను గుర్తుపెట్టుకునేందుకు దోహదపడుతుంది.

కొందరు పిల్లలకు అటువంటి చర్చలుకంగారు పెడతాయి. తాము వెనకపడున్నామని, సరిగా ప్రిపేర్ అవలేకపోయామన్న బెంగ వారిని వెంటాడుతుంది. కాబట్టి స్నేహితులతో కలిసి మాట్లాడటం మీ పిల్లలకు మంచిదా కాదా అనే విషయం తల్లిదండ్రులుగా మీరే నిర్ణయించుకోవాలి.

ఎంత ఒత్తిడి లేని వాతావరణం కల్పిస్తున్నామని తల్లిదండ్రులు భావించినా పరీక్షల సమయంలో పిల్లలలో ఒత్తిడి తప్పదు.

తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చగలనా లేదా అనే ఆలోచనలు కొందరివి. అందరిలోకీ మంచి ర్యాంక్ సాధించగలుగుతానో లేదో అనే భయం మరికొందరిది. భయానికి, ఆదుర్దాకి కారణంఏదైనా ఆ విషయం గమనించటం అవసరం. ఇటువంటి ఒత్తిడి స్కూల్ పరీక్షల్లోనూ పడతారు కొందరు.

ఇక పబ్లిక్ పరీక్షల సమయానికి మరీ పెరుగుతుంది. అటువంటి విద్యార్థుల ఆదుర్దా, భయం కారణాలను తొలగించటం అవసరం.

తల్లిదండ్రులు భరోసా కల్పించగలిగితే భయం లోనుండి బయటపడతారు. భయాన్ని పోగొట్టాలంటే వారితో ప్రేమగా మాట్లాడాలి. వారిలోని తప్పులను ఎంచే ధోరణి వదిలి, సహకారమందించే పద్ధతిని అనుసరించండి. వారి భయాలకు మూలాలను చెప్పేలా ప్రోత్సహించండి.

సహకరించాలి పెద్దలు

ఎంతగా వాదించినా వదలని భయం వైఫల్య భయం. పరీక్ష పాస్‌కాకపోతే, తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు ఆవిరైతే, నలుగురిలో చిన్నతనం అయితే... ఈ ఆలోచనలు ఈ తరం పిల్లలలో పెరిగాయి. అలా పెంచింది తల్లిదండ్రులే.

తాము చదవలేకపోయిన కోర్స్‌లను పిల్లలచేత చదివించాలని, తాము అందుకోలేకపోయిన స్థాయిని పిల్లలు అందుకునేలా చేయాలన్న ఆలోచనలతో పిల్లలమీద ఒత్తిడి పెంచుతున్నారు.

పరీక్షల సమయానికి ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా మారుతోంది. పరీక్షల సమయంలో వారిలో భయాన్ని పెంచే ప్రశ్నలు వేయవద్దు. లోపల వారు భరిస్తున్న ఒత్తిడిని అర్థం చేసుకోండి. పరీక్షలన్నీ అయ్యాక పిల్లలను ఒత్తిడికి దూరంచేసేది, వారికి నచ్చినవి చెయ్యనివ్వండి. మీరే నాలుగైదు రోజులు బయటకు తీసుకువెళ్ళండి. ఆ రిలాక్స్ అయ్యే వాతావరణం కల్పించటం తల్లిదండ్రుల బాధ్యత.

కె.విష్ణువర్ధన్

ప్రశంసల జల్లులు



Courtesy : G2

పరిశ్రమలోకి వచ్చిన కొత్తలో కత్రినాకైఫ్‌కు అన్నీ విమర్శలే ఎదురయ్యాయి. నటన సరిగ్గా రాదన్నారు. అసలు మాట్లాడడమే తెలియదన్నారు. హిందీభాషమీద కమాండ్ లేదన్నారు.

కొద్దికాలంలో విమర్శలన్నీ ప్రశంసలయ్యాయి. బాలీవుడ్‌లో తిరుగులేని తారగా నిలిచింది. వృత్తి పరంగా, వ్యక్తిగతంగా వార్తల్లో తొలివరసకు చేరింది. కాశ్మీరీ నాన్న, కాకషియన్ అమ్మ. హాంగ్‌కాంగ్‌లో పుట్టిన కత్రిన కుటుంబం లండన్‌కు వెళ్ళడానికి ముందు అనేక దేశాల్లో నివసించింది.

ఆమె పుట్టినప్పటినుంచి ఎలా సాగిందంటే...

ఎన్నో దశలు

"నేను పుట్టింది హాంగ్‌కాంగ్‌లో. తర్వాత చైనా వెళ్ళాను. ఆ తర్వాత జపాన్. అక్కడినుంచి బోటులో ఫ్రాన్స్. తర్వాత స్విట్జర్లాండ్. చాలా యూరోపియన్ దేశాలు చుట్టేశాం. కొద్ది కొద్ది నెలలే అనుకోండి.

పోలండ్, క్రాకోవ్ కూడా వెళ్ళా. బెల్జియం, హవాయ్ ఇవన్నీ అయ్యాక లండన్ చేరాం.

పెద్ద కుటుంబం

"మాది పెద్దకుటుంబం. ఏడుగురు అక్కా చెల్లెళ్ళు. ఒక సోదరుడు. నా చిన్నప్పుడు నాన్న అమెరికా వెళ్ళడంతో అమ్మే అన్నీ చూసుకునేది. అమ్మ సామాజికపనులు ఓ దేశం నుంచి మరో దేశానికి వెళ్ళడానికి కారణం అయ్యాయి.


మా అందరికీ ఇల్లే పాఠశాల. హవాయ్‌లో నాకు 14 సంవత్సరాల వయస్సులో అందాల పోటీలో గెలిచి, మోడలింగ్‌లోకి ప్రవేశించాను.

తొలిచిత్రం

లండన్‌లో ఉన్నప్పుడు కైజాద్ గస్తాద్ ఆమెను గుర్తించి 'బూమ్' సినిమాలో అవకాశం ఇచ్చాడు. సినిమా కమర్షియల్ వైఫల్యాన్ని చవిచూడడమే కాదు, ఒట్టి అందాలబొమ్మ అన్నారు. ఇండియన్ ఫ్యాషన్ రంగంలో మోడల్‌గా ముందుకు ఉరికింది - తన అందాలతో సూపర్ మోడల్ అయింది.

ఎన్నో శిక్షణలు

హిందీక్లాసులు, కథక్ శిక్షణలు-ఇదీ అదీ కాదు. బాలీవుడ్‌లో నిలదొక్కుకోవాలంటే ఎన్ని నేర్వాలో అన్నీ అభ్యసించింది. అప్పుడే తెలుగు 'మల్లీశ్వరి'



చేసింది. ఈ సినిమా కోసం 75 లక్షల రూపాయల పారితోషికాన్ని తీసుకుంది.

దక్షిణాది చిత్రపరిశ్రమలో అప్పట్లో అది అత్యధిక పారితోషికం. సల్మాన్‌ఖాన్ మిత్రురాలి హోదా ఎన్నో అవకాశాల తలుపులు తెరిచింది. నెమ్మదిగా, స్థిరంగా కెరీర్ మెట్లు ఎక్కింది. అనేక బాక్సాఫీసు విజయాలు చవిచూసింది. ప్రతి సినిమాకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రతిపాత్రా ఓ మైలురాయిగా నిలిచింది.

ప్రేమలో అదృష్టం పండలేదు

కెరీర్‌పరంగా అదృష్టాన్ని దక్కించుకోగలిగిన కత్రిన ప్రేమజీవితం మాత్రం సజావుగా సాగలేదు. సల్మాన్, కత్రిన దారులు వేరయ్యాయి.

"నా కెరీర్‌లో సల్మాన్‌ఖాన్ పాత్ర ఎంతగానో ఉంది. ఇందులో ఎంతమాత్రం సందేహం లేదు. అతని మాటకు విలువ ఇస్తాను. ఓ వ్యక్తిగా, సల్మాన్ ప్రభావం నా జీవితంపై ఎంతో ఉంది.

చిన్నవయస్సులో అతనితో స్నేహం కలిసింది. వ్యక్తిగా అతనెంతో స్ట్రాంగ్. వెనుతిరిగి నాపై అతని ప్రభావాన్ని పరికించుకుంటే అద్భుతంగా ఉంటుంది" అంటుంది. సల్మాన్‌తో బ్రేకప్ అయ్యాక రణబీర్ కపూర్‌కు దగ్గరయింది.

కారణాల విశ్లేషణ ఏదైనా అతన్ని వదిలేసింది. ఇప్పుడామె సింగిల్. ఎవరితోనూ ప్రస్తుతానికి జతకట్టే ఉద్దేశం కూడా ఉన్నట్లు లేదు. సల్మాన్‌తో మళ్ళీ సన్నిహితంగానే ఉంటోంది అంతే!

"ఎవరితో మళ్ళీ కలసి పనిచేయాలన్నా నేను సిద్ధం. ఏ ఇద్దరు నటీనటులు కలసి పనిచేయాలన్న నిర్ణయం దర్శకుడిది. తన పాత్రలకు ఎవరు ఫిట్టవుతారనుకుంటే వారిని ఎంచుకుంటాడు" అంటూ తన మాజీప్రియులతో కలసి నటించే విషయమై కబుర్లు చెప్పింది.

అంతర్జాతీయ అందాలు

బాలీవుడ్ టాప్ తారల్లో ఇప్పుడామె ఒకర్తె. అనేక బ్రాండ్ల అంబాసిడర్. అంతర్జాతీయ అందగత్తె. ఆమె స్టయిల్, అందం అనేక ప్రముఖ జాబితాల్లో చోటుచేసుకునేలా చేశాయి.

ఎఫ్‌హెచ్‌ఎమ్ ఐదుసార్లు ప్రపంచ శృంగార తార'గా గుర్తించింది. ఈస్టర్న్ ఐ 'సెక్సీయెస్ట్ ఏషియన్ ఉమెన్'గా నాలుగుసార్లు పేర్కొన్నది.

'మోస్ట్ డిజైరబుల్ ఉమెన్'గా టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొన్నది. మోస్ట్ బ్యూటిఫుల్ ఉమెన్‌గా పీపుల్స్ ప్రస్తుతించింది.

లండన్ మేడమ్ తుస్సాడ్స్‌లో మైనపుబొమ్మగా నిలుచున్న ఎనిమిదో బాలీవుడ్ యాక్టర్.

ఉత్తమనటి అవార్డులు పాతవిమర్శలకు మంగళం పాడేశాయి. విమర్శకులు ఏమాలోచించినా, ముగ్గురు ఖాన్‌ల సరసన నటించగలిగిన కొద్దిమంది తారల్లో ఆమె ఉంది.

తన కెరీర్ క్రెడిట్‌లో అనేక బ్లాక్‌బస్టర్లున్నాయి. 'ఐటమ్' నెంబర్ హిట్లు జోడయ్యాయి.

సమతౌల్యం

తను చేసిన సినిమా హిట్టయినా, ఫ్లాప్ అయినా వాటిని ప్రశాంతచిత్తంతో ఎదుర్కోవడాన్ని బాగా అభ్యసించింది కత్రిన.

"ఇక్కడ ఇన్నేళ్ళు ఉన్నతర్వాత భయపడడానికి ఏమీ లేదు. ప్రతిరోజూ ఓ బహుమతి, ఓ వరం.

నా కలల్ని, నా విజన్‌ను పూరించుకోవడానికి నాకుగా నేను డ్రైవ్ చేసుకున్నాను. మధ్యలో ఏవి వచ్చినా అవి బోనస్‌గానే ఉన్నాయి.


మనం నిజాయితీగా వుంటే, మనం కోరినవి దక్కుతాయి. ఏదోకరోజు, భవిష్యత్‌లో నేను సినిమాలు నిర్మిస్తాను.

క్లిష్ట సమయాల్లో సైతం మన లక్ష్యాలపై దృష్టి వుండాలన్నది నేను నేర్చుకున్నాను.

అనుకున్నవి సాధించాక, తదుపరి జీవితాన్ని సీరియస్‌గా తీసుకోకుండా, పాజిటివ్‌గా వ్యవహరించాలి. భావాలను ఆపలేం.

కాని, మానవులుగా మనకు మనం మరీ టార్చర్ పెట్టుకుంటుంటాం" అంటూ ఎంతో అనుభవం ఉన్నట్లు చెప్పుకొచ్చింది కత్రినాకైఫ్.

అయినపూరి సుజాత



సామ్రాట్ సముద్రగుప్త
సీరియల్
సి.శివరామమూర్తి

జరిగిన కథ

8

లావినియా కోరినకోరిక తీర్చేం దుకు ఇంద్రప్రస్థరాజు నాగాయ కుడ్ని సజీవంగా బంధించి తీసుకురండి అని సముద్ర గుప్తుడు ఆజ్ఞ జారీచేస్తాడు.

తండ్రి చంద్రగుప్తుడున్న భద్ర కాళి ఆలయానికి బయల్దేర తాడు సముద్రగుప్తుడు.

మండుతున్న హోమగుం డంలోకూర్చుని మంత్రోచ్చారణ చేస్తుంటాడు కాపాలికుడు.

అమ్మవారి అనుగ్రహం నీ వంశానికి ఉందని కాపాలికుడు చంద్రగుప్తుడికి చెబుతాడు.

ఆ తరువాత కాపాలికుడు భైరవుడ్ని ఆవాహన చేస్తారు. యజ్ఞవాటికను బద్దలు చేసుకుంటూ భైరవుడు దర్శనమిస్తాడు చంద్రగుప్తునికి.

ఆ భయంకరాకారాన్ని చూసి స్పృహ కోల్పోతాడు చంద్రగుప్తుడు. స్పృహ వచ్చాక చూస్తే సముద్ర గుప్తుడు ఆందోళనగా పలకరిం చడం చూస్తాడు. కాపాలికుడు ఓ పక్కన తపస్సమాధిలో ఉంటాడు. యజ్ఞవాటిక మామూలుగానే వుం టుంది. తనది కలా? నిజమా అని ఆశ్చర్యపోతాడు చంద్రగుప్తుడు.

కాపాలికుడు సముద్రగుప్తుడి లోని క్షాత్రాన్ని రెచ్చగొడతాడు.

ఇక జరగబోయేది చదవండి.

"రాకుమారులేమయ్యారు"

"నిష్క్రమించారు. గుర్రాన్ని అధిరోహించి ఒంటరిగా వెళ్ళిపోయారు. తనవెంట ఎవరూ రాకూడదని కట్టడి చేశారు" సామ్రాట్ మరోసారి అయోమయంగా కాపాలికుడి వైపు చూశాడు. కాపాలికుడు దండనాయకుడితో "వెళ్ళు నాయకా!" అన్నాడు. ఆ మాటలకు దండనాయకుడు రాజువైపు చూశాడు అనుమతికోసం.

"రహస్యంగా రాకుమారుడ్ని వెంబడించండి"సామ్రాట్అనుజ్ఞ ఇచ్చాడు. దండనాయకుడు నిష్క్రమించాడు.

సామ్రాట్ కాపాలికుడివైపు తిరిగి "ఏమిటి కాపాలికా! ఎవరీ లావినియా. ఏమిటీ యుద్ధసంకల్పం"

కాపాలికుడు భద్రకాళివైపు తిరిగి "ఇది ఆ జగన్మాత లీలప్రభూ! ఆ తల్లి సంకల్పాలకు మనమందరమూ నిమిత్తులం మాత్రమే" అన్నాడు.

"ఏమవుతుంది కాపాలికా! ఏంజరగబోతూంది?" అడిగాడు సామ్రాట్.

"బహుశా యువరాజా వెనుకంజ వేయవచ్చు" అన్నాడు కాపాలికుడు.

"నీకు భవిష్యత్ దర్శనం ఉన్నది కదా కాపాలికా! తర్వాత ఏం జరుగుతుందో చెప్పలేవా!"

"ఉన్నది కాని, అది జగన్మాత అనుగ్రహంవల్లనే నాకు జ్ఞానం కలుగుతుంది. ఎందుకనో తెలియదు తల్లికొన్నివిషయాల్ని నాదగ్గర దాచి ఉంచుతుంది. కొన్ని విషయాల్ని మాత్రమే చెపుతుంది కాని ఎవరితో చెప్పరాదని కట్టడి చేస్తుంది. కొన్ని విషయాల్ని మాత్రమే ఇతరులకు చెప్పమని ఆదేశిస్తుంది"

"మరి ఈ విషయం నీకు తెలుసా... లేక చెప్పవద్దని కట్టడి చేసిందా!"

కాపాలికుడు ఈసారి భద్రకాళీ విగ్రహంవైపు తదేకంగా చూసి కొన్ని క్షణాలు కళ్ళు మూసుకుని ధ్యానంలో మునిగిపోయి, ఆ తర్వాత కళ్ళు తెరిచి సామ్రాట్‌తో అన్నాడు.

"ఎదురుగుండా నాకేమీదృశ్యంకనపడటంలేదు సామ్రాట్! తల్లి గుప్పెట మూసిఉంచింది. ఇప్పుడు చెప్పదట"

సామ్రాట్ నిట్టూర్చాడు "కాపాలికా! నాకెందుకనో కాని మనసు పరిపరివిధాల పోతోంది. మరి యువరాజా వెనుకంజ వేయవచ్చునని ఇంతకుముందే అన్నావ్! ఎలా అనగలిగావ్" అన్నాడు.

"అలా అని అన్పించింది సామ్రాట్! అది సత్యంకాకపోవచ్చు లేదా అవచ్చు" కాపాలికుడు అన్నివేళలా మహిమాన్వితుడుకాడన్న సత్యం సామ్రాట్‌కుఅర్థం అయింది. కాపాలికుడు "సామ్రాట్ నేను కాళీ దాసును. అతి సామాన్యుడిని. నాలో ఏ అద్భుతాలు, ఏ మహిమలూ లేవు.అంతా ఆ తల్లి అనుగ్రహం. ఆమె నా ద్వారా తన సంకల్పాలు కొన్నింటిని నెరవేర్చుకుంటుంది.

నాలోఅద్భుతం, అలౌకికం, మహిమలు కన్పడితే ఆ క్షణంలో ఆ తల్లి నన్నుఆవహించిందని గుర్తుంచుకో!"

సామ్రాట్ వినయంగా తలవంచి నమస్కరించాడు. ఆ తర్వాత తల ఎత్తి కాపాలికుడితో "మరి ఆ రోజు ఈ ఆలయంలో గంటలెలా మ్రోగాయ్! ఈగుడిలోంచిఎలాఅదృశ్యమయ్యావ్.

ఆ రోజున మార్గమధ్యంలో ఆ శిథిలాలయం వద్ద ఎలా దర్శనమిచ్చావ్! చీమకూడా చొరబడలేని నా అంతఃపురంలో అర్ధరాత్రి ఎలా ప్రత్యక్షమయ్యావ్!మళ్ళీఎలా మాయమయ్యావ్"

కాపాలికుడు "ఆ గంటల్ని నేనే మ్రోగించాను చంద్రగుప్తా! ఇకపోతే నీకిది వరకే చెప్పాను. నాకు అదృశ్యమయ్యే శక్తిలేదు" అని అన్నాడు.

"మరి ఎలా మాయమయ్యావ్" సామ్రాట్ కళ్ళల్లో అంతులేని ఆశ్చర్యం. "చెప్పాను కదా... సామ్రాట్! తరుణం వచ్చినప్పుడు వివరిస్తాను. అంతవరకు వేచి ఉండాలి" సామ్రాట్‌కు అర్థమయింది 'కాపాలికుడు చేత బలవంతంగా ఏదీ చేయించలేమని. ఆ కాళీ మాతనుతప్పఎవర్నీఖాతరుచేయడు'

కొంతసేపయ్యాక- సామ్రాట్ "మరి కర్తవ్యం... యువరాజా గురించిన





కమర్షియల్ కోరిక

తనకు మరిన్ని కమర్షియల్ సినిమాలు చేయాలన్న కోరిక ఉందని సుకుమార అందాల సురభి ఫ్రాంక్‌గా చెప్పింది. "నేను బబ్లీ పాత్రలతో కెరీర్ ఆరంభించాను. తర్వాత మరింత బలంగల పాత్రలు చేశాను.

అవన్నీపాత్రలతో ప్రయోగాలు చెయ్యడానికి నాకు అవకాశం కల్పించాయి. కమర్షియల్ సినిమాల్లో భాగం కావాలన్న కోరిక వుంది.

నటనపట్ల నా అప్రోచ్ కొన్నేళ్ళుగా మారుతూవస్తున్నది.నటన అనేది ఎమోషనల్ విషయమని, ప్రతి పాత్రా విభిన్న అనుభవాన్ని ఇస్తుందని నేను అర్థంచేసుకున్నాను. నా పర్‌ఫార్మెన్స్‌ను ప్రశంసించిన దర్శక నిర్మాతలకు, ప్రేక్షకులకు కృతజ్ఞురాలినైవుంటాను.

ఊరికే అందాన్ని ప్రదర్శిస్తూ చెట్ల చుట్టూ తిరిగే పాత్రలు నాకు వద్దు. నటనలో నా ప్రతిభను చూపగల పాత్రలే కావాలి" అని చెప్పింది సురభి.

కర్తవ్యం" అడిగాడు కాపాలికుడు భద్రకాళీనైపు చూసి- "ఏమో ఆ తల్లికే తెలియాలి. ఏం చేయమందో... ఈ కథను నడిపిస్తోంది ఆ జగజ్జననే.

మనం ఆమెచేతిలో కేవలం ఆట బొమ్మలం మాత్రమే ప్రభూ!"

సామ్రాట్ ఈసారి భద్రకాళి విగ్రహానికి సాష్టాంగ ప్రణామం చేశాడు. 'అమ్మా! నీ మాయ తెలియతరమా!'

లావినియా ఇప్పుడు ఏకాంత సుందరి. ఒంటరిగా కూర్చొని ఘడియలు ఘడియలు కాలాన్ని గడుపుతోంది. వచ్చి ఒకరోజు కూడా పూర్తి కాలేదు. ఈ కొద్దిపాటి కాలంలో ఆమె ఆ ప్రాసాదంలో మకుటంలేని మహారాణిలాగా అయింది.

సముద్రగుప్తుడామెను అలా అపూర్వంగా, అపురూపంగాచూడమని ఆదేశాలిచ్చి ఉన్నాడు. అంతఃపురంలో గుసగుసలు. చెవులు కొరుక్కున్నవారు కూడా లేకపోలేదు. ఇక మిగిలిన సుందరాంగుల అక్కసుచెప్పనేఅక్కరలేదు.

'రాకుమారుడికోసమని ఇన్ని సంవత్సరాలుగా తహతహలాడిపోతున్నాం. ఇన్నివత్సరాల సాహచర్యంలో అతడి క్రీగంట చూపుకయినా నోచుకోని వాళ్ళం. కానీ వచ్చి కొన్ని ఘడియల యిందో లేదో తెలియదుకాని ఈ లావినియా రాకుమారుడ్ని శాసించగల అదృష్టానికి నోచుకుంది'

స్త్రీసహజమైన ఈర్ష్యాసూయలతో ఆ సుందరాంగులందరూ లావినియాను గమనిస్తున్నారు. కొందరు ఎంతగానో ప్రయత్నించి ఆమె ఆరాలను తీయాలని ప్రయత్నించారు-

కానిలావినియానోరువిప్పదు. ఒక్క మాటయినా మాట్లాడదు.



ఆధ్యాత్మికత, అభివృద్ధి అంశాలకు లింగభేదం వుండదు. -శ్రీశ్రీ రవిశంకర్, ఆధ్యాత్మిక గురు

లావినియా తల్పంమీద తల ఆనించి పైన కప్పు వైపు చూస్తూ ఆలోచిస్తోంది.

ఆ మందిరం కప్పులో సుందరమైనతైలవర్ణచిత్రాలు గీయబడి ఉన్నాయి. అవి బృందావనంలో కృష్ణుని రాసక్రీడలు.

అందమైన గోపికల మధ్య కృష్ణుడు వేణువును ఆలపిస్తున్న దృశ్యమిది. ఆ వేణుగానామృతాన్ని ఆస్వాదిస్తూ వర్తులాకారంలో అతడిచుట్టూ గోపికలు. లావినియా కెదురుగా మరో తైలవర్ణచిత్రం గీయబడి ఉంది.

ఆ చిత్రంలో రాకుమారుడు సముద్రగుప్తుడు వీణను ఆలపిస్తున్న దృశ్యమిది. లావినియా విని ఉన్నది 'సముద్రగుప్తుడు అద్భుత వీణావిద్వాంసుడు' అని.

లావినియాకు ఉన్నట్టుండి ఆ దృశ్యం గుర్తుకొచ్చింది. 'తన తండ్రిని నాగాయకుడు చంపివేసిన వైనం.

తల్లి మొగయిరా ఆత్మహత్య చేసుకున్న వైనం' ఒక్కసారి తల్లికళ్ళలోకి మెదలగానే లావినియాకు గిర్రున కన్నీళ్ళు తిరిగాయ్!

'తల్లినాగాయకుడికి బందీకాకుండా తననుతాను కాపాడుకోవడంకోసం చితిమంటను పేర్చుకొని అందులో దూకి ఆత్మత్యాగం చేసుకుంది. కడసారిచూపునయినా నోచుకోలేకపోయింది తన తల్లిదండ్రుల్ని"

లావినియా ఏడుస్తోంది. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు ఎర్రగా అయ్యాయి. అసలే లేతతమలపాకువంటి ఆమె చెక్కిళ్ళు ఆ దుఃఖానికి మరింతగా కందిపోయి ఎర్రబారిన చంద్రుడిలా కన్పడుతోంది. 'తన సౌందర్యం తనకు శాపమయింది. తన సౌందర్యాన్ని వరించిన నాగాయకుడు చివరకు తన తల్లిదండ్రుల మరణానికి కారకుడయ్యాడు.

రాజపుత్రుల నడిగడ్డ మేవాడ్ నగరంలో జన్మించిన రాజపుత్ర స్త్రీ తను. తండ్రి రాజపుత్రుడు, అగ్నిపుత్రుడు.

తల్లి మొగయిరా గ్రీకురక్తాన్ని పుణికి పుచ్చుకున్న స్త్రీ.

ఆ విశ్వవిజేతలు గ్రీకుల రక్తంకూడా తనలో ప్రవహిస్తుంది.

తనలో క్షాత్రం ఉంది. ఆ క్షాత్రానికి నాగాలాయకుడు రగిలించి తనలో ప్రతీకారవాంఛ ప్రజ్వరిల్లేట్టు చేశాడు. ఆ నాగాయకుడ్ని నామరూపాలు లేకుండా చేస్తుంది.

అతడ్ని సర్వనాశనం చేస్తుంది. ఆ రాక్షసుడ్ని తూట్లుతూట్లుగా పొడుస్తుంది' ఇవీ లావినియా ఆలోచనలు.

లావినియాలో ఎంత అణుచుకోవాలనుకున్నా అణుచుకోలేని ఆవేశం. కట్టలుకట్టలుగా ఆగ్రహం తెంచుకొని ఆమెను ముంచివేస్తోంది.

తన కోపానికి తానే బందీ అయిపోయిన నిస్సహాయురాలు.

లావినియా రాకుమారుడితో అంది "యువరాజా! ఆలస్యం చేస్తే నాలో మండుతున్న ఆ ప్రతీకార అగ్ని నన్నే దహించివేయగలదు. ఒక్కొక్కక్షణం ఒక్కొక్కయుగంలా ఉంది"

సముద్రగుప్తుడికి ఆమె స్థితి అర్థమయింది. ఆమెలో మండుతున్న జ్వాలల్ని కనులారా తిలకిస్తున్న దృశ్యం గోచరిస్తోంది అతడి మనోపథంలో. 'నిజమే ఆలస్యం చేయకూడదని' అనుకున్నాడు.

లావినియా నల్లని వలువలుధరించి ఉంది. ఆమెజడలో మిన్నాగులా చుట్టుకున్న మొగలిరేకుల పువ్వు. మెడలో గోధుమ వన్నె త్రాచు చుట్టుకున్నట్లుగా నాగభరణం. నుదుటిన అగ్ని బింబ సాకారజ్యోతిర్మయ సూర్యుడ్ని అతికించినట్టుగా ఎర్రని కుంకుమబొట్టు.

లావినియా ఈసారి తల్పం మీదకు జారింది. నల్లత్రాచులాంటి ఆమె పొడుగైన జడ ఆమె శరీరం మీద నిద్రపోతున్న కృష్ణసర్పంలా ఉంది.

తలలో సేఫాలికా పుష్పాలు అలసిపోయి నిదురిస్తున్నాయ్! అయితే ఆమె ఆలోచనలు మాత్రం అవిశ్రాంతంగా మేల్కొని లావినియాను అనుక్షణమూ తట్టి లేపుతున్నాయ్!

ఇక్కడ లావినియా ఇలా ప్రజ్వరిల్లిపోతూంటే ఆ పక్కనే మరో మందిరంలో రాజనర్తకి సౌగంధిని వేడి నిట్టూర్పులను విడుస్తోంది.

సౌగంధినివీక్షిస్తూ సుకన్య 'పాపం... పాపం' అంటూ జాలి కురిపిస్తోంది. అలా సౌగంధినిలోని పరితాపానికి సుకన్య ఒలకబోసే జాలి అగ్నికి ఆజ్యం తోడయినట్టుగా ఉంది.

సుకన్య, సౌగంధికలు మిత్రురాళ్ళు. సౌగంధిని రాజనర్తకి అయితే సుకన్య

రాకుమారుడికి అందచందాల వన్నెలు దిద్ది అలంకరణ చేసే ప్రత్యేక పరిచారిక. అంతేకాదు సుకన్య అపుడపుడూ సౌగంధినికికూడా అలంకరణచేసేది.

ఇద్దరూ సుందరాంగులే. కానీ ఏం లాభం 'సముద్రగుప్తుడ్ని ఆకర్షించలేని అందం' అందుకని తమ సౌందర్యానికి సాఫల్యం లేదని ఆ ఇద్దరూ కలసినప్పుడల్లా వాపోతుండటం ఒక పరిపాటి అయింది. "ఇపుడేంచేద్దాం సౌగంధినీ!" సుకన్య అడిగింది.

"ఈమధ్య కాలంలో రాకుమారుడు నా ముందు అనురక్తుడవుతున్నాడని ఆశపడ్డాను. కానీ ఇంతలో ఈ పిశాచం దాపురించింది" సౌగంధినిలో తీరని ఉక్రోషం. "అయితే ఈ పిశాచాన్ని పారద్రోలాలి" సుకన్య అంది.

"ఎలా? అది అసంభవం" నిస్సహాయంగా చూసింది సౌగంధిని.

"అసంభవాన్ని సంభవం చేద్దాము సౌగంధినీ!" చెప్పటం మొదలుపెట్టింది సుకన్య. వింటూన్న సౌగంధిని కళ్ళు ఆశ్చర్యంతో వెడల్పవుతున్నాయ్!

కశ్యపబ్రహ్మ, కచగుప్తుడు వైశాలీ నగరానికి చేరుకున్నారు. సామ్రాట్ వారిరువుర్నీ తనను దండించటానికి పంపారన్న వార్త చేరగానే నగరపాలకుడు పారిపోయాడు.

ఇలా జరుగుతుందని కశ్యపబ్రహ్మకు తెలుసు.

అంతేకాదు ఈ విధంగానే జరుగుతుందని చంద్రగుప్తుడు కూడా ఊహించగలడని కశ్యపుడికి తెలుసు.

అయితే కశ్యపుడ్ని ఆశ్చర్యపరుస్తోన్న విషయం...'ఇంతటి అతిచిన్న సమస్యకు తామిద్దర్ని పంపటందేనికి? ఏదో ఒక పెద్ద దండయాత్రకు పంపుతున్నట్లుగా, ఆలోచిస్తే ఆలోచిస్తే కశ్యపుడికి తేటతెల్లమవుతుంది.

'రాజు తామిద్దర్ని కావాలనే పంపాడు. ఈ చీమలాంటి నగరపాలకుడ్ని దండించటమనేది ఒక సాకుమాత్రమే!' కచగుప్తుడి ఆలోచనలు వేరేవిధంగా ఉన్నాయ్. 'చివరిక్షణంలో ఎందుకు సామ్రాట్ రాజ్యవారసుడ్ని ప్రకటించే నిర్ణయాన్ని వాయిదా వేశారు.

నిజంగానే దీనికి కారణం కాపాలికుడేనా... ఎందుకనో 'అవున'ని మనసు సమాధానం చెపుతోంది. అలా ఐతే కాపాలికుడు ఏ ప్రయోజనాన్ని ఆశించి చేశాడు?'

కచగుప్తుడికి తండ్రి చంద్రగుప్త సామ్రాట్ ఆలోచనలు కొన్నింటిని మాత్రమే ఊహించగలడు. తండ్రికి తన సోదరుడు సముద్రగుప్తుడంటే ఇష్టం. 'కానీ ఏం లాభం? ఈ విషయంలో తన తండ్రి నిస్సహాయుడు. సముద్రుడిలో రాజార్హత లేదన్న విషయం లోకైకవిదితం.

అంతేకాదు సమస్త జనావళికీ తనే సముద్రుడికంటే ఎక్కువ అర్హుడన్న ప్రచారం ఉన్న విషయం కూడా తెలుసు. పైగా ఈ ప్రచారాన్నిచేయించడానికి ముఖ్య దోహదకారుడు కశ్యపబ్రహ్మ. కశ్యపుడు తన ఆంతరంగికుడు. అరమరికలులేకుండా ఈ ఇరువురూ ఎన్నోవిషయాలు చర్చించుకునేవారు.

ఇంతకీ ఆ శుభఘడియలు ఎపుడు వస్తాయో! తనెపుడు సింహాసనాన్ని అధిష్ఠిస్తాడో!" కశ్యపుడికి ఎంత ఆలోచించినా రాజు అంతరంగం లోని కొన్ని విషయాలు బోధపడటంలేదు. "ఇంతకీ సామ్రాట్ తామిద్దర్నీ భద్రకాళి ఆలయం నుండి పక్కకుతొలగించినవైనం లోని అంతరార్థం ఏమిటో!

వైశాలీనగరానికి వచ్చి రెండురోజులయింది. కచ, కశ్యపులు. ఈలోగా ఆ ఇరువురూ మరొకనగరపాలకుడ్ని నియమించారు. పారిపోయిన నగరపాలకుడ్ని ఈలోగా బంధించి పట్టుకువచ్చారు. విచారణ పూర్తి అయి నేరాలు ఋజువయ్యాయి. నగరపాలకుడు ప్రజాధనాన్ని దుర్వినియోగపరచాడన్నది నిర్వివాదాంశం.

కచుడు శిక్ష విధించాడు.

ప్రజల అందరి ఎదుటా నేరస్తుడిని సలసలమని కాగే నూనెలో ముంచి మరగబెట్టి, ఆ తర్వాత ఉడికిపోయిన ఆ శరీరాన్ని గ్రద్దలకు ఆహారం వేశాడు. బీభత్సకరమైన ఆ దృశ్యానికి కొందరికి చేష్టలుడిగిపోతే మరికొందరికి స్పృహపోయినట్లయింది.

శిక్ష అమలుజరుగుతున్నపుడు కచుడి మొహంలో ప్రస్ఫుటమైన ఆనందానికి కొత్తగా వచ్చిన నగరపాలకుడికి ఎముకల్లో వణుకు పుట్టింది. అలా అతడికి వణుకు వస్తుందన్న విషయం కచుడికి తెలుసు.

కచుడు మనసులో నవ్వుకుంటున్నాడు "చాలు... కొత్తనగరపాలకుడికి మరి ఒక్క మాట చెప్పనక్కర లేదు. తన కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వర్తించమని చెప్పే చక్కటిపాఠాన్ని నోరువిప్పకుండా బోధించగలిగాడు"

ఇదీ కచుడి దండనీతి. ఇలాంటి దండనీతికి వత్తాసుపలికేవాడు కశ్యపుడు. కశ్యపుడు కచుడిలాగా ఆనందించకపోయినా, 'తన కర్తవ్యాన్ని' సక్రమంగా నిర్వర్తించానని ఒక ఆత్మసంతృప్తి! కచకశ్యపులు అమలుపరిచిన దండనీతి వైనం సామ్రాట్‌కి చేరింది. నేరస్థుడికి ఉరిశిక్ష అమలుపరచి ఉంటే బాగుండేది! కానీ ఈ బీభత్సశిక్ష.

పైగా ఆ శిక్షను ప్రజలందరి ముందూ అమలుపరిచిన విధానం సామ్రాట్‌ను కలచివేసింది.

ఈలోగా కచ, కశ్యపులకు కూడా తమ ఆంతరంగిక వార్తావాహరులు వార్తను మోసుకువచ్చారు.

మొదటివార్త భద్రకాళి ఆలయంలో సామ్రాట్, కాపాలికులు ఇరువురే తలుపులు బంధించుకొని కూర్చున్నారు. లోపల జరిగిన వైనం ఏమిటో ఆ ఇరువురికి, అక్కడున్న భద్రకాళికి తప్ప మరెవ్వరికీ తెలియదు.

రెండవ వార్త ఆ ఇరువురూ ఆలయంలో కూర్చున్నప్పుడు సముద్రగుప్తుడు హఠాత్తుగా ప్రవేశం చేశాడు. ఈసారి కూడా ఆ ముగ్గురూ లోపల రహస్యంగా, ఏకాంతంగా ఉండిపోయారు.

కొద్దిసేపయ్యాక సముద్రగుప్తుడు ఆవేశంతో భళ్ళుమని గర్భగుడి తలుపులు తెరచుకుని ఎవ్వర్నీతోడు తీసుకోకుండా అశ్వాన్ని అధిరోహించి



అనవసర విషయాలు

నచ్చనిప్రశ్నలు అడిగితే గోవా కోమలాంగి ఇలియానా కళ్ళెర్రబడిపోతాయి. ఘాటుగా సమాధానం ఇవ్వడంలో ఎంతమాత్రంవెరపు చూడదు. ఈ మధ్య ఇల్లి ఓ ఫోటోషేర్ చేసి ఇది నా హబ్బీ తీసిన ఫోటో అంటూ కామెంట్ పెట్టింది.

చూసినవారు ఇలియానా పెళ్ళయిపోయిందన్నారు. అదే ప్రశ్న వేస్తే ఆమె కోపం కొండెక్కేసింది. "సోషల్ మీడియా మహిమ. నేను స్పందిస్తే మళ్ళీ అనేకబుర్లు కొనసాగుతాయి. అయినా, నా వ్యక్తిగత విషయాలు బయటివారికి ఎందుకట. జరిగిన విషయాల వివరణలు అనవసరం.

ఎవరెన్నిఅడిగినా, నా వ్యక్తిగత విషయాలను నేను చెప్పాలనుకున్నవే చెప్తాను"అంటూ రుసరుసలాడింది.



పర్యావరణ పరిరక్షణ ఒప్పందంలో కొనసాగివుంటే అమెరికా భారీగా నష్టపోయేది... భారత్, చైనాలు లబ్ధిపొందేవి. -డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు



రెండు మనసుల ఊసులు, రెండు జతల కళ్ళ బాసలు, రెండు గుండెలచప్పుళ్ళు కలిస్తేనే ప్రేమ. ప్రేమతోనే సమస్త జీవరాసులు మనగలుగుతాయి. ప్రేమతోనే తిరిగి ప్రాణంపోస్తాయి. కనుక ప్రేమ లేకుంటే సృష్టే లేదు. సృష్టిని చైతన్యవంతంచేసే ఆ రెండక్షరాల మహామంత్రాన్ని రచనావస్తువుగా తీసుకుని 16 వారాల ప్రేమ సీరియల్స్ పోటీని పెట్టాం. ఆ మంత్రార్థం తెలిసినవారంతా ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేశారు.

ప్రేమ

16 వారాల ప్రేమ సీరియల్స్ ఫలితాలు

మొత్తం బహుమతుల విలువ

₹ 5,00,000

ప్రకటించిన ప్రకారం ఎన్నికైన ప్రతి సీరియల్‌కు **లక్ష రూపాయలు** నగదు బహుమతిని అందజేశాం.

లక్ష రూపాయల చొప్పున బహుమతిని అందుకున్న 16 వారాల ప్రేమ సీరియల్స్ వివరాలు :

పరదేశీ ప్రేమకథ...	గొర్లి శ్రీనివాసరావు
1923–ఒక ప్రేమకథ	పుట్టగంటి గోపీకృష్ణ
ఒక పెళ్ళి...రెండు అబద్ధాలు!	ఆకునూరి మురళీకృష్ణ
నానితో నిత్య	సాయిరాం ఆకుండి
ఒక జాబిలి–ఒక తారక	కె.కె.భాగ్యశ్రీ

విజేతలకు అభినందనలు. ఈ పోటీలో పాల్గొన్న రచయిత(త్రు)లందరికీ కృతజ్ఞతలు. -ఎడిటర్

హఠాత్తుగా వెళ్ళిపోయాడు.

మూడవ వార్త సముద్రగుప్తుడి ప్రాసాదంలో ఒక అద్భుత అద్వితీయ సుందరి చేరిందట.

ఆమె ఎవ్వరితో మాట్లాడటంలేదుట. ఏదో ఆపదవచ్చి యువరాజును ఆశ్రయించిందట. ఆమెపేరు లావినియా.

కచ, కశ్యపులు వార్తలు విని ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. వీరిరువురికీ కూడా ఈ మధ్యకాలంలో జరుగుతున్న సంఘటనలు అచ్చెరువును కలిగిస్తున్నాయ్!

ఈ ఆశ్చర్య సంఘటనలకు నాంది భద్రకాళీ ఆలయం!

దండించవలసిన కాపాలికుణ్ణి సామ్రాట్ ఉపేక్షించటమేమిటి?

కాపాలికుడు మహిమాన్వితుడని విని ఉన్నారు. బహుశా అతడిలోని అద్భుత మహిమలకు రాజు దాసోహమయ్యాడా? పైగా సముద్రగుప్తుడి హఠాత్‌రాకలోని ఆంతర్యం ఏమిటి?

సముద్రుడికి పూజాపునస్కారాలు, ఆలయాలు, దేవుళ్ళు, యజ్ఞయాగాలంటే మొదటినుంచీ నిరాసక్తత ఉన్నవాడు. మరి ఎందుకు హఠాత్తుగా వచ్చాడు. అదీ సామ్రాట్ కోరకుండా! ఆ వచ్చినవాడు హఠాత్తుగా ఎందుకు నిష్క్రమించాడు? ఆలయంలో ఆ ఇరువురి మధ్యా, ఆ తర్వాత ఆ ముప్పురిమధ్య ఏం జరిగింది??

ఈ సుందరి ఎవరు? సుందర కాంతలు రాకుమారుడ్ని వెతుక్కుంటూ రావటం ఆశ్చర్యంలేదు కానీ, ఆపదలో ఉన్నదట? ఆశ్రయించిందట? ఏమిటో ఆ ఆపద??

ఇంతవరకు ఆ ఇరువురి ఆలోచనలు ఏకోన్ముఖంగా నడిచాయ్! కానీ ఆపైన ఇంకొంచెం లోతుగా కశ్యపబ్రహ్మ ఆలోచిస్తున్నాడు. 'ఇంతకీ ఆ సుందరి ఆపదకు, రాకుమారుడు సముద్రగుప్తుడి భద్రకాళీఆలయంలో హఠాత్ ఆగమనానికి ఏదైనా అవినాభావ సంబంధమున్నదా?'

ఉన్నదేమోనని కశ్యపుడిలో ఏదో అనుమానబీజం. ఇలా ఆలోచించటం, ఆ అనుమానాలు నిజం కావటం కశ్యపబ్రహ్మకు జరిగే ఒక ఆనవాయితీ.

ఆ తర్వాత ఇరువురూ చర్చించుకున్నారు. అయితే మళ్ళీ కశ్యపుడు తన ఆలోచనలన్నింటినీ బహిర్గతం చేయలేదు. కచుడు : మహామంత్రులు వివరణ ఇవ్వాలి.

కశ్యపుడు : ఏదో అంతుచిక్కనివిషయాలు ఈమధ్య జరుగుతున్నాయ్.

కచుడు : వీటన్నింటికీ ఏదయినా ఒకదానికొకటి ముడి ఉన్నదా?

కశ్యపుడు : మరికొంతకాలం పట్టవచ్చు. సత్యమేదో బహిర్గతం కాకతప్పదు.



ముందస్తు ఎన్నికలు సరైన రాజకీయ ఎత్తుగడ కాదు. -రామ్‌విలాస్ పాశ్వాన్, కేంద్రమంత్రి

కచుడు : ప్రభువులు తమ అంతరంగంలోని కొన్ని విషయాల్ని సాక్షాత్తూ ఆ మహారాణికి కూడా చెప్పరు.

కశ్యపుడు : అయినా...

కచుడు : మహామంత్రులు కశ్యపుల మేధస్సుకు పరీక్ష.

కశ్యపుడుకచుడిసవాల్‌ను స్వీకరించాడు. 'మూడురోజులులోగా ఆ చిక్కుముళ్ళను విప్పుతాను యువరాజా!''

కచుడికి కశ్యపుడి మాటలమీద విశ్వాసం కల్గింది. అంతపని చేయగల ఘటికుడు కశ్యపబ్రహ్మ!

ఈలోగా వార్త వచ్చింది రాజధాని పాటలీపుత్రం నుంచి, సామ్రాట్ ఆ ఇరువుర్నీ వెంటనే ఉన్నఫళాన రాజధానికి చేరమని.

నిజానికి వారిరువురికీ కావాల్సినది అదే.హుటాహుటిన రాజధానికి తిరుగు ప్రయాణం పట్టారు.

మార్గమధ్యంలో వారికి మరో వార్త వచ్చింది. ఆలయం నుంచి హఠాత్తుగా నిష్క్రమించిన యువరాజా ఇంతవరకూ రాజధాని నగరానికి చేరలేదుట.ఆచూకీ కూడా తెలియలేదుట.

ఇంకా ఉంది



ⓢ డైటింగ్ : "ఏమండీ! యాపిల్ నాలుగు ముక్కలు కోసిపెట్టరా?" అంది భార్య భర్తతో. "ఏం! ఆరుముక్కలు కోస్తే ఏమి అవుతుంది?" అన్నాడు భర్త.
"వద్దు వద్దు. ఆరుముక్కలు తినకూడదు. నాలుగే తినాలి. డైటింగ్‌లో ఉన్నాను" అన్నది భార్య.

ⓢ పెళ్ళికొడుకు తండ్రి : నా కొడుకు ఇండియాలో లేడు.
పెళ్ళికూతురు తండ్రి : అలాగే... ఏ బ్యాంకు ఇచ్చింది అప్పు?

ⓢ టీచర్ :పిల్లలూ! మన స్కూలుని శుభ్రంగా ఉంచాలంటే ఏం చేయాలి?
విద్యార్థులు : మనమందరం ఇంటి దగ్గరే ఉండాలండీ.

ⓢ టీచర్: "మీ ఇంట్లో దోమల్ని ఏమని పిలుస్తారు?"అని అడిగింది స్కూలులో కొత్తగా చేరిన బెంగాలీ పిల్లవాడిని.
బెంగాలీ బాబు : మా ఇంట్లో దోమల్ని రమ్మని పిలవమండీ, అవే వస్తాయి.

ⓢ టీచర్ "రాము మామిడికాయలు కోయటానికి చెట్టు ఎక్కుతున్నాడు" అనే వాక్యాన్ని మామిడికాయలతో మొదలు పెట్టి చెప్పండి.
హరి : "మామిడికాయలూ! మిమ్మల్ని కోయటానికి రాము చెట్టెక్కుతున్నాడు"

ⓢ ఓ పిల్లాడు తల్లినడిగాడు "హ్యాపీ న్యూఇయర్‌కు, ఉగాదికి తేడా ఏంటమ్మా!"
తల్లి :"పెళ్ళాం చేతిపచ్చడి తింటే తెలుగు సంవత్సరాది. పెళ్ళాం చేతిలో పచ్చడయ్యేలా తాగితే అది ఇంగ్లీషు న్యూఇయర్.

ⓢ చిట్టి : "నాన్నా! నేను మంచిదాన్నా? తమ్ముడు మంచివాడా?
తండ్రి : "నన్ను రోజూ ఎవరు డబ్బులు అడగరో వాళ్ళు మంచివాళ్ళు"
చిట్టి : అయితే, ఈ రోజునుండి అమ్మకు ఎక్కువ డబ్బులు ఇవ్వు నాన్నా!

ⓢ "మంచి భార్యలు ఎల్లప్పుడూ, తన భర్తల్ని క్షమిస్తారు. తాము తప్పుచేసినప్పుడు"

ⓢ "దూరంగా పరిగెత్తితే సమస్యలు తీరవు. ఒక్క శరీర బరువు తప్ప"

WhatsApp

ప్రపంచ' దంపతులు : ఈ లోకంలో కోట్లాది కోట్ల దంపతులున్నా వాళ్ళంతా అయిదు విధాలుగానే ఉంటారు.

☼ మొదటిది : లక్ష్మీ నారాయణులు.
విష్ణుమూర్తికి లక్ష్మీదేవి వక్షస్థలంమీద ఉంటుంది. వక్షస్థలంలోని హృదయం ఆలోచనలకు కూడలి. అక్కడే లక్ష్మీ ఉంటుంది.
అంటే ఏ భార్యాభర్తల హృదయం ఒక్కటై ఆలోచన కూడా ఆ ఇద్దరిదీ ఒక్కటై ఉంటుందో ఆ జంట లక్ష్మీ నారాయణుల జంట.

☼ రెండవది : గౌరీశంకరులు. అర్ధనారీశ్వర రూపం, తలనుంచి కాలిబొటనవ్రేలివరకు నిట్టనిలువునా చెరిసగంగా ఉంటారు. రెండు కలిసిన ఒకే రూపంతో ఉండటం వీరి ప్రత్యేకత.ఆలోచనలకు తల,కార్యనిర్వహణానికి కాలు సంకేతం. కాబట్టి భార్యను గొప్పగా చూసుకునే భర్త, బోలాబోలీగా ఉన్న భర్త,ఆపదలో వుంటే రక్షించే భార్య- ఇలా వున్నవారు గౌరీశంకరుల జంట.



☼ మూడవది : బ్రహ్మ సరస్వతుల జంట.
బ్రహ్మ నాలుకమీద సరస్వతి ఉంటుందంటారు. నాలుక అనేది మాటలకు సంకేతం. దాని అర్థం ఇద్దరిమాటా ఒకటే అవుతుందని. ఇలా ఏ మాట మాట్లాడినా ఆ భార్య మాటే మాట్లాడే భర్త, ఆ భర్త మాటే మాట్లాడే భార్య... ఏ జంట ఇలా ఉంటారో వారు బ్రహ్మసరస్వతుల జంట.

☼ నాల్గవది : ఛాయాసూర్యులు.
సూర్యుడు చండప్రచండంగా వెలుగుతుంటాడు. అతడి భార్య ఛాయాదేవి అతని తీక్షణతకు తట్టుకుంటూ సాగుతుంటుంది.
తన భర్త లోకోపకారంకోసం పాటుపడేవాడు, విపరీతమైన తీక్షణగలవాడు. అయినా తాను నీడలా పరిస్థితికి అనుగుణంగా సర్దుకుపోతూ ఉంటుంది ఛాయాదేవి.
ఏ ఇంట భర్త కఠినంగా, కోపంగా, పట్టుదలతో ఉంటాడో,ఏఇంట అతని భార్యమాత్రం నెమ్మదిగాను,శాంతంగాను,అణకువగాను ఉండి,సంసారాన్ని తీర్చిదిద్దుకునే తత్వంతో ఉంటుందో అలాంటి జంట ఛాయాసూర్యుల జంట.


☼ ఐదవది : రోహిణీచంద్రులు.
రోహిణీకార్తెలో రోళ్ళుకూడా పగులుతాయనే సామెత ఉంది. చంద్రుడు పరమ ఆహ్లాదాన్ని,ఆకర్షణను కలుగజేసేవాడు,మెత్తనివాడు కూడానూ. ఏ జంట భర్త మెత్తగా ఉండి, లోకానికంతటికీ ఆకర్షణీయుడైవుంటాడో, భార్యమాత్రం కఠినాతి కఠినంగాను, కోపంతోను, పట్టుదలతోను ఉంటుందో ఆ జంట రోహిణీ చంద్రులు.

ⓢ విజయవాడ సిటీ బస్సులు :
ఇంటిదగ్గర బయలుదేరటం లేటు అయినప్పుడు బస్సు లేటుగా వస్తుంది.
ముందుగా బస్‌స్టాండ్‌కు వెళితే లేటుగా వస్తుంది.
లేటుగా వెళితే ముందే వెళ్ళిపోతుంది.
ఒకేచోటుకు వెళ్ళే బస్సులన్నీ ఒకేసారి వస్తాయి.
మీరు వెళ్ళేరూట్‌లో వచ్చే మొదటి బస్సుఎప్పుడూ మీకు ఎదుటివైపు నుండే వస్తుంది.

ⓢ టెలీకాలర్ ఫోన్‌లో "మేడమ్! మీకు క్రెడిట్ కార్డు కావాలా?" అమ్మాయి : "అక్కరలేదు, నాకు బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడు"

కదిలే బొమ్మల కబుర్లు





మరింత 'శ్రద్ధ'

వరసబెట్టి బ్రహ్మాండమైన అవకాశాలను అయితే శ్రద్ధాకపూర్ పట్టేసింది కాని, 'రాక్ ఆన్ 2', 'ఒకే జాను', 'హాఫ్‌గాళ్ ఫ్రెండ్', 'హసీనాపార్కర్' వంటి సినిమాలు కోరిన విజయాన్ని ఇవ్వలేదు.

సైనా నెహ్వాల్ బయోపిక్‌లో జాప్యం అవుతున్నది. శిక్షణలో గాయపడింది. ఫిల్మ్ మేకర్లు చెప్పింది చెప్పినట్లు సెట్స్‌లో కొనసాగించిన శ్రద్ధఇప్పుడు ప్రతి చిన్న విషయం కూడా మరింత జాగ్రత్త వహిస్తున్నదట.

అన్నీ బావుంటే చిన్న చిన్న లోపాలు ఉన్నా పెద్దగా పట్టించుకోరు.

పరిస్థితి బాగోలేనప్పుడే భూతద్దంలో పరీక్షించుకోవాల్సివస్తుంది.

ఇప్పుడామె అదేపనిలో వుందంటున్నారు ఆమె సన్నిహితులు. ◆

పాన్-ఇండియన్ తారను

తన కెరీర్ కొనసాగే తీరు నాకెంతో ఆనందాన్ని ఇస్తున్నదని అదితీరావ్ హైదరీ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నది.

"మణిరత్నం, సంజయ్‌లీలా భన్సాలీ వంటివారితో నటించగల అవకాశం ఎందరికి వస్తుంది.

ఇప్పుడు మోహన్ కృష్ణ ఇంద్రగంటి సినిమాలో తెలుగులో నటించే అవకాశం వచ్చింది.

ఆయన సినిమాల్లో మహిళల పాత్రల చిత్రీకరణ ఎంతో బావుంటుంది. తెలుగులో ఈ సినిమాతో ఆరంభించడంగొప్పవిషయంగా భావిస్తున్నాను. నా వరకు నేను పాన్- ఇండియన్ నటిగా పరిగణించుకుంటున్నాను.

మంచి పాత్రల అవకాశంవస్తే ఎక్కడైనా నటించడానికి సిద్ధంగా వున్నాను" అంటోంది. ◆





లక్కీ ఛాన్స్

తొలి చిత్రం 'టాక్సీవాలా' విడుదలకు ముందుగానే మహారాష్ట్ర మగువ ప్రియాంక జవాల్కర్‌కు గుర్తింపు లభించిందట. కన్నడలో సూపర్‌స్టార్ పునీత్ రాజ్‌కుమార్ సరసన నటించగల ఛాన్స్‌కొట్టేసింది.

తన తొలిచిత్రం విడుదలకోసం సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న ఈ పిల్ల ఇటువంటి అవకాశం రావడంతో ఎగ్జయిట్ అయిపోతున్నది.

చిత్ర నిర్మాతలు తాజా ముఖంకోసం అన్వేషిస్తుండగా ప్రియాంక జవాల్కర్ ప్రొఫైల్ వారికి నచ్చింది. ఆమె పిక్చర్లు ఆకర్షించాయి. అలా తాను మంచి ఛాన్స్ పొందగలిగానని పొంగిపోతున్నది. ◆

భాష రాదని

మలయాళం, తమిళం సినిమాలు చేసిన మలయాళీ బొమ్మ అంజాకురియన్ తాజాగా తెలుగునాట అడుగుపెట్టింది. ఇంకా పేరు ఖరారు కాని తన సినిమా అనుభవాలను అంజా పంచుకున్నది.

"ఇంతకుముందే తెలుగులో అవకాశాలు వచ్చాయి. అయితే భాష భయంతో వాటిని అందిపుచ్చుకోలేకపోయాను. ఈ స్క్రిప్టు విన్నాక, తెలుగు పరిశ్రమలో ఇది నాకు శుభారంభం అనిపించింది. నేను స్కూలు టీచరుగా నటిస్తున్నాను.

నా సహనటుడు సుమంత్ చాలా సపోర్టివ్. భాష నాకు పూర్తిగా కొత్త. తనెంతో సాయపడుతున్నాడు. లైన్లకు అర్థాలు చెప్తున్నాడు. తనతో కలిసి పని చేయడం మంచి అనుభవం" అని చెప్పింది. ◆

దర్శకుడు చెప్పినమేరకే

ఓసారి కథ ఎంచుకుని, సినిమా అంగీకరించాక దర్శకుడు చెప్పినట్లు తు.చ. తప్పక నటిస్తానే కాని, ఇతరత్రా ఛాన్సులేవీ తీసుకోనంటున్నది తమన్నా. "ఎవరి ఆలోచనలు వారికి వున్నప్పటికీ సినీబృందం అంతా ఐక్యంగా ఒకేమాటపై పనిచేయాలి. దర్శకుడు వీరందరినీ నడిపించాలి.

సృజనాత్మక స్వేచ్ఛ వుంది కదాని ప్రతి ఒక్కరూ దర్శకుడి పనిలో దూరితే కష్టం. చాలామంది ఇటువంటి పనిచేస్తుంటారు. నేనయితే అస్సలు అలా చెయ్యను. దర్శకుడిని, కథను మెచ్చాక పూర్తిగా అతని నిర్ణయంమేరకే పని చేస్తా" అంటోంది.

ఈమధ్య దర్శకుడితో తమన్నాకు క్రియేటివిటీకి సంబంధించిన గొడవలుపడిందన్న వార్తలురావడంతోనేమో ఈ వివరణలు ఇచ్చింది. ◆





నటిగా ఎదుగుదల

నెమ్మది నెమ్మదిగా శృంగారతార ఇమేజ్‌ను తొలగించుకుంటూ, ప్రతిభను నిరూపించుకుంటున్నది సన్నీలియోన్.

తాను నటిస్తున్న 'వీరమాదేవి' చిత్రం తనకు బాగా ఉపయోగపడుతుందని ఆశపడుతున్నది. "దక్షిణాది సినిమాల్లో నటించడం వల్ల ఓ నటిగానే కాక వ్యక్తిగానూ ఎదుగుతానని భావిస్తున్నాను. కథ బావుంటే ప్రాంతీయచిత్రాలు తప్పకుండా చేస్తా.

కొత్తప్రాంతంలో, కొత్త వాతావరణంలో పని చేయడం ఎప్పుడూ బావుంటుంది. 'వీరమాదేవి'తో యుద్ధవీరురాలిగా నటిస్తున్నా. ఇటువంటి పాత్ర చేయాలన్నది నా కల. యుద్ధవిద్యల్లో శిక్షణ తీసుకుంటున్నా" అని చెప్పింది. ◆



సమస్య ఏమిటో

ప్రేక్షకులందరినీ ఫిదాచేసిన సాయిపల్లవి తీరుపై అడపాతడపా ఏవో ఒక వ్యాఖ్యానాలు వినపడుతుంటాయి. ఆమధ్య నాగశౌర్య కాస్తంతఘాటుగానే ఆమె తీరును విమర్శించినట్లువార్తలున్నాయి. ఈ విషయమై సాయిపల్లవి స్పందన ఎలా వుందంటే "నేను ఇతరుల మనోభావాలను గౌరవిస్తాను. నావల్లఎవరైనా ఇబ్బందిపడితే బాధగావుంటుంది. నాగురించి నాగశౌర్య మాట్లాడిన మాటలువిని బాధనిపించింది.

నాతో అతనికిగల సమస్య ఏంటో అర్థంకాలేదు. ఈ విషయంగురించి నాతో అతనెప్పుడూ మాట్లాడలేదు కూడా. ఏదైనా విషయాన్ని అతను ఓపెన్‌గా వ్యాఖ్యానించడం మంచిదే" అంటున్నదట. ◆



ముహూర్తం కుదిరింది

మొత్తానికి ముప్పై ఐదేళ్ళ వయస్సులో శ్రియ పెళ్ళికి సిద్ధమైంది. పెళ్ళి వార్తలు ఈ మధ్య వినపడుతున్నా కాదు, కాదంటూ ఖండిస్తూ వస్తున్నది శ్రియ. తాజాగా పెళ్ళిముహూర్తం తేదీ కూడా ఖరారయిందన్న కబుర్లు అందుతున్నాయి.

హీరోయిన్ పాత్రలతో పాటు, క్యారెక్టర్ నటిగా, ఐటమ్‌లతోనూ మురిపిస్తున్న శ్రియ వయస్సు ముప్పై ఐదుకు చేరినా నాజూకు అందాలు విందు చేస్తూనే వుంటాయి. ఆ నవ్వులో చిలిపిదనం చెక్కు చెదరలేదు. ఆ నడుము పిడికెడంత దాటలేదు. ఇదే నెలలో 17, 18, 19 తేదీలలో ఉదయపూర్‌లో మూడు రోజుల పెళ్ళి వేడుక జరుగుతుందట! ◆



నాన్నకు శుభాకాంక్షలు

నాన్న కమల్‌హాసన్ పార్టీపెట్టి రాజకీయాల్లోకి రావడాన్ని కుమార్తెలు శృతి, అక్షరహాసన్‌లు ఇద్దరూ ప్రశంసించారు. "నిజాయితీగల వ్యక్తిగా నాన్న ప్రజా హృదయాలను గెలుచుకుంటారు.

రాజకీయాలను మార్చాలన్న ఉద్దేశంతో ముందడుగు వేసిన నాన్నకు శుభాకాంక్షలు.

మహాత్మాగాంధీ చెప్పిన మాటలు గుర్తుచేయడం ద్వారా రాజకీయాల్లో మీ ముద్ర ఎలా వుంటుందో తెలిపారు. మంచి చేయడంలో ముందుండే మీరు రాష్ట్రం అంతటినీ మీ ఇంటిలా భావిస్తారన్న నమ్మకం ఉంది" అంటూ పేర్కొన్నారు. ◆



'దృష్టి' సాయం

సామాజిక కారణం కోసం కృషిచేయడంలో చాలామంది సెలబ్రిటీలు ముందుంటున్నారు. అమలాపాల్ కూడా అదేపనిలో పడింది. దృష్టి కోల్పోయినవారికోసం సాయపడదాం అంటున్నది.

కళ్ళను దానం చేసేందుకు 'అమలహోమ్' అన్న ఫౌండేషన్‌ను కూడా ఆరంభించింది.

నేత్రదానం చేయాలనుకునేవారు ఈ ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చునంటున్నది.

"నేను ఓ సంస్థకు చెందిన ఐ క్యాంపెయిన్‌లో మాట్లాడేందుకు సిద్ధం అవుతున్నప్పుడు కొన్ని విషయాలు తెలుసుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా అనేక లక్షలమంది చూపులేక బాధపడుతున్నారు.

వారిలో ఎక్కువమంది మనదేశంలోనే ఉన్నారని తెలిసి షాకయ్యా. వారికి సాయపడాలన్నదే నా ప్రయత్నం అంటున్నది.

చివరి రోజుల్లో...



బిల్లీగ్రాహమ్ (1918-2018)

క్రీస్తుని మించిన దైవం లేడు, బైబిల్‌ని మించిన పుస్తకం లేదన్నది బిల్లీగ్రాహమ్ నమ్మకం. ఆయన క్రీస్తు బోధనలు చేసే తీరు ప్రపంచాన్ని మెప్పించింది. అమెరికన్ అధ్యక్షులు ఆయన్ని తమ అధికార నివాసానికి పిలిపించేవారు.

ఒకరు ఎంచుకున్న రంగంలో విసుగు విరామం లేకుండా ఏడు దశాబ్దాలు పనిచేయటం అంత సులభం కాదు ఎవరికైనా. ఏదో ఒక వయసులో ఎప్పుడో ఒకసారి విసుగుపుడుతుంది.

తాను ఎంచుకున్న మార్గం, వృత్తి సరైనదా కాదా అనే సందేహం కలుగుతుంది. కాని అటువంటి విసుగు, విరామం రెండూ లేకుండా పనిచేసిన దైవజనుడు బిల్లీగ్రాహమ్. క్రీస్తు సందేశాన్ని క్రీస్తు ప్రథమ శిష్యులలో ముఖ్యుడైన సెయింట్ పాల్‌కన్నా ఎక్కువ మందికి అందించటంలో కృతకృత్యులయ్యాడని బిల్లీగ్రాహమ్‌ని పొగుడుతుంటారు.

రోమన్ కాథలిక్‌ల మతగురువైన పోప్ జాన్‌పాల్ (రెండవ) ఒక్కరే క్రైస్తవ సందేశం పంచటంలో బిల్లీగ్రాహమ్‌కన్నా ముందుంటారేమో. ఆయన గొంతు విప్పి బోధన చేయుటం మొదలుపెడితే లక్షలాది మంది చెవులు రిక్కించి వినేవారు.

ఒకసారి ఆయన మాటలు వినేందుకు ఒకచోట రెండున్నర లక్షలమంది చేరటం క్రైస్తవ సందేశ సభల్లో ఒక రికార్డుగా చెపుతారు.

ఆయన చేసిన గుడారాల ప్రచారానికి క్రూసేడ్స్‌గా విశేష ప్రచారం లభించింది. క్రైస్తవ మతప్రచారానికి బిల్లీగ్రాహమ్ 16వ ఏట పూనుకున్నాడు.

అప్పటివరకు ఆయన కూడా సాదాసీదా అమెరికన్ యువకుడిలాగానే ప్రవర్తించేవాడు. వారిది ఆవులు పెంచే వృత్తి. ఆ వయసులో అతనికి ఇష్టమైన క్యారెక్టర్ టార్జాన్.

'కార్టూన్ క్యారెక్టర్ టార్జాన్‌లాగా చెట్లమీదనుండి దూకుతూ, ఊడలుపట్టుకు ఊగుతూ టార్జాన్ అరిచినట్టుగా గట్టిగా అరుస్తుండేవాడు. అదిగో అలా చిన్నతనంలో అరచిన అరుపులే మావాడికి ఆ తర్వాతి రోజుల్లో మతప్రచారంలో గొంతు ఎత్తి మాట్లాడేందుకు పనికివచ్చింది' అని జోక్ చేస్తుండేవాడు తండ్రి.

జులాయిగా తిరుగుతున్న బిల్లీని ఒకరోజు బలవంతంగా ఒక మతప్రచారకుడి ప్రసంగం వినటానికి పంపించటంతో అతని జీవితం మారిపోయింది. డిగ్రీ చదువుతుండగా ఒక ప్రదేశంలో బిల్లీకి జ్ఞానోదయమైంది. ప్రభువు దర్శనమిచ్చాడట.

ఇక ఆంత్రపాలజీలో డిగ్రీ తీసుకున్నతరువాత మిగిలిన పిల్లల్లా ఉద్యోగ అన్వేషణ చెయ్యక బైబిల్ పుచ్చుకుని బయలుదేరాడు.ఆయనకు ప్రభువు తెలిసిన ఆ ప్రదేశాన్ని బిల్లీగ్రాహమ్ పార్క్‌గా పిలవటం, దానికి ఒక రూపం ఇవ్వటం జరిగింది.

క్రీస్తుని మించిన దైవం లేడు, బైబిల్‌ని మించిన పుస్తకం లేదన్నది బిల్లీగ్రాహమ్ నమ్మకం.

ఆయన క్రీస్తు బోధనలు చేసే తీరు ప్రపంచాన్ని మెప్పించింది. అమెరికన్ అధ్యక్షులు ఆయన్ని తమ అధికార నివాసానికి పిలిపించేవారు.

పాలనాపరంగా ఒత్తిడిలో ఉన్నా, నిర్ణయ సమయంలో సంశయాత్మకంగా ఉన్నా బిల్లీగ్రాహమ్‌ని పిలిపించుకుని ఆయన బోధనలు విని మానసికప్రశాంతత పొందామని అమెరికన్ అధ్యక్షులు అనేకమంది చెప్పారు. 1960ల్లో కెనడీ మొదలుకుని జార్జిబుష్‌వరకు అందరికీ ఆయన ఆధ్యాత్మిక గురువయ్యాడు.

ప్రపంచంలో బిల్లీగ్రాహమ్ తిరిగినన్ని దేశాలు మతప్రచారంకోసం మరెవ్వరూ తిరగలేదు.

తన ఆరు దశాబ్దాల చురుకైన మత జీవితంలో 185 దేశాలలో లక్షలాది ప్రసంగాలు చేశాడు. మత ప్రచారం కోసం పత్రికలు నడిపాడు.

రేడియో, టి.వి., శాటిలైట్, ఇంటర్నెట్ సౌకర్యాలను వినియోగించుకున్నాడు. ఒకప్పుడు ఆయన డెమొక్రటిక్ పార్టీ సభ్యుడు. ఆ తరువాత రిపబ్లికన్ అధ్యక్షులకు మద్దతునిచ్చాడు.

1977లో ఆంధ్ర తీరాన్ని ఉప్పెన తాకినపుడు సహాయమందించేందుకు ప్రత్యేక విమానంలో దివిసీమ ప్రాంత పర్యవేక్షణకు వచ్చాడు. తన ఆర్థికసహాయంతో గ్రామాలను పునరుద్ధరించాడు. ఇటువంటి సేవల్ని ప్రపంచంలోని పలుదేశాల్లో అందించాడు.

1990 నాటికే తాను చేస్తున్న దైవసేవలో నుండి రిటైర్ అవ్వాలన్న ఆలోచన చేశాడు బిల్లీగ్రాహమ్. తిరగటం తగ్గించాడు. తాను నిర్మించిన అతిపెద్ద ఆర్థిక సామ్రాజ్యం తన పిల్లలకు అప్పగించాడు.

ఆరోగ్యం సహకరించటంలేదని హైడ్రోసెఫాలస్ వేధిస్తున్నదికాబట్టి ఇబ్బందులు పెరుగుతున్నాయని అంగీకరించాడు. వయసుతో వచ్చిన అనారోగ్యం తప్పించి బిల్లీగ్రాహమ్ మతబోధన అంశాలలో చాలా చురుకుగానే ఉండేవాడు.

వయసు 80ల్లో పడేసరికి చేతిలో కర్ర అవసరమైంది. ఎక్కువసేపు నిలబడలేని పరిస్థితిలో వీల్‌చైర్‌కి పరిమితమయ్యాడు. సమీప ప్రదేశాలలో మాత్రమే వెళ్ళి ప్రసంగాలు చెయ్యగలిగేవాడు.

అయితే ఆయన వాక్యం వినాలని ఎన్నో ప్రదేశాల నుండి విశ్వాసులు వస్తుండేవారు. బిల్లీగ్రాహమ్‌ని ఒక్కసారి చూడాలని, ఆయన మాటలు వినాలన్న కోరిక చివరివరకు ప్రపంచంలోని క్రైస్తవుల్లో నిలుప గలిగాడు. ఎందరికో ఆయన మార్గదర్శి.

'భగవంతుడు నాకు ఎందుకు ఇంత అవకాశం ఇచ్చాడో నాకు తెలియటంలేదు. ఆయన్ని అడిగి తెలుసుకోవాలి. నేను మరణించి స్వర్గానికి చేరిన తర్వాత భగవంతుని తొలిగా వేసే ప్రశ్న అదే" అని ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు.

భగవంతుని సేవలోనే పూర్తి సమయం గడిపినవారికైనా అనుభవించాల్సిన ఇబ్బందులు అనుభవించక తప్పదన్నది బిల్లీగ్రాహమ్‌వంటి గొప్ప విశ్వాసుని జీవితంద్వారా రుజువైంది.

భగవంతుని లీలలు అంత సులభంగా అర్థం కావన్న మాట ఆయన నోటినుండి వినటం జరిగింది. క్రమంగా ఆయనకు కంటిచూపు మందగించింది. వినికిడి సమస్య మొదలైంది. శరీరంలోని ముఖ్య అంగాలు ఒకదానితర్వాత ఒకటి వాటి పనితీరు మందగించటం మొదలైంది.

దాదాపు ఆరు దశాబ్దాల పైచిలుకు సంసారం చేసిన భార్య రుత్ 2007లో మరణించింది.

బిల్లీగ్రాహమ్ మరింత ఒంటరితనం అనుభవించాడు. వయసుతో వచ్చే పార్కిన్‌సన్ జబ్బు వచ్చింది. ఇది నాడీ సంబంధమైన జబ్బు.

కండరాల కదలికలను నియంత్రించే రసాయన ఉత్పత్తిలో లోపంవల్ల ఇది వస్తుంది.

చేతులు వణుకు, తూలుడు వచ్చింది. కండరాలు బిగుసుకున్నట్టుగా అయి చివరికి చక్రాల కుర్చీకి పరిమితం అయ్యాడు బిల్లీగ్రాహమ్.

అయినా ఆయనలో స్థిరంగా ఉన్న దైవచింతన బిల్లీగ్రాహమ్‌ని నడిపించింది. చివరివరకు ఆయన ఆ దైవాన్నే నమ్ముకున్నాడు. అందువల్లనే నిండు నూరేళ్ళు జీవించగలిగిన శక్తి అందింది.

99 సంవత్సరాల వయసులో ఈ లోకం వీడి పరలోకానికి ప్రయాణమైన బిల్లీగ్రాహమ్ జీవితం క్రైస్తవ జీవన విధానానికి ఒక సాక్ష్యంగా నిలిచింది. ●

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్నకు ₹ 500
ప్రతి ప్రశ్నకు ₹ 300
బహుమతి

ఉత్తమప్రశ్న-సమాధానం

- ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్

అందరితో 'గొడవ' పెట్టుకునేవాడిని ఏమన వచ్చు?
బే'వార్స్'గాడు.

- కె.జోజిబాబు, మంగనరం

తలరాతను నమ్మేదెవరు?
పెళ్ళైన మగాడు/ఆడది.

- బి.రామకృష్ణారెడ్డి, యాళ్ళూరు

పిండికొద్దీ రొట్టె; మరి తిండికొద్దీ?
'తిప్పలు'; బి.పి.; షుగరు.

- ఎస్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం

'నిజం' నిప్పులాంటిది ఎప్పుడవుతుంది?
చెప్పేస్తే.

- కె.వి.ఎస్.ఎస్.ఎల్.ఎన్.నగేష్, విశాఖపట్నం

వైద్యంలో వచ్చిన మార్పు?
గతంలో 'పల్స్' చూసి చేసేవారు. ఇప్పుడు 'పర్స్' చూసి చేస్తున్నారు.

- కె.ఎస్.శ్యామ్‌ప్రసాద్, విశాఖపట్నం

అన్ని 'ఇజాలు' ఉండేదెక్కడ?
సమాజంలో.

- పి.యోబు, ముదునూరు

నూతన పరిచయం?
సినిమా హిట్ అయితే 'వర్ధమాన నటుడు', సినిమా ఫట్ అయితే 'వ్యర్థమాన నటుడు'.


- పి.ఎస్.ఆంజనేయులు, కనిగిరి

మద్యము-పద్యము కామెంట్ ప్లీజ్?
మొదటిది తాగితే రెండోది తన్నుకొనివస్తుంది.

- ఆర్.ప్రశాంతి, విజయనగరం

మనుషులకూ, చెట్లకూ పోలిక?
రెండింటికీ 'చిగుళ్ళ'కీ 'పళ్ళు' రావడం.

ఈ కార్టూన్ మీదే



B హ్యాపీ

చైనా వియత్నాంపై దురాక్రమణ చేసిందని దానిని ఖండిస్తూ సంయుక్త ప్రకటన చేద్దామని రష్యన్ ప్రధాని కోసిగిన్ భారత ప్రధాని మొరార్జీ దేశాయ్‌కి ప్రతిపాదన పంపితే దురాక్రమణ అనే పదం వద్దు 'చొచ్చుకురావటాన్ని ఖండిస్తున్నామని అందాం' అన్నాడు భారత ప్రధాని.

'అదేంటి అది దురాక్రమణే కదా' అని కోసిగిన్ ఆశ్చర్యపోతే 'నిజమే అది దురాక్రమణే కాని అటువంటి పనే చైనా భారత్ మీద 1962లో చేసినప్పుడు సోవియట్ యూనియన్ 'చొచ్చుకురావటం' అంటే చాలని కదా అన్నది' అని చురక అంటించేసరికి కోసిగిన్‌కి షాక్ తగిలింది.

'రోజూ బార్‌కి వెళ్ళి తాగకుండావుండలేకపోతున్నాను. అలా తాగి తప్పుచేస్తున్నాననే మానసిక బాధ మరింత కుంగదీస్తున్నది డాక్టర్' అంటూ వచ్చాడు కనకారావు. 'ఈ మందులు వేసుకోండి... ఇక తాగాలనిపించదు...' అన్నాడు డాక్టర్.

'అబ్బే ఈ మందులు వద్దు సార్... తప్పు చేస్తున్నానన్న బాధను పోగొట్టే మందులేమన్నా వుంటే ఇవ్వండి చాలు' అన్నాడు కనకారావు.

'ఏమిటి ఈ మధ్య మీ దగ్గరనుండి ఎటువంటి ట్వీట్స్ రావటంలేదు'. 'అదా! ఇంటిదగ్గర పనులు ఉండి...తీరికలేక... పైగా ఆఫీసుకు సెలవుపెట్టా...'

రక్తం కారుతూ ఆసుపత్రికి వచ్చిన వ్యక్తిని 'ఏమైంద'ని అడిగాడు డాక్టర్ ఆదుర్దాగా.

'మా ఆవిడను నువ్వు మనిషివి కాదు అన్నాను డాక్టర్'. 'అలా ఎందుకన్నావు!! తప్పు కాదూ!!'

'కాదు డాక్టర్... దేవతవు అని వాక్యం ముగించే లోపే కొట్టేసింది డాక్టర్...'

'వచ్చే జన్మలోనైనా నేను బొద్దింకగా పుట్టాలిరా...' 'అదేంటిరా... ఎవడైనా మనిషిగానే మళ్ళీ పుట్టాలనుకుంటాడుగాని...' 'నిజమే... కాని మా ఆవిడకు బొద్దింకలంటేనే భయం ఎక్కువ మరి'.

ఒకామె 'పతియే ప్రత్యక్ష దైవం అనే పుస్తకం వుందా' అని అడిగింది షాపుకు వచ్చి.'అబ్బే మేము అటువంటి సెటైర్ పుస్తకాలు అమ్మటంలేదండీ' అన్నది పుస్తకాల షాపువాడి సమాధానం.

'ఏమిటయ్యా ఇది... ఈ సూప్‌లో గుండీవచ్చింది' అంటూ సర్వర్ మీద కేకలు వేశాడు కస్టమర్.

'ఆగండి సార్... అది మీ సూప్‌లో వచ్చిందా... మా ఓనర్ గారు సూది, దారం, గుండీ కనపడటం లేదంటున్నాడు. లోపల సూది వుందేమో..." అంటూ సూప్ బౌల్‌ని వెనక్కి తీసుకువెళ్ళాడు ఆ సర్వర్.

ఎస్.ఐ. ఇంట్లో తాను తగిలించిన షర్ట్ జేబులో నుండి ఎవరో డబ్బులు తీస్తున్నట్టు అనుమానం వచ్చి నాలుగు రోజులు కాపలా వేసి, చివరికి తన జేబులో నుండి డబ్బులు తీస్తున్న కూతురుని పట్టుకుని, 'పోలీసు వాడి జేబులే కొడతావా!' అన్నాడు కోపంగా.

'సరే నాన్నా... ఈ 50 వుంచు...' అంటూ చేతిలో పెట్టి వెళ్ళిపోయింది ఆ ఎస్.ఐ. కూతురు.

'అరటిపండ్లను తొక్కతోసహా తింటే ఆరోగ్యం' అన్నాడు స్వచ్ఛభారత్‌ని ప్రమోట్ చేస్తున్న వ్యక్తి.

'నిజంగానా... తొక్కలో అన్ని మంచి గుణాలున్నాయా!' అడిగాడు ఒకడు.

'అవును. అది మీ ఆరోగ్యానికే కాదు... రోడ్డుమీద నడిచే ఇతరుల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎవరూ తొక్కమీద కాలువేసి జారిపడరు'

విడువకుండా ప్రయత్నం చేసేవారిని చూసి ఓటమి కూడా భయపడుతుంది.


Reliance
మహిళల హక్కుల గురించి
భోజనాల దగ్గర సంభాషణలు
మార్పును రప్పించలేవు.
తన సొంత నిర్ణయాలు
తీసుకునే స్వతంత్రాన్ని మీ కుమార్తెకు
ఇస్తే బహుశ ఇది వీలవుతుందేమో.
#EveryDayIsRespectDay
Fine Jewellery Gifting
for Your Loved Ones
రండి, మీ ప్రశంస శోభాయమానంగా వెల్లడిచేసే రిలయన్స్ జ్యూవెల్స్ వద్ద లభించే దివ్యమైన బంగారం మరియు వజ్రాల నగల సేకరణను వీక్షించండి.
Reliance Jewels
BE THE MOMENT
100% PEACE OF MIND ASSURED
T & C Aplpy
65 Showrooms in 44 Cities
EVERY MOMENT PRICELESS
Ahmedabad | Allahabad | Aurangabad | Bareilly | Bengaluru | Bathinda | Bhavnagar | Bhopal | Bhubaneshwar | Chandigarh | Chennai | Cuttack | Delhi
Dhanbad | Ghaziabad | Guntur | Gurugram | Guwahati | Hubli | Hyderabad | Jalandhar | Jamnagar | Jamshedpur | Kanpur | Kolhapur | Kolkata | Kota | Lucknow
Ludhiana | Mohali | Mumbai | Mysuru | Nashik | Pune | Raipur | Rajkot | Rohtak | Siliguri | Tirupati | Vadodara | Varanasi | Vijayawada | Vizag | Warangal